A-000204

Vol. III
No. 1

23rd February, 1979
(Friday)
4 Phalgun, 1900 S.E.

# THE ANDHRA PRADESH
# Legislative Assembly Debates
## OFFICIAL REPORT

CONTENTS

| | | PAGES |
|---|---|---|
| Oral Answers to Questions | .. | 1 |
| Short Notice Questions and Answers | .. | 25 |
| Calling Attention to Matters of Urgent Public Importance: | | |
| (1) Non-Payment of H.R.A. to the Teachers working at Kovur, Nellore District | .. | 29 |
| (2) Acute Shortage of Calgas, Kerosene, Diesel Oil, Petrol and Cement, in the State | .. | 32 |
| Papers laid on the Table: | .. | 40 |
| Annual Financial Statement (Budget) for 1979-80 (General Discussion) | .. | 41 |
| Non-Official Business: | | |
| Non-Official Bill: | | |
| The Andhra Pradesh Prevention of Legislators Defiction Bill, 1978 | .. | 53 |
| Annual Financial Statement (Budget) for 1979-80 (General Discussion—Contd.) | | [illegible] |

PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT CENTRAL PRESS, HYDERABAD.
1980

# THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## PRINCIPAL OFFICERS

| | | |
|---|---|---|
| Speaker: | .. | Sri D. Kondiah Chowdary |
| Deputy Speaker: | .. | ri K. Prabhakar Reddy |
| Panel of Chairmen: | .. | 1. Sri A. Eswara Reddy |
| | | 2. Smt. M. N. Vijayalakshmi Devi |
| | | 3. Sri S. Alwardass |
| | | 4. Sri K. B. Siddayya |
| | | 5. Sri S. Sambiah |
| | | 6. Sri K. Govinda Rao |
| Secretary: | .. | Sri E. Sadasiva Reddy |
| Joint Secretary: | .. | Sri D. L. Narasimham |
| Assistant Secertaries: | .. | 1. Sri M. Ramanadha Sastry |
| | | 2. Sri S. Purnananda Sastry |
| | | 3. Sri R. N. Sharma |
| | | 4. Sri Md. Ghouse Khan |
| | | 5. Sri T. L. Balaram |
| | | 6. Sri M. Viswanatham |
| | | 7. Sri P. Bashaiah |
| | | 8. Sri A. V. G. Krishna Murthy |
| | | 9. Sri V. S. R. Sarma |
| Chief Reporter: | .. | Sri Habeeb Abdur Rahman |

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Twelfth Day of the Third Session of the
Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Friday the 23rd February, 1979

The House met at Half Past Eight of the Clock.

(Mr Speaker in the Chair)

## ORAL ANSWERS TO QUESTIONS

### Construction of Gram Panchayat Buildings

133—

*2650 Q —Sri Kasu Venkata Krishna Reddy (Narsaraopeta):— Will the Minister for Panchayati Raj be pleased to state

(a) the number of Panchayats in the State having their own buildings,

(b) the amount released by the Govt as ' Matching grant" for Gram Panchayats during the current year and

(c) whether there is any special programme for construction of Gram Panchayat buildings?

పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (శ్రీ ఎమ్. బాగారెడ్డి):—(ఎ) 4,955.

(బి) 1978-79 సంవత్సరానికి బడ్జెటు అంచనాలో రూ. 12.35 లక్షలు కేటాయించబడింది. కొందరు కలెక్టర్ల నుండి ప్రతిపాదనలు రానందువల్ల ఆ మొత్తాన్ని ఇంకా విడుదల చేయలేదు.

(సి) గ్రామ పంచాయతీలు, తమ కార్యాలయ భవనాల నిర్మాణపు పనులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి.

---

*An asterisk before the name indicates confirmation by the Member.

(శ్రీ) కాసు వెంకట కృష్ణారెడ్డి:—అధ్యక్షా, ఈనాడు గ్రామాలలో ఉన్నటువంటి పరిస్థితి మనకందరకు బాగా తెలుసు. మనం గ్రామాలకు వెళితే సగం పూర్తి అయి మిగిలిపోయినటువంటి పంచాయతీ భవనాలు ఎన్నో ఉన్నాయి. కాబట్టి త్వరగా కట్టడం కోసం ఏమైనా కార్యక్రమం ఉందా ?

(శ్రీ) ఎమ్. బాగారెడ్డి :—పంచాయతీ భవనాలకు కాని డ్రెయినేజ్ లకు కాని ఇంటర్నల్ రోడ్సుకు కాని ఇంతకు ముందు ప్రతి సంవత్సరం 7 లక్షల 25 వేల రూపాయలు రిలీజు చేసేవారు. ఈ సంవత్సరం దానిని 12 లక్షల 35 వేల రూపాయల వరకు పెంచాము గ్రామ పంచాయతీ వనరులు, మనం ఇచ్చేది, ఫుడ్ ఫర్ వర్కు క్రింద కలిపి తొందరగా భవనాలను పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.

(శ్రీ) ఎమ్. ఆదెయ్య (పాయకారావుపేట):— ఇప్పటికి కొన్ని పంచాయితీలకు డబ్బు ఉంది. కాని అవి పూర్తి కావడంలేదు అటువంటిచోట అయినా తొందరగా పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) ఎమ్. బాగారెడ్డి:—ఫుడ్ ఫర్ వర్కు ప్రోగ్రాం, మనం ఇచ్చేది గ్రామ పంచాయతీ వనరులు అన్నీ కలిపి ఎక్కువ పనులు తీసుకొని తొందరగా, పూర్తి చేయడానికి ప్రయత్నం చేస్తాము

(శ్రీ) కొరటాల సత్యనారాయణ (రేపల్లె):— ఈ గ్రాంటు అనేదానిలో పంచాయతీ వంతు ఎంత, ప్రభుత్వం ఎంత ఇస్తుంది? పంచాయతీ భవనాలకు, ఇంటర్నల్ రోడ్సుకు, డ్రెయినేజ్ లకు. మిగిలినవాటికి 12 లక్షల 35 వేల రూపాయల వరకు పెంచామని మంత్రిగారు చెప్పారు ఇది వాటికి చాలా తక్కువ కాబట్టి ఈ మొత్తం పెంచడానికి ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) ఎమ్. బాగారెడ్డి:—ప్రభుత్వం వైపునుంచి ఫలానా వర్కుకోసం ఖర్చుపెట్టాలనే నిర్బంధం ఏమీ లేదు. ఆ గ్రామ పంచాయతీల వనరులను బట్టి వర్కులను చేబట్టవచ్చు. వారిది 50% ఉంటుంది, మిగిలిన 50% ప్రభుత్వం ఇస్తుంది. ఇప్పుడు వారు ఎక్కువ పనులు తీసుకునే అవకాశం ఉంది సుమారు 5 లక్షల రూపాయలు ఎక్కువ చేశాము. దీనితో కలిపి 12 లక్షల 35 వేల రూపాయలు అయింది. ఇదివరకు మేము ఒక జి. ఓ. ఇష్యూచేసి బిల్డింగ్సు నిర్మాణానికి 60% క్యాష్ 40% ఫుడ్ ఫర్ వర్కులో తీసుకోవాలని చెప్పాము. ఇప్పుడు గవర్నమెంటు అది తీసివేసి లోకల్ మెటీరియల్స్ ఎవైలబిలిటీనిబట్టి ఫుడ్ వర్కు రేషియో ఎంత ఉండాలనే నిర్ణయం వారే తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నాము.

(శ్రీ) వి. బి. తిరుమలయ్య (వికారాబాద్) :—ఇప్పుడు 50% గ్రామ పంచాయతీలు పెట్టుకోవాలంటే వారికి బడ్జెటులేదు. కనుక గ్రామ పంచాయతీలు 50% పెట్టుకోవాలనే నిబంధనను తొలగించుటకు ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) ఎమ్. బాగారెడ్డి.— మనం లిమిటెడ్ అమౌంటునుంచి ఎక్కువ పనులు తీసుకోవాలి. డబ్బు ఉన్న పంచాయతీలు ఉన్నాయి. ఇప్పుడు ఫుడ్ ఫర్ వర్కు కూడా కలుపుకుంటే రెండు ఎబౌట్ 20, 25% డబ్బు ఉన్నా సరిపోతుంది.

శ్రీ ఎమ్. ఓంకార్ (నర్సంపేట) — మాచింగ్ గ్రాంటులకు సప్లయి చేయడానికి గడువు ఎంత ఉంది? చాలా గడువు అయిపోయిందని తెలిసింది దీనిని 15, 20 రోజులు ఎక్స్టెండు చేస్తారా ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి — ఇది మనం శాంక్షను చేసిన తరువాత ఎ.జి నుంచి జిల్లా పరిషత్తులకు డబ్బు ఎడ్జెస్టు చేయవలసి వస్తుంది వారు తొందరగా పంపించక పోతే లాప్సు అయ్యే అవకాశం ఉంటుంది కాబట్టి వారు తొందరగా పంపిస్తే బాగుంటుంది.

శ్రీ జి. వెంకటనారాయణరెడ్డి(మదనపల్లె) — మదనపల్లి పంచాయతీ సమితి బిల్డింగుకట్టారు. అక్కడ డబ్బుదుర్వినియోగంఅయింది అందులో డ్రింకింగువాటర్, లావెట్రి ఫెసిలిటీస్ లేవు. సమితులలోనే ఆవిధంగా ఉంటే ఇక పంచాయతీలలో ఎలాగుంటుందో ఒకసారి ఆలోచించండి కాబట్టి పంచాయతీ సమితుల బిల్డింగులను ఇంప్రూవ్ చేయడానికి మంత్రిగారు చర్య తీసుకుంటారా? పంచాయతీ సమితి బిల్డింగులలో అన్ని సదుపాయాలు ఉండేట్లు చూస్తారా ?

శ్రీ ఎమ్. బాగారెడ్డి — గౌరవసభ్యులు నాకు అది సేపరేటుగా వ్రాసి పంపిస్తే దానిమీద ఆలోచిస్తాను ఇప్పుడు కొన్ని పంచాయతీ సమితులకు బిల్డింగ్సు లేనిమాట నిజం. ఫుడ్ ఫర్ వర్కులో దానిని కట్టుకొనేటట్లు చేయడానికి ఆలోచిస్తాము. గవర్నమెంటు హౌసింగు అండ్ లావెట్రీకు ఒక సెక్రటరీని పెట్టి మా డబ్బు వారికి ట్రాన్స్ఫర్ చేస్తాము

శ్రీ ఎమ్. నారాయణరావు (వర్ని) — ఫుడ్ ఫర్ వర్కు క్రింద తుఫాను దెబ్బతిన్న గ్రామాలలో వర్సంటేజి లేకుండా ఇవ్వడానికి ఆలోచిస్తారా? ఇంతకు ముందు ఫుడ్ ఫర్ వర్కు క్రింద ఇచ్చిన గ్రామాలు అనేకం ఉన్నాయి ఈ స్కీము వచ్చినప్పుడు ఆంధ్ర ప్రాంతంలో గోధుమ వాడకం తెలియక చేసుకోలేదు. కాబట్టి ఆ అవకాశం కలుగజేస్తారా?

శ్రీ ఎమ్. బాగారెడ్డి — ఇప్పుడు ఆంధ్రప్రాంతంలోని కొన్ని జిల్లాలలో పని బాగా జరుగుతున్నది. గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవమే అయినా ఇప్పుడు 50 % రైసు కూడా ఇస్తున్నాము.

శ్రీ కె. బి. సిద్దయ్య (పుత్తూరు) — పంచాయతీ భవనాలకు కానిడ్రెయినేజ్ లకు కానిఇంటర్నల్ రోడ్సుకు కాని 12 లక్షల 35 వేల రూపాయలు ఇస్తున్నామని అన్నారు. కనీస, ఫుడ్ ఫర్ వర్కు లో వీలయినంతవరకు సమితులకు ఎక్కువ అవకాశం ఇవ్వడానికి యోచనచేస్తారా?

శ్రీ ఎం. బాగారెడ్డి — అధ్యక్షా, ఇది పంచాయతీ సమితులకు కాదు గ్రామ పంచాయతీలకు మాత్రమే. నేను దానికి పూర్వం మనవి చేసినట్లు 1978–79 కి 12 లక్షల 35 వేల వరకు పెంచబడింది. వచ్చే సంవత్సరం చూసుకుందాము.

## Separate Directorate for Panchayati Raj

134—

*2780 —Sarvasri M. B Parankusam (Vunukur) and S Vijayarama Raju(Naguru) —Will the Minister for Panchayati Raj be pleased to state

(a) the reasons for not having a separate Directorate for Panchayati Raj when all other departments are having the same,

(b) whether it is a fact that the public are facing much inconvenience in not having separate directorate for Panchayati Raj; and

(c) whether it is not necessary to have a separate directorate for Panchayati Raj to safeguard the interests of Panchayati Raj Employees as in the case of all other departments ?

8-40 a m శ్రీ ఎం బాగారెడ్డి —(ఎ) పంచాయతి రాజ్ శాఖ క్రింద శాఖాధిపతి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని చాలా కాలం క్రితమే భావించి పంచాయతీ రాజ్ కమీషనరుపదవి 1961లో ఏర్పాటు చేశారు అయితే ఈ ఏర్పాటు సంతృప్తికరంగా అమలుజరగలేదని, జిల్లా పరిపాలనతో సన్నిహితసంబంధం కలిగివుండాల్సిన అవసరం ఉందని భావించి ఆ మరుసటి సంవత్సరమే పంచాయతీ రాజ్ కమిషనరు రద్దుచేసి, యథా పూర్వ స్థితిని పునరుద్ధరించారు. 1968లో మళ్ళీ పంచాయతీ రాజ్ కమీషనరు ఆధిపత్యంలో ప్రత్యేక డైరెక్టరు కార్యాలయం ఏర్పాటు చేయబడింది అది కూడ కొద్ది కాలం మాత్రమే పని చేసింది పంచాయతి రాజ్ కమిషనరు పదవిని ప్రభుత్వ శాఖ కార్యదర్శి పదవిలో విలీనం చేయడం అవసరమని భావించినందున, ఈ ఏర్పాట్లను 1970 జనవరిలో రద్దుచేసి, యథా పూర్వ స్థితి కొనసాగించారు,

(బి) ఈ విషయంలో ప్రజల నుండి ఎట్టి విజ్ఞప్తులు అం లేదు.

(సి) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నది.

అధ్యక్షా, నేను ఈ రిప్లయితోబాటు ఎడిషనల్ గా ఇన్ఫర్మేషన్ తమద్వారా సభకు నివేదించడం ఏమిటంటే సెపరేటు డైరెక్టరేటు కావాలని ప్రభుత్వానికి ఉంది. అది ఏర్పాటు చేయబోతున్నారు. దానికొరకు నేను పంచాయితీ రాజ్ నుంచి వ్రాయడం జరిగింది గవర్నమెంటు లెవెలులో చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన ఒక కమిటీ ఏర్పాటుచేశారు. తొందరలోనే నిర్ణయం తీసుకొని సెపరేటు డైరెక్టరేటు క్రియేటు చేయాలి అనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉంది.

శ్రీ ఎం. బి. పరాంకుశం :—సెపరేటు డైరెక్టరేట్ ఏర్పాటుచేస్తామన్నా, చాల సంతోషం వారు చెప్పిన సమాధానములో సెక్రటరీ ఉన్నారు, డైరెక్టరేటు ప్రత్యేకంగా అవసరంలేదు అని తీసివేశాము అని చెప్పారు. అలాగ తీసివేయాలి అంటే అన్ని డైరెక్టరేట్ లను తీసివేయవచ్చు. చివరికి వెనుకబడిన కులాలకు ఒక

డైరెక్టరేటు పెట్టి పనిచేస్తున్నారు. అటువంటప్పుడు ఇది కూడా చాల అవసరమైనది పంచాయతీరాజ్ శాఖకు ప్రధానమైన డైరెక్టరేటు ఏర్పాటు చేసి పంచాయతీరాజ్ మంత్రిగారు ఆ గౌరవాన్ని వారు పొందాలని, ఆ సమస్యను వారు తీర్చాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి — గౌరవనీయ సభ్యులు చెప్పిన భావాలతో నేను సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను దీనికి సెపరేటు డైరెక్టరేటు తప్పకుండా ఉండాలని ఉద్దేశంతోనే చాల రోజుల క్రితమే నేను దీనిని శిఫార్సు చేస్తూ వ్రాసినాను. మన చీఫ్ సెక్రటరీగారు కూడ తొందరగా నిర్ణయం తీసుకుంటారు. ఆ కమిటీ తొందరగానే నిర్ణయం తీసుకోబోతున్నది.

శ్రీ పి అప్పారావు (రామచంద్రాపురం) — గ్రామాలలో ఉన్న కొలగారాలు పంచాయతీలకు అప్పజెబుతాం అని రెండుసార్లు రెండు ప్రభుత్వాలు జైరీ చేసి మాకందరకు నోటీసులు ఇచ్చి మరి ఎందుచేతో అదివదిలివేశారు? గ్రామాలలో ఉన్న పెద్దలు వారి ఇష్టము వచ్చినట్లుగా జమా ఖర్చులు చెప్పకుండా సొమ్ము దుర్వినియోగం చేస్తున్నారు అట్లా దుర్వినియోగం జరగడానికే వదలివేయబడిందా? ఆ దుర్వినియోగం అరికట్టడానికి వెంటనే చర్య తీసుకుంటారా ?

మిస్టర్ స్పీకర్ — ఆ ప్రశ్న రిలవెంటు కాదు, జవాబు అవసరంలేదు

## Government Homeo Dispensary in Prakasam District

135 —

*2291-(B) Q — Sarvasri M Narayana Rao and K Balarama Krishna Murthy (Addanki) — Will the Minister for Technical Education and Indian Medicine be pleased to state

(a) whether it is a fact that not even one Government Homeo Dispensary is located in the Prakasam district;

(b) whether it is not a fact that in the recent sanction of Homeopathy dispensaries in our state, no place in Prakasam district is found;

(c) if so, the reasons for this non-sanction of such a dispensary in Prakasam district; and

(d) whether the Government will consider to open a Homeo-Dispensary at Ongole in Prakasam district?

శ్రీ టి హయగ్రీవాచారి — (ఎ) కాదండి. ప్రకాశం జిల్లా ప్రధానకార్యస్థానమైన ఒంగోలులో ప్రభుత్వ హోమియోపతి ఆసుపత్రి ఒకటి పనిచేస్తున్నది

(బి) అవునండి.

(సి) ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రకాశం జిల్లాలో అదనపు హోమియోపతి ఆసుపత్రులను ప్రారంభించడం సాధ్యం కాలేదు.

(డి) ఒంగోలులో ఇప్పటికే ఒక హోమియోపతి ఆసుపత్రి ఉన్నందువల్ల ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం. నారాయణరావు :— ప్రకాశం జిల్లాలో అంటే ఒక ప్రకాశం జిల్లా హెడ్ - క్వార్టర్స్‌లో కాదు. ప్రకాశం జిల్లా వెనుకబడిన జిల్లా. అందువల్ల ఇప్పుడు బోయే హాస్పటల్ ఇవ్వకపోయినా రేపు భవిష్యత్తులో మరొక హాస్పటలు ఇతర తాలూకా హెడ్ క్వార్టర్సులో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచన చేస్తుందా ?

శ్రీ టి. హయగ్రీవాచారి : ప్రకాశం జిల్లాలో ఆయుర్వేద హాస్పటల్ ఇచ్చినారు హోమియోపతి హాస్పటల్ ఇవ్వలేకపోవడానికి కారణం ఏమిటంటే, ప్రయిమరీ హెల్తు సెంటర్సు 11 ఇందులో ఒక ఇండియన్ మెడిసిన్ డాక్టరుని అపాయింట్ చేయబోతున్నాము. ఈ 11 మంది ఎక్స్‌ట్రాలలో డాక్టర్సు అపాయింటు అయ్యారు. వారికి ట్రయినింగు అప్పులో 8. ఇండియన్ మెడిసిన్ అనగా యునాని, ఆయుర్వేదం, హోమియోపతి అన్ని ఉంటాయి తాలూకా హెడ్ క్వార్టర్సులో పెట్టి అపాయింట్ చేయడానికి ఆలోచిస్తాము.

శ్రీమతి కె. ప్రభావతమ్మ (రాజంపేట) :— ఈ ఇండియన్ మెడిసిన్ డాక్టర్లను ప్రయిమరీ హెల్తు సెంటర్సులో అప్పాయింటు చేయాలి అని నిర్ణయం చాల రోజుల నుంచి వింటున్నాము. కాని ఇంకా అమలు జరిగినట్లు కనబడడం లేదు ఇండియన్ మెడిసిన్ డాక్టర్స్‌ని ఎప్పుడు పోస్టు చేస్తారు ?

శ్రీ టి. హయగ్రీవాచారి : - టెక్నికల్‌గా కొన్ని అవస్థలు వచ్చినాయి. దానికి రెండు మూడు సమావేశాలు చేసినాము ఈ డాక్టర్సును హెడ్ క్వార్టర్స్‌లో పోస్టు చేయాలా సెంటర్స్‌లో పోస్టు చేయాలా అని ఒకటి రెండవది వారికి మూడు మాసాలు ట్రయినింగు ఇవ్వడం ఉంది. ప్రివెంటివ్ మెడిసిన్ ట్రయినింగు ఉంది అదీ కాకుండా ఈ ఇద్దరు డాక్టర్సు ఒకేచోట కూర్చుని పని చేయడం బాగుంటుందా లేక మరొకచోట కూర్చుని చేయడం బాగుంటుందా అని ఈ విషయంలో గుజరాతు, యు పి ప్రాంతాలలో జరిగే ఎక్స్‌పరిమెంట్స్ చూసిరావాలి అని నిర్ణయం ఉంది. ఈ వారము లోపల ట్రయినింగు కొరకు ఆర్డర్సు వస్తున్నాయి ట్రయినింగు అయిన తరువాత 85 హెల్తు సెంటర్స్‌కి డాక్టర్సుని ఎప్పాయింట్ చేయడానికి నిర్ణయం జరిగింది అది కొద్ది రోజుల లోపలనే అమలులోనికి వస్తుంది.

శ్రీ కె. బి. సిద్దయ్య :— ఈ హోమియోపతి మందులు చాల సోల్యూబుల్. శ్రీ రాజనారాయణగారి పథకం క్రింద, గ్రామీణ వర్కర్సుకి ట్రయినింగు యిచ్చి ఈ హోమియో డిస్పెన్సరీలను ప్రతి గ్రామంలోనూ పెట్టేదానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :— కేంద్రలో 2, 3 మాసం క్రిందట హెల్తు మినిస్టర్స్ కాన్ఫరెన్స్ జరిగింది. అందులో, కమ్యూనిటీ హెల్తు వర్కర్సుకి

ఇచ్చే కిట్స్ లోపల ఇండియన్ మెడిసిన్ అందులో ముఖ్యంగా హోమియోపతి మందులను చేర్చాలని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. అది ప్రభుత్వానికి పంపినాము. ప్రభుత్వం అది పరిశీలిస్తున్నది

శ్రీ కోన ప్రభాకరరావు (బాపట్ల) :—అసలు రాష్ట్రంలో హోమియోపతి డిస్పెన్సరీలు ఎన్ని ఉన్నాయి ? ఒంగోలు జిల్లా లాంటి వెనుకబడిన ప్రాంతాలలో కనీసం ప్రతి తాలూకాకు ఒక డిస్పెన్సరీ ఓపెన్ చేసేదానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పుడు స్టేటులో 61 హోమియోపతి హాస్పటల్స్ ఉన్నాయి. రేపు వచ్చే ప్రయిమరీ హెల్తు సెంటర్స్‌లో 356లో కొన్ని హోమియోపతి హాస్పటల్స్ రాబోతున్నాయని ఈ గ్రామాలలో మన శక్తి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఈ ఆస్పత్రుల సంఖ్య పెంచాలని ప్రతి తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లోనే కాకుండా గ్రామాలలోనికి కూడా పెంచాలని ప్రభుత్వం ఆలోచనలో ఉంది 8 50 a.m

శ్రీమతి ఎ. ధనసూర్యావతి (నిడుమోలు) :—ఈ 356 హెల్తు సెంటర్స్ పేర్లు చెప్పగలరా?

శ్రీ టి. హయగ్రీవాచారి :—అది వేరే ప్రశ్న వేయండి చెబుతాను.

శ్రీ బి. సమ్మయ్య (పర్కాల్) :—ఈ హోమియోపతి డిస్పెన్సరీ ప్రతి జిల్లాలో ఒకటి ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌లో స్థాపించుటకు ప్రతిపాదన ఉన్నదా ?

శ్రీ టి. హయగ్రీవాచారి :—ఓల్డు ఎమ్.ఎల్.ఎ. క్వార్టర్సులో హోమియో ఆస్పత్రి న్యూ ఎమ్.ఎల్.ఎ. క్వార్టర్సులో ఆయుర్వేద ఆస్పత్రి మొన్ననే 16వ తేదీన ప్రారంభోత్సవం చేసి సభ్యులు అందరికి ఆహ్వానాలు పంపించాము బహుశా సమ్మయ్యగారు ఆరోజు లేరేమో.

## Nizam's Orthopaedic Hospital, Hyderabad

136--

*1950 Q.- Sri M Omkar - Will the Minister for Health and Medical be pleased to state

(a) whether it is a fact that the Central Government has not so far released funds totaling about Rs 4 2 crores under 6 point formula for the development of super specialities at the Nizam,s Orthopaedic Hospital, Hyderabad and improvement of peripheral hospitals,

(b) if so, the reasons therefor, and

(c) the steps taken for the release of the said funds?

ఆరోగ్య వైద్యశాఖ మంత్రి (శ్రీ ఎ. మదన్ మోహన్) :—

(ఎ) అవునండి.

(బి) 1 నిజాం ఆర్థోపెడిక్ ఆసుపత్రిని కేంద్ర బృందం సందర్శించాలి.

2 దానిని నాన్—ప్రాక్టీసింగ్ ఆసుపత్రిగా ప్రకటించాలి. అన్ని షరతులకులోబడి ప్రత్యేక వైద్య చికిత్స సదుపాయాల సంస్థ కూడ అయిన ఆసుపత్రికి ఆరుసూత్రాల పథకం క్రింద కేంద్ర సహాయం విడుదల చేయటానికి పరిశీలకా సంఘం ఆమోదించింది

(సి) పరిశీలకా సంఘం సిఫారసులపై వైద్య నిపుణుల కేంద్ర బృందం 1979, జనవరి 29, 30, 31 తేదీలలో ఆ ఆసుపత్రిని సందర్శించింది ఈ బృందం తమ నివేదిను పరిశీలకా సంఘానికి కేంద్ర పరిభుత్వ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ద్వారా సమర్పించాలి ఆ తరువాత, కేంద్రీ సహాయం అందజేయాలా, వద్దా అనే విషయం కేంద్ర ప్రభుత్వ స్థాయిలో నిర్ణయించబడుతుంది

శ్రీ ఎమ్ ఓంకార్ — అసలు 6 పాయింట్ ఫార్ములానే ఆఖరు కావస్తున్నది. ఇన్ని సంవత్సరాల నుంచి ఇది ఎందుకు ఆగినట్లు? అసలు ఇవ్వడమా ఇవ్వకపోవడమా అనేది పరిశీలక బృందం తనిఖీ నివేదిక మీద ఆధారపడి ఉంటుంది అని మంత్రి చెబుతున్నారు ఇప్పటికైనా మనకు ఇవ్వడానికి వారు ముందు ఆలోచన చేసిన 4.20 కోట్ల రూపాయలు రాబట్టడానికి మీరు తీసుకోనబోయే ప్రత్యేకమైన చర్యలు ఏమిటి ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ .— ప్రత్యేకమైన చర్యలు ఇంతకుముందు మా డెప్యూటి సెక్రెటరీ సంభాషణలకు వెళ్ళడం జరిగింది. తరువాత నేను మా డెప్యూటి సెక్రటరీ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ నిధులు మాకు రావాలి అని కేంద్రీ ఆరోగ్యశాఖమంత్రి సమక్షంలో మాట్లాడటం జరిగింది. ప్లానింగ్ కమిషన్‌వారు రెండు, మూడు షరతులు పెట్టారు. దానిలో దీనిని నాన్‌ప్రాక్టీసింగ్ ఇన్‌స్టిట్యూషన్‌గా మార్చాలన్నది ఒకటి. ఈ స్పెషాలిటీస్‌కు దీనిని గుర్తించాలని, దీనిని అటానమస్ బాడీగా పెట్టాలని ఒకటి. మన స్టేటు పాలసీని దృష్టిలో పెట్టుకొని వారు చెప్పిన షరతులు వీలుకాదని వారితో మనకు తర్జనభర్జనలు జరిగిన మాట వాస్తవం. దాని తరువాత మేము ఏమన్నామంటే మీ నిపుణులు వచ్చి పరిశీలించిన తరువాత మీరు నిర్ణయించాలి అన్నాము. పోయిన నెల 29, 30 31లలో ఎక్స్‌పర్ట్స్ కమిటీ వచ్చినారు, చూసినారు. వారు పోలు నివేదిక సమర్పిస్తారు. వస్తుందని మేము ఆశిస్తున్నాము. మా ప్రభుత్వం తరపు నుండి జాప్యం జరగలేదు. ఈ విషయిం, ఇంకో రెండు విషయాలు మాట్లాడటంకోసం అతిత్వరలో నేను ఢిల్లీ వెళ్ళుతున్నాను

శ్రీ ఎస్. ఆళ్వార్‌దాస్ (విశాఖపట్నం-I). — 6 పాయింట్ ఫార్ములా క్రింద సూపర్ స్పెషాలిటీస్‌కు డబ్బు రాలేదని మంత్రి చెప్పారు. కానీ సూపర్ స్పెషాలిటీస్‌కు బిల్డింగ్ కడుతున్నారు. దీనికి డబ్బు ఎక్కడ నుండి వచ్చింది ?

శ్రీ ఎ మదన్ మోహన్ —మనకు ఇంకా రావ సివున్న డబ్బు విషయం నేను చెప్పింది. ఇంతవరకు వచ్చిన డబ్బు విషయం కాదు. ఇంకా 4 కోట్లు చిల్లర రావలసి ఉంది. దానిలో 2.83 కోట్లు సుమారుగా నిజాం ఆర్థోపెడిక్

ఆస్పత్రికి ఇవ్వండి, మిగతా 1.20 కోట్లు పెరిఫెరల్ ఆస్పత్రులకు ఇవ్వాలని అన్నాము. 6 పాయింట్ ఫార్ములా క్రింద మొత్తం 10 కోట్లు ఇస్తామని వారు అన్నారు. వాళ్ళ రిసోర్సెస్ కూడా కలుపుకొని 15 కోట్లకు పెంచి ఈ పని చేసుకుంటున్నాము దానిలో మిగిలిన మనకు వచ్చే వాటా ఈ 4 కోట్లు ఇంకా వారు రిలీజ్ చేయలేదు. దానికొరకు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నాం

శ్రీ ఎస్. జై పాల్ రెడ్డి(కల్వకుర్తి) —6 పాయింట్ ఫార్ములా క్రింద ఫండ్సు 79 మార్చికి ఆఖరు అవుతుంది. 4.2 కోటు వాళ్ళు ఎప్పుడు రిలీజ్ చేయాలి, ఎప్పుడు ఖర్చు పెట్టాలి ? ఇవి లేప్స అయ్యే పరిస్థితి ఉంది కదా ? దాని విషయం మంత్రి ఆలోచించాలి. బడ్జెటులో పి.జి. మెడికల్ సైన్సు స్పెషాలిటీస్ ఇన్స్టిట్యూషన్ ఓపెన్ చేయడంకోసం ప్రతిపాదించారు. Is it going to be different from the superspeciality of Nizam Orthopeadic Hospital ? Can the Minister enlighten us ?

శ్రీ ఎ. మదన్ మోహన్ — మన రాష్ట్రప్రభుత్వం తరఫు నుండి జాప్యం ఎక్కడా జరగలేదు. 6 పాయింట్ ఫార్ములా క్రింద ఫండ్సు ఆనాటి ప్రభుత్వం ఇచ్చింది. ఈలోగా కేంద్రప్రభుత్వం మారింది మారిన తరువాత వారి ఆలోచన కూడా కొంత మారిన మాట వాస్తవమే. అంతే మన విషయంలో చిన్నచూపు చూడడం అని కాదు. వాళ్ళ ఆలోచన, పాలసీనిబట్టి కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమే. ఆ జాప్యం ఏమి జరిగినా కేంద్రప్రభుత్వం దగ్గర జరిగింది గానీ మన దగ్గర జరగలేదు. ఇప్పటికి కూడా మనకు రిలీజ్ చేస్తే లేప్స్ కాకుండా ఖర్చుపెట్టగలము. పి.జి. సూపర్ స్పెషాలిటీస్ ఇన్స్టిట్యూట్ విషయంలో నా దగ్గర సమాచారం లేదు. గౌరవసభ్యులు అనుమతిస్తే తరువాత అందజేస్తాను.

## Reduction of P.G. General Medicine Seats in Andhra &

## Nagarjuna University Areas

137—

*2293-(Q)-Q —Sarvasri Poola Subbaiah,(Markapur)P.V S Rama Rao (Amalapuram) and Ch Vittal Reddy (Narsapur) —Will the Minister for Health and Medical be pleased to state

(a) whether the number of P. G. General Medicine seats in Andhra and Nagarjuna University areas have been reduced that the number in the year 1976—77,

(b) if so, the reasons for reduction of seats, and

(c) the reason as to why they can not be increased to the original number; and

(d) whether they are going to increase in other branches also?

శ్రీ ఎ. మదన్ మోహన్ :—(ఎ) అవునండీ.

(బి) భారతీయ వైద్య మండలి సిఫారసు మేరకు సాధారణ వైద్యం స్పెషాలటీలో ఒక్కొక్క యూనిటుకు ఒక సీటు వంతున లోగడ ఉన్నట్లుగా, 1978-79లో వాటి సంఖ్యను మళ్లీ పూర్వపు స్థాయికే తగ్గించడం జరిగింది.

(సి) భారతీయ వైద్య మండలి సీట్ల సంఖ్యను ఏ మాత్రం పెంచడానికి అనుమతించదు.

(డి) లేదండీ.

శ్రీ కొరటాల సత్యనారాయణ :— సీట్లు తగ్గింపుకు కారణాలు ఏమిటి? ఏవిధమైన అదనపు వ్యయం లేకుండా ఇంతకుముందు ఉన్న సీట్లను ప్రభుత్వం ఎందుకు తగ్గించింది? ఏ ఏ సీట్లు తగ్గించింది? విద్యార్థుల ప్రదర్శనచేస్తున్న పెద్దల ప్రదర్శనచేస్తున్న ఉన్నాయి వాటిని దృష్టిలో పెట్టుకొని జనరల్ బ్రాంచ్‌కు పెంచడానికి అంగీకరిస్తారా?

శ్రీ ఎ మదన్‌మోహన్ :— ప్రశ్న ప్రత్యేకంగా ఆంధ్ర, రంగరాయ, గుంటూరు మెడికల్ కాలేజీ విషయంలో అడిగారు, 1976-77లో యూనిట్‌కు ఒకటికి బదులుగా రెండుకు పెంచిన మాట వాస్తవం 1978-79 వచ్చేవరకు తగ్గించే అవసరం ఎందుకు వచ్చింది అంటే ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వారు దానిని అంగీకరించ లేదు పర్ యూనిట్ వన్ సీట్ ఇన్ జనరల్ మెడిసన్ అన్నారు. వారు ఒప్పుకోందే మనం పెంచినా గానీ వారు దానిని రకగ్నయిజ్ చేయరు అందుకని ఆ మధ్యన పెంచిన సీట్లను మళ్ళి తగ్గించుకున్నాము ఇండియన్ మెడికల్ కౌన్సిల్ వారి ఆదేశానుసారంగా తగ్గించడానికి వేరే మార్గం లేకపోయింది. అందుకని తగ్గించడం జరిగింది.

శ్రీ కొరటాల సత్యనారాయణ :— ఇంతకుముందు విద్యార్థులు ఆందోళన చేయడం ప్రభుత్వం ఆమోదించడం జరిగింది ఇతర రాష్ట్రాలలో ఎలా ఉన్నది వారిని చెప్పమనండి. ఇతర యూనివర్సిటీలలో ఎలా ఉన్నది చెప్పమనండి. గుంటూరు మెడికల్ కాలేజి విషయం వారు చెబుతున్నారు అక్కడి మెడికల్ కాలేజిలలో ఉన్న విద్యార్థులు సమ్మె చేయడం, ఆందోళన చేయడం, అప్పుడు మంత్రి, డైరక్టర్సు కూర్చుని ఒక అంగీకారానికి రావడం జరిగింది. ఆ అంగీకారాన్ని అమలు జరపాలి ఇదే నిష్పత్తి మెడికల్ కౌన్సిల్ వారు అంగీకరించ లేదు అని చెబుతున్నారు. ఇదే నిష్పత్తిని ఇతర రాష్ట్రాలలోని కాలేజిలలో ఎలా అమలు జరుపుతున్నారు?

Sri A Madan Mohan —I have no information whatsoever about the number of seats in other seats, If the hon Member provide me with the information that the number of seats are more in other states compared to our state, I will certainly examine it.

Special ward Rooms in K G. Hospital, Vizag.

138—

*2283-(X) Q —Sri Ch, Parasuram Naidu (Parvathipuram):— Will the Minister for Health and Medical be pleased to state :

(a) the number of special ward rooms that are available at the K G Hospital, Visakhapatnam,

(b) the corresponding number of paying rooms available in special wards in the Osmania Hospital and the Gandhi Hospital, Secunderabad,

(c) when were the special ward rooms in K. G Hospital constructed; and

(d) whether urgent steps will be taken to add sufficient large number of such rooms?

శ్రీ ఎ మదన్ మోహన్ ,—(ఎ) విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రి స్పెషల్ వార్డులో 37 గదులుఉన్నాయి.

(బి) స్పెషల్ వార్డులో పైకం చెల్లించడం ద్వారా లభ్యమయ్యే గదుల వివరాలు ఈ క్రింది తెలియజేయబడినాయి :—

| | | |
|---|---|---|
| ఉస్మానియా జనరల్ ఆసుపత్రి | .. | 78 గదులు |
| గాంధీ ఆసుపత్రి, సికిందరాబాదు | .. | 11 గదులు. |

(సి) విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రి స్పెషల్ వార్డులోని గదులు 1948-1966 సంవత్సరాలలో ఏర్పాటు చేయబడినాయి.

(డి) తగిన నిధులు లభ్యమయినపుడు, అవసరమైనన్ని ఎక్కువ గదులను ఏర్పాటు చేయడానికి గల ప్రతిపాదనలను పరిశీలించడం జరుగుతుంది.

శ్రీ ఎస్. అళ్వారు దాసు:— రాష్ట్రంలో రెండవ ప్రధాన నగరమే 9-00 a
కాకుండా విశాఖపట్టణం దక్షిణాదిని ప్రసిద్ధి చెందిన కె జి హాస్పిటలు ఉన్న చోటు. అక్కడ ఉండే స్పెషల్ రూమ్స్ ఎప్పుడో స్వతంత్రానికి పూర్వం ఏర్పాటు చేసినవి. 1966లో ఇందిరా గాంధీ గారి కోసం రెండు రూములు కలిపి ఎ-క్లాసుగా తయారు చేసారు. మంత్రిగారు స్పెసిఫిక్‌గా హామీ ఇవ్వాలి ఎన్ని గదులు కట్టడానికి ప్లాను ఉంది? ముఖ్యమంత్రిగారు విశాఖపట్టణం వచ్చినప్పుడు మల్టి-పర్పస్ బిల్డింగ్ స్పెషాలిటీల కోసం కార్డియాలజికి చేస్తామని అన్నారు. మేము రిప్రెజెంటేషన్లు ఇచ్చాము. నేను 100 పేజీలతో మెమొరాండం సబ్‌మిట్ చేసాను ఐదు హాస్పటల్సు ఇంప్రువ్‌మెంటు గురించి అడిగాను దీనిపై ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ ఎ. మదన్ మోహన్.— 1948 నుంచి 1966 వరకు పెంచని మాట నేనే ఒప్పుకున్నాను అందులో క్రొత్త ముచ్చట ఏమీ లేదు. రిసోర్సెస్ లేనందువల్ల చేయలేకపోయాం. కె జి.హాస్పటలును అభివృద్ధి చేయాలనే విషయలో గౌరవ సభ్యులకు ప్రభుత్వానికి ఎటువంటి భేదాభిప్రాయం లేదు నేను చూచాను. ఒక మీటింగు జరిగింది. సూపరింటెండెంటును పిలిపించి సెక్రటరీ గారితోను

మాట్లాడడం జరిగింది. ఇటువంటి పనులు ప్రజలనుంచి నిధులు సేకరించినప్పుడు సాధ్యమవుతుంది. మొత్తం ప్రభుత్వమే చేసే పరిస్థితి లేదని గౌరవ సభ్యులకు ఇతరులకు చెప్పడం జరిగింది శాసనసభ సమావేశం ఐన తరువాత ప్రత్యేకంగా కె జి హాస్పటలు విషయంలోను రెండు మూడు ఇతర హాస్పిటల్సు విషయంలోను అక్కడకు వెళ్ళి అక్కడ ఉండే అధికారులతోను అనధికారులతోను సంప్రదించి పూర్తి సహకారం తీసుకుని ప్రభుత్వమునుంచి వచ్చే నిధులను ప్రజల నుంచి వచ్చే నిధులను కలిపి అతి త్వరలో వీలైనంతవరకు మేలు చేసుకుందామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. ఆళ్వారుదాసు :—ఉపన్యాసం కాదు కావలసింది. స్పెసిఫిక్‌గా మాకు సమాచారం కావాలి. నేను మెమొరాండం సబ్‌మిట్ చేసి సంవత్సరమైనది. ముఖ్యమంత్రిగారు వాగ్దానం చేసారు ఎన్ని గదులు కట్టదలచుకున్నారో ఒక ప్లాను లేదా ? హైదరాబాదులోని హాస్పటల్సు అన్నింటిలోను చేయడం లేదా ? డబ్బు లేదని సమాధానం చెబుతున్నారు. No brick was added to the King George Hospital, Visakhapatnam after independence

ఇంకా ఆలోచిస్తున్నారా ? మొన్న ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వాగ్దానం సంగతి ఏమిటి ? ఇంకా ఏమిటి ఆలోచిస్తున్నారు ?

Sri A Madan Mohan —I do not agree with the Hon'ble Member. Government is really anxious to improve the hospital and it is trying to do so.

శ్రీమతి కె. ప్రభావతమ్మ .—బడ్జెటు వైపు ఒక క్షణం చూస్తే మెడికల్ డిపార్టుమెంటుకు ఎలాట్ చేసినది 2 శాతం ఉంటుంది. అందులో ఎస్టాబ్లిష్‌మెంటుకు ఎంత, మెడిసిన్స్‌కు ఎంత, ఇంకా ఇంప్రూవ్‌మెంట్సు ఏమి చేస్తారు ? మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని స్పెషల్ ఫండ్స్ ఏమైనా ఎలాట్ చేయించేట్లు ప్రయత్నం చేస్తే బాగుంటుంది. మంత్రిగారు ఏమంటారు ?

Sri A. Madan Mohan :—That is a seperate question. I am alive to the situation.

శ్రీ ఎల్. ఈశ్వరరావు (గుంటూరు-I) :—పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు కలిపి గుంటూరు హాస్పిటలు ఉంది. దాని ఇంప్రూవ్‌మెంటుకు మార్గాలు అన్వేషించాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మదనమోహన్ :—మంచిది.

శ్రీ ఎస్. నరసింహారెడ్డి:— సికిందరాబాదులోను గాంధీ హాస్పటలుకు రద్దీ ఎక్కువైనది. ముందు ఓపెన్ స్పేస్ కొద్దిగా ఉంది. హాస్పిటలు ఎక్స్‌పాన్షన్ చేసే కార్యక్రమం ఉందా?

శ్రీ ఎ. మదనమోహన్ — ఉంది. ఇక్కడ కాని కె. జి. హాస్పటలుకు కాని ప్లాన్సు ఉన్నాయి. పైసలకోసం ఎదురు చూస్తున్నాం. పైసలు అందగానే మొదలు పెడతాము.

శ్రీ పి వెంకట్రావు (న్యూజివీడు) — పబ్లిక్ డొనేషన్లు వస్తే డెవలప్ చేస్తామని మంత్రిగారు చెప్పారు ఇదివరకే మేము అబ్జక్షన్ రైజ్ చేసాము విశాఖ పట్టణం డెవలప్ చేయాలంటే డొనేషన్లు కావాలి. విజయవాడకు కావాలి. తిరుపతికి కావాలి హైదరాబాదులోని హాస్పటల్సుకు మాత్రం డొనేషన్లు అక్కరలేదు. ఈ రకమైన డిస్పారిటీ చాలా సంవత్సరాలుగా జరుగుతోంది ఈ ధోరణిని వదిలిపెట్టి డెవలప్ చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ ఎ మదనమోహన్ —గౌరవ సభ్యులకు తెలియనిది కాదు.

The hon'ble Member, without understanding the situation, trying to attribute motives and motivations.

అన్ని ప్రాంతాలలోను పబ్లిక్ కంట్రిబ్యూషన్ అనేది పెట్టాం మలకపేట హాస్పటలుకు ఒక పిల్లల వార్డు పబ్లిక్ కంట్రిబ్యూషన్‌తో పెట్టడం జరిగింది. నీలోఫర్ హాస్పటలులో కూడా అంతే. కేపిటల్ డెవలప్‌మెంటుకు అదనంగా 10 కోట్లు ఉండడంవల్ల నైజాం ఆర్థోపెడిక్ హాస్పటలు ఆరు సూత్రాల పథకం క్రింద మొత్తం రాష్ట్రానికి చెందినది అయినందువల్ల అక్కడ ఖర్చు చేయడం జరిగింది అది కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. మేము ఇక్కడ తీసుకోవాలి, అక్కడ తీసుకోవద్దు అనేది లేదు.

శ్రీ జి. నాగేశ్వరరావు —ఖర్చు చేసే డబ్బు అంతా హైదరాబాదు, విశాఖపట్టణం వంటి పట్టణాలలో ఖర్చు చేస్తున్నారు. పొన్నూరు వంటి తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పటల్సుకు డొనేషన్లు లేకుండా చేసే అవకాశం లేదా? అక్కడ బలహీన వర్గాలు, వ్యవసాయ కూలీలు ఎక్కువగా ఉంటారు.

Several representations were made to the Government What is the action taken on those representations ?

Sri A Madan Mohan :—That is a seperate question

శ్రీ డి చినమల్లయ్య —రెండు మూడు సంవత్సరాల క్రితం ప్రతి సమితికి అదనంగా—

మిస్టర్ స్పీకర్ :—కింగ్‌జార్జి హాస్పటలుకు సంబంధించిన ప్రశ్న. సమితులకు సంబంధం లేదు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :—మొదట సంబంధం లేని ప్రశ్నలు వేయడానికి అవకాశం ఇచ్చారు. మిగతావారు కూడా ఆ రైట్‌ను ఉపయోగించదలచుకున్నారు.

మిస్టర్ స్పీకర్ :—సంబంధం లేనివి అడిగితే సరైన సమాధానం రాదు.

శ్రీ పి. చిన్న (విజయవాడ-పశ్చిమం):—విజయవాడ హాస్పటలులో బెడ్స్ ఎన్ని పెంచారు ?

మిస్టర్ స్పీకర్ :—కె. జి. హాస్పటలుకు, జంట నగరాలకు సంబంధించి ఏదైనా ఉంటే వేయండి.

Sri A Madan Mohan:— This question is not confined to twi cities but it is confined to King George Hospital, Visakhapatnam.

Mr Speaker:— Why can't you say that in the beginning itsel You are going on giving answers They are asking number of othe questions You could have told 'no' it is not pertaining to the pre sent question'

శ్రీ ఎమ్. ఆదెయ్య:— కెజిహెచ్ ప్లాన్స్ ఉన్నాయి అన్నారు. ఎన్ని దులు వేయాలని ప్లాన్ ఉందో వివరాలు చెప్పండి ఎప్పుడు కట్టినా, అసలు కట్ట పోయినా పరవా లేదు.

శ్రీ ఎ మదన మోహన్:— ప్లాన్స్ లేక కాదు. గౌరవ సభ్యులకు సమాచారం అందచేస్తాను.

Tourist Centre at Kailasakona Water Falls

139—

*2680 Q —Sri K B Siddaiah:— Will the Minister for Tourism be pleased to state.

(a) whether there is any proposal to open a Tourist Centre a Kailasakona Water Falls in Puttoor Taluk, Chittoor District, and

(b) if not, will the Government consider to open the touris centre?

Minister for Tourism (Smt. Roda Mistry): Sir, The proposal to develop Kailasanathakona as a Tourist spot is under consideration o the Department of Tourism

(b) Does not arise

9-10 a.m. శ్రీ కె. బి. సిద్ధయ్య —ఇది ఎన్ని రోజులుగా కన్సిడరేషన్‌లో వున్నది ఎప్పుడు ఈ పథకాన్ని చేపడతారు? ఇది చాలా ముఖ్యమైన కేంద్రం. 365 రోజులు జలపాతం వున్నది. ఆంధ్ర ప్రాంతంలో ఉన్నవారిని, తమిళనాడులో ఉన్నవారిని చాలామందిని ఆకర్షింపజేస్తున్నది. చాలామంది జనం వస్తున్నారు. కనీస బస్ సౌకర్యం లేదు. పుత్తూరునుంచి నాగలాపురం మీదగా పిచ్చటూరు పోయే బస్సులు ఉన్నాయి. ఒక బస్‌ను అక్కడకు డైవర్టు చేసేదానికి ప్రయత్నం చేస్తారా?

*శ్రీమతి రోడామిస్త్రీ:—కైలాసనాథ్ కోన పిలిగ్రిమ్ సెంటర్ వున్నది. అది ఎండోమెంట్ మినిష్టర్ చేయాలి. టూరిజంలో రాదు.

Sir, even inspite of that we have done our best. The then Chairman of the Rayalaseema Development Board proposed three things for us to takeup. They are, construction of a rest house, construction of a meals-shed and transport facilities. Regarding construe of a rest house, we have asked for the land and the

Collector alienated the land and we even took the possession, but the former Managing Trustee of Kailasanathakona filed a suit against it and got Stay orders As soon as it is vacated, we will certainly take it up About the transport Sir, the road has been laid. As far as the meals-shed, we requested the Collector, for funds from S P C funds and he has already issued orders to the Zilla Parishad Secretary, Chittoor to allot Rs 25,000 to construct the meals-shed

Age of Retirement ot Teachers

140—

*456 Q—Sri K Govinda Rao (Anakapalli)·—Will the Minister for Education be pleased to state

(a) whether the Andhra Pradesh High Court have quashed the G O No 584 dated 25—5—76 and G O No 591 dated 28—5—1976 the Education Department wherein in the age of retirement of teachers in Private Aided Colleges in the State was reduced from 60 to 55 years;

(b) if so, whether the Government have issued any fresh orders in accordance with the judgment of the High Court referred to above;

(c) whether all the teachers who were petitioners in the High Court have been reinstated

(d) whether all of them are being paid salaries by the Managements, and

(e) if not, the reasons therefor?

విద్యాశాఖమంత్రి (శ్రీ బి. వెంకటరామ రెడ్డి) .—

(ఎ) లేదండి అనుబంధ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకుల పదవీ విరమణ వయస్సు 55 సంవత్సరాలుగా ఉండవలెనని ఆదేశిస్తున్న 25—5—76 తేదీగల విద్యాశాఖ వారి ఎం.ఎస్. నెం. 584 జి ఓ. మొదటి భాగాన్ని మాత్రమే హైకోర్టు కొట్టివేసింది.

(బి) లేదండి.

(సి) అవునండి.

(డి) అవునండి. ఒకరిద్దరికి తప్ప మిగతా వారందరికీ వేతనాలు చెల్లిస్తున్నారు.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎమ్ ఓంకార్ ·— హైకోర్టు వారుకొట్టి వేసిన మొదటి భాగం ఏమిటి? డి కి సమాధానం చెపుతూ ఒకరికి తప్ప అందరికి యివ్వబడతాయని అన్నారు. ఆ ఒకరికి యివ్వకపోవడానికి కారణం ఏమిటి?

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి :—హైకోర్టు వారు 55 సంవత్సరాల తరువాత రిటైర్ కావాలనే విషయాన్ని, వారు ఎక్స్‌టెండ్ చేయవచ్చుననే విషయం, 55 సంవత్సరాలు సూపర్‌యాన్యుయేషన్ అనే మాట కొట్టివేశారు. ఎవరైతే యిండివిడ్యుయల్ అప్లికేషన్స్ పెట్టుకొన్నారో వారి యిండివిడ్యుయల్ అప్లికేషన్స్ మీద కొట్టివేయడం జరిగింది. జనరల్ ఆర్డర్ పాస్ చేయలేదు. జె.కె.సి. కాలేజి, ఎన్.బి.కె.ఆర్. కాలేజి విద్యానగర్, నెల్లూరు, ఈ రెండు కాలేజివ్ వారు యిద్దరు టీచర్స్ విషయంలో క్లారిఫికేషన్ అడిగారు. దీనిలో రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టు యివ్వాలనా, అక్కర లేదా? వారికి మీరు గ్రాంట్ యిన్ ఎయిడ్ యిస్తున్నారా లేదా అని అలాంటి విషయాలు కొన్ని క్లారిఫికేషన్స్ అడిగారు. ఆ క్లారిఫికేషన్స్ యివ్వడం జరిగింది. ఆ తరువాత చర్య తీసుకుంటారు

శ్రీ ఓంకార్ :—58 సంవత్సరాల వయస్సు పదవి విరమణ అన్ని రాష్ట్రాలలో ఉంటోంది. ఈ ప్రభుత్వం ఉపాధ్యాయుల యొక్క విజ్ఞాపనను అనుసరించి 58 సంవత్సరాలకు పెంచడానికి ఆలోచిస్తున్నారా ?

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి :—లిబరలైజ్‌డ్ పెన్షన్ రూల్స్ అనేవి ఇంతకు ముందు గవర్నమెంట్ కాలేజెస్‌కు మాత్రమే ఉంటూ ఉండేవి. ఇప్పుడు ఎయిడెడ్ కాలేజెస్‌కు లోకల్ బోర్డు కాలేజెస్‌కు వర్తించడం వల్ల వచ్చే నెట్ డెఫిసిట్ ఎక్స్‌పెండిచర్ నూటికి నూరు శాతము గవర్నమెంట్ మీట్ అవుతూ ఉండడంవల్ల జి.ఓ.ఎమ్.ఎస్ నం. 584/76 సంవత్సరములో ఈ రకంగా వయో పరిమితి తగ్గించడం జరిగింది. అప్పుడున్నటువంటి రేషనేల్ ఏమి ఆలోచించారు అని ఆలోచిస్తే క్రొత్తగాపాస్ అయి డిగ్రి తీసుకొని వచ్చేవారు, అందరితోపాటు మీరు కూడ 55 సంవత్సరాలకు రిటైర్ అయితే బాగా ఉంటుందేమో, మాకు కూడ ఎంప్లాయిమెంట్ ఆపర్ట్యూనిటీస్ వస్తాయనే ఆకాంక్ష ఉండడం అనే దానిని మనస్సులో పెట్టుకొని చేశారేమో. ఏ రేషనేల్‌ను అబ్జర్వ్ చేశారో గాని యిది పరిశీలనలో వున్నది. అయితే సుప్రీంకోర్టుకు అప్పీల్ చేసి ఉన్నాము కాబట్టి తరువాత నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. ఇవన్నీ సక్రమంగా పరిశీలన చేస్తున్నాము. ఇతర రాష్ట్రాలలో ఉండే సమాచారాన్ని సేకరిస్తున్నాము.

శ్రీ కొరటాల సత్యనారాయణ :— హైకోర్టుకు ఎప్పుడూ కొంత మంది యిండివిడ్యుయల్ కేసెస్‌లో వెడతారు. మొత్తంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ఎయిడెడ్ కళాశాలలో ఉండే ఉపాధ్యాయులు అంతటా వెడితే అమలు జరుపుతాముఅంటే యిది న్యాయమా? హైకోర్టు వారుఅమలు జరుపమంటేస్పష్టమైన అభిప్రాయం చెప్పింది, 58 సంవత్సరాలవరకు యివ్వవచ్చునని. వెళ్ళిన వారందరికి యిచ్చాము అని చెపుతున్నారు. వెళ్ళలేనటువంటి ఆ ఉపాధ్యాయుల పట్ల కూడ ఆదరణ చూపించి ఆ ఉత్తరువును రద్దు చేసి ఎందుకు ఉదారంగా ప్రభుత్వం ఆలోచించదు ?

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి :— ప్రభుత్వానికి ఉదారం అయితే వున్నది. గాని 55 సంవత్సరాలకు సంబంధించినంతవరకు జి.ఓ వల్ల ఎవరైతే ఎఫెక్టు అయినారో వారు యిండివిడ్యుయల్‌గా హైకోర్టుకు పోయి రిట్ వేసి ఉన్నారు. ఇండివిడ్యుయల్‌కు అప్లయి అవుతుంది కాబట్టి అది చేయడం జరిగింది. ఈ జి.ఓ.ను పాస్

చేసిన తరువాత సుప్రీంకోర్టుకు అప్పీల్ చేయడం జరిగింది సుప్రీంకోర్టు నిర్ణయం అయిన తరువాత ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది ఈ లోపున కొంత సమాచారం సేకరించి పునః పరిశీలన చేయడానికి ఆలోచిస్తున్నారు తుది నిర్ణయం ఇంకా జరగలేదు

శ్రీ వి శివరామకృష్ణారావు .—జడ్జిమెంటులో ఒక పోర్షన్ కొట్టి వేశారు. ప్రిన్సిపుల్ పోర్షన్ అదే 55 సంవత్సరాల వయః పరిమితి చెల్లదు అని. ఇండివిడ్యుయల్ గా పోనీయండి. జనరల్ గా పోనీ ఉంచండి. ప్రిన్సిపుల్ పోర్షన్ కొట్టివేసి జడ్జిమెంట్ ఇచ్చారు ఆ జడ్జిమెంట్ చదువుతారా? జనరల్ గా గవర్న మెంట్ యాక్సెప్ట్ చేస్తుందా?

Sir, will the portion of the Judgement which they have struck-down be read out to the House?

శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి .— చాల పేజీలు ఉన్నది జడ్జిమెంట్

శ్రీ వి. శివరామకృష్ణారావు (బద్వేల్) - ఏదైతే కొట్టివేసినారని అంటున్నారో అది మాత్రమే చదవండి.

Sri B Venkatram Reddy —Sir, "the last contention is that the petitioners herein having been entered in the service on the footing that they will be continued in service till they attain the age of 60 years, not only according to the terms of the contract but according to the Rules of the University to which the College is affiliated contend that their age of retirement should not be suddenly reduced to 55 years. They submitted that it is impossible for them at this age to get another job and they would be put to considerable misery and hardship. On the other hand the Learned Advocate General submitted that in order to compensate them for the sudden reduction at the time of retirement, they are being given benefits by way of pension. While we agree with the petitioners that the sudden reduction in the age of retirement by 5 years is highly inequitable and resulting in considerable hardship to the teachers who had entered into service with a definite understanding that they would be retained until they attain the age of 60 years, we do not see, how, any question of estoppel arises in this case. There was no representation made by the Government at the time when they entered into service If there was any representation, it was by the College authorities or the University. Secondly, the regulation is passed in exercise of the power conferred under section 35—A of the Andhra University Act, as implemented. If the Legislature has the power to reduce the age of retirement no further question of estoppel will arise in the exercising of legislative power. We do not therefore consider it necessary to deal with the decision laid on the Petitioners, namely, Collector of Bombay VS Bombay Corporation, Union of India Vs Anglo Agencies, A S Ram Reddy VS. Principal. Guntur Medical College; or the decision relied on by

the Advocate General in C. Shankaranarayana Vs State of Kerala, to the effect that conditions of services can be changed under Article 309 and there is no question of estoppel or to the decisions held, that when a post is abolished, there is no question of estoppel. In the final result, as we are of the view that G. O. No 591 has no retrospective effect in its operation, so as to affect the age of retirement of teachers in service before the date of the G O The Writ Petitions have to be allowed They are accordingly allowed but in the circumstances without costs"

9-20 a.m Sri V Sivaramakrishna Rao ,— Sir, it is clearly mentioned the G. O has got no restrospective power ఆ జి.ఓ. పాస్ చేసిన దగ్గర నుంచి అది అప్లయ్ చేయవచ్చును గాని, అంతకు ముందు ఉద్యోగంలో వున్న వారిని 55 సంవత్సరాలకు తగ్గించడం గురించి హైకోర్టు నిశ్చితంగా తీర్పు యిచ్చింది. దానిని జనరలైజ్ చేసి ప్రభుత్వం ఎందుకు ఆలోచించకూడదు ?

Sri B Venkatrama Reddy :—Sir, the Govt has got the right to appeal to the highest authority of judicature and we have made an appeal and we have been waiting for the decision

శ్రీ ఇ. సుబ్బారావు (కాంచికచర్ల) :—హోటల్ రేట్సు విషయంలో ఒకరు కోర్టుకు వెడితే అందరికి వర్తించేటట్లు జనరలైజ్ చేసింది ప్రభుత్వం. ఇక్కడ ఎందుకని ఆ విధంగా చేయడంలేదు? ఇక్కడ వెళ్ళిన వారికే యిస్తాము అంటున్నారు అక్కడ హోటల్సు విషయంలో మొత్తం అందరికి వర్తించేటట్లు నిర్ణయం తీసుకున్నారు ? ఇక్కడ ఎందుకని అట్లా చేయడం లేదు ?

శ్రీ బి. వెంకట్రామిరెడ్డి : నేను ఆ క్వశ్చన్ ఫాలో కాలేదు

మిస్టర్ స్పీకర్ :—హోటల్ రేట్సు విషయంలో ఒకరు కోర్టుకు వెడితే ఆ తీర్పు అందరికి వర్తించేటట్లు జనరలైజ్ చేశారు. యీ విషయంలో ఎవరు వెడితే వారికే అంటున్నారు, ఎందుకని వారు అడుగుతున్నారు.

Sri B Venkatrama Reddy :—Sir, that depends upon the decision of the High Court.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (పరవాడ) : ఆ రెండింటికి తేడా వుంది. అది భోంచేసే విషయం, యిది యింకొకటి.

శ్రీ గౌతు లచ్చన్న (సోంపేట) :—ఒకరు కోర్టుకు వెడతారు వెడితే, కోర్టువారిచ్చిన తీర్పుప్రకారం, ఏ పాయింట్ పై తీర్పుచెప్పారో దానికి సంబంధించి వారు దరఖాస్తు పెడితే వారికే యిస్తాము, మిగతా వారికి కాదు అంటున్నారు. ఇది అందరికి వర్తించేటట్లు ప్రభుత్వం జనరల్ గా ఒక డెసిషన్ ఎందుకు తీసుకో కూడదు ?

శ్రీ బి. వెంకట్రామిరెడ్డి :-అధ్యక్షా, తమకు తెలుసు! హైకోర్టు కొన్ని విషయాలలో జనరల్ ఆర్డర్సు పాస్ చేస్తారు. కొన్ని విషయాలలో పర్టిక్యులర్ ఆర్డర్సు

పాస్ చేస్తారు ఈ విషయంలో పర్టిక్యులర్‌గా సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్ళాము కాబట్టి, వారి తీర్పు వచ్చిన తరువాత, అప్పుడు తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది

శ్రీ కె. సత్యనారాయణ :—హైకోర్టు జడ్జిమెంటులోని ప్రధానమైన పోర్షన్ మంత్రిగారు చదివారు ప్రభుత్వ నిర్ణయం సరికాదని హైకోర్టు స్పష్టంగా చెప్పింది. మేము సుప్రీంకోర్టుకు వెళ్లాము అంటున్నారు. సుప్రీంకోర్టుకు వెళ్ళడానికి మీకు అధికారం లేదని కాదు, ఇది న్యాయమా, కాదా అనేది ఆలోచించాలి న్యాయమయిన దానిని హైకోర్టు చెప్పిన తరువాతనయినా, ఆ తీర్పు ప్రకారం అమలుజరుపవచ్చునుగదా, అపీలు విత్‌డ్రా చేయవచ్చు. They can withdraw the appeal at any time and it is their discretion. So, let the Government withdraw the appeal and issue the general order.

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి :—అధ్యక్షా, హైకోర్టు వారు యిచ్చిన తీర్పు న్యాయబద్ధంగా లేదని, దానిపైన సుప్రీంకోర్టుకు పోవడం జరిగింది. సుప్రీం కోర్టు వారు గనుక హైకోర్టు వారు చెప్పింది న్యాయం — అని అంటే అప్పుడు మాకు అబ్జెక్షన్ లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు (ఉదయగిరి) :—అధ్యక్షా, నిన్న హోటల్స్ విషయం వచ్చినప్పుడు మంత్రిగారు సభలో లేరు. ప్రభుత్వ ఉత్తర్వును సవాలుచేస్తూ వారు కోర్టుకు వెళ్ళడం జరిగింది. 11 మంది పిటిషన్‌దారులు, వారు కోర్టుకు వెళ్ళగలిగినవారయినప్పటికి, ఆ విషయంలో ప్రభుత్వం జనరలైజ్‌చేసి ఒక నిర్ణయం తీసుకుంది. వారు పెద్దవారు, వారంతా కోర్టుకు వెళ్ళగలిగినవారు, అయినప్పటికి వారి విషయంలో ప్రభుత్వం ఎంతో సానుభూతి చూపుతూ అందరికీ వర్తింపజేస్తూ నిర్ణయం తీసుకుంది ఇక్కడ కొంతమంది ఉపాధ్యాయులు వెడితే యీ ప్రిన్సిపుల్‌ని హైకోర్టు కొట్టివేసింది. ఇక్కడ మాత్రం ప్రభుత్వ జనరలైజ్ చేయడం లేదు పైగా మేము సుప్రీంకోర్టుకు అప్పీలుకు వెళ్ళాము అంటున్నారు. సుప్రీంకోర్టు తీర్పు వచ్చేప్పటికి చాలా టైము పడుతుంది కాబట్టి, సూత్రప్రాయంగానైనా నిర్ణయించి, సుప్రీంకోర్టు తీర్పు వచ్చేంతవరకు మీరు వారిని రిటైర్ చేయకుండా వుంచుతారా ? ఆ విధమైన ఆదేశాలు యిస్తారా ?

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి:—హోటల్ రేట్సుకు సంబంధించి వారు చెబుతున్న తీర్పు నేను చదివేంతవరకూ నేను యీ విషయమై ఏమీ చెప్పలేను.

Sri S. Alwar Dass :—Sir, It is a principle of natural justice, that conditions of services cannot be changed without the consent of the employees ఇది లీగల్ బాటిల్‌కు సంబంధించినది కాదు, హ్యూమన్ ప్రాబ్లెం. అయిదేళ్ళకు ముందే రిటైర్ చేసేస్తామంటే—అప్పటికి పెళ్ళిగాని కూతుళ్లు, కొడుకుల చదువులు మొదలయిన సమస్యలన్నీ వుంటాయి. దీనిని ఒక హ్యూమన్ ప్రాబ్లెంగా కన్సిడర్ చేసి వారు 60 ఏళ్ళవరకూ సర్వీసులో వుండేట్లుగా ఎలవ్ చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి:—అధ్యక్షా, ఈ హ్యూమన్ ప్రాబ్లెంకు వేరియస్ యాంగిల్స్ వుంటాయి. లిబరలైజ్డ్ పెన్షన్ వీరికి అప్లయ్ చేయాలనే ఉద్దేశంతో

దీనిని గవర్నమెంటు రెడ్యూస్ చేయడం జరిగింది. గవర్నమెంటు చేసిన నిర్ణయం ప్రాపరా లేక కాదా అనే విషయం అర్నెల్ జస్టిస్ ఆఫ్ ది సుప్రీంకోర్టు నిర్ణయించబోతున్నారు. ఈ విషయంలో గౌరవ సభ్యులు చెప్పినది కూడా వారు మనసులో పెట్టుకుంటారని నాకు తెలుసు. వారి నిర్ణయం కొరకు ఎదురు చూస్తున్నాము

శ్రీ గౌతు లచ్చన్న :— మంత్రిగారు చెప్పిన టెక్నికల్ పాయింట్ కరెక్టే కాని, హ్యూమనిటేరియన్ దృష్టితో, టీచర్స్ యొక్క ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని లీగల్ ఫైట్ యివ్వాలనే ప్రెస్టిజ్‌పై నిలబడకుండా, వారి అపీలును విత్‌డ్రా చేసుకుని ఒక జనరల్ ఆర్డరు యివ్వవచ్చునుగదా.

శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి :— నేను మనవిచేస్తున్నాను, హ్యూమనిటేరియన్ ఎప్రోచ్‌కు కూడా అనేక యాంగిల్స్ ఉన్నాయి, ముసలితనంలో ఉన్న వారికి వారు సానుభూతి చూపుతున్నారు యింకొకవైపున యంగ్ వారు చదువులు పూర్తి చేసుకుని, సర్టిఫికెట్సు పుచ్చుకుని బజారుల్లో తిరుగుతున్నారు. వారు ఫ్రస్ట్రేషన్ దృష్టిలో పెట్టుకొని, వారికి అవకాశం యివ్వాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

శ్రీ గౌతు లచ్చన్న :— మంత్రిగారు అనెంప్లాయ్‌మెంట్ ప్రాబ్లెం గురించి సానుభూతి చూపిస్తున్నారు. దానిని సాల్వ్ చేయాలంటే వందకు ఒక పర్సెంట్ చొప్పున పెరుగుతున్న యీ ప్రాథమిక పాఠశాలలను వందకు పది పర్సెంట్ పెడితే యిది సాల్వ్ అవుతున్నది అందుచేత, అనెంప్లాయ్‌మెంట్‌పై సానుభూతి వున్నదని చెప్పడానికి ముసలివారిపై కఠినత్వం చూపనక్కరలేదు ? ఆ విధంగా ప్రవర్తించనక్కరలేదు.

శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి :— కఠినత్వమేమీ లేదు.

Age Limit for the persons who Undergo Teachers Training

14 —

*1860 Q —Sri N. Raghava Reddy (Nakrekal) :—Will the Minister for Education be pleased to state:

(a) whether age limit has been reduced for the persons who undergo teacher's training;

(b) if so, the reasons therefor; and

(c) whether steps will be taken to increase the age limit again?

శ్రీ బి. వెంకట్రామ్‌రెడ్డి :—

(ఎ) అవునండీ. ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ సంస్థలలో ప్రవేశం నిమిత్తం గరిష్ట వయోపరిమితి 30 సంవత్సరాలనుండి 25 సంవత్సరాలకు తగ్గించబడింది.

(బి) ఇంటర్ మీడియట్ ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 16 సంవత్సరాలు పూర్తి అయివుంటాయి. గత ఏడెనిమిది సంవత్సరాలుగా ఉపాధ్యాయ శిక్షణ కోర్సులు

నిలిపి ఉంచబడ్డాయి ఈ రెండు అంశాలను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని శిక్షణ కోర్సుల ప్రవేశానికి గరిష్ఠ వయోపరిమితిని 30 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలకు తగ్గించింది

(సి) సాధారణ వయోపరిమితిని తిరిగి 30 సంవత్సరాలకు పెంచే ప్రతిపాదన ఏదీ ప్రస్తుతానికి లేదు. షెడ్యూల్డు కులాల షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు సంబంధించి మాత్రం వయోపరిమితిని 28 సంవత్సరాలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

శ్రీ ఎం. ఓంకార్ - చదువుకోంగానే ఉద్యోగాలు వచ్చేట్లుగా వుంటే యీ యిబ్బంది వుండదు అప్పుడు వీరి వయోపరిమితి పెంచవలసిన అవసరంలేదు. తమకు తెలుసు. ఏడెనిమిదేళ్లు ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫీసులో నిరీక్షణ లిస్టులో వుంచేతప్ప ఏమీ రావడం లేదు. ఇప్పుడు వున్న ఎంప్లాయిమెంట్ ఆపర్చునిటీస్ చాలా తక్కువగావున్న యీ ప్రత్యేక పరిస్థితిలో పూర్వపు సూత్రాన్ని యిప్పటికయినా పునరుద్ధరిస్తారా ? ప్రభుత్వానికి ఔదార్యం వుంది–అంటున్నారు ఉదరం మాత్రం కనబడుచున్నదిగాని, ఔదార్యమేమీ కనబడడం లేదు. ఇప్పటికయినా దీనిని రద్దు చేస్తారా ?

శ్రీ బి. వెంకట్రామ్ రెడ్డి — వారికి కనబడుతున్నది ఉదరమే మోగాని, నాకు కనబడుతున్నది మాత్రం ఔదార్యమే ఇంటర్ మీడియేట్ పాస్ కావడానికి మామూలుగా ఒక విద్యార్థి పదహారు సంవత్సరాలకు వస్తాడు, అనే అంచనాతో 16 సంవత్సరాలనుంచి 25వ సంవత్సరం వచ్చేంతవరకూ 9 సంవత్సరాలవరకు వారికి అవకాశం యివ్వడం జరిగింది ఈ 9 సంవత్సరాలూ చాలవు అని అనుకుంటే ప్రభుత్వాన్ని కన్విన్స్ చేస్తే–వారిష్టం, దానికి నేనేమీ చెప్పలేను. కాబట్టి యిందులో అన్యాయమేమీ లేదని నేను భావిస్తున్నాను

శ్రీ పి. జనార్దనరెడ్డి :—ఈ వయో పరిమితి అన్నది ట్రెయినింగ్ లేకుండానే ఉపాధ్యాయులుగా పని చేస్తున్న వారికి వర్తిస్తుందా ?

Sri B. Venkatram Reddy :—At the moment I don't have the answer.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి —ముఖ్యంగా ఈ టీచర్సు ట్రెయినింగుకు ఇనిస్టిట్యూట్స్ సౌకర్యాలు తక్కువగా ఉన్నాయి. ఇంటర్ మీడియట్ 16 సంవత్సరాలకు పాస్ కానివ్వండి లేక 20 సంవత్సరాలకు పాస్ కానివ్వండి. వారు అప్లయిచేస్తే ఎడ్మిషన్కు అవకాశాలు లేవు. ఈ 30 సంవత్సరాల వయస్సును 25 కు తగ్గించవలసిన అవసరం లేదు. దీని దృష్ట్యా యీ పరిమితిని పెంచే దానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి .— ఇప్పుడు 16 సంవత్సరాల వయస్సుకు ఇంటర్ మీడియట్ ప్యాసయి ఉంటాడని అనుకొని ఆ తరువాత 25 సంవత్సరాలకు ట్రెయినింగుకు రావడానికి అవకాశం వుంది. 7, 8 సంవత్సరాలు అసలు టీచర్సు

ట్రెయినింగు కోర్సులు ఏర్పాటు చేయడం జరగలేదు 7, 8 సంవత్సరాల తరువాత ఏర్పాటు చేయడం జరిగింది. 30 సంవత్సరాలు అంటే లాంటిట్యూడ్ ఆఫ్ ఏజ్ ఎక్కువ అవుతుందనే ఉద్దేశముతోనే గినిని తగ్గించడం జరిగింది 25 సంవత్సరాలు సరిపోతుందని, 30 సంవత్సరాల దాకా యిచ్చినట్లయితే దీనివల్ల యిబ్బంది వుంటుందేమోనని 30 ఏళ్ళ అతను టీచరు ట్రెయినింగుకు రావడం యిబ్బందిగా ఉంటుందేమోనన్న ఉద్దేశముతో వున్న వయో ప్రమాణాలను, ఇప్పుడు చేరుతున్న విద్యార్థుల వయో ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని తగ్గించడం జరిగింది

శ్రీ శ్రీనివాసరావు — ట్రెయినింగు లేకుండా చాలా మందిని ఉపాధ్యాయులుగా అప్పాయింటు చేస్తున్నారు. ఇనిస్టిట్యూషన్స్ పర్మిషన్ ఇచ్చి వారికి ట్రెయినింగుకు అవకాశం వస్తోంది ఇంటర్ మీడియట్ పాసయి టీచర్స్‌గా వుంటూ ట్రెయినింగు కాని వారికి ఈ వయో పరిమితి పెట్టడంవల్ల ఏ ఉపాధ్యాయునికైనా నష్టం కలుగకుండా ఉన్నదనేది చెప్పగలుగుతారా?

శ్రీ బి. వెంకట్రాంరెడ్డి —ఇన్ సర్వీసు టీచర్స్‌కి మాత్రం ఏమయినా అలాంటి ఇబ్బంది ఉంటే తప్పకుండా పరిశీలన చేస్తాము.

శ్రీ యస్. జైపాల్‌రెడ్డి. —7, 8 సంవత్సరాలు ఈ ఫెసిలిటీస్ లేవని మంత్రి గారు స్వయంగా ఒప్పుకున్నారు ఫెసిలిటీస్ లేని సందర్భములో వయో పరిమితి తగ్గించే సమస్య ఎట్లా ఉత్పన్నమవుతుంది? వయోపరిమితి తక్కువ ఉంటే ఎక్కువ చేయాలి.

శ్రీ బి వెంకట్రామరెడ్డి —హార్డ్ షిప్ లేదనే ఉద్దేశముతో ఉన్నాము. హార్డ్ షిప్ ఉందని, కన్విన్స్ చేస్తామని గౌరవసభ్యులు చెపితే తప్పకుండా పరిశీలిస్తాము

Sri S. Jaipal Reddy . —What is the other mothod by which we can convince? We are all convinced that there is a need to restore the original age limit.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:—ఇప్పుడు 25 సంవత్సరాలు లోపుగా ఉన్నటువంటి వారు ఉన్న వసతిని ఉపయోగించుకోడానికి మేగ్జిమమ్ నంబరు వస్తున్నారా లేదా అనేది క్రయిటీరియన్. మేగ్జిమమ్ నెంబరు ఉన్న వసతిని ఉపయోగించుకోడానికి వస్తున్నప్పుడు అటువంటివారికి తప్పని సరిగా ప్రప్రథమ అవకాశం ఇవ్వడం అనేది ప్రభుత్వం యొక్క కనీస ధర్మం. 25 సంవత్సరాల వారు రానప్పుడు 30 సంవత్సరాల వారి గురించి ఆలోచించాలి గాని, అంతకు లోపుగా వయస్సు ఉన్నవారు వస్తున్నప్పుడు మేగ్జిమమ్ బెనిఫిట్ వారికి ఇవ్వాలికదా?

Sri S. Jaipal Reeddy ;—The criteria should be to provide opportunities to all those young people who could not avail of the opportunities, because the scheme was not obtaining at that time. In view of large degree of unemployment obtaining any number of boys under 25 are also available.

శ్రీ బి. వెంకటూ్రామ రెడ్డి:—ఎక్కువ మందికి ఫెసిలిటీస్ కల్పించాలి అంటే ఐటీఐలో సీట్సు పెంచాలి కాని వయో పరిమితి పెంచితే మాత్రం వీలుకాదు.

శ్రీ వెంకటేశ్వర రావు :—ఉపాధ్యాయులకు శిక్షణ యిచ్చేందుకు ప్రభుత్వ స్థాయిలో తగిన వసతులు సమకూర్చని పరిస్థితుల్లో ప్రయివేటు వ్యక్తులు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేస్తే వాటికి ప్రభుత్వం రికగ్నిషన్ ఇవ్వడంలో ఎందుకు జాప్యం చేస్తోంది?

Sri B Venkatram Reddy :—Although it is a separate question- రికగ్నిషన్ ఇవ్వడం మంచిదా కాదా అన్న విషయాన్ని ప్రభుత్వం సమగ్రంగా ఆలోచిస్తున్నది. తరువాత ఒక నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది

Detention of Students in X Class by H M of Doppalapudi Z P. High School

142—

*941 Q —Sri S Jaipal Reddy:—Will the Minister for Education be pleased to state

(a) whether the D E Os have been asked to stipulate targets for pass in X Class for the different schools in their jurisdiction, and

(b) whether the Head master of Doppalapudi Z P High School of Ponnur taluk of Guntur district detained 4 students in X Class to secure the target of passes prescribed ?

శ్రీ బి వెంకట్రామరెడ్డి . — (ఎ) అవునండి.

(బి) లేదండి.

శ్రీ యస్ జైపాల్ రెడ్డి — 'ఎ' కి ఔనండి అని చెప్పారు. ఈ పెరసెంటేజ్ పాస్‌కు టార్గెట్సు ఫిక్స్ చేశారు. ఏ సందర్భములో ఫిక్స్ చేశారు. 'బి' కి లేదండి అన్నారు, ఈ సమాధానం ఎక్కడ నుంచి వచ్చింది ?

శ్రీ బి వెంకట్రామరెడ్డి —'ఎ' కి సంబంధించినంతవరకు గతములో రెండు మూడు సంవత్సరాల క్రితం జిల్లా విద్యాశాఖాధికారులు అందరూ సమావేశమై విద్యాలయాలలో సరైనటువంటి సంఖ్యలో విద్యార్థులు ఉత్తీర్ణులు కావడం లేదని, 10 వ తరగతి పరీక్షలలో కొన్ని చోట్ల రిజల్ట్సు 'నిల్' వస్తున్నాయని ఈ స్టాండర్డ్సు పెంచాలి అని ఉపాధ్యాయులకు కొన్ని టార్గెట్సు పెడితే బాగుంటుందనే ఉద్దేశముతో ఇంత మంది కన్నా తక్కువ పాస్ అవకూడదనే మాట చెప్పడానికి వారికి కొంచెము ప్రోత్సాహము ఇవ్వాలని, ఒక డిటరెంట్ ఫీలింగు ఉండే దానికి ఏర్పాటు చేయడం జరిగింది ఒక పెరసెంటేజి ఫిక్స్ చేసి ఇంత కన్నా తక్కువ పాస్ కాకూడదు, లేకపోతే చర్య తీసుకుంటామని మంచి ఉద్దేశముతో చేయడం జరిగింది.

'బి' కి సమాధానం ఎక్కడ నుంచి వచ్చింది అంటే ఆ స్కూలుకు సంబంధించిన హెడ్‌మాస్టర్‌ను ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఆయన కొంత మంది విద్యార్థులు పూర్‌గా ఉంటే ఆయన వారి పేరెంట్స్‌కు మీ పిల్లలు వచ్చే సంవత్సరం అపియర్ అయితే బాగుంటుందని చెబితే వారు ఇష్టపడిన విషయం తెలుస్తోంది. ఆయన మాత్రం డిటెయిన్ చేయలేదు. చేయలేదనేటువంటి మాట స్కూల్సు రికార్డ్సును బట్టి తెలుస్తోంది.

శ్రీ యస్. జైపాల్ రెడ్డి :—ఇప్పుడు ఎన్నో హైస్కూల్స్‌లో సైన్సు, లెక్కలు మొదలైన ఎసెన్షియల్ సబ్జెక్ట్సుకు టీచర్లు లేరు. టీచర్స్‌కు టార్గెట్స్ ఏమిటి ? ఈ డిటెన్షన్ అనేది ఎప్పుడూ ఇన్ రికార్డుగా ఫార్మల్‌గా దొరకదు. ఇన్‌ఫార్మల్ ప్రెషర్ వల్ల జరుగుతుంది. మంత్రిగారు సమాధానం చెప్తూ హెడ్‌మాస్టరు పేరెంట్సుకు చెపితే వారు ఒప్పుకున్నారు అంటే మరి ఆ సందర్భంలో What action is he contemplating against the Head-Master who exercised illegal pressures on parents and the students..,..

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి :—లేని టీచర్స్‌కి టార్గెట్స్ పెట్టే ప్రశ్నేమి ఉంది ? లేనిచోట్ల టీచర్సును వేయడానికి ప్రయత్నిస్తాము. ఉన్న టీచర్సుపైన టార్గెట్స్ పెడతాము. ఆ హెడ్‌మాస్టరు ప్రెషర్ చేశాడనే ఆధారం లేదు. హెడ్‌మాస్టరు వ్యక్తిగతంగా సలహా ఇస్తే తండ్రి తన ఇష్టంతో సంసిస్తానంటే ఏ ప్రశ్న లేదు. డిటెన్షను చేయకూడదనే మాట మేము చెప్పాము. డిటెన్షను చేయమని ఉత్తరువులు మాత్రం లేవు. ఈ పరిస్థితులలో కంప్లయింటుకు అవకాశాలు లేవు.

## Zoonoses Disease

143—

*2569 Q.—Sri A Eswara Reddy (Tirupati) :—Will the Minister for Agriculture be pleased to state :

(a) whether there is any proposal to undertake a programme to study Zoonoses (Diseases originally of animals transmitted to human beings like Rabies, Anthrax, Brucelloses and Tuberculosis of Bovine origin) by the A. P. Agricultural University in collaboration with Indian Council of Agricultural Research and Indian Council of Medical Research ; and

(b) the details of the project ?

వ్యవసాయ శాఖామంత్రి (శ్రీ వై. వెంకటరావు) : -(ఎ) లేదండీ.

(బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎ. ఈశ్వరరెడ్డి :—జునోసెస్ జంతువుల నుండి మనుష్యులకు వస్తోంది. రాబీస్ అనేటటువంటి వ్యాధి ఉంది. కుక్క కాని కరిస్తే నోట్లో నుంచి నురగ రావడం మనిషి చచ్చిపోవడం జరుగుతూ ఉంది. దానికి ఏంటీ రాబిస్ వేక్సిన్ ప్రభుత్వం ఇస్తే బాగుంటుందని దానికి ఏమైనా ఆలోచిస్తున్నారా ? లేకపోతే

వ్యవసాయ విశ్వవిద్యాలయం తరఫున రీసెర్చి ప్రాజెక్టు ఒకటి పెట్టి దానిలో ఈ జంతువులనుంచి మనుష్యులకు వచ్చే వ్యాధులు నిరోధించడానికి ఒక పరిశోధనా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారా ?

శ్రీ వై. వెంకటరావు :— గౌరవసభ్యులు చాల మంచి ప్రశ్న వేశారు. దీని మీద చాల తక్కువ రీసెర్చి జరిగింది. వ్యవసాయ విద్యాలయములో డిపార్టు మెంటు ఆఫ్ మెడిసిన్ అండ్ మీట్ హైజీన్ అనేది వుంది పౌల్ట్రి అండ్ మీట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ని ప్రభుత్వం పెట్టింది. 6 వ ప్రణాళికా కాలములో ప్రతి సంవత్సరం కొంతమంది డాక్టర్సు కావలసిన అవసరం ఎంతైనా వుంది. మీట్ సైన్స్. టెక్నాలజీ వేరు చేసి ఆ డిసిప్లిన్‌ని డెవలప్ చేయాలనే ఆలోచనతో అకడిమిక్ కౌన్సిల్ వారు ఒక రిజల్యూషన్‌ని పాస్ చేయడం జరిగింది. బోర్డు ఆఫ్ మేనేజిమెంటువారు అంగీకరించి గవర్నమెంటుకు పంపించారు, స్లాటర్ హౌసెస్ మోడరనైజేషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆలోచనలో వుంది. ఐ. సి. ఎ. ఆర్ కూడ దీనిని బలపచడం అవసరమని చెప్పారు. దీన్ని గురించి ఆలోచించి ప్రవేశపెట్టాలనే ఆలోచనలో వుంది. 9-40 a.m.

(Question No 144 postponed)

## SHORT NOTICE QUESTIONS AND ANSWERS

### Conversion of Government U. P School in Amberpet for Police Boys (Urdu Medium) into a Model Primary School

144-A : S. N Q. No 3933:— Sarvasri Sultan Salahuddin Owaisi, Mohammad Amanullah Khan and Syed Baqer Agha :—Will the Minister for Education be pleased to state :

(a) whether it is a fact that the Government have issued orders to convert the present Government U. P. School for Police Boys (Urdu Medium) Amberpet, into a Model Primary School ;

(b) whether it is also a fact that the orders passed in this connection by the Education Department are causing interference in Namaz and Deenyath, muslim personal law, violation of basic rights and secularism, financial complications and indirect force, to change the religion of Muslim students throngh Bhajan, Pooja and Kathas, and

(e) if so, the time by which Goverenment are going to cancel the orders and restore the earlier position of the said school ?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి :—(ఎ) అవునండి

(బి), (సి) అంబరపేటలోని పోలీసు బాలుర ప్రభుత్వ అప్పరు ప్రయిమరి పాఠశాలను మోడల్ పాఠశాలల జాబితానుండి తొలగిస్తూ ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. ముస్లిముల మతపరమైన హక్కులకు భంగం వాటిల్లలేదు అభ్యుదయ ప్రాథమిక విద్యా సంస్థకు చెందిన ఏ పాఠశాల అయినా ఆ సంస్థ క్రింద వుండడానికి యిష్టపడని ఎడల తొలగిపోవచ్చు. అది ఆ సంస్థలో తప్పని

సరిగా వుండాలన్న నిర్బంధం ఏదీ లేదు కనక సంస్థ నుండి విడిపోవడానికి పై పాఠశాలకు అనుమతి ఇవ్వబడింది.

شری امان اللہ خان (چندرائن گٹہ) :— عنبر پیٹ پولیس دوائر اس پرائمری اسکول کو ماڈل پرائمری اسکول میں تبدیل کرنے کے آرڈرس دیئے گئے ہیں - وہاں بھجن اور کتھا وغیرہ کیجاتی ہے - جو ایک لحاظ سے ہمارے پرسنل لا میں مداخلت کے برابر ہے - چیف منسٹر صاحب اور ایجوکیشن منسٹر صاحب نے کئی بار تیقن دیا کہ مزید اردو اسکول کھولے جائینگے - لیکن اسکے برخلاف اس اردو اسکول کو ختم کیا جارہا ہے -

Sri B. Venkatram Reddy :—I have already told the hon Member that this school is deleted from the list of Abhyudaya Patasala. At the same time I said that the Abhyudaya Patasala concept does not in any way affect the personal law of any religion. We have deleted from the list and it will be urdu primary school and the rights are protected

Sri S Jaipal Reddy .—He said somebody did not want the conversion of this school into model primary school. It is Government school Is it true that under the scheme of model primary school kathas, bhajans and poojas are being performed? This is the assertion or allegation made by the Member. The Minister is not giving any categorical answer If kathas and bhajans and poojas are not performed there can be no objection in turning an urdu school also into a model school.

Sri B Venkatram Reddy —We received a representation from the legislators. Hon. Members who have questioned now have given a letter, that it is the feeling of the parents of the urdu school children that they don't want this to be turned into a model school We never gave instructions that harikathas, bhajans and poojas to be conducted May be with wrong understanding they have written to us. When they don't want we do not want to compel them. If anybody wants to have their own Urdu Kuran reading and moral instruction we don't have objection at all There is no compulsion and we have not given any specfic instruction to that effect.

Sri S. Jaipal Reddy :—Originally when the scheme of model school was formulated teachers were being sent to Satya Saibaba public school. At that time raised objection saying that it is not a proper place for our teachers The point is whether the present scheme of model schools include such items as bajans, poojas and harikathas or of that matter religious ceremonies of other religions Our instruction which is given in public schools and in Government schools must be totally secular

Sri B. Venkatram Reddy —Moral instruction does not necessarily imply religious instruction. We are differentiating it. Mor

instruction is in no way connected with any religion There is no instruction to give impartation so far as harikathas, bhajans, poojas or other religious programmes are concerned Religous programmes are not to be performed Cultural programmes can be there, That does not pertain to religion at all We intend to protect the interests of secularism in all its essence

## Immunisation Training Programme in the State

144-B

S.N Q No 3936-G —Sri K B Chenna Mallappa (Rayadurg) - Will the Minister for Health and Medical be pleased to state

(a) the number of immunisation training programmes carried over in the state ,

(b) the number of children benefited from this programme especially in Rayalaseema parts . and

(c) whether there are any deaths due to this programme and if so, how many?

(శ్రీ) ఎ.మదన్ మోహన్ — (ఎ) వ్యాధి నిరోధక టీకాలు వేయడంకోసం విస్తృత పరచిన కార్యక్రమం క్రింద రాష్ట్రంలో ఒకే ఒక శిక్షణ కార్యక్రమం నిర్వహించ బడింది.

(బి) వివరణ సభా సమక్షంలో ఉంచబడింది.

(సి) లేదండి.

Statement showing the number of children benefited from Immunisation Programme during 1978–79 (upto December, 1978)

| | Tetanus Toxoid | Diptheria Pertassis Tetanus | Diptheria Tetanus | Small-pox Vaccinations |
|---|---|---|---|---|
| 1st dose | 4,12,639 | 5,10,653 | 7,12,800 | 10,01,129 |
| 2nd dose | 2,20,121 | 4,12,984 | 4,18,991 | |
| 3rd dose | 50,020 | 1,36,232 | | |
| Booster dose | .. | 13,203 | 17,204 | |

Achievement on Immunization programme in Rayalaseema Region—District–wise upto December, 1978.

| (1) | T.T (2) | D P.T. (3) | D T. (4) | P.V. (5) |
|---|---|---|---|---|
| 1. Anantapur | | | . | 54,933 |
| 1st dose | 21,546 | 35,041 | 50,108 | .. |
| 2nd dose | 13,633 | 31,344 | 37,026 | .. |
| 3rd dose | 2,271 | 9,326 | . | .. |

| (1) | (2) | (3) | (4) | (5) |
|---|---|---|---|---|
| Booster dose | | 52 | 170 | |
| 2. Chittoor | | | .. | 57,334 |
| 1st dose | 25,588 | 22,366 | 42,811 | |
| 2nd dose | 12,547 | 16,361 | 20,754 | |
| 3rd dose | 2,085 | 4,176 | . | |
| Booster dose | . | 537 | 65 | |
| 3 Cuddapah | . | | . | 40,083 |
| 1st dose | 11,478 | 34,171 | 33,411 | |
| 2nd dose | 5,491 | 17,808 | 18,285 | |
| 3rd dose | 488 | 6,201 | .. | |
| Booster dose | .. | 1,578 | 955 | |
| 4 Kurnool | | | . | 45,868 |
| 1st dose | 39,573 | 31,158 | 66,297 | |
| 2nd dose | 16,358 | 24,016 | 38,556 | |
| 3rd dose | 3,097 | 10,820 | . | |
| Booster dose | | 419 | 3,706 | |

శ్రీ కె. బి. చెన్నమల్లప్ప —మరణాలు జరిగినట్లు సభా దృష్టికి తీసుకువస్తున్నాను. దీనిపైన ఎంక్వయిరీ చేసి పర్టిక్యులర్స్ సేకరిస్తారా ?

Sri B. Venkatram Reddy·—According to the information no such thing has taken place. If the Member has any specific case in view he may pass it on to me and I will certainly see that an enquiry is conducted.

శ్రీ కె. బి. చెన్నమల్లప్ప: —నేను రిపోర్టు వ్రాయడంకాదు. సభాముఖంగా చెబుతున్నాను. ఒక కమిటీని అప్పాయింట్ చేసి వివరాలను సేకరిస్తారా ?

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— అంటు రోగాల వల్ల ఎంతమంది చనిపోయారు అనేది చెప్పాలి.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :—స్మాల్‌పాక్స్ వల్ల ఎవరు చనిపోలేదని మనవి చేశాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి .—తెప్రసీ, సిఫ్లిస్ కూడా అంటురోగాల క్రింద వస్తాయి కదా.

Sri B. Venkatram Reddy:—It is a general question.

శ్రీ కె. బి. చెన్నమల్లప్ప :—క్రెయినీస్ వచ్చి టీకాలు వేసినందువల్ల చనిపోయారని చెబుతున్నాను. సభాముఖంగా చెబుతున్నాను కనుక వివరాలను సేకరిస్తారా ?

శ్రీ ఎ. మదన్‌మోహన్ ·—లేదని చెప్పాను. వారి దగ్గర వున్న సమాచారమును అందచేస్తే తప్పకుండా ఎంక్వయిరీ చేయిస్తాను.

## CALLING ATTENTION TO MATTERS OF URGENT PUBLIC IMPORTANCE

re (1) Non-payment of H R A. to the Teachers working in Kovur, Nellore District

శ్రీ బి. వెంకటరామ రెడ్డి.— మునిసిపల్ పట్టణాల నుండి 8 కిలోమీటర్ల దూరంలోపల వున్న కార్యాలయాలలో పని చేసే ప్రభుత్వోద్యోగులందరూ పదు న్నర శాతం ఇంటిఅద్దె భత్యానికి అర్హులగుదురని 15-9-71వ తేదీన ఆర్థికశాఖ వారి 2277- పి పి -71-జి వో, లో ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది, పంచాయితి సమితి ఉద్యోగులు నాన్ గెజిటెడ్ ఉద్యోగులు అందరికీ ఈప్రయోజనం ఇవ్వబడింది కాని ఆ ప్రాంతంలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు మాత్రం 15-9-71 వ తేది లగాయితూ ఇంటి అద్దె భత్యం ఇవ్వబడలేదు ఉపాధ్యాయులందరూ ఆందోళన చెందుతున్నారు. కావున ఇది అత్యంత అవసరమైన విషయం ఇది నెల్లూరు మున్సిపల్ పట్టణం నుండి 8 కిలో మీటర్ల దూరం లోపల వున్న కోవూరు, నెల్లూరు జిల్లా, పడుగుపాడ, ఇనమడుగు, గంగవరం ఇతర స్థలాల లోని ఉపాధ్యాయు కు సంబంధించిన విషయమని గౌరవసభ్యులు శ్రీ వెంకయ్యనాయుడు, తదితరులు తెలియపరిచారు గౌరవనీయ సభ్యులు పేర్కొన 15-9-71 తేది నాటి ఆర్థిక పి సి. ప్రభుత్వ మెమో నెం. 2277-పి సి -71 - 1 లో ఈ విధంగా ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. పని స్థలం, ఇంటి అద్దె భత్యానికి అర్హత గలిగివున్న నగరము పట్టణమునకు సమీపంగా వుండి నగరం మునిసిపల్ పట్టణం లోపల నివశించడం అవసరమైన ప్రభుత్వోద్యోగులందరికి ఇంటి అద్దె భత్యం మంజూరు చేయవచ్చు. అయితే వారు ఈ క్రింది షరతులను సంతృప్తిపరచవలసివుంటుంది 9-50 a m

పని చేసే స్థలానికి ఇంటి అద్దె భత్యానికి అర్హత కలిగివున్న నగరంయొక్క మునిసిపల్ సరిహద్దుల పరిధికి మధ్యగల దూరం 8 కిలోమీటర్ల కన్నా మించి వుండకూడదు.

సిబ్బంది, ఉద్యోగ స్థలానికి దగ్గరలో నివాస వసతి లేని కారణంగా ఇంటి అద్దె భత్యానికి అర్హత వున్న నగరంలోపల నివశించడం తప్పనిసరి అయినందున అందులో నివసిస్తూ వుండాలి.

పై ఉత్తరువులు మెమో జారీ చేసిన తేది అనగా 15-9-71 నుండి వర్తింప చేయబడ్డాయి. పై మెమోలోని ఉత్తరువులు ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే వర్తిస్తాయని స్పష్టమవుతూ వుంది సదరు మేమోలో జారి చేయబడిన ఉత్తరువుల ప్రయోజనాలను 1-4-1977 నుండి ఎయిడెడ్ సంస్థలలో పని చేయు చున్న ఉపాధ్యాయులందరికీ ఆ షరతులకు లోబడి అవి వర్తింపచేస్తూ 2-5-1977 తేదీగల విద్యాశాఖ ఎం. ఎస్. నెం. 520 జి. ఓ. లో ఉత్తరువులు జారీ చేయబడ్డాయి. 18-6-77వ తేదీ గల విద్యాశాఖ ఎం.ఎస్. నెం. 647 జి. ఓ లోని 2-2- పేరాలలో సదరు ప్రయోజనాలు ఎయిడెడ్ సంస్థలన్నిటిలో పని చేయుచున్న బోధనేతర సిబ్బందికి కూడా 1-4-77 తేదీ నుండి విస్తరింప చేయబడ్డాయి. కొందరు శాసనసభ్యులు చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని 2-5-1977 తేదీ గల విద్యాశాఖ ఎం. ఎస్. నెం. 520 జి.ఓ. లో ప్రభుత్వం

జారీ చేసిన ఉత్తరువులను స్థానిక సంస్థల క్రింద జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులు, పురపాలక సంఘాల క్రింద వున్న పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులందరికీ వర్తింపచేస్తూ 11-8-77వ తేదీగల విద్యాశాఖ నెం. 2154-హెచ్-77-2 మెమోలో ప్రభుత్వం మరల ఉత్తర్వు జారి చేసింది. ఈ విధంగా 15-9-71 తేదీ గల ఆర్థిక పి.సి. మెమో నెం 2277-పి.సి-71-1 లో మొదట ప్రభుత్వోద్యోగులకు జారిచేసిన ఇంటి అద్దె భత్యం సౌకర్యం, 2-5-77 తేదీ గల విద్యాశాఖ జి.ఓ. ఎం.ఎస్ నెం 520, 18-6-77 తేదీ గల విద్యాశాఖ జి.ఓ. ఎం. ఎస్. నెం. 647, 11-8-77 తేదీగల 2154-హెచ్-77-2 ప్రభుత్వ మెమోల ప్రకారం స్థానిక సంస్థల క్రిందవున్న పాఠశాలల్లోని ఉపాధ్యాయులతో కలుపుకుని ఎయిడెడ్ సంస్థలలోని అందరు ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయేతర సిబ్బందికి వర్తింపచేయబడిన ఈ సౌకర్యం 1-4-1977 నుండి మాత్రమే వర్తిస్తుంది. కాని గౌరవ సభ్యులు అభిప్రాయపడినట్లు 15-9-1971 నుండి కాదు. గౌరవ సభ్యులు పేర్కొన్న నెల్లూరు పట్టణానికి 8 కిలోమీటర్ల పరిధిలోపల గల కోవూరు తదితర ప్రదేశాలలోని ఉపాధ్యాయులు పైన పేర్కొన్న షరతులకు లోబడి 1-4-1977 తేదీ నుండి ఇంటి అద్దె భత్యం చెల్లింపుకు అర్హులై వున్నారు. 15-9-71 తేదీ గల ఆర్థిక శాఖ పి.సి. శాఖ మెమో 2277-పి.సి.-71-1 లోని రెండవ నిబంధనను తొలగించవలసిందిగాను, నివాసం ఇంటి అద్దె భత్యం చెల్లింపుకు అర్హమైన పట్టణ పరిహద్దుల లోపల లేకపోయినా పట్టణ పరిధికి 8 కిలోమీటర్ల లోపలగల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బందికి ఇంటి అద్దె భత్యం చెల్లించవలసిందిగాను ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య, శాసన పరిషత్తులోని ఉపాధ్యాయ ప్రతినిధులు ఒక విజ్ఞాపనలో ప్రభుత్వాన్ని కోరారు. ఈ సౌకర్యం ప్రభుత్వ ఉద్యోగులకు, ఇతరులకు వర్తించనప్పటికి ఆర్థిక ప్రణాళిక శాఖ వారి సలహాపై ఈ విషయాన్ని 1-2-1979 తేదీన వేతనాలసవరణ కమీషనరు పరిశీలనకు పంపటం జరిగింది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు:— అధ్యక్షా, 15-9-71 న జి. ఓ. ఇష్యూ చేశారు. ప్రభుత్వోద్యోగులకు ఇవ్వాలన్నారు. విద్యాశాఖకు సంబంధించి 1-4-77 నుండి అమలు పరుస్తామన్నారు. ఇప్పటికి దాదాపు 6 సంవత్సరాలు అయింది. గత సంవత్సరం ఆగస్టు 8వ తేదీన కోవూరు, పడుగుపాడు, ఇనమడుగు గంగవరంలోని ప్రభుత్వోద్యోగులకు రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో 15-9-71 నుండి వర్తించేటట్లు గవర్నమెంటు ఆర్డరు జారి చేసింది. డబ్బు శాంక్షన్ చేశారు, ఉద్యోగులు డ్రా చేశారు, కాని పంచాయతి శాఖ సమితిలో పనిచేసే టీచర్సును మాత్రమె ప్లేస్ ఆఫ్ రెసిడెన్స్ నిబంధన వుండడం మంచిదికాదు. వారికి కూడా రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో 19-9-71 నుండి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. దీనిని పే కమీషన్‌కు నివేదించవలసిన అవసరంలేదు. ఆర్థికమంత్రిగారు మేము తప్పకుండా ఇంప్లిమెంటు చేస్తామని నాకు వ్రాతపూర్వకంగా పంపించారు. ఇప్పటికే చాలా అలస్యం అయింది. ఉపాధ్యాయ ప్రతినిధులకు మంత్రిగారికి కూడా వారి

పట్ల సానుభూతి వున్నప్పుడు వెంటనే రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్స్‌తో ఇస్తూ 8 కిలో మీటర్ల లోపు వున్నవారికి కూడా అందజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బి. సిద్దయ్య:— ప్రభుత్వం ఒక జి. ఓ. ఇచ్చినపుడు అన్ని శాఖలకు వర్తింపచేసి ఒక శాఖకు మాత్రమే వర్తింపచేయకపోవడానికి కారణం ఏమిటి? 1971 లో జి. ఓ. వస్తే 77 వరకూ ఎందుకు వర్తింపచేయకుండా విద్యాశాఖ వారు ఆలస్యం చేశారు? రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో సహా, వడ్డీతో సహా 1971 నుండి అందరి టీచర్సుకు వర్తింపచేసి ఇప్పించాలని కోరుతున్నాను.

ఈ షరతులు మిగతా డిపార్టుమెంటుకు లేనప్పుడు ఈ శాఖకు ప్రత్యేకమైన షరతులు పెట్టడం అన్యాయంగా ఉంటుంది కనుక ఈ షరతులు ఏమీ లేకుండా వారికి 1971 నుంచి ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను. 10-00 a.m.

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— పే రివిజను కమిషనుకు ఈ విషయాన్ని రిఫర్ చేసాము. బహుశా 1, 2 నెలలలో పి. ఆర్. సి. రిపోర్టు కూడా వస్తుంది. వారికి న్యాయం జరుగుతుందనే ఆశ నాకు ఉంది. గౌరవ సభ్యులు చేసినటువంటి సూచనలను మనసులో పెట్టుకొని ఉపాధ్యాయులకు తగిన న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తానని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు:—అధ్యక్షా, అడ్వకేటుగా ఉన్న వాళ్లను ఎడ్యుకేషన్ మినిష్టర్‌గా పెట్టకూడదని మీ ద్వారా ముఖ్యమంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులకు పి.ఆర్.సికి రిఫర్ చేయకుండా వారి ప్లేస్ ఆఫ్ రెసిడెన్సు మునిసిపల్ టౌనులో లేకపోయినా 8 కిలోమీటర్ల పరిధిలో ఉంది కనుక ఆ విధంగా దానిని అన్వయిస్తూ పంచాయతీరాజ్ శాఖ క్లారిఫికేషన్ ఇచ్చింది. ఆ జి. ఓ. ను ఇంతకుముందే మంత్రిగారికి ఇచ్చాను. పంచాయతీరాజ్ శాఖ వారు ఏ విధంగా ఇచ్చారో అదే విధంగా ఎడ్యుకేషను డిపార్టుమెంటు కూడా ఇవ్వాలని మనవి చేస్తున్నాను. కావాలంటే మరల ఆ జి. ఓ. ను తీసుకొనివచ్చి మంత్రిగారికి ఇస్తాము. ఆ జీ. ఓను కోట్ చేస్తూ Same facility may be extended. అనే క్లారిఫికేషన్ ఇవ్వవచ్చు. అలాగ చేయకుండా పి.ఆర్.సి.కి రిఫర్ చేయడం చాలా అన్యాయం. పి.ఆర్. సి. వారు 2, 3 నెలలో రిపోర్టు ఇస్తారని అన్నారు కాని అది ఇంకా ఎంతకాలం పొడిగిస్తారో మాకు తెలియదు. 1971లో జి. ఓ. పాస్ అయింది. 1977లో క్లారిఫికేషను ఇచ్చారు. దానిలో ఇప్పుడు ఫర్దర్ క్లారిఫికేషన్స్ అవసరం అయింది, ఇప్పుడు మంత్రిగారు స్పష్టంగా చెప్పండి. 9 మాసాల నుంచి ఈ విషయంలో సెక్రెటరీ చుట్టూ, జాయింటు సెక్రటరీ చుట్టూ డిప్యూటీ సెక్రటరీ చుట్టూ, మంత్రిగారి చుట్టూ తిరగని సమయం అంటూ లేదు. ఒక శాసన సభ్యుడు చిన్న విషయంలో ఇన్నిసార్లు తిరగవలసివస్తే మామూలువారికి ఏమి జరుగుతుంది? మీరు స్పష్టంగా ఒక నిర్ణయం తీసుకొని డిపార్టుమెంటల్ క్లారిఫికేషన్ ఇప్పించండి. ఈ జి. ఓ. ను

ఉపాధ్యాయులకు కూడా విత్ రెట్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో వర్తింపచేయాలని, దానికి స్పష్టమైన హామీ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి:—నేను అడ్వకేటు పేచీ మాత్రం ఏమీ పెట్టలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (పాన్యం) :—అడ్వకేట్సు పేచీ పెట్టరు.

శ్రీ బి. వెంకట్రామ రెడ్డి:- అడ్వకేటుగా మాత్రం ఆయన పెట్టే పేచీ పెట్టలేదు. మేము పేచీలు తీర్చేవారం మాత్రమే.

శ్రీ గౌతు లచ్చన్న - ఈ పేచీ పొలిటికల్ పేచీయా?

శ్రీ బి. వెంకట్రామరెడ్డి:— అది కాదు. కొంత డబ్బు ఉన్న పేచీ మాత్రమే గౌరవ సభ్యులు చేసిన ఆ సూచనలను దృష్టిలో పెట్టుకొని న్యాయం కలుగజేస్తామనే మాట చెబితే అందులో తప్పు ఏమి ఉంది? ఇప్పటికిప్పుడే ఆర్డర్సు ఇమ్మని ఆయన అడగడానికి వీలుంది కాని నేను చెప్పడానికి అవకాశం లేదు. అది మనసులో పెట్టుకోవాలని కోరుతున్నాను, నేను తప్పకుండా ఆయన చెప్పిన సూచనలను దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులకు న్యాయం జరిగేటట్లు ప్రయత్నం చేస్తాను అని మనవిచేస్తున్నాను. ఇందులో వారి సహాకారం కూడా తెలుసుకుంటాను వారు సూచనలు చేస్తానని, జి. ఓ లు ఇస్తానని అన్నారు. అందులో తప్పు ఏమీ లేదు.

II. (2) Acute shortage of calgas, kerosene, diesel oil, petrol and cement in the state.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:-సివిల్ సప్లయిస్ మినిస్టరుగారు స్టేట్ మెంట్ టేబులుమీద పెట్టారు ఆ స్టేట్ మెంటుతోపాటు ఒక విషయం వ్రాసి ఉంది. With regard to the supply position of diesel oil, petrol and cement separate statements may be made by the Ministers of Transport and Industries మిగిలిన ఇద్దరు మంత్రులు చెప్పిన తరువాత నేను మాట్లాడతాను.

శ్రీ కే. బి. నరసప్ప:— అధ్యక్షా, ఈ మధ్యనే సిమెంటు డిస్ట్రిబ్యూషను ఎస్. టి. సి. కి అప్పగించబడింది భారత ప్రభుత్వం ఆదేశానుసారం. అంతకు ముందు కొన్ని రోజులు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషనుకు అప్పగించబడింది. జనవరి ఫస్టు నుంచి ఎస్. టి. సి. తీసుకున్నది. అంతకుముందు సిమెంటు కొరత కొంత ఏర్పడిన మాట వాస్తవమే సెంట్రల్ గవర్నమెంటు వారు అలాట్ మెంటు తక్కువ చేస్తూ ముఖ్యంగా అక్టోబరునుంచి డిశంబరువరకు మామూలుగా వచ్చే 3½ లక్షల టన్నులలో 40 వేల టన్నులు తగ్గించారు. 10% cut imposed for diverting sale to flood affected areas in North India.

అందుకోసం పోయిన క్వార్టర్సులో 40 వేల టన్నులు షార్టేజి అయింది. ఈ క్వార్టరుకు 3 లక్షల 45 వేల టన్నులు ఎలాట్ చేసారు. అందులో మేము వివరంగా డిస్ట్రిబ్యూట్ చేయదలచుకున్నాము మూడు రకాల డిస్ట్రిబ్యూషను ఉంది. రేటు కాంట్రాక్టు కాటగిరీ. అంటే గవర్నమెంటు డిపార్టుమెంట్సుకు ఇవ్వడం; 2. అదర్ దాన్ రేటు కాంట్రాక్టు కాటగిరీ. అంటే బల్క్ కన్జూమర్స్ లైక్ సినీమా థియేటర్సు, పబ్లిక్ ఇనిస్టిట్యూషన్సుకు ఇవ్వడం. 3. పబ్లిక్ సేల్ కేటగిరీ. అంటే డీలర్సుకు స్టాకిస్టులకు అప్పగించడం. అది పబ్లిక్ కోసం అమ్మడానికి. ఈసారి మాకు 3 లక్షల 45 వేల టన్నులు ఎలాట్ చేయడం జరిగింది. ఇది కాకుండా మేము ఎక్స్ట్రా కోటా అడిగాము. ఆంధ్ర రాష్ట్రానికి 6 లక్షల టన్నులు అయినా యివ్వాలని అడిగితే ఢిల్లీనుంచి సిమెంట్ కంట్రోలర్ గారు వచ్చి నన్ను కలుసుకొని డిస్కస్ చేసారు ఎక్స్ట్రా 87 వేల టన్నులు వెంటనే ఎలాట్ చేస్తామని అన్నారు. దాని ప్రకారం ఎక్కడైతే స్కేర్సిటీ ఎక్కువ ఉందో అక్కడికి ఎలాట్ చేయడం జరిగింది. రాబోయే క్వార్టర్సునుంచి కొరత ఉండదని మేము ఆశిస్తున్నాము.

శ్రీ ఎ. వెంగళరెడ్డి :—అధ్యక్షా, ఈ క్వశ్చను కొద్దిరోజుల క్రితం కౌన్సిలులో శ్రీ రోశయ్యగారు రెయిజు చేస్తే ఆన్సరు చేయబడింది. పెట్రోలు, డీజిలు జనవరి 25 నుంచి 28 వరకు యాక్యూట్ షార్టేజి ఉంది. అప్పుడు లారీలు స్ట్రయికులో ఉండడంవల్ల ఆ విధంగా జరిగింది. మన స్టేటుకు సప్లయి చేసేవి 3 రిఫైనరీలు ఉన్నాయి. 1. బొంబాయి, 2. మద్రాసు, 3. విశాఖపట్టణం. మన స్టేట్ లో 8 స్టోరేజి పాయింట్సు ఉన్నాయి. ఇక్కడ లోకల్ డీలర్సుయొక్క డిమాండునుబట్టి రైల్వే వేగన్సు మూవ్మెంటు జరుగుతున్నది, స్టోరేజి పాయింట్సునుంచి రిటెయిల్ గా అమ్మేచోటకు లారీలద్వారా సరఫరా అగుచున్నది. ఆ లారీలు ఎక్కువగా ప్రయివేటు వారివి. ఈ మూవ్మెంటు ప్లానులో ఎప్పుడైనా రైల్వే వేగన్సు షార్టేజి రావచ్చు అప్పుడు కొంచెము షార్టేజి జరుగవచ్చు. రిటెయిల్ పాయింట్సుకు ప్రయివేటు లారీలు అప్పుడు రాకపోవడంవల్ల ఈ యాక్చువల్ షార్టేజి వచ్చింది అప్పుడు మేము ఆయిల్ రిఫైనరీ టాంకర్సును తీసుకొని పోలీసు ప్రొటెక్షనుతో బౌనుకు తీసుకొని వచ్చాము. అప్పుడు డిమాండును కొంతవరకు మీట్ అయినాము, జనరల్ సప్లయి పొజిషను చెబుతాను. పెట్రోలు 41లక్షల 18వేల లీటర్సుఉంది. డీసిల్ 140 లక్షల 36వేల లీటర్సు ఇచ్చారు. సేల్ పాయింట్సులో 132లక్షల 80వేల లీటర్సు ఉంది.

This shows generally the demand from the retail dealers is being met. తరువాత రోశయ్యగారు అక్కడ చేసినప్పుడు ప్రతి బంకులో కూడా డీసెలు, పెట్రోలు పెట్టుకొని లేదని చెప్పి ఎక్స్ట్రా ప్రయిసుకి అమ్ముతున్నారు అని చెప్పి వారు అన్నారు............

10-10 a. m. శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి.—పాయింట్ ఆఫ్ ఆర్డర్. వీరికి రోశయ్యగారి తాలూకా ధనరు ఇంకా వదలినట్లు లేదు. ఇది లెజిస్లేటివ్ ఎసంబ్లీ కౌన్సిలు కాదు. అందుచేత దీనిని గురించి చెప్పండి. తరువాత దానికి వద్దాము.

Sri A Vengal Reddy —What I mean to say is that more points were raised in the Council and I answered them బ్లాకు మార్కెట్‌లో కూడా దొరుకుతోంది. This is because of shortage. అని చెప్పి ఆయన ఇన్‌ఫరెన్సు తీసుకుంటే అవి కాదు అటువంటివి ఏమైనా స్పెసిఫిక్‌గా ఇన్‌స్టెన్సు వస్తే— ఆ ఆయిల్ కార్పొరేషను కోఆర్డినేటర్ ఇక్కడ ఉన్నారు. వారిని పిలిపించి డిస్కస్ చేయడం కూడా జరిగింది.— వారు ఇన్వెస్టుగేటు చేసి వారిమీద ఏక్షన్ తీసుకుంటామని చెప్పినారు ఈ షార్టేజి ఏర్పడప్పుడు కలగడానికి కూడా కారణాలు డిఫెక్ట్సు అన్నీ రెక్టిఫై చేయాలని చెప్పి However, in view of the feelings expressed by the Hon'ble Members that there might be scarcity in future, we have addressed Government of India to ensure adequate supplies. We have already addressed Government of India in this regard.

మిస్టర్ స్పీకర్ —సిటీలో ఎక్కడా డీసెలు లేదు. ఈరోజు కూడా లేదు

Sri A. Vengal Reddy · —That is because of some defects in the movement plan by railway wagons or by the trucks

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి·—అధ్యక్షా, మంత్రిగారు పెట్రోలు గురించి ఇప్పుడే సమాధానం చెబుతూ వారు లెజిస్లేటివ్ కౌన్సిలులో అడిగినటువంటిదానికి సమాధానం చెప్పారు. సంతోషమే లెజిస్లేటివ్ కౌన్సిలు తాలూకు ఆ ధనరు ఇంకా వారిని వదిలి పెట్ట లేదు. వారిని వదిలిపెట్టలేనంత ధనరు ఇక్కడ మేము కూడా చేయవలసి ఉంటే వారు ఇక్కడిది అక్కడ అక్కడిది ఇక్కడ చెబుతారేమో అని కొంచము అనుమానం కొద్ది నేను అది లోతుగా పోవడం లేదు. ఇక్కడ పెట్రోలు డీసెలు అసలు దొరకడం లేదు, ఇబ్బందులు ఉన్నమాట నిజమే ఆ ఇబ్బందులు పోగొడతాము, ఇంత కాలంలో పోతుంది, ఇటుపైన అటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తాము అని చెబితే బాగుంటుంది అని కోరుతున్నాను. ఇక పోతే సిమెంటు గురించి. ఆ సిమెంటు గురించి.....

శ్రీ ఎ వెంగళ రెడ్డి.—నాకు కౌన్సిలులో క్వశ్చను ఉంది. ఈ ఒక్క పాయింటు ఆన్సరు చేసి కౌన్సిలుకి వెళ్ళాలి. ఈ షార్టేజిని గురించి ఇప్పుడు ఏదైనా డిఫికల్టీ ఉంటే we will see that it is got over Immediately I will contact the refinery people I will check up at which point the defects are and I will see that all the defects are rectified.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి·—చాలా సంతోషమండి. చర్య తీసుకోవడం, బాగానే ఉంది, తరువాత ఈ ఎసంబ్లీ అవకముందు వారం పది రోజులలో వారు

తీసుకున్న చర్య, ఏ రకంగా వారు పార్టుఫాలు లేకుండా చేసింది మాకు తెలియ పర్చవలసిందిగా కోరుతున్నాను

Sri A. Vengal Reddy :—I will do it.

శ్రీ కె. బి సిద్ధయ్య :—ఈ కిరోసిను, డీసెలు గురించి చాల సింప్రలుగా ఆయన చెప్పినారు, హామీ ఇచ్చారు అధ్యక్షా, రాత్రి డీసెలు ఆయిలు కోసము తమ ఇంటికి కూడా నేను ఫోను చేసినాను, లీడర్ ఆఫ్ ది అపొజిషన్‌కి ఫోను చేశాను డిప్యూటీ స్పీకరు ఇంటికి ఫోను చేశాను. మాకు కిరోసిన్ కావాలి అంటే 5 లీటర్లు కావాలని పంపిస్తే 4 లీటర్లు, ఇవ్వడం, కొలత కూడా చాల అన్యాయంగా ఉండడం, అది కూడా దొరకక పోవడం జరుగుతోంది మన లెజిస్లేటర్ల హాస్టలులో ఉండేవాళ్లకు కూడా చాల ఇబ్బందిగా ఉంది. నా దగ్గరకు అనేక మంది ప్యూన్స్ వచ్చి కిరోసిన్‌కి చీటీలు ఇవ్వమని అడుగుతున్నారు ఇది కిరోసిన్ విషయం, ఒక డీసెలు విషయంలో ఎందుకు నేను అందరి ఇళ్లకు ఫోను చేశాను అంటే నాకు కొంత మంది స్టూడెంట్సు ఇచ్చిన లెటరు మీకు చదివి వినిపిస్తాను

"We the students of Law College Madras started at Madras on 19th and reached Hyderabad on 20th night As per our Programme, we have to leave for Bombay on 21st night We approached each petrol bunk in Hyderabad for high speed desiel oil for our vehicle, We got response that these desiel bunks are dried.

అధ్యక్షా, నిన్న వీరంతా నాతో కూడా ఉన్నారు. నేను కూడా చాలా మందికి ఫోను చేశాను. అందరూ కూడా అయ్యా మా దగ్గర డీసెలు లేదు అని చెప్పడం జరిగింది. ఇది చాలా ఇబ్బందిగా ఉంది, తమ ఇంటికి కూడా ఫోను చేశాను, చెప్పడానికి సబబుగా ఉండదుగాని—

మిస్టర్ స్పీకరు :—సబబేమిటి. నా బండికి కూడా దొరకలేదు.

శ్రీ కె బి. సిద్దయ్య :—అదే. తమకు కూడా దొరకలేదని తెలిసింది. లా కాలేజి స్టూడెంట్సు మద్రాసునుంచి బొంబాయి వెళుతున్నవారు డీసెలు దొరకక అక్కడ ఉండిపోవలసి వచ్చింది. ఈ విధంగా అందరూ ఇబ్బంది పడు తున్నారు. పోలీసువారికి కూడా ఫోనుచేస్తే, ఒక గంటసేపు ఫోను ధగ్గర ఉంటే వారు వెరిఫై చేసి ఎక్కడ ఉందో తెలుసుకోవాలని అన్నారు.

శ్రీ ఎ వెంగళరెడ్డి :—26 లక్షల లీటర్ల పెట్రోలు ఫిబ్రవరి 20 దాకా సప్లయి చేయబడింది. 29 లక్షల 38 లీటర్ల వేలు జరిగింది డీసెలు సప్లయిని గురించి సిద్దయ్యగారు చెప్పినట్లు ఇబ్బంది అయింది. 105 వేగన్లు ఇప్పుడు ట్రాన్సిట్‌లో ఉన్నాయి. అని సనత్‌నగర్ ఏ నిమిషములోనయినా చేరవచ్చునని అనుకుంటున్నాను.

This answer was given to me on 21st. 26 Wagons of petrol each containing 27,000 lts are in transit. From the above figures, it will be seen that by and large sales are as per the supply plan.

ఉండవచ్చు, కాని ఈ వేగన్స్ వస్తే ఈ షార్టేజి తీరిపోతుంది అని మనవి చేస్తున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి:—సరే, పెట్రోలు గురించి వారు చెప్పారు. దానిని కొంచెం అప్రూవ్ చేయాలి దురదృష్టం ఏమిటంటే. షార్టు ఫాలు ఉంది అని మనం అనుకోకపోతే అసలు పట్టించుకోరు, ఉంది ఉంది అని గోలపెడితే ఈ షార్టు ఫాలు పెరిగిపోతుంది. గోల పెట్టకుండా ఉండలేము గట్టిగా చెప్పలేము ఈ పరిస్థితి వారు కూడా కొంచెం గమనించాలని కోరుతున్నాను.

సిమెంటు విషయం వారు చెబుతున్నారు. ప్రొసీజరు మారుస్తున్నారు అని అంటున్నారు ఒకసారి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కి ఇచ్చారంటే స్టేటు ట్రేడింగు కార్పొరేషన్‌కి వచ్చిందట, అసలు ఎవరి దగ్గరికి వెడితే సిమెంటు దొరుకుతుందో కన్సూమరికి తెలుసా. కన్‌ఫ్యూజన్ లేకుండా ఇప్పటికయినా పోజిషన్ స్పష్టం చేశారా ? దొరుకుతుందో, లేదో వేరే విషయం అసలు ఏ ప్రొసీజరు, ఎవరి దగ్గరకు పోవాలి. అది కూడా తెలియనటువంటి కన్‌ఫ్యూజన్‌లో పెడుతుంది, ఈ ప్రభుత్వం. కొంచెం ఆలోచించవలసిందని, అది అందరికి తెలిసేటట్లు చేయాలని నేను కోరుతున్నాను, ఇంకొక విషయం. ఇది బ్లాక్ మార్కెట్‌లో విరివిగా దొరుకుతోంది. ఒక బస్తా 22, 23 రూపాయలు గవర్నమెంటు ఫిక్సు చేసిన రేటు అయితే 33 నుండి 36 రూపాయల వరకు ఇది బ్లాకు మార్కెట్‌లో దొరుకుతూ ఉంటే గవర్నమెంటు చేతులు ముడుచుకొని ఊరుకుంటే ఏమి బాగుంటుంది. అందు చేత షార్టేజి పోవడంకోసం ప్రయత్నం చేయాలి ప్రాపర్‌గా డిస్ట్రిబ్యూట్ అయ్యేట్లు చూడాలి. అంటె అది ఏ రకంగా డిస్ట్రిబ్యూట్ అవుతుంది నలుగురికి తెలిసేట్లు చేయండి. మొన్న ప్రకటన చేశారు మంత్రిగారు. ఏప్రిల్ ఒకటినుంచి ఏదో కొత్త డిస్ట్రిబ్యూషన్ ప్రారంభం చేస్తామనీ. మంచి తారీకే నిర్ణయంచేశారు అందరినీ ఏప్రిల్‌ఫూల్ చేయడానికి. మంచి మూహుర్తం పెట్టుకొండి. కొత్త డిస్ట్రిబ్యూషన్ విధానం ఏప్రిల్ ఫస్టున ప్రారంభించి ప్రజలు మరికొంత దగా పడకుండా మాత్రం చూడండి.

శ్రీ డి. చిన్న మల్లయ్య:—ఇక్కడ కిరోసిన్ పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. కిరోసిను లేకపోవడంవల్ల నా క్వార్టరులో పిల్లలు రెండు రోజులు ఉపవాసము ఉండవలసిన పరిస్థితి వచ్చింది. శాసన సభ్యుడికే ఇటువంటి దుర్గతిపట్టింది. ఇక పల్లెటూరి పరిస్థితి చూస్తే చాలా అధ్వాన్నంగా ఉంది. డీసల్ అయిల్ లేదు. ఉదాహరణకు మా ఉస్మానాబాదు గ్రామంలో 35.40 రూపాయలకు ప్రక్కన దొరుకుతుంది. బంకులో దొరకదు. ఎక్కువ రేటుకు దొరుకుతుంది. దీనిని అరికట్టడానికి చర్యలు తీసుకోవాలి, ఆయిల్ యింజన్లకు డీసెల్ ఇవ్వకపోతే వరిపైరు పంట దెబ్బతీసే ప్రమాదం ఉంది. ఆ ప్రమాదాన్ని అరికట్టడానికి ఒకవేళ ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకోకపోతే రైతులకు వచ్చే నష్టాన్ని ప్రభుత్వం భరిస్తుందా ?

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—అది చాలా ప్రధానమైన సమస్య. ఈ సబ్జక్టు ముగ్గురు మంత్రులకు చెందింది. ఈ ముగ్గురుకు అవినాభావ సంబంధం ఉందో లేదో నాకు తెలియదు. కానీ అవినాభావ సంబంధం ఉంటే ఇంత తీవ్రమైన కొరత ఏర్పడదు వారికి అవినాభావ సంబంధం లేదు. ట్రాన్స్‌పోర్టు మంత్రికి, చిన్న పరిశ్రమల మంత్రికి, సివిల్ సప్లయిస్ మంత్రికి సంబంధం లేదు. అందుకే కిరసనాయిలే కాక డీజిల్, గ్యాసు, సిమెంటు ఈనాడు తీవ్రమైన కొరత ఏర్పడింది. ఈ కొరతవల్ల గ్రామాలలో ఇంజన్లు నడుపుకునే రైతులు దెబ్బతినడంవల్ల పంటలు సగం నాశనమయ్యాయి. పూర్తిగా విధ్వంసం అయిపోయాయి. పట్టణాలలో కార్లు ఎక్కే వారికే కాకుండా పల్లెలలో రైతులకు కూడా తీవ్ర నష్టం జరిగింది. ఈ సమస్య పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందనేది స్పష్టంగా తెలుస్తున్నది. ఒక ఉదాహరణ చెబుతాను. మా క్వార్టర్సులో ఒక ప్యూను ద్వారా ఒక సీసా కిరసనాయిలు తెప్పించుకునే గతి పట్టింది. ఇప్పటికి కిరసనాయిలు విరివిగా ఇవ్వడం లేదు. డీజిల్ ఇంకా ఇవ్వడం లేదు. సిమెంటు కొరతవల్ల ప్రభుత్వం నిర్మాణం చేసే భవనాలు, ప్రాజక్టులు మధ్యలో నిలిచి పోతున్నాయి. ఇది కేంద్ర ప్రభుత్వ సబ్జెక్టు కావచ్చు. కానీ కేంద్ర ప్రభుత్వంమీద వత్తిడి తెచ్చేందుకు ఈ ముగ్గురు మంత్రులు ప్రయత్నం చేసినట్లయితే, అవసరం అయితే మేము సత్యాగ్రహం చేస్తామని బెదిరిస్తే కేంద్ర ప్రభుత్వం వెంటనే అన్ని సదుపాయాలు చేసే వీలుంటుంది. మంత్రులకు ఇదివరకు సత్యాగ్రహం చేసే అలవాటు ఉంది కానీ ఇప్పుడు మంత్రులు సత్యాగ్రహం చేయడానికి భయపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి మనం తెచ్చుకునేందుకు ప్రయత్నించాలి. మన కోటా పెంచుకునేందుకు ప్రయత్నించాలి. 10-20 a. m

Sri A. Vengala Reddy :—We have already addressed Government of India regarding petrol and desiel.

శ్రీ కె. బి. సిద్దయ్య:—ఇది వరకు ఫ్యాక్టరీ నుంచి డీలర్లకు సిమెంట్ నేరుగా ఇచ్చేవారు ఇప్పుడు మొదట ఎస్.టి.సి. వారికి ఇచ్చి వాళ్లు డీలర్లకు ఇచ్చే ఏర్పాటు చేశారు. ఎస్.టి.పి.వారు ఇప్పుడు డీలర్లను రూ. 2,500 కట్టమంటున్నారు. వారు కట్టారు. కట్టి యిన్ని రోజులైనా ఎస్.టి.సి. వాళ్లు ఈ డీలర్లకు సిమెంట్ యివ్వలేదు. ఇలాంటి జాప్యం లేకుండా చేస్తారా ?

శ్రీ కె బి. నరసప్ప :—గౌరవ సభ్యులు విఠల్ రెడ్డిగారు సత్యాగ్రహం చేయమన్నారు. నేను షుగర్ విషయంలో ధార్నా చేస్తానని బెదిరించేప్పటికి షుగర్ డీకంట్రోలు అయిపోయింది. డీకంట్రోలు అయిన తరువాత ఉన్న మతి కూడా పోయింది,

Sri M. Venkaiah Naidu :—He is interested in the Sugar black-marketing.

Sri S Jaipal Reddy :—He is interested in the shortage and then to exercise control.

Mr. Speaker —That is not what not he meant.

శ్రీ సిహెచ్ విఠల్ రెడ్డి — కేంద్రప్రభుత్వం అంటె చాలు అందరూ ఎందుకు లేవాలి ? కేంద్రప్రభుత్వం బాధ్యత కూడా ఉంటుంది.

(ఇంటరప్షన్స్)

Sri K. Venkateswara Rao :—Sir, Hon'ble Minister is sidetracking the issue.

శ్రీ కె బి. నర్సప్ప :—పోయిన క్వార్టరులో కొంతవరకు కొరత ఉంది. దానికి ఇప్పుడే కారణాలు చెప్పాను. పోయినసారి నార్తరన్ ఇండియాలో ఫ్లడ్స్‌వల్ల అక్కడికి ఎలాట్‌మెంట్ డైవర్టు చేశారు. అందువల్ల 10 శాతం కట్ చేశారు. కాని ఈ క్వార్టర్సులో మనం అనుకున్న దానికంటె ఎక్కువ ఇచ్చారు. 3 లక్షల 40 వేల టన్నులు ఎలాట్ చేశారు. జనవరి ఫస్టు నుండి 31 మార్చి వరకు దానిని ఏ విధంగా డిస్ట్రిబ్యూట్ చేయాలి అనేది కూడా నిర్ణయించాము.

| | |
|---|---|
| Irrigation and power projects by sending directly. | 1,48,450 tonnes |
| Reserved for quasi-Government under takings. | 40,000 tonnes |
| Bulk consumers like Cinema Theatres, hospitals etc. | 25,550 tonnes |
| Public sales through existing dealers | 1,30,000 tonnes |

ఈ క్వార్టర్సులో కొరత ఉండదు. ఇంకా 20 వేల టన్నులు ఎక్కువ ఇస్తామని చెప్పారు. ముఖ్యంగా రాయలసీమలో, కర్నూలు, హైదరాబాదు, మహబూబ్ నగర్, అనంతపూర్‌లో కొరత ఉన్నందువల్ల వారికి స్పెషల్ ఎలొకేషన్ కూడా ఉంది. 31వ తేదీ కంట్రోలర్ ఇక్కడికి వచ్చారు. వారితో మాట్లాడిన తరువాత యింకా 20 వేల టన్నులు అదనంగా ఎలాట్ చేయడం జరిగింది. డీలర్లకు నూరు టన్నులు కాకుండా ఇంకా ఎడిషనల్ కోటా ఇవ్వడంజరిగింది: ఎవరికైనా సరైన కోటా రాలేదంటే నాకు చెబితే నేను టెలిఫోన్ చేసి ఇప్పిస్తాను. ఇప్పుడు సిమెంట్ పొజిషన్ చాలా ఇంప్రూవ్ అయింది. ట్విన్ సిటీస్‌లో డైరక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ద్వారా జిల్లాలలో కలెక్టర్ల ద్వారా పర్మిట్లు ఇస్తున్నాము.

శ్రీ ఖాట్టం శ్రీరామమూర్తి :—కిరసనాయిల్ గురించి సివిల్ సప్లయిస్ మంత్రిగారు జాగ్రత్తపడి ముందుగానే నోట్ ఇచ్చారు. గ్రామాలలో దొరకడం లేదు, చౌకధర దుకాణాలలో దొరకడం లేదు. వారి ద్వారా కాకపోతే ఎవరి ద్వారా ఇస్తారో తెలియదు. కొరత ఉంది. ఆ ఉన్నది కూడా బ్లాక్ మార్కెట్‌లో దొరుకుతున్నది. ఇది అందరకు తెలుసు, వారికి తెలుసు. దీని గురించి మేము గట్టిగా చెప్పినందువల్ల ప్రయోజనం లేదు. [illegible]

చేసుకోగలరు. కాబట్టి చెప్పడం లేదు. సామాన్యునికి కావలసిన కిరసనాయిలు దొరకకపోవడం దురదృష్టం. సిమెంట్ దొరకదు. గ్యాసు దొరకదు. ఏది కావాలంటే అది దొరకదు. ఏమిటి ఈ పరిస్థితి ? ఏమిటి ఈ ప్రభుత్వం ? సరుకు ఉంది, ట్రాన్స్పోర్టు లేదు అంటారు, ఉత్పత్తి లేక ఒకటి, ట్రాన్స్‌పోర్టు లేక ఒకటి, డిస్ట్రిబ్యూషన్ బాగులేక ఒకటి. ఎవరి ద్వారా ఇస్తారో తెలియక కొంత. ఏమిటి ఈ అన్యాయం ? ఏమిటి ఈ అధ్వాన్న పరిస్థితి ? కనీసం దీనిని మార్చండి ఎక్కడ చూసినా కొరత. ప్రజలకు కావలసిన ఏ సరుకు దొరకని ఈ దుస్థితి నుంచి విముక్తి చేయండి.

శ్రీ ఎ. వీరప్ప — విఠల్ రెడ్డిగారి ద్వారా ఒక సూత్రాన్ని కనుక్కొన్నాము. ఏదన్న కావాలంటే ధార్నా జరిపితే, హంగర్ స్ట్రైయిక్ జరివితే వస్తుందని. ఇంకో ఇబ్బంది ఏమంటే కేంద్ర ప్రభుత్వం పేరు ఎత్తితే మాపైన పడే పరిస్థితిగా ఉంది. పెట్రోలియన్ ప్రొడక్ట్సు విషయం మొత్తం కేంద్రానిది. ఈరోజు పేపర్లలో వచ్చింది కూడా చూశాము రష్యా నుంచి సగానికి సగం ముట్టని పరిస్థితి ఉంది మేము ప్రయత్నం చేస్తున్నాము. మార్చిలో కొరత ఎక్కువగా ఉంటుందని బహుగుణ గారు చెప్పింది పేపర్లలో వచ్చింది. ఇటువంటి కొరత అక్కడ నుంచి వచ్చినప్పుడు ఇక్కడ ఉన్న స్టాక్సుతో మేము సర్దే ప్రయత్నం చేస్తున్నాము. ఈ దినం షార్టేజి రాబోతున్నది ఇంతవరకు అంత ప్రమాదం రాలేదు. ఈ దినం పేపర్లో రెండు లక్షలు రాలేదని, 3,60,000 స్థానములో దాదాపు ఒక లక్ష చిల్లర అందినదని ఈ పరిస్థితులలో ఇబ్బంది కలుగబోతోందని తెలుపుతూ ఉన్నారు. అయితే ఉన్నంతవరకు మేము జిల్లాలలో కూడా కిరోసిన్ గురించి ఇన్‌ఫర్మేషన్ ...

శ్రీ సిహెచ్. విఠల్ రెడ్డి — మంత్రిగారు కొరత గురించి చెబుతున్నారు, 10-30 a. m.
కొరత అంటేనే సరుకు అంతా చీకటి బజారులోకి వెళ్ళిపోతుంది అది జరక్కుండా చర్యలు తీసుకుంటామని చెప్పాలి.

శ్రీ ఎ. వీరప్ప — పేపర్లో వచ్చింది.

మిస్టరు స్పీకరు — అవి అన్నీ ఎందుకు చెపుతారు ?

శ్రీ ఎ. వీరప్ప — స్కేర్సిటీ గురించి చెపుతున్నాను. వస్తోంది కదా ?

మిస్టరు స్పీకరు . — రాబోయే ప్రమాదం గురించి ఎందుకు చెబుతారు.

శ్రీ ఎ వీరప్ప — ఉన్న స్టాక్సు తక్కువ. సెంట్రల్ గవర్నమెంటు మీద సప్లయి ఆధారపడి ఉంటుంది. అక్కడ నుంచి రాని స్టాక్సును సరఫరా చేయడానికి వీలులేదు. సరఫరా చేసే పద్ధతి గురించి నోట్ ఇవ్వమంటే జిల్లాలకు ఫోన్ చేసి కూడా కనుక్కొన్నాము నోట్ ఇచ్చాము మూడు జిల్లాలలో తప్ప తక్కిన చోట్ల పరిస్థితి సాటిస్‌ఫాక్టరీగా ఉంది. అక్కడ కూడా పరిస్థితి పార్ట్లీ

నాట్ సాటిస్‌ఫాక్టరీ అని చెప్పి అన్నారు, ఆ విషయంలో కూడా సం|ప్రదించి పరిస్థితిని మెరుగుపరచడానికి-అక్కడికి స్టాక్సు పంపించడానికి |ప్రయత్నం చేస్తు న్నాము. ఫోన్ చేసి తెప్పించి ఆ మూడు జిల్లాలకు .

శ్రీ కె. వి. సిద్దయ్య :—ఆ మూడు జిల్లాల గురించి చెప్పండి.

శ్రీ ఎ. వీరప్ప : – నోట్‌లో ఉంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి (వెంకటగిరి) :- పాయింటు ఆఫ్ ఆర్డర్ సార్ According to రూలు 74 సబ్ రూల్ (1) it is a clear case of violation of rule. అక్కడ కూడా మినిస్టర్సు అని లేదు ఈ మూడింటిని సెపరేట్‌గా కాకుండా ఒకటిగాకలిపి తీసుకొని రూల్ వయిలేట్ చేస్తున్నాము. ఇది మం|త్రులకు, సభ్యులకు కూడా ఇబ్బంది ఇది క్లియర్‌గా వయిలేషను ఆఫ్ రూల్, తమరు రూలింగు ఇవ్వాలని, ఇకమీదటయినా సెపరేట్‌గా తీసుకుంటే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ :—ఇదివరకు ఇటువంటి పొజిషన్ ఎరైజ్ కాలేదు సివిల్ సప్లయిస్ అంటే మన వారు వరుసగా ఉండే ఆర్టికల్స్ ఇచ్చారు.

Sri E. Ayyapu Reddy:—Sir, "singular", is a well known interpretation. According to the rule, that 'Singular' includes 'plural' also.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి :—ఇది చాలా ముఖ్యమైనది. ఉదయమే కాల్ గేస్ దొరకడం లేదంటే అది రెండున్నర మూడు లక్షల మందికి సంబంధించి నది. సిమెంట్ దొరకడం లేదంటే లక్షల మంది ప్రజలు ఇబ్బంది పడతారు. అదే రకంగా కిరోసిన్ దొరకడం లేదంటే కోట్ల కొలది ప్రజలు ఇబ్బంది పడతారు. ఈ కాల్ అటెన్షన్‌లో సమగ్రంగా చర్చించడానికి కుదరదు. రెండు గంటల డిస్కషన్‌కు తమరు అవకాశం ఇవ్వాలి.

Mr. Speaker :—I will put it before the Business Advisory Committee.

## PAPERS LAID ON THE TABLE

Copy of the Rules issued in the G. O. Ms. No. 1032 (Edn) dated 27-10-1978

Minister for Tourism (Smt Roda Mistry) :—Sir, I beg to lay on the Table of the House, a copy of the Rules issued in the G. O. Ms. No. 1032 (Edn) dated 27—10—1978 under Section 25 (3) of the Andhra Pradesh Public Libraries Act, 1960.

Mr. Speaker :—Paper laid.

(Mr. Deputy Speaker in the Chair)

శ్రీ సి.హెచ్. విఠల్‌రెడ్డి :—ఇప్పుడు నేను భూసంస్కరణల గురించి మాట్లాడతాను. మంత్రిగారిని నోట్ చేసుకోమని మనవిచేస్తున్నాను. ఎందుకంటే నేను ఉత్తరాలు వ్రాసి వ్రాసి – ఈ 50–బిలో భూస్వాములు ఎట్లా అన్యాక్రాంతము చేసుకున్నారనేది నేను ప్రభుత్వానికి వ్రాసి వ్రాసి నిరాశ పొందాను. అదేగాక ఉపన్యాసాలు ఇచ్చి ఇచ్చి నిరసన పొందాను కాబట్టి ఇప్పటికయినా ఈ అన్యాక్రాంతములు చేసిన తహసిల్దార్లను సస్పెండు చేస్తారా అని నేను అడుగుతున్నాను. రెండు ఉదాహరణలు ఇస్తాను. నా నియోజక వర్గములో గంగాయపల్లి (నర్సాపూర్ తాలూకా) గ్రామములో దొంతి దేశముఖ్ గారి భూములు సర్వే నెంబరు 40 లోది 15 ఎకరాల భూమిని 50–బి క్రింద అన్యాక్రాంతం చేయడం జరిగింది ఎందుకు అన్యాక్రాంతము చేశారు అంటే ఈ భూసంస్కరణల చట్టం నుంచి తప్పించుకోడానికి ఇది చేయబడింది మేడ్చల్ తాలూకాలో సి. లక్ష్మారెడ్డిగారి పేర 50–బిలో పట్టాలు చేయించడం జరిగింది అట్లాగే అన్నారం గ్రామంలో – ఎయిర్‌పోర్టుకు చాలా సమీపంలో ఉంది – దామోదరరెడ్డి, శాంతివర్మారెడ్డి పెద్ద భూస్వాములు సర్వే నెం. 261 లో 208 ఎకరాలు కాజాబీ 26 అదర్స్ అని పెట్టి 50–బి క్రింద తహసిల్దారు వేల రూపాయలు లంచాలు తీసుకొని అన్యాక్రాంతము చేయించడం జరిగింది. ఈ కాజాబీ—26 మంది మనుష్యులు ఎక్కడ ఉన్నారోనని నేను హైదరాబాదలో వెతికాను. గ్రామాలలో వెతికాను వారు ఎక్కడా కూడా కనపడడంలేదు. కాని భూములు అన్ని భూస్వాముల ఆధీనములో ఉన్నాయి ఈ విధంగా 50–బి క్రింద అన్యాక్రాంతము చేయడం జరిగింది తెలంగాణా ఈనాం రద్దు చట్టం గురించి మీకు తెలుసు. కాని మంత్రిగారికి తెలుసునో తెలియదో, మన ఆర్థిక మంత్రిగారు తెలంగాణాకు సంబంధించిన వారు వారు, కాబట్టి వారిని నోట్ చేసుకోమని మనవిచేస్తున్నాను ఈనాడు తెలంగాణా ఈనాం రద్దు చట్టం క్రింద మక్తెదార్లు, షెరిఈనాములు దస్తుదారుగా భూములు అన్ని – నిజాం దానపూర్వకంగా ఇచ్చిన భూములు ఈనాడు తెలంగాణా ఇనాం రద్దు చట్టం క్రిందకు వస్తున్నాయి. ఈ భూసంస్కరణల చట్టం నుంచి తప్పించుకొనేదానికి భూస్వాములు ఎన్నో రకాల ప్లాన్సు వేస్తున్నారు. ఆ చట్టంలోని లోపాలను వారు ఎట్లా ఉపయోగించుకొంటున్నారు అంటే, 20 సంవత్సరాల క్రిందనే వేరేవారికి అమ్మినట్లు, వేరేవారు ఇంకొకరికి అమ్మినట్లు ఆ విధంగా ఈ ప్రభుత్వ రికార్డులు సృష్టించి వేల ఎకరాలు ఇనాం రద్దు చట్టం క్రింద అన్యాక్రాంతము చేయడం జరిగింది. అందువల్ల ఈనాడు భూములు లంభించే అవకాశం లేకపోయింది. ఇంకో ప్రమాదమైన ఆక్టు లిమిటేషన్ ఆక్టు. ఇది రెండు వైపులా ఉండి రెండు అర్థాలు చూపిస్తూ ఉంటుంది ఒక వైపు యిది పేద ప్రజలకు 10 40 a. m.
అనుగుణంగా ఉంటుంది. లిమిటేషన్ యాక్టును ఈనాడు భూస్వాములు ఉపయోగించుకుంటున్నారు : భూసంస్కరణల చట్టం నుండి తప్పించుకోవేదానికి ఎవరైనా 12 సంవత్సరముల నుంచి భూమి ఆధీనంలో ఉంటే సివిల్ కోర్టులో గాని, ఎక్కడైనా గాని బేదఖలు చేయడానికి వీలు లేదని లిమిటేషన్ యాక్టులో ఒక సెక్షన్ వున్నది. లిమిటేషన్ యాక్టు ఉపయోగించుకొని భూస్వాములు

గవర్నమెంట్ రికార్డులో తమ పేర్లు యిన్‌క్లూడ్ చేసుకొని రికార్డు అంతా దిద్దుకొని లిమిటేషన్ యాక్టు ఉపయోగించుకొని హైకోర్టుకు పరుగెత్తుతున్నారు. అక్కడ నుంచి స్టే ఆర్డర్ తెస్తున్నారు. ఇదే ప్రధానమైన ఆయుధం. భూ సంస్కరణ చట్టము నుంచి తప్పుకోడానికి యిదే ఆయుధంగా వున్నది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీనిని ఆలోచించి అమెండ్‌మెంట్ చేసినదా? భూస్వాములకు యిన్ని డోర్స్ ఓపెన్ చేసి మేము భూసంస్కరణ చట్టం అమలు జరుపడానికి పూనుకుంటున్నాము అంటే సమ్మతగ్గదా అని ప్రశ్నిస్తున్నాను. ఇన్ని లోపాలు ఉన్నాయి. ఈ లోపాలను తొలగించవలసిన అవసరం వున్నది. ఇంకొకటి మీ దృష్టికి తేదలచుకొన్నాను. కేంద్ర ప్రభుత్వం భూసంస్కరణలను 7 వ షెడ్యూల్ క్రింద చేర్చారు. రాజ్యాంగంలో 7 వ షెడ్యూల్ క్రింద చేర్చినా గాని భూస్వాములు ఈనాడు కోర్టులకు పరుగెత్తి స్టే ఆర్డర్ తెచ్చుకోడానికి కారణం ఏమిటి అని అడుగుతున్నారు. ఈ లోప భూయిష్టమైన చట్టాలను ఉపయోగించుకొని స్టే ఆర్డర్ తెస్తున్నారు. నిన్న మొన్న పత్రికలలో చూశాను కేంద్ర ప్రభుత్వం కూడ ఫండమెంటల్‌కు విఘాతం కలిగించేవి ఏవి ఉన్నవో వాటికి సవరణ తెస్తామని చెప్పారు. వారు ఎంతమటుకు చేస్తారో చేయరో ఆలోచించవలసి యున్నది, మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క బాధ్యత కూడ విడనాడ కూడదు. మన రాష్ట్రం కూడ రికమెండ్ చేయవలసి వున్నది Non Jus'iciable అనేది కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్ర ప్రభుత్వం సక్రమంగా సిఫార్సు చేయాలి. భూస్వాములు భూసంస్కరణల చట్టం గాని ఏది గాని కోర్టుకు పోయేటందుకు వీలు లేదని, ఎటువంటి కేసు అయినా పోవడానికి వీలు లేదని ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వానికి మనం రికమెండ్ చేయాలని మనవిచేస్తున్నాను. ఎన్నో కేసులు ఉన్నాయి. అన్నీ పునర్విచారణ చేయాలి. అందరితో కమిటీలు వేయమన్నాము. ఆ కమిటీల ఆధ్వర్యాన పునర్విచారణ చేయాలని వేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. మచ్చీందర్ రావు :—పంరిజన విద్యార్థులు అంతా ప్రొసెషన్ తీసుకువచ్చారు. రిప్రెజంటేషన్ ఇవ్వడానికి

They want to submit a memorandum to the Hon'ble speaker.

Mr. Deputy Speaker —Yes, the Hon'ble Speaker is in his Chambers

Sri B. Machinder Rao (Secunderabad Contonment) :—Sir, but the Police are not allowing them

Mr. Deputy Speaker :—No, the delegation can go in and there is no problem

శ్రీమతి కె. ప్రభావతమ్మ:— అధ్యక్షా, ఈనాడు జరుగుతున్నటువంటి బడ్జెట్ డిస్కషన్ సందర్భంలో మీ ద్వారా ప్రభుత్వాని. కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. మొట్టమొదట R. T C Buses to every Village అన్నాము బాగానే వున్నది. 8 కిలో మీటర్స్ ఓవర్ లోడింగ్ ఉంటే ప్రైవేటు బస్ ఆపరేటర్స్‌కు

ఇవ్వకూడదు అన్నాము. That is against the policy of the Government లాగానే ఉన్నది. ఆర్ టి సి. వారు బస్సులు వేయడం లేదు. దీనివల్ల మనం అను కొన్న లక్ష్యాన్ని సాధించలేకపోతున్నాము. మీ ద్వారా ఒక సూచన చేయదలచుకొన్నాను. 50 కిలో మీటర్స్ అనండి 60 కిలో మీటర్స్ అనండి, 70 అనండి, 80 అనండి. కిలోమీటర్స్ లిమిట్ పెట్టి మూడు సంవత్సరాలు యారక్‌షాప్స్ లాగా ఆ రూట్స్ ఆక్షన్ పెట్టడం For private parties, whoever bids the highest, can be given for three years. మూడు సంవత్సరాల లోపల మనకు వచ్చిన దానితో సిటీ బస్‌లు గాని లాంగ్ రూట్స్‌గాని ఆర్.టి.సి. స్టెబిలైజ్ చేసుకొన్న తరువాత ఆ రూట్స్ ఆర్ టి.సి. తీసుకొని బస్సులు వేసినప్పుడు కొంతవరకు మేలు కలుగుతుంది. దీనివల్ల ప్రభుత్వానికి అడిషనల్ ఆదాయం రావడమే కాకుండా ప్రజలకు కూడ బస్ సౌకర్యం ఏర్పరచినట్లు అవుతామని మనవి చేస్తున్నాను.

హాస్పటల్స్ ఇంతకుముందు క్వశ్చన్ అవర్‌లో బడ్జెటులో కేటాయించినది చాల తక్కువగా కనిపిస్తున్నది అన్నాము. 2 పర్సెంట్ ఉంటుందేమోనని ఎక్స్‌ప్రెస్ చేశాను. తిరుపతి రూయా హాస్పటల్ గురించి చెప్పాల్సిన అవసరం వున్నది. తిరుపతిలో అక్కడ ఆపరేషన్ జరిగిన పేషెంటును అప్‌స్టెయిర్స్‌కు తీసుకుపోవాలంటే లిఫ్టు లేదు. రాంప్ కూడ లేదు. పేషెంటును స్ట్రెచర్ మీద పడుకోబెట్టి నలుగురు మనుష్యులు మోసుకొని పైకి తీసుకువెళ్ళాల్సిన దౌర్భాగ్యస్థితి మన దగ్గర లేకపోయినా టి టి.డి వారి దగ్గర డబ్బులు ఉంటాయి. ఆ డబ్బుతో పాటు కొంత మాచింగ్ గ్రాంటుయిచ్చి రాంప్ గాని, లిఫ్టు గాని కట్టిస్తే కొంతవరకు పేషెంట్స్‌కు సౌకర్యం కలిగించిన వారం అవుతాము. ఆ హాస్పటల్‌లో శానిటరి పొజిషన్. ఆ హాస్పటల్‌లో బాత్ రూమ్ ఫెసిలిటీస్ లేవు. డాక్టర్స్ దగ్గర విరిగిపోయిన సిరెంజెస్, మిగతా సామాను ఎక్కౌంటు ఫర్ చేసుకోకుండా బాత్ రూమ్‌లో వేసుకుంటూ లాక్ చేస్తున్నారు. పేషెంట్స్‌కు సౌకర్యం లేకుండా పోతున్నది. రూయా హాస్పటల్‌లో హార్ట్ పేషెంట్స్ అయిన వారు బాత్‌రూమ్స్‌లో జారిపడి ఫ్రాక్చర్స్ కలిగించుకొన్న వారు ఎంతమంది ఉన్నారో ఆ డెప్తులోకి వెడితే తెలుస్తుంది. అటువంటిది యింప్రూవ్ చేయాలంటే బడ్జెటు కేటాయింపులు అడిషనల్‌గా అవసరం. హెల్త్ పాయింట్ ఆఫ్ వ్యూలో సామాన్య జనులకు అవసరమైన సౌకర్యాలు కలిగించడానికి బడ్జెట్‌లో కేటాయింపులు ఎక్కువ చేయవలసిన అవసరం వున్నది. త్రి టయర్ సిస్టమ్ పెట్టారు. త్రి టయర్ సిస్టమ్ ఈ సిటీలో అమలుపరచేదానికి ఒక హాస్పటల్ వెయింగ్ పేషెంట్స్‌కు సెపరేటుగా ఉంటే బాగా ఉంటుంది. ట్రీట్ చేసేటందుకు సెపరేట్‌గా పెడుతున్నారు. ఎగ్జామినేషన్, బ్లడ్ టెస్టు వగైరాలకు అందుకు ఏకంగా పోతున్నారు. డబ్బులు కట్టిన వారికి ముందు చేయడం జరుగుతున్నది. డబ్బులు కట్టినవారు ముందు పోతున్నారనే అసంతృప్తి ప్రజలలో కనబడుతున్నది. అందుచేత సెపరేట్ హాస్పటల్ పెట్టి అక్కడికి డాక్టర్స్‌ను

పోస్టు చేసి అక్కడే రెస్టు వగైరా చేస్తూ paid patents ను అటు divert చేస్తే ఈ స్కీమ్ వర్క్ అవుట్ అవుతుంది. రెమ్యూనరేటివ్‌గాను ఉంటుంది. మునిసిఫ్స్, మేజిస్ట్రేట్స్, మొదలైన గజిటెడ్ ఆఫీసర్స్‌ను తాలూకాలకు పోస్టు చేస్తున్నాము. వారికి అక్కడ ఎకామడేషన్ లేదు. వారు అక్కడికి వచ్చి యిళ్ళు వెదుక్కోడానికే సరిపోతున్నది ఒక స్కీమ్ గవర్నమెంట్ టేకప్ చేసి ఆ గజిటెడ్ ఆఫీసర్స్‌కు ఎకామడేషన్ ప్రొవైడ్ చేయాలి. అది లేనప్పుడు గజిటెడ్ ఆఫీసర్స్‌ను రోడ్స్ మీదకు పంపించినట్లుగా ఉంటుంది ప్రతి మునిసిఫ్, మేజిస్ట్రేట్‌కు యిళ్ళు వెదుక్కోడానికి సరిపోతోంది. ఈ మునిసిఫ్ మేజిస్ట్రేట్ పథకం చిత్తూరు, కడప గుంటూరు జిల్లాలలో యింప్లిమెంట్ చేయలేదు. ఈ మూడు జిల్లాలలో తొందరగా టేకప్ చేయాలని, యింప్లిమెంట్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాను.

ఎలక్ట్రిసిటి కండక్టర్స్, మీకు తెలుసు. 5 మాసాల నుంచి ఈ కండక్టర్స్ లేక ఎత్తిన పోల్స్ అలాగే ఉంచిన పరిస్థితులు ఉన్నాయి. కడపలో 16 వేల పంప్‌సెట్స్ ఉన్నాయి. 6 వేల పంప్‌సెట్స్ రాజంపేట తాలూకాలో ఉన్నాయి. రాజంపేట తాలూకాలో ఎత్తిన పోల్స్ కండక్టర్ సప్లయి చేయాలి. 133 కిలో మీటర్స్ కండక్టర్ ఉంటే గాని అడిగినటువంటి సర్వీసెస్ ఫుల్‌ఫిల్ చేయలేక పోతున్నాము. ఒక శాసనసభ్యుడికి రెండు గ్రామాలు అంటారు. 50 వేల రూపాయలు యిస్తున్నారు 50 వేల రూపాయలతో ఏ విధిలోనో రెండు లైట్స్ వేసి మనం మానుకుంటున్నాము. అగ్రికల్చర్ సర్వీసెస్ అడిగినప్పుడు యివ్వ లేకపోతున్నాము. దీనిని దృష్టిలో పెట్టుకొని కండక్టర్స్ స్కేర్సిటి సాల్వ్ చేయాల్సిన పరిస్థితి వున్నది కడప గురించి ప్రభుత్వం 6 పాయింట్ ఫార్ములా ప్రాసెసింగ్, సైజింగ్, కేలండరింగ్ యూనిట్ స్టార్ట్ చేశారు. అది కేవలం వీవర్స్‌కు సంబంధించినది. రెండు లక్షల 25 వేలతో స్టార్టు చేశారు. అది ఒక్క ప్రాసెసింగ్ యూనిట్‌కే అవుతుంది ఇంక కాలెండరింగ్ అండ్ సైజింగ్‌కు డబ్బు లేదని స్టాప్ చేస్తున్నారు. దానివల్ల వుపయోగం లేదు. అడిషనల్ గ్రాంటు యిచ్చి, వర్కింగ్ కాపిటల్ యిచ్చి ప్రాసెసింగ్ సైజింగ్ కాలెండరింగ్ యూనిటును వీవర్స్‌కు వుపయోగించేవిధంగా ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

10-50 a m ఇంక కంట్రోల్డ్ క్లాత్ - '77లో ఫిక్స్‌చేసిన రేటుకే యీనాటికి కొంటున్నారు. ఈనాడు రేట్లు పెరిగినవి. రివైజ్డు రేట్సు ప్రకారం యీ క్లాత్‌ను కొనవలసిన అవసరం ప్రభుత్వానికి వుంది.

ఇంక, స్త్రీల గురించి చెప్పాలి. కేరళ ప్రభుత్వం వివాహం కాని ఆడవారికి వివాహం చేసుకునే నిమిత్తం వెయ్యి రూపాయలు మారేజ్ ఖర్చుల నిమిత్తం - గ్రాంటుగా యిస్తున్నది. ఇంటర్నేషనల్ డికేడ్ అంటారు. కేరళ గవర్నమెంటు యిస్తున్నప్పుడు మన ప్రభుత్వం కూడా యీ విధంగా ఎందుకు యివ్వకూడదు ఈ స్కీమ్‌ను మన ప్రభుత్వంకూడా టేకప్ చెయ్యవలసిందిగా నేను కోరుతున్నాను. లేడీస్ కొరకు మనవద్ద వున్న స్కీమ్స్ చాల తక్కువ. ఆడపిల్లల తల్లిదండ్రుల

వారి పెళ్ళిళ్ళ విషయంలో చాలా యిబ్బందిపడుతున్నారు. అందువలన, వారికి వెయ్యి రూపాయల చొప్పున యీ యిన్సెంటివ్ యిస్తే బాగుంటుందని నేను మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఇంక, నిన్న ఎ నమికల్లి బాక్‌వర్డ్ వారి గురించి సభలో తర్జనభర్జన జరిగింది. షెడ్యూల్డు కాస్ట్సువారికి, షెడ్యూల్డు ట్రైబ్స్‌వారికి, బాక్‌వర్డ్ క్లాసెస్‌వారికి యీ సౌకర్యాలు, యిన్‌సెంటివ్స్ అన్నీ యివ్వవలసిందే. అదేవిధంగా ఎకనమికల్లీ బాక్‌వర్డుగా వున్నవారిని కూడా మనం మరచిపోకూడదు. షెడ్యూల్డు కాస్ట్సు, బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌వారి కోరకు హాస్టల్సు ఓపెన్ చేస్తున్నాం, మంచిదే. అలాగే ఎకనమికల్లి బాక్‌వర్డువారికి ప్రిపొర్షనేట్‌గా అడ్మిషన్స్ యివ్వలేకపోతున్నాం. వారికి కూడా ఆ అవకాశం కలిగించవలసిందిగా కోరుతున్నాను.

ఇంక, డి.పి ఎ పి క్రింద షీప్ అండ్ రామ్ యూనిట్ ఒకదానిని వెయ్యి సబ్సిడి, రెండువేలు లోన్ కాంపొనెండ్ — మూడువేలు శాంక్షన్ చేస్తున్నారు. 21 ఒక యూనిట్ అన్నారు కాని యీ మూడు వేలలో యీ 21 రావడం లేదు. ఆ మొత్తం సరిపోవడం లేదు. దాదాపు రు. 4,500 అవుతున్నది. అందువలన, యీ సబ్సిడీ కాంపొనెంట్ పెంచమని, తద్వారా పేదవారికి తగు సౌకర్యం కల్పించమని కోరుతున్నాను.

అధ్యక్షా, చివరిగా ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఇంటర్నేషనల్ చిల్డ్రిన్ ఇయర్ అన్నాం ఇతర జిల్లాలలో పరిస్థితి ఏ విధంగా వుందో నాకు తెలియదు గాని. మా జిల్లాలో మాత్రం ఎలిమెంటరీ స్కూల్సుకు చాలా చోట్ల బిల్డింగ్సు లేవు దేవాలయపు అరుగులమీద, పశువుల కొట్టాలలో, చెట్ల క్రింద జరుగుతున్నవి. కనీసం యీ యింటర్నేషనల్ చిల్డ్రిన్ ఇయర్ లోనయినా కనీసం ఎలిమెంటరీ స్కూల్సువరకయినా బిల్డింగ్సు ఏర్పాటు చేస్తామనే ఒక నిర్ణయం ప్రభుత్వం తీసుకోవాలి, అన్ని ఎలిమెంటరీ స్కూల్సుకు - అది ఎంత చిన్న గ్రామంలో వున్నప్పటికీ — వారివద్దనుండి డోనేషన్స్ రెయిజ్ చేసి, స్కూలు బిల్డింగ్సు ఏర్పాటు చేస్తే నిజంగా మనమొక లక్ష్యాన్ని సాధించినవారమవుతాము. ఈ పిల్లలకు సౌకర్యం ఏర్పాటు చేసినవారమవుతాము.

తరువాత, లా అండ్ ఆర్డర్ పరిస్థితి. లా అండ్ ఆర్డర్ ఫేయిల్ అయిందని అందరం అంటున్నాము. నిజమే. అఘాయిత్యాలు. అత్యాచారాలు, స్త్రీలపై మానభంగాలు జరుగుతున్నాయి. ఇవి జరగడానికి కారణమేమిటి? లెజిస్లేటర్సుగా మనం ఎంతవరకు యీ సమస్యను పరిష్కరించడానికి సహాయపడుతున్నాము? ఏమి చేస్తే యీ అన్యాయాలు, అక్రమాలు, అఘాయిత్యాలు, మానభంగాలను తగ్గించడానికి వీలవుతుందనే విధంగా మనంకూడా ఆలోచించవలసిన అవసరమున్నదని, అలాగే గవర్నమెంటుకూడా లేడిస్‌పై జరిగే యీ అఘాయిత్యాలను అరికట్టడానికి ఒక తీవ్రమైన నిర్ణయం తీసుకుని కఠినంగా అమలుజరిపి, వీటిని అరికట్టాలని మీద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వడ్డి రంగారావు (బందరు):- అధ్యక్షా మహాశయా, బడ్జెట్ పై చేసే ప్రసంగాలను ఒక ఆచారంగా ప్రభుత్వం వారు విని వూరుకోవడం కాకుండా, ఎవరు ఏ విషయాలను ప్రత్యేకంగా చెబుతున్నారో వాటిని గమనించి, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషిస్తే బాగుంటుందని నేను ముందుగా మీద్వారా వారికి విన్నవిస్తున్నాను. ప్రస్తుతం మన ప్రభుత్వం యొక్క తీరు ఏవిధంగా వున్నదంటే బడ్జెట్ పైన గాని, గవర్నరుగారి స్పీచ్ పైన గాని ప్రతిపక్షం వారుగాని, ప్రభుత్వ పక్షం వారుగాని మాట్లాడుతున్నప్పుడు వాటిని ఆచారంగా వినడమే తప్ప, వాటిని గమనంలోకి తీసుకునే ఆచారం వున్నట్లుగా మాత్రం నాకు కనబడడం లేదు. జరిగిన యీ కొద్దికాలములో నాకావిధంగా అనిపిస్తున్నది, ఎందుకు యీ విషయాన్ని చెబుతున్నానంటే క్రిందటి బడ్జెట్ సమావేశంలో మాట్లాడినప్పుడు డిమాండ్స్ పైన మంత్రులు కొన్ని వాగ్దానాలు చేశారు. ఆ వాగ్దానాలను క్రింది అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. ఇది చాలా అన్యాయం. ఒక మంత్రి, పరిపాలకుడుగా, ఒక డిమాండు పై వాగ్దానం చేసినప్పుడు దానికి అనుగుణంగా క్రింది అధికారులు ప్రవర్తించాలి. దానిని సమన్వయ పరచాలి. కాని, తీర్థానికి తీర్థమే, ప్రసాదానికి ప్రసాదము అన్నట్లుగా యీ ప్రభుత్వం నడుస్తున్నది, ఇదిమంచిదికాదు, ఇటువంటి పరిస్థితి ఎందుకు వచ్చిందో అర్థం కావడం లేదు. 30 మంది మంత్రి వర్గంలో వున్నప్పుడు దీని గురించి వారు ఎందుకు పట్టించుకోవడం లేదో యిది వూహించడానికి కూడా వీలుకాని పరిస్థితిగా వున్నది. తమకు నేను ముఖ్యంగా మనవిచేసేదేమిటంటే యీ అసెంబ్లీలో పెద్దలు, చాలా అనుభవం గలిగిన వారు కూడా వున్నారు. సుందరయ్యగారి వంటి జాతీయ నాయకులు వున్నారు. మేము కొత్తగా ఎం. ఎల్. ఏ. గా యీ అసెంబ్లీకి వచ్చినప్పటికి, 40 సంవత్సరాలుగా ప్రజాసేవలో వుండి, అనేక అనుభవాలు కలిగినవారము, కాని, యీ పరిస్థితి చాలా శోచనీయంగా వున్నది. ముందుగా యీ విషయం నేను మంత్రులదృష్టికి తీసుకురాదలచుకున్నాను. తరువాత వారి చర్య ఏమిటో వారు నిర్ణయించుకోవాలి.

ఇకపోతే, అసలు విషయానికి వస్తే. ప్రభుత్వం ఏవయినా కార్యకలాపాలు చేయాలనుకున్నప్పుడు అది స్లోగన్‌గా వుండకూడదు. మాబోటి బాధ్యతలేని వారు ప్లాటఫారమ్స్ పై ఏవయినా మాట్లాడవచ్చు, మేము ఏమైనా చెప్పవచ్చు. కాని, బాధ్యతలో వున్న వారు చూచి మాట్లాడాలి. ఏది చెబుతారో అది అమలు జరిగేందుకు ప్రయత్నించాలి. అమలు చేయ గలిగినది మాత్రమే మాట్లాడాలి. దానికి అనుగుణంగానే మాట్లాడాలి. ఊరికె వాగ్దానాలు చేసుకుంటూ పోయి, అందరినీ అయోమయ పరిస్థితిలో పెట్టి, ప్రభుత్వాన్ని గల్లంతు పరచేకంటే మీరు ఏమి చేయగలరో. మీవద్ద ఏమి వుందో దానిని అనుసరించి పోవటం మంచిది ఈ సందర్భంలో ఒకటి రెండు విషయాలు మీ దృష్టికి తీసుకువస్తాను.

మంచి నీటి పథకం గురించి. ప్రతి గ్రామానికి మంచి నీళ్లు యివ్వాలి యివ్వాలి, యివ్వాలి అని ప్రభుత్వం సైడు నుంచి, అపోజిషన్ సైడు నుంచి చెబుతున్నారు. దానికి అనుగుణంగా మీరేదయినా పథకం వేశారా? ఇక్కడ

పదకొండు లక్షలో, పదకొండు కోట్లు కేటాయించామని చెబుతున్నారు. కేటాయించడం కాదు కావలసింది, దీనికి మీ ప్లాన్ ఏమిటి? మీరు ఎన్ని సంవత్సరాలలో అన్ని గ్రామాలకూ నీళ్లు యివ్వబోతున్నారు? ఏవిధంగా యివ్వబోతున్నారు? మొదటి దశలో ఏవిధంగా చేయబోతున్నారు? రెండవ దశలో ఏవిధంగా చేయబోతున్నారు? ఒక విధానం, ఒక పద్ధతి మీకు వుందా? ఈ బడ్జెట్ లో మాత్రం అదేమీ లేదు, ఊరికె డబ్బు కేటాయించామని. అన్ని ఊళ్లకు నీళ్లు యిస్తాను, యివ్వదలచుకున్నాము. యివ్వదలచుకున్నాము అని చెప్పడం వలన ప్రయోజనం లేదు నేనూ చెప్పగలను అయిదేళ్లలో రోడ్లు వేసిస్తాను నీళ్లు యిచ్చేస్తాను, ఎలక్ట్రిసిటీ యిచ్చేస్తాను అని. కాని, నేనా యిచ్చేది? ఇచ్చేది వారు. మరి, దానికి ఏ విధానం తలపెట్టారు?

ఎలక్ట్రిసిటీకి ఏ విధంగా బోర్డును ఏర్పాటు చేశారో మంచినీటి పథకాలను అమలుచేయడానికి కూడ ఒక బోర్డును ఏర్పాటు చేయాలి. ఒక గ్రామం తరువాత ఇంకొక గ్రామానికి మంచినీరు వచ్చే పథకాలను తయారుచేసి కనీసము మంచి నీటిని అయినా సప్లయి చేయాలని చెప్పాం. మునిసిపల్ శాఖామాత్యులు నెల్లూరులో స్టేటుమెంటు చేసినట్లు గుర్తు. మంచినీటి స్కీములను తీసుకునేదానికి ఒక బోర్డును ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కాని అది అమలులో ఏమీ లేదు. ఈ బడ్జెట్ స్పీచ్‌లో కనీసం సూత్రప్రాయంగా అయినా చెప్పలేదు. మా పార్టీ తంలో సముద్రతీరంలో ఎక్కువగా మత్స్యకారులు వున్నారు. వారు 3, 4 మైళ్ళ దూరము పోయి నీరు తెచ్చుకోవాలి. కుండ మంచినీరు తెచ్చుకొనడానికి పని పాడు చేసుకుని ఎంతో కష్టపడవలసివస్తున్నది. 30 సంవత్సరాల కాంగ్రెసు పాలన తరువాత మంచినీటిని అయినా సప్లయి చేయలేకపోతున్నారంటే ఏమి స్కీములు వేస్తున్నారు, ఏమి ప్లాన్స్ వున్నాయనేది అర్థము కావడము లేదు. మంత్రుల యొక్క అశ్రద్ధ కావచ్చు. ఈ దేశానికి పునాదిగా వున్న ఇంజనీర్స్ మంత్రుల దృష్టికి తీసుకురావడము లేదేమో. మెయిన్ కెనాలుకు రెండు కిలోమీటర్ల దూరములో వున్న గ్రామాలకు కూడ మంచినీటి సౌకర్యము లేదు. రెండు కిలోమీటర్ల దూరములో పెద్ద కాలువ ఉంటే దాని నుంచి మంచి నీరు సప్లయి చేయలేరా? ఆ రెండు కిలోమీటర్లు రావాలంటే రెండు మురుగు కాలువలు దాటి రావాలి. ఉప్పెన రోజులలో ఈ మురుగు కాలువ మీద వున్న తాత్కాలికంగా వున్న కర్ర వంతెన కొట్టుకొని పోయింది, 16 నెలలు అయింది ఆ ప్రాంతములో వంతెన వేయకపోతే ప్రభుత్వం వుందని భావించాలా లేక పరిపాలనా సామర్థ్యము లేదని చెప్పుకోవాలా? ఒక్క మాటను అయినా నేను పొరపాటుగా చెప్పివుంటే నా మీద చర్య తీసుకొనవచ్చు. 15 నెలలు పరిపాలన చేసిన తరువాత వంతెనలను కూడ వేయకపోతే పాలకుల అసమర్థత ఎట్లా వుందో ఆలోచించండి. కోట్ల రూపాయలు కేటాయించాలని అనడం లేదు. కేటాయించిన డబ్బును సక్రమంగా ఖర్చు పెట్టడానికి ప్రయత్నం చేయాలి. వెల్ ఫేర్ అంటున్నాం. ప్రజలపట్ల మన బాధ్యతను ఎంతవరకు మీట్ అవుతున్నామనేది ఆలోచించాలి, 30 మంది మంత్రులు వున్నారు. కొన్ని భాగాలుగా పంచుకోండి. దేశాన్ని సస్యశ్యామలం చేయవచ్చు. 11-00 a.m.

ఉన్న డబ్బును సద్వినియోగం చేయడం లేదని మనవిచేస్తున్నాను. మా ప్రాంతములో రంగనాయకమ్మపేట, క్రాసుపేట, మరియమ్మపేట, రుద్రవరం, గుండుపాలెం, పల్లె తుమ్మలపాలెం, కమ్మవారి చెరువు, బుల్లోడుదిబ్బ, గరాయి దిబ్బ, నెలతిప్ప, నెలకుర్రు, చిన్నాపురం, పోలాడుతిప్ప, పాతేరు గ్రామాలు ఉప్పెనవల్ల దెబ్బతిని సర్వనాశనమయిపోయాయి ఈ ప్రాంతాలలో కొట్టుకొని పోయిన రోడ్లను వెంటనే మరమ్మత్తు చేయాలి, సంవత్సరం నుంచి అడుగుతున్నాం. శివగంగ నుంచి కమ్మవారి చెరువుకు 23 కిలోమీటర్ల రోడ్డు ఆర్ అండ్ బి మంత్రిగారు ఇక్కడ లేరు. ఆ 23 కిలోమీటర్ల రోడ్ సంవత్సరం అయి ప్రారంభిస్తే ఇంతవరకు పూర్తి చేయలేదు అంటే ఇది ప్రభుత్వ అసమర్థత కాదా అనేది గుర్తించండి. నేను ఎవరిని దూషించడం లేదు. మా ప్రాంతము ఉప్పెన ప్రాంతము అక్కడ రోడ్ల పరిస్థితి ఏవిధంగా వున్నదో ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. కోన గ్రామంలో ముత్రాసులు వున్నారు. అక్కడ ఇంకొక కులము లేదు. పాతేరు గ్రామములో హరిజనులు వుంటారు. ఆ రెండు గ్రామాల వారు కట్టెలు అమ్ముకొనడానికి బందరు రావాలి. మధ్యలో మురుగు కాలువ వుంది. ఆ మురుగు కాలువపైన వంతెన కట్టడానికి ప్రయత్నము చేయాలి. అక్కడ రోడ్ వేయలేకపోయారు. మంచి నీరు యివ్వలేదు. వాటి విషయంలో కొంచెము శ్రద్ధ వహించాలని మనవి చేస్తున్నాను.

రేప్ కేసులు. వీటి ప్రధాన కారణాలు క్లబ్స్, త్రాగుడు, కాటన్ మార్కెటు. వీటిని తగ్గించకపోతే ప్రజల నైతిక స్థాయిని పెంచలేరు. అందువల్ల వాటిని తగ్గించడానికి తగు కృషి చేయాలి.

విద్యాలయాలు. పిల్లలను చేర్చుకోవాలని చెప్పి 8 నెలలు అయింది. చాల చోట్ల టీచర్సు లేరు. 2,856 ఖాళీలు వున్నాయి. దానిలో మా ప్రాంతంలో చాల ఎక్కువ ఖాళీలు వున్నాయి. 8 నెలలయినా టీచర్లను యివ్వకపోతే పిల్లల గతి ఏమిటి ? వారు ఎట్లా పాస్ అవుతారు ? 10వ క్లాసు పిల్లలు ఇంతమంది పాస్ అవాలని విద్యాశాఖ మంత్రిగారు అన్నారు. అది మంచి పద్ధతి కాదని మనవి చేస్తున్నాను. ఉపాధ్యాయులు లేకుండా పిల్లలకు చదువు ఎట్లా వస్తుంది ఎట్లా పాస్ అవుతారు ? ఈనాడు బి.ఎ. చదివినవారు కూడ తప్పులు లేకుండా ఒక లెటరు కూడ వ్రాయలేని స్థితిలో వున్నారు. ఈ విధంగా విద్యార్థులను దిగజారిస్తే ఆ తరువాత ఏమి అవుతుందో ఆలోచించండి.

ధాన్యము కొనుగోలు గురించి దీర్ఘముగా చెప్పారు ఆ వివరాలలోకి పోవడం లేదు. ఏ ధర అయితే మీరు గాని, కేంద్ర ప్రభుత్వం గాని నిర్ణయించారో ఆ ధరకు ధాన్యాన్ని కొనాలని చెబితే మన మంత్రిగారు ఏమి చెబుతారంటే అసలు విషయాన్ని డైవర్ట్ చేయడానికి మేము రు. 120/-లు అడిగాము. వారు ఒప్పుకోవడంలేదని అంటున్నారు. మీరు ఏ ధరను నిర్ణయించారో ఆ ధరకు ధాన్యాన్ని కొనడానికి ప్రయత్నం చేయాలి. అట్లా కొనకపోతే ఆంధ్రదేశము లోని రైతులు ప్రత్యేకముగా డెల్టా ప్రాంతములోని రైతులు చాల నష్టపడుతున్నారు. తీవ్రమైన ఈ సమస్యను పరిష్కరించకపోతే ఏదో ఒకరోజున దీని ప్రతిఫలము చవిచూడవలసివస్తుంది. నిర్మాణాత్మకంగా ఆలోచనచేసి చేయవలసిన కార్యక్రమం అమలుజరిగేవిధంగా చేస్తారని ఆశిస్తూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ బి. రామారావు (జగ్గయ్యపేట) - అధ్యక్షా, బడ్జెటును బలపరుస్తూ కొన్ని సూచనలను చేస్తున్నాను. బలహీన వర్గాలకు 11 లక్షల యిండ్ల స్థలాలను పంపిణీ చేశామని అన్నారు. ఈ సంవత్సరం బడ్జెటులో 11 కోట్లు కేటాయించడం జరిగింది. ఇంకా ఎక్కువ మొత్తం కేటాయిస్తే బాగుండేది. గ్రామసీమలలో 50,000 ఇళ్లు పట్టణ ప్రాంతంలో 50,000 ఇళ్లు నిర్మాణం జరుగుతుందని చెప్పారు. ఇది చాల అన్యాయం, దారుణం. ఎన్నో పల్లెలు వున్నాయి పల్లెలలో వున్న నిరుపేదలకు, నిర్భాగ్యులకు ఎక్కువగా ఇళ్లు కట్టించవలసిన అవసరం ఎంతైనా వుంది.

షెడ్యూల్ కులాల గురించి, వెనుకబడిన వర్గాల పథకాలకు యింతవరకు 24 కోట్ల 85 లక్షలు ఖర్చు అయిందన్నారు. విద్యార్థులు పెరిగారు, హాస్టల్స్ పెంచారని వ్రాశారు. బాగానే ఉంది. గిరిజన ప్రాంతాలలో గిరిజనులు కాని వారిపేర భూములు మార్పిడి చేయడానికి నిషేధిస్తూ యీ యేడు రెగ్యులేషన్ జారీ చేయబడింది. ఇది మనం సాధించిన ఘన విజయాలల్లో ఒకటి. డబ్బు వడ్డీలకు యిచ్చే షాహుకార్లు ఏదో విధంగా మోసంచేసి గిరిజనుల భూములు కాజేయకుండా యిది ఉపయోగపడుతుంది అన్నారు, ఇది చాల ముఖ్యమైన విషయం. దీన్ని గురించి ఓంకార్ గారికి బాగా తెలుసు. ఎంతోమంది నిరుపేదలు అడవులను కొట్టుకుని బాగుచేసుకుని 2, 3 ఎకరాలతో జీవనోపాధి చేస్తూంటే వారిపైన కేసులు పెట్టి భూములను లాక్కోనడం వల్ల వారు ఎంతో దీనావస్థలో వున్నారు. వారిని ఆదుకోనడం ప్రభుత్వ కర్తవ్యము. ఓంకార్ గారికి దీన్ని గురించి ఎక్కువ విషయాలు తెలుసు. గిరిజనులు అనుభవిస్తున్న కష్టసుఖాలు వారికి తెలుసు. 11-10 a.m.

విద్య : ప్రాథమిక అభ్యుదయ పాఠశాలలను ఏర్పాటు చేశామన్నారు. ఏమి దురదృష్టమో కాని మా జగ్గయ్యపేట, నందిగామ ప్రాంతాలలో ఆస్కూల్స్ లేకుండా చేశారు. విజయవాడ పెద్ద కూడలి స్థలమని అందరకు తెలుసు. రోజూ లక్షల ప్రజానీకము వచ్చే ప్రదేశమది. ఆంధ్ర ప్రదేశములోని పెద్ద పట్టణాలలో అది ఒకటి. అక్కడ పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరు లేకపోవడం చాల దురదృష్టకరమని చెప్పక తప్పదు.

వైద్యము : నా నియోజకవర్గములోని పెనుగంచిప్రోలులో ఒక ప్రైమరీ హెల్తు సెంటరు వుంది. దానికి వున్న జీపు డాక్టర్సు సినీమాలకు వెళ్ళడానికి ఉపయోగపడుతున్నది తప్ప ఏ పేషెంటులను హాస్పిటల్‌కి తీసుకురావడానికి ఉపయోగపడ్డము లేదు. దీన్నిగురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. నా నియోజకవర్గంలో సుమారు 90 గ్రామాలు వున్నాయి. డాక్టర్సు జీపులో వెళ్ళి అక్కడి పేదప్రజలకు మందులు యిచ్చే పరిస్థితి లేదు.

బస్‌లు గ్రామాలకు పంపిస్తామన్నారు. బస్‌లో ఎక్కిన ప్రతివారు పాస్ అవడం నేను ప్రయాణం చేస్తున్నపుడు చాలాసార్లు గమనించాను. అదేమిటో నాకర్థము కాలేదు. ఆర్.టి.సి వారు ఎన్ని పాస్‌లు యిస్యూ చేస్తున్నారో నాకు అగమ్యగోచరంగా వుంది. ఒక ప్యాసెంజరు బస్‌లో కండక్టరు టికెట్స్

యిష్యూ చేస్తూ పాస్ హోల్డరు అనేది విన్పించుకోకుండా అది ప్యాసెంజరు, ఎక్స్ప్రెస్ కాదంటే ఆ పాస్ హోల్డరు పి.యస్.యస్. పాస్ అని వివరిస్తూ చెప్పారు. ప్రక్కన వున్న నేను ఆ పాస్‌ని వెరిఫై చేయమన్నాను రోడ్ ట్రాన్స్‌పోర్టు అథారిటి లెటర్ హెడ్ మీద పాస్ యిష్యూ చేసినారు దానిలో పనిచేసే ఉద్యోగి డ్యూటీమీద వెడుతున్నట్లు వుంది. ఎన్ని పాస్‌లు యిస్తున్నారు ? టికెట్స్ కొనుక్కున్న ప్యాసెంజర్లకు బస్‌లో కూర్చోనడానికి చోటు వుండదు. వారు సామాన్లతో, చంటి పిల్లలతో నిలబడే ప్రయాణం చేయవలసి వస్తుంది. పట్టణాలలో నడిపే బస్సులలోనే చాల అధ్వాన్న పరిస్థితులు వుంటే గ్రామాలలో నడిపే వాటి విషయం ఆ భగవంతునికే ఎరుక.

విద్యుచ్ఛక్తికి కొన్నికోట్లు కేటాయించబడింది. ప్రతి నియోజకవర్గములోను రెండు గ్రామాలను యివ్వాలంటే ఇచ్చాం లైన్స్ వేశారు కొన్ని గ్రామాలలో పోల్స్ పాతారు కాని కరెంట్ రాలేదు పోలంపల్లి అనే గ్రామములో హైస్కూలుకు కరెంటు యివ్వాలని దరఖాస్తు పెట్టి 6 నెలలైనది ఇంతవరకు యివ్వలేదు మంత్రిగారి దృష్టికి తీసుకు వస్తున్నాను.

పరిశ్రమలు ఆంధ్ర ప్రదేశ్ స్కూటర్స్ లిమిటెడ్ కంపెనివారు బలహీనవర్గాల వారిలో చదువుకున్న నిరుద్యోగులకోసం 6 నెలల ఉద్యోగ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారని అన్నారు. అసలు ఈ స్కూటర్ కంపెనీ ఎక్కడ వుంది ? రంగారెడ్డి జిల్లాలో వుంది. సిటీలోని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో రిజిష్టరు చేసుకున్న అభ్యర్థులు అక్కడకు పోయే పరిస్థితి లేకుండా పోతుంది. ఇక్కడ 1970లో రిజిష్టరు చేసుకున్న నిరుద్యోగులు ఎంతోమంది వున్నారు. మెదక్ జిల్లా ఎక్స్ఛేంజిలో 1976, 77లో రిజిష్టరు చేసుకున్నవారికి ఉద్యోగాలు దొరికే అవకాశం ఏర్పడుతున్నది దీనిని ప్రభుత్వం గమనించాలని కోరుకున్నాను

యఫ్ సి ఐ ధాన్యాన్ని కొంటున్నది. వారు క్వింటాల్ రూ. 100లకు కొంటున్నారు. అది కేంద్రానికి వెళ్ళేటప్పటికి 135 రూపాయలవుతోంది. ఆ పైన వున్న 35 రూపాయలు డేమేజెస్‌కి వాటికి ఎలుకలు తినవచ్చు. అధికారులే తినవచ్చు అసలు సంచులే పోవచ్చు. బియ్యాన్ని ఎగుమతి చేయడానికి వచ్చేటప్పటికి పురుగులు, పనికిరాని పరిస్థితి ఏర్పడుతున్నది బూజు పట్టించి ఎగుమతి చేయవలసి వస్తున్నది. ఇక్కడ రైతులు దీనికి బలి అయిపోతున్నారు. బడ్జెటులో పేజి 57 చూస్తే బందరు హాస్పిటల్‌కు 65 వేలు కేటాయించారు. 217 వ పేజి చూస్తే తలగడదీవి నుండి శర్లగుండి రోడ్లు అభివృద్ధి పనులకు 28 లక్షలు, పేజి 123 చూస్తే నందిగామ జొన్నలగడ్డ రోడ్డులో మనుఫరు పై వంతెన నిర్మాణమునకు 39 లక్షలు, 163 వ పేజిలో కంకచర్ల ద్వారా చవిత కల్లు నుండి వత్సవాయి పై కూడలి వద్ద వైరానదిపై మార్గము వేర్పాటుకు 10 లక్షలు కేటాయించినట్లు తెలుస్తున్నది ఇందుకు కృష్ణ జిల్లా ప్రజల తరపున నా ధన్య వాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :—ఇంకా చాలామంది సభ్యులు బడ్జెటుపై మాట్లాడవలసి వుంది కనుక సాయంత్రం 5 నుండి 7 గంటల వరకూ సమావేశం పెట్టుకుందాము. 11-20 a.m.

Mr. Deputy Speaker :—If the Minister for Finannce agrees I have no objection.

Sri S. Jaipal Reddy : He may authorise some other Minister.

Sri G. Rajaram : Government has no objection. On behalf of the Government a Minister will be here

Mr. Deputy Speaker : We can as well sit in the afternoon from 5 P M. to 7 P M.

శ్రీ ఎం. బి. రాంకుళం :—అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన బడ్జెటు చూస్తే వెనుకటి సంవత్సరాల కంటే ఎక్కువ మొత్తం కేటాయించామనే సంతృప్తి వారికి వున్నా నాకు అలా అనిపించడం లేదు. కేటాయించిన మొత్తాలు చూస్తే ప్రాంతీయతత్వంతో ప్రభుత్వం వ్యవహరిస్తున్నదేమో ననే అనుమానం కలుగుతున్నది. ఉదాహరణకు చెప్పాలంటే శ్రీకాకుళం జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించి తాలూకా ఆఫీసులలో 4 మంది యు. డి. సి. లు ఇద్దరు టైపిస్టులు వున్నారు. ఒక్క శ్రీకాకుళం జిల్లాకు మాత్రమే ఇంత తక్కువ మంది ఎందుకు వుండాలి అని అడుగుతున్నాను దానిని సవరించాలని, వారి సంఖ్యను పెంచాలని నేను క్రిందటి సంవత్సరం చెప్పినప్పటికీ ఇంతవరకూ సవరించలేదు దిక్కు మొక్కూ లేక శ్రీకాకుళం జిల్లాను అలాగే వుండనివ్వండి అనే అభిప్రాయం అధికారులలో వుండి వుండవచ్చు. ఏడుగురు చేసే పనిని నలుగురు ఎలా చేస్తారు. ఇద్దరు టైపిస్టులు చేసే పనిని ఒక టైపిస్టు ఎలా చేస్తాడనేది ఆలోచించాలి. జిల్లా ఏర్పడినప్పటి నుండి ఈ తేడావుంది, దీనిని తొలగించాలని కోరినప్పటికి చర్య తీసుకోలేదు. శ్రీకాకుళం జిల్లా ఏర్పడి 15 సంవత్సరాలు అయినా ఇంతవరకూ పర్మినెంట్ జిల్లా విద్యా శాఖాధికారి లేరు. ప్రతి మూడు నెలలకు పొడిగిస్తున్నారు, అలాగే మరికొన్ని పోస్టులు కూడా మూడు మూడు నెలలకు పొడిగిస్తున్నారు కాని పర్మినెంట్ గా లేవు. ఇది శ్రీకాకుళం జిల్లా పట్ల పక్షపాతం చూపడం కాదా అని ప్రశ్నిస్తున్నాను. ఇప్పటికైనా అక్కడ పర్మినెంట్ పోస్టులు క్రియేట్ చేసి నియమించాలని కోరుతున్నాను ఫుడ్ ఫర్ వర్క్ అన్నారు. అది ఇతర జిల్లాలలో క్రిందటి సంవత్సరం ప్రారంభమైంది కాని శ్రీకాకుళం జిల్లాలో 17-1-79 వరకూ కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన ఆహార ధాన్యాలు ఫుడ్ ఫర్ వర్క్ క్రింద కేటాయించలేదు. తుఫాను వల్ల నష్టపడిన ప్రాంతాలలో శ్రీకాకుళం జిల్లాలో నామమాత్రం జనవరినెలలో ఇచ్చి పని చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇతర జిల్లాలలో ఒక్కొక్క సమితి 200 క్వింటాల్స్ ఇచ్చి మా జిల్లాలో మొన్న జనవరి 17 వ తేదీ వరకూ ఇవ్వకపోవడం పక్షపాతం కాదా అని అడుగుతున్నాను తోటి జిల్లాల మాదిరే మా జిల్లాను కూడా చూడాలని కోరుతున్నాను. ఫుడ్ కార్పొరేషన్ వారు 223 సెంటర్స్ ఓపెన్ చేశారు. ధాన్యం ధర తగ్గకుండా చేశామని బడ్జెటు ఉపన్యాసంలో మంత్రిగారు చెప్పారు. ఫుడ్ కార్పొరేషన్ వారు శ్రీకాకుళం జిల్లాలో 16 సెంటర్స్

ఏర్పాటు చేశారు. ఒక్క సెంటర్ కూడా సరిగా పని చేయడం లేదు, జిల్లా మొత్తంగా వేయి టన్నుల కంటే ఎక్కువ ఖరీదు చేయలేదు. ఏదో మిషతో తక్కువ ధరకు కొనడం వల్ల క్వింటాలుకు 20 రూపాయలు రైతు నష్టపట్టాడు. మా జిల్లా వారిని చిన్న చూపు చూడవద్దని కోరుతున్నాను. మన ముఖ్యమంత్రి గారు, ఆర్థిక మంత్రిగారు, మేజరు ఇరిగేషన్ మంత్రిగారు తెలంగాణా ప్రాంతానికి చెందినవారు, మేజర్ ఇరిగేషన్ క్రింద నాగార్జునసాగర్ కు, పోచంపాడుకు 70 కోట్లు కేటాయించారు. తెలంగాణా ప్రాంతాల్లో నిర్మాణం అవుతున్న రెండు పెద్ద ప్రాజెక్టులకు ఒక్క సంవత్సరం 70 కోట్లు ఖర్చు పెట్టడానికి నిర్ణయించడం తెలంగాణా మీద ప్రత్యేకమైన అభిమానంతో అని చెప్పవలసివుంటుంది.

శ్రీ జి. రాజారాం.—నాగార్జునసాగర్ తెలంగాణాకు పరిమితం కాదు. ఇంకా ఎందుకు ఆంధ్ర, తెలంగాణ అని మాట్లాడతారు?

శ్రీ ఎం. వి. పరాంకుశం.—వారికి పక్షపాతం లేకపోవచ్చు కాని ధ్వనిగా నాకు ఆ అభిప్రాయం కలుగుతున్నది. మా జిల్లాలో మేజరు ఇరిగేషన్ కు చెందిన వంశధార వున్నది. దానికి బడ్జెటులో ఎంత కేటాయించారో తెల్పలేదు. మడ్డువలస రిజర్వాయరు స్కీము వున్నది. వెంగళరాయసాగర్ రిజర్వాయిర్, చంద్రావతికి తక్కువ కేటాయింపు వుంది. దుమ్మిడిగడ్డ ఇరిగేషన్ స్కీము 1966 లో ప్రారంభం అయితే 50 లక్షలకు పూర్తిగా కావలసివున్నది. ఇది ఇప్పటికీ పూర్తి కాలేదు. శ్రీకాకుళం జిల్లాకు తక్కువ నిధులు కేటాయించడం జరిగింది. వంశధారకు మడ్డువలస రిజర్వాయర్ కు కనీసం 3 కోట్ల రూపాయలు కేటాయించవలసిందిగా కోరుతున్నాను. యాకరాపల్లి ఛానల్ కు డ్రయిన్. నాగావళినదిమీద డీలానగరం ఛానల్ కు డ్రాయిన్— 5 లక్షలతో నిర్మించుటకు రిపాయింట్స్ ఫారమ్యులా క్రింద శాంక్షనయింది. మార్చికి 6 పాయింట్సు ఫారమ్యులా అంతమవుతుంది. ఈ రోజుకు కూడా వాటికి టెండర్లు పిలవడం కాని, పని ప్రారంభించడం కాని, ఆ డబ్బు ఖర్చుచేయడం కాని జరగలేదు. ఈ పనులు నిరుపయోగంగా ఉన్నాయి.

తెలంగాణాలో ఉన్న అప్పర్ ప్రయిమరీ స్కూళ్ళలో 1972 లో పి.ఇ.టి. లను వేసారు. ఈనాడు ఆంధ్రప్రాంతంలో 2000 వేలమంది నిరుద్యోగులయిన పి.ఇ.టి.లు ఉన్నారు. తెలంగాణాలో అప్పర్ ప్రయిమరీ స్కూళ్ళలో పి.ఇ.టి.లను వేశారు కాని ఆంధ్రప్రాంతంలో అవసరం లేదా? ఇది పక్షపాతం కాదా? ఆంధ్రప్రాంతంలో కూడా ఈ విధంగా పి.ఇ.టి.లను ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్యను విచారించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

## NON-OFFICIAL BUSINESS

## NON-OFFICIAL BILL.

## THE A. P PREVENTION OF LEGISLATORS BILL, 1978

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:— అధ్యక్షా, భాట్టం శ్రీరామమూర్తి 11-30 a m
గారు ప్రతిపాదించిన బిల్లును ఇన్ ప్రిన్సిపుల్ అందరూ ఎగ్రీ కాదగిన విషయము. ఎందువల్లనంటె ఎన్నికయిన తరువాత ఆ సిద్ధాంతాన్ని వదలిపెట్టి ఇంకొక సిద్ధాంతానికి వెళ్ళిపోవడానికి ప్రజలు అనుమతించడానికి వీలులేదు. ఈ దేశంలో రికాల్ లేదు సిద్ధాంతపరంగా ఎన్నికయిన వ్యక్తి ఇంకొక పార్టీకి మారడం అనేది న్యాయ సమ్మతం కాదని స్పష్టమైనటువంటి విషయము. ఇండిపెండెంటుగా గెలిచిన వ్యక్తి అయితే తరువాత ఏ సిద్ధాంతం తనకు నచ్చుతుందో ఆ పార్టీలో చేరడానికి ఉంటుంది కాని ఒక రాజకీయపార్టీ తరఫు ఎన్నికయిన తరువాత మరల ప్రజలను కాదని, ప్రజలు ఏ సిద్ధాంతానికి అయితే ఓటు వేశారో ఆ సిద్ధాంతాలను విస్మరించి మరొక సిద్ధాంతపరమైన రాజకీయపార్టీలోకి ప్రవేశించడం భావ్యం అయిన విషయం కాదనేది ఇన్ ప్రిన్సిపుల్ అందరూ ఒప్పుకోదగినటువంటి విషయము. కాని ఇందులో రాజ్యాంగపరమైన అంశం ఉందా అని మనం అనుకోవాలి. ఈ శాసనసభకు ఆ బిల్లును పాస్ చేసి కౌన్సిలుకు పంపించి అక్కడ పాసై యాక్టు చేసినంతమాత్రాన ఆ యాక్టు బైండింగు అవుతుందా? పార్లమెంటు పాస్ చేయకుండా ఇంకా ఏమైనా అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించకుండా ఇప్పుడు భాట్టం శ్రీరామమూర్తిగారి బిల్లును మనం ఆమోదించినంతమాత్రాన ఈ రాష్ట్ర శాసన సభ్యులకు అన్వయిస్తుందా అనేది న్యాయ సంబంధమైన విషయం. ఈ విషయాన్ని బిల్లు ప్రవేశపెట్టిన శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు క్లారిఫై చేస్తే బాగుంటుంది. ఇది ఇక్కడ పాస్ అయినంతమాత్రాన చెల్లుబడి కాదని పార్లమెంటే దానిని లెజిస్లేషను చేసి యాక్టు చేసి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ఆమోదముద్ర పడిన తరువాత దీనికి ఉపయోగం ఉంటుందని నేను అనుకొంటున్నాను. జనతాపార్టీవారు కేంద్రంలో ఎన్నికైన తరువాత ఈ డిఫెక్షన్స్ బిల్లును పెట్టాలని ఒక కమిటీ వేయడం జరిగింది ఆ కమిటీ ఇంతవరకు రిపోర్టు ఇచ్చినట్లు నాకు అనిపించడంలేదు. ఆ కమిటీ చర్చలు జరుపుతూనే ఉంది ఆ కమిటీ రిపోర్ట్సు వచ్చేవరకు ఆగడం మంచిదేమోననిపిస్తున్నది. ఇప్పుడు మనం శాసనసభలో ఏదో చేసినంతమాత్రాన చాలదు. కంట్రీవైడ్ లెజిస్లేషన్‌గా ఉంటే బాగుంటుంది మనం ఫెడరల్ సిస్టం ఆఫ్ గవర్నమెంటులో వుంటున్నాము. రాష్ట్ర శాసనసభకు ఒకవేళ అధికారాలు ఉన్నా మనం వేరే పంథా త్రొక్కడం మంచిది కాదు. దీనిని గురించి ఆల్ ఇండియా లెజిస్లేషన్ చేయగలిగితే బాగుంటుంది. అందుచేత భాట్టం శ్రీరామమూర్తిగారు దీనిని క్షుణ్ణంగా చర్చించిన తరువాత ఉపసంహరించుకొని కేంద్ర ప్రభుత్వం చేసిన కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత అది పార్లమెంటులో పెట్టే విధంగా మనం సూచన చేస్తే బాగుంటుందని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. వెంకట్రావు — అధ్యక్షా, భాట్టం శ్రీరామమూర్తిగారు తీసుకొని వచ్చిన బిల్లును ఒకరకమైనటువంటి నీతి గలిగిన రాజకీయాలు కావాలనే ధోరణి కలిగినటువంటి ప్రతి వ్యక్తి సమర్థిస్తారు అనడంలో సందేహం లేదు. గత 10 సంవత్సరాలుగా ఈ బిల్లు కావాలనే పూర్వం ఉన్నటువంటి అపోజిషను పార్టీల వారు చెప్పడం, ఆనాడు ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ తీర్మానాలు చేయడం జరిగింది, ఇప్పుడు కేంద్రంలో ఉన్నటువంటి జనతాపార్టీ ప్రభుత్వం కూడా ఈ బిల్లును తీసుకొని వస్తామని చెప్పడం జరిగింది. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన బిల్లు కాదని నా నమ్మకం. అయినా మనం చైతన్యవంతులుగా రుజువు చేయడానికి, భారతదేశంలో జరుగుతున్నటువంటి విషయాలమీద మనం ఆలోచన చేస్తున్నామని రుజువు చేయడానికి కాని ఈ బిల్లును మనం చర్చించుకోవడంవరకు భావ్యం. దీని లోతుపాతులు పెద్దగా అవసరమున్నా లేకపోయినా ఎట్లాగ వచ్చింది కనుక నేను మనవిచేస్తాను. ఏ నవ ప్రజాస్వామ్య పార్లమెంటరీ వ్యవస్థ. ఏ స్వీడన్‌లోనో, కెనడాలోనో, ఇంకా ఎక్కడైనా చిన్న చిన్న ప్రజాస్వామ్య దేశాలలో రీకాల్ తీసుకొని రావాలి అంటు కాదు. ఏదో ఒక రూపంలో రాజకీయ అధికారాన్ని చుట్టపెట్టుకొని ప్రజలను మభ్యపెట్టి ప్రజలు కోరుకున్న దానిని సాధించకుండా రాజకీయాలు ఇంకొకవైపుకు పోయినప్పుడు నీతిమార్గంలో రాజకీయాలు నడవడంకోసం ఈ బిల్లు తీసుకునిరావాలి. దీనిని కేంద్ర ప్రభుత్వం తీసుకొని రావాలి. కాని కేంద్ర ప్రభుత్వం ఎందుకో మీనమేషాలు లెక్కపెడుతున్నది. ఏ ప్రభుత్వాలను పడగొట్టాలని ఆలోచిస్తున్నదో తెలియదు. ఏ ప్రభుత్వాలమీద దాడి చేయడానికి దీనిని ఇంకా తీసుకొని రాకుండా ఉందో అర్థం కావడం లేదు. దీనిని ఎంత త్వరగా ఈ దేశంలో తీసుకొనివస్తే అంత బాగా రాజకీయాలు బాగుపడతాయని నమ్మేవాళ్లలో నేనొకటిని. ఏ మెంబరు అయినా ప్రజాస్వామ్యంలో తనకు నచ్చిన పార్టీని ఎన్నుకోనే హక్కు, తనకు నచ్చిన వానికి ఓటువేసే హక్కు ఇద్దరికీ ఉంది. కాని ఒక సిద్ధాంతాన్ని నమ్మానని ప్రజలకు చెప్పి మెజారిటీ ఓట్లు తెచ్చుకొని శాసనసభ్యుడు కాని అయిన తరువాత ఆ పార్టీ మీద నమ్మకాలు లేవని రంగు మార్చి పార్టీ ఫిరాయించడం భావ్యమైన విషయం కాదు. ఏ పార్టీవారు అయినా అది రాజీనామా చేయకుండా ఇంకొక పార్టీలో చేరడం మంచిది కాదు. దానికి రాజీనామా చేసి ఇంకొక పార్టీలో చేరడం సభ్యత, సంస్కారం ఉంటుందని నమ్మేవాళ్ళలో నేనొకడిని. ఈ దేశంలో ఏదో రకంగా ఈ ఏంటీ డిఫెక్షను బిల్లు కనుక లేకపోతే మనం ఈమధ్య హరియానాలో చూశాము, ఒకరోజు ఒకప్రక్కన సంతకం పెట్టడం మరొకరోజున మరొక ప్రక్కన సంతకం పెట్టడం. ఆయా రాం, గాయా రామ్; అనే పదము కూడా అక్కడ నుంచే వచ్చింది. ఇక్కడ కొన్ని విషయాలు గుర్తుంచుకోవాలి. ఎవరైతే రాజకీయాలలో తమ స్వంత అభిప్రాయాన్ని రాజకీయం ద్వారా వెలిబుచ్చి, రాజకీయంలోనికి వచ్చి సంఘాన్ని రూపుదిద్దాలని అనుకుంటున్నాడో ఒకవేళ అవసరమైతే ఎదురు శక్తులను తమవెనుక ఉన్నశక్తి ద్వారా ఈ సంఘాన్ని రూపుదిద్దాలని ఒకరకంగా తీసుకురావాలని అనుకుంటున్నాడో అటువంటిది ఈ

పార్టీ మార్పిడి ద్వారా అసలు ఆ ఫైటింగు క్వాలిటీలే రాజకీయాలలో నాశనము అయిపోయే పరిస్థితి దాపురించింది. కాబట్టి ఎవరైతే ఫైటు చేయవలసిన అవసరము ఉందో ఆ మనిషి తాను నిలబడ్డ స్థానం నుంచి తనకు ఎదురుగా ఉన్న స్థానాన్ని పదిలపరచుకోడానికి మాత్రమే ఆలోచిస్తున్నాడు తప్ప తన అభిప్రాయం పదిలపరచుకొని తన వెనుక తన జనాన్ని తీసుకుపోవడానికి మాత్రం నాయకుడుగా తయారుకాకుండా ఈ రోజులలో పార్టీలు ఫిరాయిస్తున్నాడు. ఇదిఅంతా ఎందుకు జరిగిందంటే అధికారం కేంద్రీకృతం అయింది. అది ఎప్పుడయితే కేంద్రీకృతమయిందో అప్పుడు గెలిచిన తరువాత ఏదో చిన్నపనో, పెద్దపనో లేకపోతే ఇంకొక విషయంమీదో అధికారులచుట్టూ తిరిగితేనే తప్ప గడవనటువంటి పరిస్థితి కూడా ఈ దేశంలో మనం బ్యూరోక్రసీని ఆ రకంగా చేయడంగాని, సిద్ధాంతపరంగాగాని ఇది జరుగుతుంది. సిద్ధాంతపరంగానే ఈ దేశములో ఏ పార్టీ అయితే ఉంటుందో ఆ పార్టీ ప్రిన్సిపుల్ ప్రకారమే జరుగుతుంది అని ఉండి వచ్చే మనిషికి, ఇవతల రంగు మార్చేదానికి అవకాశాలు తక్కువ. కాని ఇక్కడ జరుగుతున్నది ఏమిటంటే సిద్ధాంతాలను కూడా పాడుచేసుకొని, అది ఏ పార్టీ అయినా కానివ్వండి, అది మామూలుగా చిన్న పార్టీ పెద్ద పార్టీ అనే సమస్య కాకుండా తన పార్టీని తనకు ఉన్న ఉద్దేశాలను వదులుకొని ఎవరో ట్రాన్స్‌ఫరు కోసమో లేకపోతే ఇంకో దానికోసమో నేను పార్టీ మారుస్తున్నాను. నేను మామూలుగా ఇక్కడనుంచి ఇంకో పార్టీకి వెళ్ళి వీరందరికీ సేవ చేస్తాను అనే మాట ఇది భారతదేశానికి భారతదేశ ప్రజాస్వామ్యానికి గౌరవము అయిన మాట కాదు. దీనివల్ల భారతదేశం మునుముందు పురోగతిలోనికి పోవడానికి ఆస్కారం లేదు అని మనవిచేస్తున్నాను. ఎందుకని అంటే కొంతమంది అంటున్నారు పెద్దలు ఇంకా. మనకు స్వాతంత్ర్యం వచ్చింది ఇప్పుడే కదా అని. 30 సంవత్సరాలు అయిపోయింది. అది వ్యక్తి జీవితంలో సగం జీవితంతో సమానం. మన దేశానికి 30సంవత్సరాలుఅయి స్వాతంత్ర్యంవచ్చినతరువాత ఇంకా మనంప్రపంచంలో చిన్న వయస్సులనుకుంటే మాత్రం అది చెల్లెమాటకాదు. పరిపక్వం కలిగినటువంటి దేశం, ప్రపంచానికి లీడు ఇవ్వవలసినటువంటి దేశం మనం ఇంకా ఇక్కడ పార్టీలు మార్పిడి సిద్ధాంతాలమీద దేశాన్ని రూపొందించుకుంటూ మనం చేయడం మాత్రం ఇది అగమ్యగోచరముగా ఉంది. దీనికి బేసిక్‌గానే ఒకడిఫెక్టు ఉంది. ఈవేళ కమ్యూనిస్టు పార్టీని కనుక మనం తీసుకున్నట్లయితే అది చైనా కావచ్చు లేకపోతే రష్యా కావచ్చు లేకపోతే వారికి ఉన్నటువంటి మిగతా కంట్రీస్ రుమేనియాగాని బల్గేరియాగాని కావచ్చు. పార్టీ డెమాక్రసీ ఇంటర్నల్ డెమోక్రసీ ఉందని చెబుతూ కమ్యూనిస్టు పార్టీ తప్ప ఇంకొకటి మాత్రం ఆ దేశంలో లేకుండా ఆ పార్టీలోనే చర్చలు చేసుకుంటూ వారు డెమోక్రసీ ఉంది అని అపోజిషను అనే దానికి బయట స్థానం లేకుండా వారి అభిప్రాయాలను నడుపుకుంటూ వస్తున్నారు. అక్కడ డెఫెక్షన్ ఉండేదానికి ఆస్కారము లేదు. ఉంటే ఆ దేశంలో ఉండాలి, లేకపోతే బయటికిపోవాలి. లేదా పార్టీలోనే వారు ఏదైనా చర్చ చేసుకోవాలి. దానికి అవకాశం ఉంది. కాని ప్రజాస్వామ్యం పేరిట ఒక వర్గం యొక్క వద్ద

తులను చెలాయిస్తున్న దేశాలు కొన్ని ఉన్నాయి. ఇది ప్రజాస్వామ్యం. భారత దేశం కాదు అని చెప్పే దేశాలు అటు అమెరికా గాని, బ్రిటన్ గాని కేనడా గాని, ఇంకో దేశం గాని, వీరందరూ ప్రజాస్వామ్యం పేరిట గుత్త పెట్టుబడిదారీ పెత్తనాన్ని ప్రపంచం మీద గాని వారి దేశంలో గాని చెలాయించుకునే దేశాలు ఒక ప్రక్క వీరందరూ కూడా ప్రజాస్వామ్యం అని చెప్పే పరిస్థితి ఈ నాడు మనకు కనబడుతూ ఉంది. అది కాదు. ప్రజా స్వామ్యం అంటే ఈ రకంగా ఉంటుందా? నిజమైన ప్రజాస్వామ్యం ఎక్కడైనా సంఘము యొక్క లక్ష్యము నెరవేర్చడానికి ప్రజాస్వామ్యంలో అవకాశం ఉంది అని చెప్పి మనం కొంచెము రిజిడ్ డిమోక్రసీలో మనం పోకపోయినట్లయితే దీన్ని ధరుడు గ్రంటుగా-ఏదైతే ఈ దేశంలో కొంతమంది అంటున్నారో దానికి అవకాశం ఇచ్చేటటువంటి పరిస్థితులు ఈ దేశంలో ఎవరైతే తీసుకుంటారో, ఆ రకమైన లక్ష్యానికి మనం వెళ్ళే వ్యవహారాన్ని కూడా దెబ్బ తీసే శక్తులు ఈ రోజును డిఫెక్షనుకి తయారయినాయని చెప్పి నేను మీకు మనవి చేస్తున్నాను. ఈ దేశంలో తయారు అవడమే కాదు, ఇప్పుడు టు పార్టి సిస్టమ్ ఆర్గ్యుమెంటు పెట్టేటటువంటి మాట, డిఫెక్షన్ లేకుండా చేసినందువల్ల రెండు పార్టీలు ఉండాలి అని అన్నా కూడా ఒకవేళ ఆ బిల్లులో, దీని వలన దేశానికి ప్రమాదం ఉంది. అందుకని ఎన్ని పార్టీలు అయినా ఉండవచ్చు. సిద్ధాంత లక్ష్యాన్ని సిద్ధాంతాన్ని ఆసరా చేసుకొని ఆ పార్టీలు కనుక ఈ దేశంలో మనుగడ సాగించినట్లయితే ఎవరికీ అభ్యంతరము లేదు ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే తీసుకువస్తే ఎవరైనా గాని కట్టుబాట్లతో వారు చేయవలసిన ధర్మాన్ని నెరవేర్చడానికి ఈ దేశంలో అవకాశం కలుగుతుంది రాజకీయాలు అంటే ఉట్టి తమాషా కాదు. రంగుల మార్పిడి కాదు అనే మాట ప్రజలకు అర్థము అవుతుంది అని అనుకుంటాను ఇది ఈ ప్రభుత్వము చేయవలసింది కాదు కాబట్టి ఈ బిల్లుని కేంద్ర ప్రభుత్వమే ప్రతిపాదించి తీసుకురావాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

11-40 a.m. శ్రీ ఎం. ఓంకార్:—అధ్యక్షా, ఈ బిల్లు, లక్ష్యంలో ఒక విషయం స్పష్టంగా చెప్పారు.

In Parliamentary democracy political parties have a specific function and purpose so as to serve the cause of the people, However, it is often observed that individual Legislators for personal considerations and convenience are prone to defect from the party on whose behalf they were elected and cross over to another political party throwing to winds all democratic norms and values, and which situation is eating into the vitals of healthy political and democratic Parliamentary life. It is therefore, expedient that such opportunitic defectors should be prohibited by legislation and hence this Bill. అన్నారు ఈ బిల్లు యొక్క లక్ష్యముతో నేను సంపూర్ణముగా ఏకీభవిస్తున్నాను విషయం ఏమిటంటే ఒక రాజకీయ పార్టీ అనేది ఏర్పడడానికి పునాది ఏమిటి? మనది విభిన్న వర్గాలతో కూడుకున్న సమాజం. ఒక వర్గానికి తన వర్గప్రయోజనం అనేది ఉంటుంది. ఆ వర్గ ప్రయోజనాన్ని ఈడేర్చుకోడానికి తన చేతులో ఉన్న

అంటుధమే ఒక రాజకీయ పార్టీ. దానికి ఒక స్పష్టమైన సిద్ధాంతం, స్పష్టమైన కార్యక్రమం, స్పష్టమైన లక్ష్యము స్పష్టమైన నిర్మాణ సూత్రాలు, క్రమశిక్షణ, ఇవి అన్నీ ఉంటాయి వీటి ఆధారముగా ప్రజల ముందు నిలబడి తను ప్రజలకు చేయదలకుకున్న సేవను ప్రజలకు వివరిస్తారు ప్రజలు, ఆ సిద్ధాంతాలు, రాజకీయాలు వీటి మీద ఆధారపడి తమకు వోటులు ఇస్తారు గెలిపించుకుంటూ ఉంటారు ఇది మామూలుగా జరగవలసిన పద్ధతి ఇది జరిగిన తరువాత గెలిచిన వ్యక్తి తను ఏ పార్టీ టికెట్ మీద ప్రజలముందు నిలబడి వాగ్దానాలు చేసి ప్రతిజ్ఞ తీసుకున్నాడో దానికి కట్టుబడి ఉండడం, చివరిదాకా అతని ధర్మం అవుతుంది. అటువంటి వ్యక్తి మధ్యలో ఆ పార్టీని వదిలి ఇంకొక వైపు కనుక పోయినట్లయితే అది అక్రమం అవుతుంది ఇటువంటి సందర్భంలో మేము మొదటినుంచీ ఏమి కోరుతున్నాము అంటే రైట్ టు రీకాల్ అనేది ఉండాలి అని ఎప్పుడైతే ప్రజల అభీష్టానికి, ప్రజలకు తాను చేసిన వాగ్దానానికి భిన్నంగా పోతున్నాడు కాబట్టి మెజారిటీ ప్రజలు తిరిగి అతనిని వాపసు తీసుకోడానికి హక్కును రాజ్యాంగంలోనూ మరియు ఎన్నికల చట్టంలోనూ పొందుపరచాలని మేము అంటూ ఉన్నాము. ఇది జరగ లేదు ఇప్పటికైనా జరగవలసిన అవసరం చాలా ఉంది అయితే ఇక్కడ చూడవలసింది ఏమిటంటే అసలు ఎందుకోసము ఈ రకంగా పార్టీ ఫిరాయింపులు జరుగుతూ ఉన్నాయి? దీనికి ఉన్న ఆర్థిక, సాంఘిక రాజకీయ పునాది ఏమిటి అని చూడవలసి ఉంటుంది. ఇంకా చూడాలి అధికారంలో ఉన్న పార్టీకీ ఈ ప్రధానమైన బాధ్యత ఉన్నదని నేను చెప్పవలసి ఉంటుంది మనం చూస్తున్నాము, ఆ నాడు నెహ్రూగారి హయాములో గాని ఆ తరువాత ఇందిరాగాంధి హయాములోగాని ప్రతి పక్ష పార్టీలను నష్టపరచి, ప్రతిపక్ష పార్టీలను దెబ్బతీసి బలహీనపరచి తన గ్రూపులను పెంచుకునే నిమిత్తం ఇతర పార్టీలనుంచి వచ్చేవారినందరిని కూడా చేర్చుకున్నారు. మీకు అందరికి తెలుసు గ్రామాలలో ఒక సామెత ఉంటుంది ఏ మందలో కడితేనేమి వచ్చి మన దొంట్లో చేరింది లెక్క అనేటటువంటి పద్ధతిలో పోయి ఆ విధంగా చేశారు అందుకని ఈ డిఫెక్షన్స్‌కి ప్రధానమైనటువంటి బాధ్యత అధికారంలో ఉన్న పార్టీ మీద దాన్ని నడుపుతున్న నాయకుల మీద ఆ నాడు ఉన్నది, ఈ నాడు ఉన్నది. ఇక ముందుకూడా ఉండబోతుంది అని నేను మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో ఈ రకంగా అధికార పక్షం ఇటువంటి దుర్నీతికి ఎందుకు ఎగబడుతున్నది? దీనికి నాకు పెద్ద ఆశ్చర్యము ఏమీ లేదు. అసలు ఎన్నికల పట్ల ప్రజల పట్ల ప్రజల యొక్క ప్రజాస్వామ్యం పట్ల వారికి ఉన్న దృక్పథమే ఆ రకమైనటువంటిది మనం చూస్తున్నాము గ్రామాలలో ఎన్నికలు ఏ బేసిస్ మీద నడుస్తూ ఉన్నాయి? న్యాయంగా, ధర్మంగా అక్కడ నిలబడ్డ వ్యక్తి యొక్క అతని రాజకీయాలు, సిద్ధాంతాలు బట్టి ప్రజలు స్వేచ్ఛగా ఎంపిక చేసుకొని వోటు వేసే విధంగా ఈనాడు మనదేశంలో ప్రజాస్వామ్యం నడుస్తున్నదా? ఆ విధంగా నడవనివ్వడానికి ఈ పాలక పక్షం అనుమతిస్తున్నదా అంటే లేదు అని సమాధానం చెప్పవలసి వస్తున్నది కల్లు. డబ్బు. సారా, దుర్నీతి, బెదరింపులు, అదిరింపులు పోలీసు జులుముతో

సహా మొత్తం సమస్త ప్రభుత్వ యంత్రాగాన్ని అంతా ఉపయోగించుకొని, అసలు ఎన్నికలలో రాజకీయము అంటే ఏమిటి, సిద్ధాంతము అంటే ఏమిటి పార్టీ అంటే అంటే ఏమిటి, లక్ష్యాలు అంటే ఏమిటి ఆశయము అంటే ఏమిటి అనేది లేకుండా అసలు ఆ పూటకు కడుపు నిండిచేస పోతుంది లేదా ఆ పూటకు దెబ్బలుతప్పించు కుంటే తరువాత చూద్దాము, తొలి గండము తప్పితే 90 ఏళ్ళ ఆయుష్షు అనే విధంగా ప్రజలు బయపడేటట్టుగా వాతావరణాన్ని కల్పించి లేదా ఈ దొరకు వ్యతిరేకంగానో ఈ పెత్తందారి వ్యతిరేకంగానో ఈ అధికారికి వ్యతిరేకంగానో పోతే నేను బ్రతకలేను అనే దుస్థితిని కల్పించి మొత్తం ఎన్నికల యొక్క వాతావరణాన్ని చెడగొడుతున్నారు. ఆ రకంగా వాతావరణాన్ని చెడగొట్టి ఏ విధంగా గెలువడమే ముఖ్యము అనేటటువంటిది ఒకటే లక్ష్యముగా పెట్టుకొని ప్రభుత్వ యంత్రాంగాన్ని అంతా దుర్వినియోగం చేసిన తరువాత ఇటువంటి ఈ రకమైన డిఫెక్షన్స్‌ని ప్రారంభించడంలో పెద్ద ఆశ్చర్యంలేదు అందుకని డిఫెక్షన్స్ ఆగాలిఅంటే మొట్టమొదటిసారిగా ఒకసంవత్సరం ఎన్నికలు పెట్టాలి, ప్రభుత్వం యొక్క వైఖరి మారాలి. ప్రభుత్వ యంత్రాంగంపూర్తిగా నిష్పాక్షికంగా ఉండేట్లు చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం మీద ఉంది డిఫెక్షన్లను ప్రోత్సహించకుండా తాను చాల ఖచ్చితంగా ఉండవలసిన అవసరం

11-50 a. m. పాలకవర్గ పక్షంమీద ఉంటుంది. ఇది మొదటి అంశం. పోయేటివారు ఎందుకు పోతున్నారు ఏ కారణాలు చూసిపోతున్నారు అనేది స్పష్టం కొద్దిమంది మంత్రి పదవులకోసం పోతున్నారు కానీ అత్యధిక భాగం ఈ రాజ్యం మొత్తం సిఫార్సుల రాజ్యం అయిపోయింది, లంచాల రాజ్యం అయిపోయింది, ప్రభుత్వ పక్షంలో ఉంటే ఏ పాపం చేసినా రక్షణ ఉంటుంది. బయటఉంటే ఉండము అనే పోతున్నారు ఈ విధమైన అక్రమ ప్రయోజనాల దృష్ట్యా పాలకపక్షంవైపు పోతున్నారు. అక్కడి పోతేనే పోలీసు అధికారి ఏమి చెబితే అది వింటాడు కలెక్టరు ఏది చెబితే అది వింటాడు, తాసిల్దారు ఏది చెబితే అది వింటాడు తాను ఏదన్నా తప్పుచేస్తే, తనమీద ఏమన్నా కేసు వస్తే మంత్రి ఫోనుచేస్తే కేసు మాఫ్ అయిపోతుంది ప్రతిపక్షంలో ఉన్నవాడ్ని ఏమన్నా అంటే మంత్రికి చెబితే పోలీసువాణ్ణి పోయి మావాడి తరపున నిలబడు, అవతలవాణ్ణి తన్ను అంటే పని జరిగిపోతుంది ఆ విధంగా మీరు పెట్టినవన్నీ తట్టుకొని నిలబడబట్టే నూటికి ఒకరమో, ఇద్దరమో నెగ్గాము. తమరు స్వేచ్ఛగా జరిపినందు వల్ల వచ్చాము అనుకోకండి ఆ విధంగా మొత్తం పరిపాలనే చాలా అవినీతికరంగా లజ్జాకరంగా ప్రజావ్యతిరేకంగా ఉండడంవలన ఇటువంటి అవకాశవాదులకు అవకాశంవస్తున్నది. పైగా టిక్కట్లు ఇచ్చేదగ్గర ఎట్లా జరుగుతున్నది. ఎవరైతే నలుగురు గుండాలను ప్రోగుచేసి తన్నగలుగుతాడా, ప్రతిపక్షం నోరు మూయించగలుగుతాడా, లేకపోతే డబ్బు ఖర్చుపెట్టి ఆ వాడనంతా కూడగట్టుకోగలడా, లేక నలుగురిని కొనివేయ గలుగుతాడా, అటువంటివారికే టికట్లు ఇస్తాము, గెలిపించుకొంటాము ఇదీ కథ, అందుకని, టికట్లు దగ్గిర మొదలుకుంటే, ఎంపికచేసేదగ్గిర నుంచి మొదలుపెడితే

ఎలక్షను జరపడం దగ్గిర నుంచి గెలిచిన తరువాత అధికారపక్షం ఏదని దాని దగ్గిరకు పోవడంతో సహా అన్నీ కూడా అవకాశవాదంతోనే జరుగుతున్నాయి అసలు ప్రిన్సిపల్సు, సిద్ధాంతాలు గాలికి వదిలివేయడం జరుగుతున్నది చివరకు ఈ విషయంలో నేను బలంగా అభిప్రాయపడేది ఒకటే ఒక అజ్ఞాత కవి ఒక గేయం వ్రాశాడు. అందులో స్పష్టంగా ఏమి ఉందంటే-

కుడవ కూడును లేని-తొడగగుడ్డను లేని
పేదప్రజలకు సంఘం, సభలు ఉండవలె గాని
ఈ దొరలకెందుకో సంఘాలు
పిల్లి మెడలో రొయ్యలింగాలు

సరిగ్గా ఈ దొరలంతా భూస్వాములంతా రాజకీయాలలోకి వచ్చి తమ అనుంగు మిత్రులను, తమ సహచరులందర్నీ తీసుకొని అమాంతం పిల్లి మెడలో రొయ్య లింగాలలా ఉండి, అవసరం వచ్చినప్పుడు అది గిల్లుకు తినడం మొదలు పెట్టినట్లుగా ఈ మొత్తం రాజకీయాలను వీరంతా గిల్లుకు తినడానికి పూనుకున్నారు. దానితో ఈ మొత్తం బూర్జువా, భూస్వామ్య వ్యవస్థలో ఈ రాజకీయాలు అనేవి భూర్జువా, భూస్వామ్య వర్గాల ప్రయోజనాలకు అనుగుణంగా మొత్తం మలచుకుంటూ రావడం జరుగుతున్నది ఇది బేసిక్ గా ఉన్న లోపం. ఈ లోపాన్ని సరిదిద్దడం కోసం అధికారపక్షం చేయవలసింది ఒకటి ఉంది ప్రజలు చేయవలసింది ఒకటి ఉంది. ప్రజలు చేయవలసింది తమలో వర్గ చైతన్యం పెంచుకోవాలి ఎవరు ఈ భూస్వాముల ప్రయోజనాలకు, పెట్టుబడిదారుల ప్రయోజనాలకు పూనుకుంటున్నారో వారు తెలుసుకోవాలి వారు వర్గ స్వభావాన్ని, వర్గ రాజకీయాలను అర్థం చేసుకోవాలి తాత్కాలిక ప్రయోజనాలకు, తాత్కాలిక ఆశలకు లోబడకుండా ఉండవలసిన అవసరం ప్రజల మీద ఉంది పాలకపక్షం కనీసం ప్రజలను చూసి అయినా భయపడాలి రేపు రాబోయే కాలంలో మనం చేసే మంచి పనులు, చెడ్డపనులు అన్నీ కూడా చరిత్రలో లిఖించబడి ఉంటాయి కనుక ఈ పాపపు పనులు అన్నీ కూడా వదలిపెడతాం. ఏదో మాకు నచ్చిన రాజకియ పార్టీలో ఉన్నాము ఆ రాజకీయపార్టీ ప్రకారం గెలిచాము వచ్చినకాడికి మెజారిటీ ఉంటుంది. ప్రతిపక్షాలను బలహీనపరచి వాళ్లను మనలోకితీసుకోకూడదు అనేటువంటి ఇంగిత జ్ఞానం ఇప్పటికైయినా వారు తెచ్చుకోవలసిన అవసరం ఉంది ఈ సందర్భంలో నేను జనతా పార్టీ గురించి కూడా చెప్పేది ఏమంటే ఇప్పటివరకు కేంద్రంలో అటువంటి బిల్లు తీసుకురాకపోవడం హాస్యాస్పదం. వారు తీసుకురావాలి. శ్రీనివాసుల్ రెడ్డిగారు అన్నట్లుగా దానికి ఉన్నటువంటి కానిస్టూషనల్ వేలిడిటీ ఏది ఉన్నప్పటికి మనం పాస్ చేయవలసిన అవసరం ఉంది అయితే ఈ బిల్లులో నాకు ఒక తీవ్రమైన ఆక్షేపణ ఉంది దీని ప్రతిపాదకులు అయిన భాట్టం శ్రీరామమూర్తిగారు దానిని అంగీకరిస్తారని ఆశిస్తున్నాను పార్టీ మెర్జు అయితే దానికి ఇది వర్తించదు అని బిల్లులో వ్రాసారు. నాకు ఇక్కడ ఒక సందేహం. పార్టీ

అంటే అర్థం ఏమిటి? ప్రత్యేక కార్యక్రమం, ప్రత్యేక సిద్ధాంతం, ప్రత్యేకమైన క్రమశిక్షణను కలిగించే ఒక పార్టీ అన్న తరువాత అమాంతం సిద్ధాంతాన్ని, రాజకీయాన్ని, క్రమశిక్షణను నిర్మాణ సూత్రాలను అన్నీ వదలుకొని ఇంకో పార్టీలో మెర్జు అవడం అంటే కూడా ఒక వ్యక్తి ఒక పార్టీ నుంచి ఇంకొక పార్టీకి పోవడం ఎంత అసమంజసమో అన్యాయమో అక్రమమో. అదే రకంగా రెండు గ్రూపులు కూడా కలిసిపోవడం అనే సమస్య వచ్చినపుడు కూడా అంతే తప్పు అవుతుంది

శ్రీ పి వెంకటరావు :— సి. పి. ఐ. సి. పి ఎమ్. మెర్జు అవుతాయి అనుకోండి అది తప్పు ఎట్లా అవుతుంది.

శ్రీ ఎమ్. ఓంకార్ :— అట్లా మెర్జ్ అయిన సందర్భంలో అంతకుముందు ఎవరైతే తమ పూర్వపు టిక్కెట్టు, పూర్వపు కార్యక్రమం, పూర్వపు పాలసీ చేమార్చుకొని కొత్త కార్యక్రమం, కొత్త టిక్కెట్టు, కొత్త పార్టీలోకి పోతున్నారో వాళ్లు తాము మొదలు ఎన్నికైన స్థానానికు రాజీనామా ఇవ్వవలసిందే. సి.పి.ఐ. గానీ సి.పి.ఎమ్ గానీ. ఎవరు కలిసినా గానీ అట్లా చేయవలసిందే. అందుకని కాంగ్రెసు-ఐ లోకి కాంగ్రెసువారు కనక కలిసినట్లయితే వారుకూడా కాంగ్రెసు టిక్కెట్టుతో ఆవుదూడ గుర్తుతో ఎన్నికయ్యారు కనుక వారు కూడా రాజీనామా ఇవ్వాలి. చేతి గుర్తు మీద తరువాత నిలబడాలి. చాలా కాలం తరువాత అయినా ఈ సమస్య మీద ఒక సమగ్రమైన చర్చ జరుగుతున్నందుకు సంతోషం. కానీ మన దేశంలో ఒక అవకాశవాదం చాలా బలపడ పోయింది. అవకాశవాదాన్ని వర్గప్రయోజనాన్ని విడదీసి చూడడానికి వీలులేదు. దోపిడీ వర్గ ప్రయోజనాలను ఆధారం చేసకొని ఒక రాజకీయ పక్షం ప్రభుత్వం ఏర్పడుతు దో దానికి సంపాదనే ముఖ్యం, అధికారంలో కొనసాగడమే ముఖ్యం, అనేవి రెండే రెండు లక్ష్యాలు అదే సిద్ధాంతం, అదే కార్యక్రమం, అదే నిర్మాణం, అదే సర్వస్వం అనుకొని పనిచేస్తున్నంత కాలం ఈ అవకతవకలు ఉంటాయి. కనుక ఆ రాజకీయ పక్షంలోని వాలు ఇటువంటి అవకాశవాదాలు వదలుకోవాలి, నేను ఈ బిల్లులో చేసిన సూచనలు అనుసరించి except when the political parties to which the Legislator belongs, takes a decision to merge with any other political party or dissolves itself ఈ రెండు వాక్యాలు తొలగిస్తే నేను దీనిని సంపూర్ణంగా బలపరుస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి(కమలాపూర్ ):-అధ్యక్షా, భాట్టం శ్రీరామమూర్తి గారు ప్రవేశపెట్టిన బిల్లులోని సిద్ధాంతం అందరికి తెలిసిందే. ఓంకార్ గారు చెప్పిన అన్నిటికి సమాజంలో తావు ఉండనే ఉంటుంది. దోపిడి వ్యవస్థను బలపరిచే ఈ ప్రభుత్వం 30 సంవత్సరాలనుంచి సాగుతున్నది కనుక ఈ డిఫెక్షన్సు తప్పనిసరి అయిపోతున్నాయి. దీనిని మన రాజ్యాంగ నిర్మాత అయిన అంబేడ్కర్ గారు ముందే ఊహించారు 26-11-49న వారు కానిస్టిట్యుయెంట్ ఎసంబ్లీలో మాట్లాడుతూ

"India will be an independent country Will she maintain her independence or will she lose it again? This anxiety is deepened by the realisation of the fact, that in addition to our old enemies, in the form of Caste, creed , we are going to have many political parties with diverse and opposing political trends.

అధ్యక్షా, మీరు చూస్తూనే ఉన్నారు. ఈ రాజకీయ పార్టీల నిర్మాణంలో కులాల ప్రాతిపదిక మొదటి నుంచి వస్తున్నది అంబేడ్కర్, గాంధీజీ అన్న హరిజన వ్యవస్థను బట్టి కానివ్వండి, నిన్న మన ఎసంబ్లీలో విన్న వీరన్నగారి మీద జరిగిన సంఘటన కానివ్వండి, కాంగ్రెసు సక్రటరీ వెంకటరామయ్యగారు నిన్న ఓ. సి విషయం మాట్లాడిన ధోరణి గానీ చూసినట్లయితే ఈ కులాల ప్రాతిపదిక ఉంటూనే వస్తున్నదని చెప్పవచ్చు. దానికి తోడు కరప్టు రాజకీయపార్టీలు, నాయకత్వాలు 30 సంవత్సరాల నుంచి ప్రభుత్వం చేసి ఈ డిఫెక్షన్స్ ప్రోత్సహించాయి. దానిని అంబేద్కర్ గారు ముందే గ్రహించారు ఎమ్.ఎల్.ఎ లు ఎం పి.లు ఎన్నికైన తరువాత వాలెంటరీగా రిజైన్ చేస్తే డిఫెక్షన్ అవుతుందా?

కొన్ని సమయాలలో యాంటి పార్టీ యాక్టివిటీసుమీద కొన్ని పొలిటికల్ పార్టీలు ఎమ్.ఎల్.ఎల పైనకాని ఎమ్.పి.ల పైనకాని చర్య తీసుకుంటారు. అప్పుడు వారు ఆ పార్టీనుంచి బహిష్కరించబడతారు. అప్పుడు ఎలక్టు అయిన ఎమ్.ఎల్.ఎ. కాని ఎమ్.పి.కాని వేరే పార్టీకి పోవాలంటే ఎట్లాగ పోగలుగుతారు? దానికి వేరే మార్గంకనిపెట్టాలి అది కూడా డిఫెక్షను అని అంటే బాగుంటుందని నేను భాట్టం శ్రీరామమూర్తిగారిని కోరుతున్నాను 30 సంవత్సరాల పరిపాలనలో కాంగ్రెస్ అపోజిషనును బ్రతకకుండా చేసింది. దాని విషయం మనవిచేస్తాను 1967 జనరల్ ఎలక్షన్స్ అయిన తరువాత అది దేశంలో ఒక రివోల్టు ఆఫ్ ది మాసెస్ అన్నారు ఇప్పుడు కాంగ్రెస్-ఐలో ఉన్న పరిపాలకులే అప్పుడు భారతదేశాన్ని పరిపాలించారు. అప్పుడు అందరికి ఆశలు పెట్టి కొన్ని రాష్ట్రాలలో ప్రెసిడెంటు రూలు తెచ్చి డిఫెక్షన్సును, కరప్టు పాలిటిక్సును ఎంకరేజి చేసింది కాంగ్రెస్. During 1967-70, in total 800 defections occurred and 85% of them are from All India recognised political parties. 800 డిఫెక్షన్స్ వచ్చాయి. ఇవన్నీ శ్రీమతి ఇందిరా గాంధీగారి హయాంలో జరిగాయి. ఈ డిఫెక్షన్సులో 85% ఆల్ ఇండియా రికగ్నయిజ్డు పొలిటికల్ పార్టీల నుంచి జరిగింది ఇప్పుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు ఈ బిల్లు ప్రవేశపెట్టి ఒక యాక్టు చేస్తే అది ఆగుతుందా? ఆగదు. మనం అంతా ఈ అసెంబ్లీలోనే కాకుండా బయట ఒక ప్రజా ఉద్యమ నిర్మాణం చేయాలి ఒక పార్టీనుంచి మరొక పార్టీకి ఎవరైనా పోతే ప్రజలు వారికి బుద్ధి చెప్పాలి వారికి బహిరంగంగా చెప్పులు దండలు వేయాలి. మేము ఓటు వేసి గెలిపిస్తే చెన్నారెడ్డిగారితో లాలూచిపడి, ఏదో ఆశ పెడితే, డబ్బు ఇస్తానంటే, కాంట్రాక్టు ఇస్తానంటే ఆ పార్టీలోకి పోయావా, కవర్‌దార్, యాద్ ఉంచుకోమని చెప్పేటట్లుగా మనం ప్రజా నిర్మాణం చేసే అవసరముందని మనవిచేస్తున్నాను. ఇది జరుగుతుందని మనవిచేస్తున్నాను, దీనికి ఈ బిల్లు సరిపోదు. ప్రజలు ఊరుకునే స్థితిలో లేరు.

ఒక గౌరవ సభ్యుడు :—కొత్త రఘురామయ్యలాంటివారిని మీరు జనతా పార్టీలో చేర్చుకున్నారు కదా?

శ్రీ ఎమ్. ఓంకార్ :— కొత్త రఘురామయ్యలాంటివారు వచ్చి జనతా పార్టీలో చేరుతున్నారని అంటున్నారు. ఆనాడే శ్రీమతి ఇందిరా గాంధీని, సంజయగాంధీని జైలులో పెడితే ఆ పార్టీలో ఎంతమంది ఉందురు? వారిని జైలులో పెడితే ఒక్కరు కూడా కాంగ్రెస్-ఐలో కనిపించేవారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ఇప్పుడైనా మనం ఈ బిల్లు కాకుండా పొలిటికల్ పార్టీలు అన్నీ కలిసి కోడ్ ఆఫ్ కాండక్టును ఏర్పాటు చేసుకుందాము, పార్లమెంటులో జరగడం ఏమిటి, ఇక్కడ అపోజిషను లీడర్సు అందరూ ఉన్నారు, తెలుగు పార్టీ మెంబర్సు ఉన్నారు. అందరూ కూర్చొని పొలిటికల్ పార్టీలకు కోడ్ ఆఫ్ కాండక్టును ఏర్పాటు చేసుకుందాము. ప్రత్యేకంగా అసెంబ్లీలో చేసుకుందాము. అది చేసుకుంటే ఈ బిల్లు పాస్ కాకపోయినా, యాక్టు పాస్ కాకపోయినా వాలంటరీగా దీనిని నిరోధించ వచ్చు. ఎన్నో రంగాలలో ప్రయత్నం చేస్తే కాని ఈ దేశంలో అవినీతి పోదు. ఈ 30 సంవత్సరాల పాలకవర్గమే ఈ అవినీతికి కారణమని మనవిచేస్తున్నాను. వారి ఎలక్షను డిఫెన్సే కారణమని కూడా మనవిచేస్తున్నాను. దీనికి కాన్‌స్టిట్యూషనల్‌గా ఏదైనా అడ్డం రావచ్చు కేశవానంద భారతి కేసు విషయంలో బేసిక్ స్ట్రక్చర్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్‌ను మార్చే అధికారం పార్లమెంటుకు లేదని అన్నారు. నేను ఒక పార్టీలోకి పోతాను అంటే నన్ను ఆపే అధికారం బిల్లు చేస్తే, యాక్టు చేస్తే పోతుందా? అది నిలుస్తుందా, పోతుందా అనే అనుమానం ఉంది. దీనికి కాన్‌స్టిట్యూషనల్ ఎక్స్‌పర్ట్సుతో ఆలోచించి చేయాలని మనవిచేస్తున్నాను. ఈ డిఫెక్షన్సును ఎంకరేజి చేయకుండా ఇక్కడున్న పాలక పక్షం ఇప్పటికైనా మంచి బుద్ధి తెచ్చుకోవాలి. వేరే పార్టీలలో ఉన్న చాలా మంది శాసనసభ్యులకు పదవులు ఆశ పెట్టి, డబ్బు ఆశ పెట్టి, ఇంకా ఏవో చేస్తామని తమ పార్టీలోకి తీసుకుంటున్నారు.

శ్రీ పి. గంగారెడ్డి :— అనవసరంగా ఇట్లాగ నింద మోపడం బాగుండదు. ఎవరికి పదవులు ఇచ్చారు, ఎవరికి డబ్బు ఇచ్చారు చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— నా దగ్గర పాంప్లెట్ ఉంది. అది ఏ ప్రెస్ వారు వ్రాసారో లేదు.

శ్రీ పి. గంగారెడ్డి :— ప్రెస్ వారి పేరు ఉండాలనేది కంపల్సరీ.

శ్రీ ఇ. సుబ్బారావు :—ఏమీ ఆశ చూపించకపోతే పార్టీనుంచి ఎందుకు మారతారు?

శ్రీ పి. గంగారెడ్డి :— దీనిని తీసుకొని రమ్మని ఢిల్లీలో మీ పార్టీమీద ఎందుకు ఒత్తిడి తేవచ్చు కదా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి :—ఇండివిడ్యువల్‌గా పోకుండా పొలిటికల్‌గా మార్పు వస్తే కాంగ్రెస్-ఐ కాంగ్రెస్ ఆర్ కలుసుకోవాలని అనుకొంటున్నారు ఇది వరకు ప్రజా సమితి పేరుతో మొత్తం సభ్యులు ఎన్నికైనారు. తరువాత తెలంగాణా ప్రజా సమితిని పొలిటికల్ ఎగ్జిస్టెన్సుకే భంగం కలిగి ఆ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం అయింది. అటువంటప్పుడు మళ్ళీ వీరందరూ రాజీనామా చేసి మళ్ళీ ఎలక్టు కావడం ధర్మమా? కొన్ని పొలిటికల్ పార్టీలు కొన్ని కారణాల వల్ల కలుసుకోవలసి వస్తుంది దానికైనా కొంత పర్సంటేజి పెట్టుకుంటే బాగుంటుంది 60 మంది జనతా పార్టీ వారు ఇక్కడ ఉంటే మెజారిటీ తీర్మానం చేసి మేము సి పి ఎం కలుస్తాము అంటే దానికి కొంత విలువ కల్పించాలని కోరుతున్నాను. ఇక్కడున్నటువంటి రాక్షసి వర్గాన్ని ఎదుర్కోవాలంటే మనకు బలం కావాలి అన్నప్పుడు-యునైటెడ్ ఫ్రంటు ఏర్పాటు చేస్తాము అంటే అది ఒక చరిత్రాత్మక కారణం అవుతుంది దానికి కొంత విలువ కల్పించాలని, ఈ బిల్లును పాస్ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎస్. ఆల్వార్ దాస్ —అధ్యక్షా, చాలా ముఖ్యమైన అంశాన్ని శ్రీ భాట్టం శ్రీరామమూర్తి గారు సభ దృష్టికి తీసుకొని వచ్చారు. వారిని అభినందిస్తున్నాను. ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉన్న ప్రతి వ్యక్తి, ప్రజా సంస్థలు నాలుగు కాలాల పాటు మనాలి అనుకొనే ప్రతి వ్యక్తి ఇది బలపరుస్తాడు. ఇది నారో పార్టీ కన్సిడరేషన్సు లేకుండా హాయర్ లెవెల్‌లో డిస్కస్ చేస్తామే మో అనుకున్నాను This is a basic issue like Property Ceiling ఎన్నో బేసిక్ ఇస్యూలు సాల్వు చేస్తేనే కాని మన దేశాన్ని, మన రాజకీయాలను బాగు చేసుకోలేము. But we don't have that basic honesty to implement whichever may be the party in Power జనతా పార్టీ మానిఫెస్టోలో వ్రాసారు కాని అధికారంలోకి వచ్చిన వెంటనే దానికి కావలసి వచ్చింది ఇప్పుడు ఈ రిజొల్యూషనును మూవ్ చేసిన శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు అధికారంలో ఉండగా ఎందుకు దీనిని గురించి ఎజిటేట్ చేయలేదు. Considerations are different We do not blame ఈ బేసిక్ ఇస్యూను మనం తీసుకుంటేనే కాని మన రాజకీయాలు బాగు పడవు కాని ఆ ఆశ నాకు లేదు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా ఈ రిజొల్యూషను పాస్ చేయడం వల్ల ఏమీ జరగదు. అతనిని తీసివేయకుండా ఉండడానికి కాన్‌స్టిట్యూషనల్ ప్రొటెక్షను ఉంది. అందుచేత కానిస్టిట్యూషనును అమెండు చేస్తేనే కాని ఇది జరిగేది కాదు అది సెంట్రల్ గవర్నమెంటు చేయాలి.

That can be done but there is nothing wrong in expressing our own opinion. నేను ఇక్కడ నిలబడింది ఒక ఇస్యూను పాయింట్ అవుట్ చేయడానికి. ఓంకార్ గారు కరెక్ట్‌గా చెప్పారు ఆబ్జెక్ట్స్‌లో In Parliamentary democracy political parties have a specific function and purpose so as to serve the cause of the people. The very concept is defeated by this exception 'except when the political party to which 12-10 p m

the legislator belongs takes a decision to merge with another political party or dissolves itself డిఫెక్ట్ అంటే లంచం తీసుకోవాల్నట్లా? 10 మంది కలిసి చేస్తే తప్పు కాదా? ప్రజలకు ఏమి చెప్పాము? ప్రజలు నిన్ను ఒక ప్రిన్సిపుల్ మీద పంపించారు. ఆ ప్రిన్సిపుల్ మారినప్పుడు నీవు రిజైన్ చేయాలి. ఒక పార్టీ చిహ్నం మీద పంపించారు. ఆ పార్టీ ఆ ప్రిన్సిపుల్ మారి యింకొకరితో కలిసి పోయినప్పుడు whatever may be the reason, right or wrong, whether it is for national purpose or personal purpose, they have no business to deceive the people to whom they have put forth a separate manifesto అంతేగాని డిలిట్ చేసినట్లయితే నాకు కూడ అబ్జక్షన్ లేదు. ఇది కాన్‌స్టిట్యూషన్ ఎమెండ్ చేయాలి మన ఎక్స్‌ప్రెషన్ యిక్కడ చేస్తున్నాము మన విష్ యిక్కడ చెప్తున్నాము. Let the Central Government know it ఇవన్నీ మనకు ఉపన్యాసాలకు, డిస్కషన్స్‌కు ఉపయోగపడుతున్నాయి. ఈ రాజకీయాలను బాగు చేసుకుందాము, ఈ దేశాన్ని బాగు చేద్దాము, చక్కటి ప్రజాస్వామ్యాన్ని నడుపుదాము అనే ఆనెస్టి మనలో వచ్చినప్పుడే యిటువంటివి ఏమైనా జరుగుతాయి గాని, అంతవరకు యివి ప్లాట్‌ఫారమ్ స్పీచెస్ క్రింద ఉండి పోతాయి. And yet let us do our best

శ్రీ వి. శివరామకృష్ణారావు :—అధ్యక్షా, ఈనాడు భాట్టం శ్రీరామమూర్తి గారు ప్రవేశ పెట్టిన అనధికార బిల్లు చాల ఉత్తమమైనది, ప్రశస్తమైనది. ఇది కేవలం రాష్ట్రప్రభుత్వం వరకే సంబంధించినదా లేక కేంద్రప్రభుత్వానికి కూడ దీనిలో అవసరం ఉన్నదా అని గౌరవ శ్రీనివాసుల్ రెడ్డిగారు చెప్పారు. నిజమే ఈ బిల్లు మనం పాస్ చేసుకొని యాక్టు చేసుకొన్నంతమాత్రాన సరిపోదు. కేంద్ర ప్రభుత్వం వెనువెంటనే తగు చర్య తీసుకోవలసిన అవసరం వున్నదని నేను కూడ ఏకీభవిస్తున్నాను జనతా పార్టీ వారు ప్రభుత్వానికి వచ్చిన వెంటనే ఈ కార్యక్రమం తీసుకొన్నారు. ఈ బిల్లు పెట్టాల్సిన అవసరం వున్నదని గమనించారు. ఒక కమిటీ వేశారు ఆ కమిటీ రిపోర్ట్ రానందువల్ల అది నిలబడి ఉన్నదనే సంగతి గౌరవసభ్యులందరికి తెలిసినదే. భాట్టం శ్రీరామమూర్తి గారిచే ఈ బిల్లు ప్రవేశ పెట్టబడి గౌరవసభ్యులందరు వారి వారి అభిప్రాయాలు తెలిపేదాని అవకాశం కలిగింది. ఈ అభిప్రాయాలను మనం తెలిపి ఈ బిల్లు పాస్ చేస్తే కేంద్రప్రభుత్వం పైన కూడ ఒక మాదిరి ఒత్తిడి తీసుకువచ్చి ఇలాంటి బిల్లును వెంటనే తప్పకుండా ప్రవేశపెట్టి మంజూరు చేసే అవకాశం వున్నదని మనవి చేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నదనే దానితో నేను కూడ ఏకీభవిస్తూ యిటువంటి బిల్లు కమిటీలో ఉన్నప్పుడు కమిటీ రిపోర్ట్ యివ్వకపోతే ప్రభుత్వం జాప్యం జరుపుతున్నదనే దానితో మాత్రం నేను ఏకీభవించను. అది కావాలనే ఉద్దేశ్యంతో కాదని చాల నిర్దుష్టమైన అభిప్రాయాలతో కేంద్రప్రభుత్వం ఉన్నదని మనవి చేస్తున్నాను ఈ బిల్లులో పార్టీ మెర్జర్ అయితే అది డిఫెక్షన్ క్రింద రాదని చెప్పిన దానిని ఓంకార్‌గారు తమ స్పీచ్‌లో ఒప్పుకోలేదు అది కొంతవరకు సమంజసం అని ఒప్పుకుంటాను. రెండు పార్టీలు ఏకాభిప్రాయానికి వచ్చి పార్టీ

లెవెల్‌లో—రాష్ట్ర లెవెల్‌లో గాని, కేంద్ర లెవెల్‌లో గాని—ఎమాల్గమేషన్ కుదిరినప్పుడు పార్టీకి పార్టీ మెర్జర్ అయినప్పుడు అది డిఫెక్షన్ అనిపించుకోదు అని నా అభిప్రాయం. అటువంటప్పుడు ఈ బిల్లు దానికి అడ్డు పెట్టాలనే పద్ధతికి నేను వ్యతిరేకిని అని మనవి చేస్తున్నాను. ఈనాడు ఈ డిఫెక్షన్స్ ఎందుకు వచ్చాయి, ఎందుకు రావాలి అనేదానిని గురించి చర్చించవలసిన అవసరం ఉన్నది. ఒక పార్టీ ప్రిన్స్‌పుల్‌కు అనుకూలంగా, ఆ పార్టీ నియమావళి ననుసరించి ప్రజల ముందుకుపోయి మా పార్టీ ప్రభుత్వంలోకి వస్తే ఫలానిది చేయబోతున్నాము, ఫలానిది చేస్తాము అని ఆ పార్టీ గుర్తుమీద గెలిచి కేంద్రం లోను ఈ రాష్ట్రంలోను అత్యుత్తమమైన స్థానాలలో కూర్చున్నప్పుడు అది మరచిపోయి కేవలం స్వార్థానికి వారి వారి పలుకుబడులను ఉపయోగించుకోనేదానికి పార్టీలో మార్పిడి ఎంత సమంజసమైనదో నాకు అర్థం కావడం లేదు. అది అవసరం, డిఫెక్షను ఉండాల్సినదేనని ఎవరైనా అంటే అది విచిత్రము, హాస్యాస్పదము ఇటువంటి పరిస్థితులలో యాంటి డిఫెక్షన్ బిల్లు తీసుకురావలసిన అవసరం వున్నది భాట్టం శ్రీరామమూర్తిగారు ప్రవేశపెట్టిన బిల్లు ఎంత విశిష్టమైనదో గమనించాల్సిన అవసరం వున్నది. రాష్ట్ర ప్రభుత్వం వచ్చి రేపు 27వ తేదికి సంవత్సరం రోజు కాలేదు 175 మందితో ఏర్పడిన ప్రభుత్వం యింతలోనే 200 పై చిలుకుతో ఉన్నది అంటే ఎంత డిఫెక్షన్‌కు ప్రోత్సహిస్తున్నదో మనమందరం అర్థం చేసుకోనవలసి వున్నది. దానికి కారణాలు చాల వుండవచ్చు పెద్దలు చెప్పారు. కాంట్రాక్ట్‌లు కావచ్చు మంత్రిపదవి వస్తుందనే ఉద్దేశ్యము కావచ్చు, ఇంకేదైనా కావచ్చు మనం ప్రజలదగ్గర తీసుకొన్న తీర్పును మరచిపోయి స్వార్థం కోసం, స్వలాభాలకోసం ఆశపడి పార్టీలు మార్చడం గర్హనీయమైన విషయం. జనార్ధనరెడ్డిగారు చెప్పారు. ప్రజలలో కూడ యిటువంటి ఉద్యమాన్ని లేవదీయవలసిన అవసరం వున్నది ప్రజలే బుద్ధి చెప్పాల్సిన అవసరం వున్నది. పార్టీ మార్చిన వెంటనే రీకాల్ చేసే క్లాజ్ పెట్టి వారు ఆ స్థానం నుంచి పోయిన వెంటనే రాజీనామాచేసి తరువాత ప్రజలనుంచి ఎన్నుకోనబడే అవకాశం దీనిలో కల్పించాలని కోరుతున్నాన అది కాకపోతే యిది హాస్యాస్పదం, లజ్జాకరం, అవమానకరమైన విషయం. మొన్న మొన్ననే గెలిచాము ఈ పార్టీలో వుండి సేవ చేసాము అని గెలిచి యిక్కడకు వచ్చిన వెంటనే 15 రోజులలో కొంప మునిగిపోయినట్లు వేరే పార్టీలో చేరిపోతున్నారు. ఏమి మునిగిపోయింది? 175 మంది అక్కడ ఉన్నారు. 20, 30 మంది అక్కడికి పోకపోయినంత మాత్రాన ప్రభుత్వం పడిపోయే పరిస్థితి లేదు. అక్కడ గెలిచి కాంగ్రెస్ ఐ ప్రభుత్వాన్ని

ఏర్పాటు చేసుకుంటున్నారు అనగానే కొంతమంది మా వాళ్లు చేరిపోయారు కొంతమంది వచ్చిన వారం 10 రోజులలో చేరిపోయినవారు ఉన్నారు. వీరందరు ప్రజలకు సమాధానం చెప్పుకోవలసిన అవసరం లేదా ? ప్రజలు వారిని పొమ్మని చెప్పారా ? పొమ్మని చెబితే ఆ పార్టీలో చేరినారా ? అదేమి లేదు ఆ పార్టీలో చేరకపోతే పనులు జరుగవు నియోజక వర్గంలో ఉండే పరిస్థితులు చాల అధ్వాన్నంగా తయారు అవుతాయి అని ప్రభుత్వంతోపాటు ఉండాలని చెప్పుకుంటున్నారు. ఒక్కటి మాత్రం చెపుతున్నాను. ప్రభుత్వ పక్షంలో ఉన్నా, వ్యతిరేకపక్షంలో ఉన్నా, పనులు కావాలని అడిగినప్పుడు, చేయాల్సిన పనులు ఏ ప్రభుత్వం కూడ అడ్డుపెట్టదు అని అనుకుంటున్నాను. దానికోసం పార్టీలు మారడం చాలా శోచనీయమైన విషయము, లజ్జాకరమైన విషయం. దీనిని గురించి ప్రోత్సహించడం ఏ ప్రభుత్వానికి మంచిది కాదు. మా ప్రభుత్వం గాని, యింకే ప్రభుత్వం గాని డిఫెక్షను ప్రోత్సహిస్తే అది ఏనాటికైనా గబ్బతినక తప్పదని మనవిచేస్తూ యీ బిల్లును అందరు పాస్ చేయాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వి. సన్యాసినాయుడు (యెలమంచిలి) :—అధ్యక్షా, ఖాట్టం శ్రీరామమూర్తిగారు పార్టీ ఫిరాయింపు నిరోధక బిల్లును సమర్థిస్తూ కొన్ని విషయాలు మీముందు ఉంచుతున్నాను. ఇది చాల అవసరమైన బిల్లు అని అందరు గుర్తించినారు. ఇది ఎంత తొందరగా చేస్తే అంత దేశానికి క్షేమమని గుర్తు చేసున్నాను ఎన్నికలలో ఏదో పార్టీని విశ్వసించి ప్రజల ముందుకుపోయి ఈ పార్టీ తరఫున మీ అందరికి సేవ చేస్తాము. ఓట్లు యివ్వండి అని కోరుతూ తదుపరి మనకు అవకాశంలేని పరిస్థితులలో ఆ పార్టీ నుంచి ఈ పార్టీ నుంచిఆ పార్టీకి మారే పరిస్థితి కనబడుతున్నది. ఇంతతుముందు మాట్లాడిన నా మిత్రులందరు దీని విషయంలో చెప్పారు. చాల అన్యాయమైన పని అని మనవి చేస్తున్నాను, నాకు అయితే నేషనల్ కాంగ్రెస్ పార్టీ గాంధి మహాత్ముడు, నెహ్రూవంటి వారు ఆ పార్టీ నుంచి మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారు. దానిమీద చాల విశ్వాసం వున్నది. అలాగే మిగతా పార్టీల మీద కూడా అభిమానమే. అయినప్పటికి, యీ పార్టీ నుంచి ఆ పార్టీకి పోయి మనం చేసేది ఏమిటి? అనేది గుర్తిస్తే యీవాళ్ళ, పనులు అవడం లేదు అనేది ఒకే ఒక ముఖ్యమైన కార్యక్రమంగా కనబడుతున్నది. అయితే, ప్రభుత్వం యితర పార్టీలకు, యితర పార్టీలతో గెలిచిన శాసనసభ్యులకు అన్యాయం చేయడంగాని, లేక ఆ శాసనసభ్యునికి ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు అన్యాయం చేయడంగాని జరుగతున్నదా? అనేది ముఖ్యమైన అంశం అటువంటి ధోరణి వున్నప్పుడు, దీనిని ప్రభుత్వం విడిచి పెట్టాలని నేను కోరుతున్నాను. ఈ దృష్ట్యా నేనొక విషయం తమ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. మిగతా మన గౌరవనీయులైన మంత్రులు ఏమిటి చేస్తున్నారో నాకు తెలియదు గాని, మా జిల్లాకు చెందిన సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు మాత్రం రోజూ యిదే కార్యక్రమం చేస్తున్నారు ప్రోగ్రాం లేకుండా మా నియోజ

వర్గం ఎలమంచిలికి వచ్చి, రాత్రికి రాత్రి అధికారులను పిలిపించి యిదిగో నాకు చాలా ముఖ్యమైన పనులు వున్నాయి చేస్తారా, లేదా, లేక ట్రాన్స్‌ఫర్ చెయ్యమంటారా? అని అడుగుతున్నారు మొన్న ట్రాన్స్‌ఫర్ అయిన కామేశ్వరరావు గారు, తహసిల్దారు ఆయన నేటివ్ జిల్లా శ్రీకాకుళం జిల్లాకు వెళ్లవలయునని ఎప్పుడో దరఖాస్తు పెట్టుకుంటే అతన్ని పిలిపించి నాకు ముఖ్యమైన పని ఒకటి వుంది, అది నువ్వు చెయ్యాలి. నిన్ను అక్కడనే వుంచుతాను కలెక్టరుగారితో చెప్పి అని చెప్పడం జరిగింది ఆయన బాబూ నేను వెళ్లిపోతానేమోనని మీరు ఏమి చెయ్యమంటే అది చేస్తాను అనడం జరిగింది. అచ్యుతాపురంలో 30 సంవత్సరాలుగా ఇల్లుకట్టుకుని వుంటే హోమ్‌స్టెడ్ యాక్టు కింద పట్టాయిచ్చివుంటే ఆ పట్టాను కాన్సిల్ చేయించారు, ఆ ఆర్డరు పట్టుకుని, కోర్టుకు వెళ్ళి, ఆ కట్టుకున్న ఇల్లు పీకెయ్యడానికి యిప్పుడు సిద్ధంగావున్నారు పదకొండు లక్షల ఇళ్ల స్థలాలు యిచ్చాము అంటున్నారు. సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు. ఈ ఒక్కదానిలో ఏమిటాయన ఇంటరెస్టు? ఆ ఇల్లు పీకించవలసిన అవసరం ఏమిటి? కాన్సిల్ చేయవలసిన అవసరమేమిటి? (ఇంటరప్షన్) నేను స్పెసిపిక్ కేసు చెబుతున్నాను. దీనిపై విచారణ జరిపించండి. ఈ కారణాలవల్ల నావద్దకు కూడా ఒకరిద్దరు ఆసాములు వచ్చి, మనకు పనులు కావడం లేదు, ఆ పార్టీలో చేరిపోదాం అని చెప్పారు, ఈ చిన్న విషయానికి పార్టీ మారవలసిన అవసరం లేదు, యిటువంటివి ఏమి తీసుకువచ్చినా న్యాయమైన విషయం వుంటే ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెడతాము, నేను మాత్రం పార్టీ ఫిరాయించను అని చెప్పడం జరిగింది. అదే మినిస్టరుగారు కాంట్రాక్టర్సును, ఇంజినీర్సును పిలిపించి వీరికి కాంట్రాక్టులు యివ్వాలి, మిగతా వారికి కాదు అని చెబుతున్నారు. పనులు చేయకుండా బిల్లులు వ్రాయమంటున్నారు రాష్ట్ర సాంఘిక శాఖామాత్యులు మా జిల్లా మంత్రిగారు, జిల్లాలో వారి దయ వుంటే వుండాలి, లేకపోతే వెళ్ళిపోవాలి. అధికారులు, ప్రతివారూ భయపడుతున్నారు అధికారులు రూల్సు ప్రకారమే చేస్తుంటారు. అయితే వారికి వచ్చే యిబ్బందులవలన యిటువంటి తప్పుడు పనులు ఒకరిద్దరు చేస్తున్నారు ఈ విధంగా జరుగుతున్నది. ఈ పార్టీ ఫిరాయింపులను అరికట్టాలి. నా దృష్టిలో యీ పార్టీలన్నీ తీసివేసి ఇండిపెండెంట్‌గా కంటెస్ట్ చేసి ఎవరు మంచి వారయితే వారిని ముఖ్యమంత్రిగా ఎన్నిక చేయాలని కూడా నేను ఆలోచిస్తున్నాను. ఈ బిల్లుకు వెంటనే ప్రాముఖ్యతనిచ్చి శాసనం చేయవలసిందిగా కోరుతున్నాను.

12-20 p.m

**Sri Ch Parasurama Naidu.**—Sir, the provisions of this Bill do not stnnd close scrutiny or higher scrutiny. I know that it is very lightly eonceived and very lightly framed Whether the M L.A is the representative of the people or is only the representative of a party. Here is a complex question. It is sought to be made merely the concept of propaganda on partisan basis A legislature is basically the representative of the people. I would ask one question to all those who have spoken so far. Why selection of a candidate is

resorted to by all parties? Why not they set up any man and every man? There is a personal value or that man's value appears to be the main thing on which the party wants to utilise for its success I know how our friends have been quarrelling for setting up a candidate, particular man It is not my friends alone, it is the process in every party. Therefore the personal value, the voters selection is the basic consideration A legislator is not merely an agent of the party but is the representative of the people. Basic factor shall not be forgotten. If we forget that we are in wildreness Is it not a fact that a person who is fed up with the functioning of the party divorses his party as a lady divorces her husband with whom she cannot live She give divorce and remarry instead of remaining with the same husband. After all it is a mutual repartee Therefore certain 'kalmasham' has entered into it When the leadership itself is functioning undemocratically and when the leadership is acting like dictator and if this Bill is passed a person is reduced to the position of a slave to the bosses of the party We have to cater to their whims and fancies or be subject to disciplinary action and so you are suspended Therefore the membership is gone There are so many things. It is not so easy or it is not so cheap Mr Madanmohan, the Secretary of the Janata Party, one of the constitutional experts and one of the great democrats of the country has apposed to this Bill

(Interruptions)

Sri S Jaipal Reddy – Mr. Madhu Limaye did not oppose the Bill He dis-agreed with certain rigorous provisions of the Bill

Sri Ch Parasurama Naidu --My good friend Mr Bhattam Sriramamurthy belonging to Socialist Party joined the Congress party in the name of merger af the party How does it have moral sanction Now friends are talking in terms of merger or breaking Where is the moral sanctity? What I say is there are somany factors to be taken into consideration. Supposing, the leadership of the Party is there Out of 90 Members, 40 Members have given motion ofno confidence and it took 2 1/2 months.... .

(Inerruptions)

Sri S. Jaipal Reddy.–I am not going to allow Mr. Parasurama Naidu. He has no business to speak about the internal affairs of a party Out of sheer differenee of age, out of his gray hair, we are tolerating. A defector has no right to speak about this party......

(Interruptions)

Sri Ch. Parasurama Naidu — The principles must be well considered, well thought and well explained.

(Interruptions)

Sri S. Jaipal Reddy —Since, Mr. Parasurama Naidu referred to the internal affairs of the Janatha party, I am referring Mr. Deputy Speaker, Sir, that he made a virtue out of necessity. He made an issue to defect. This is an example. Let him defect, we have no objection. His joining the ruling party had only helped to lighten the boat of Janatha party and made it safe on its voyage.

శ్రీ సి హెచ్ రాజేశ్వర రావు (సిరిసిల్ల).—అధ్యక్షా, యాంటీ-డిఫెక్షన్ బిల్లుపై సభ్యులు మాట్లాడుతున్న తీరుతెన్నులు, పద్ధతులు పరిశీలిస్తే ప్రొహిబిషను కావాలని చెప్పే చాలా మంది పెద్ద మనుష్యులు ఏ విధంగా ప్రొహిబిషను నిత్యం ధిక్కరిస్తూ ఉంటారో, ఒక పూజా పుష్పాన్ని పెట్టి నమస్కార బాణాన్ని వేసి దేవుని పేర ... నిత్య కార్యక్రమాలు ఏ విధంగా కొనసాగించుకుంటూ పోతారో, అదే రీతిలో ఈ బిల్లుపై చర్చ కొనసాగుతోందని విమర్శనాపూర్వకంగా మనవి చేస్తున్నాను. ఒక చక్కని సిద్ధాంతం ఈ బిల్లులో పొందుపరచబడింది, పార్టీలు ఫిరాయించకూడదనే సిద్ధాంతం ఈ బిల్లు ద్వారానే యీ సమస్య పరిష్కారం అవుతుందా అంటే కాదని నాకు తెలుసు కొన్ని సాంఘిక పరిణామాలు జరిగిన తరువాత, రాజకీయ పక్షాలలో క్రమశిక్షణ పునరుద్ధరణ ఐన తరువాత రాజకీయ పక్షాల కార్యక్రమాలు ప్రజలలోనికి వెళ్ళి వేళ్ళూనిన తరువాత పరిస్థితులలో మౌలికమైన మార్పులు వస్తాయి అంతవరకు ఈ ఆయా రాం గయా రాం పద్ధతి సాగుతూనే ఉంటుంది ఇది చాలా అసహ్యకరమైన పరిణామాలకు దారితీసే దశకు పోయింది ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయాన్ని పరిపుష్టి చేసి క్రమేణా మనం ముందుకు తీసుకుపోతేనే దీనికి చేదోడు వాదోడుగా సహాయకారిగా యాంటీ-డిఫెక్షన్ చట్టం ఉపయోగపడుతుంది ఇటువంటి బిల్లు పార్లమెంటులోనే వస్తుందని ఆశించాము చాలా మంది పెద్ద మనుష్యులు చాలా స్పష్టంగానే చెప్పారు. ఇక్కడ ఏ కారణాలతో ఎవరిని విమర్శించినప్పటికి డిఫెక్షనును ఎంకరేజి చేసినప్పటికి అదే సిద్ధాంతం ఢిల్లీలో కూడా అమలులోనికి వస్తున్నది. ఇతర పక్షాల నుండి డిఫెక్షను ద్వారానే పార్టీని బలపరుచుకుందాము, ఇతరులను ఆకర్షించి పార్టీని పదిలపరచుకుందాము అనే సిద్ధాంతంపై ఆధారపడిన రాజకీయ పక్షాలు ఉన్నంత కాలం ఈ జబ్బు నివారణ కాదు. నేను ఒక రాజకీయ పార్టీకి చెందినవాణ్ణి. భారత కమ్యూనిస్టు పార్టీకి చెందినవాణ్ణి. 18 సంవత్సరాల వయస్సులో నేను ఆ పార్టీలో ప్రవేశించాను, 56 సంవత్సరాల వయస్సులో కూడా అదే పార్టీలో ఉన్నాను. యావజ్జీవితం ఆ పార్టీకి కట్టుబడి ఆ పార్టీకి ప్రతిష్ఠ తేవాలనే ప్రయత్నంలో ఉన్నాను ఈ పద్ధతిలోనే వ్యక్తిత్వాన పార్టీ ప్రతిష్ఠను పెంచుకునే పద్ధతిలోనే ఆలోచించినప్పుడు 12.30 p.m.

ఈ దేశానికి ఏమైనా ముక్తి ఉంటుంది 30 సంవత్సరాల తర్వాత ప్రజాస్వామ్యం మన దేశంలో ఏ పరిస్థితిలో ఉంది? ఎన్నికలలో ఓట్లు తీసుకొని కొంత మంది మెజార్టీ మిగిలిన వారు మైనార్టీ ఐతే మెజార్టీ అధికారంలోను మైనార్టీ ప్రతిపక్షంలోను ఉంటుందనే దశలోనే ఉన్నాం. ప్రజల హృదయాలలోనికి చొచ్చుకొని పోయి అట్టడుగున ఉన్న సర్వసామాన్యమైన ఓటర్ల అవసరాలు అర్థం చేసుకొని వాటిని పరిష్కరించడానికి ఒక క్రమ పద్ధతిలో క్రమశిక్షణ ఉండే నాయకత్వం క్రింద తమ విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చుకునే పద్ధతిలో దేశంలోని పార్టీలు రాలేదు ఆ మేరకు మా పార్టీకి కూడా కొన్ని కొరతలున్నాయి. మిగతా వారికి ఉన్నాయి. ఇంకా ఫార్మేటివ్ స్టేజిలో ఉన్నాం మన దేశంలో ఇంకా ఎలైన్‌మెంట్ ఆఫ్ ఫోర్సెస్ స్పష్టంగా జరగలేదు గత నాలుగైదు సంవత్సరాలుగా దేశంలో ఏర్పడిన గందరగోళం—అది గందరగోళమని చెప్పినప్పటికి, నేను అటువంటి ఛర్నింగ్‌ను ఆహ్వానిస్తున్నాను—వల్ల కొన్ని మార్పులు కనిపిస్తున్నాయి శాస్త్రీయంగా చెప్పాలంటే సంఘంలోని ఆర్థిక వర్గాలకు ప్రతిబింబాలుగా రాజకీయ పక్షాలుంటాయి. ప్రపంచంలోని అన్ని దేశాలలో ఉన్న సత్యం అది. మన దేశంలో వర్గాలున్నాయి. వర్గరహితమైన సమాజం కాదు మనది కార్మిక వర్గం ఉంది వ్యవసాయ కార్మిక వర్గం ఉంది. రైతులున్నారు. మధ్య తరగతివారున్నారు చిన్న పెట్టుబడిదారు, పెద్ద పెట్టుబడిదారు ఉన్నారు, ఈ రకంగా ఎన్నో వర్గాలున్నాయి. ఈ వర్గాలకు ప్రాతినిధ్యం రాజకీయ పక్షాలేనా మనకు ఉన్నది? ఏ పార్టీ ఐనప్పటికి అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం వహించే పార్టీ అవుతుందని నేను అనుకోవడం లేదు. పేరు ఏమి పెట్టుకున్నా, మేము అన్ని వర్గాల ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తామని చెప్పుకున్నప్పటికి యావద్దేశం ఏ ప్రచారం చేసుకున్నప్పటికి, రాజకీయ సిద్ధాంతాలలో కాని వాటి ఆచరణలో కాని తప్పకుండా వర్గస్వభావం, తాము ఏ వర్గానికి నిజంగా ప్రతినిధులో వాటి ప్రయోజనాలు రక్షించడానికి ముందుకు వస్తారు. వారి వర్గ స్వభావం పట్టుబడిపోతుంది. ఆ వర్గానికి వ్యతిరేకమైనది ఆచరణలో చేయరు. ఈ రకంగా చూస్తే ఈ దేశంలో భూస్వాములకు పెట్టుబడిదారులకు—మరల అందులో చిన్న భూస్వాములు. చిన్న పెట్టుబడిదారులు ఉన్నారు—ఈ తరతమ భేదాలు ఎట్లా ఉన్నా వర్గ ప్రాతినిధ్యం వహించడం మన పార్టీలు ఒక దారికి రాలేదు. ఒక స్పష్టమైన విభజన జరుగలేదు పార్టీ ఫిరాయింపులు అందుకే బహుళంగా ఎంకరేజి చేస్తున్నారు. పార్టీ అనేది అధికారం కొరకు పదవుల కొరకు పదవులు అధికారం చిక్కిన తరువాత మరొకటి సంపాదించుకోవాలనే పద్ధతిలో వ్యక్తిగత విషయాలుగా మాత్రమే చెలామణి అవుతోంది. ప్రజల సమస్యల పరిష్కారానికి కాకుండా స్వంత సమస్యల పరిష్కారానికి లేదా వారి ముఠా సమస్యల పరిష్కారానికి రాజకీయాలు ఉపయోగపడుతున్నాయి. అందుకే ఒకరిపై ఒకరిని ఓడించాలనే ప్రయత్నం, ఇంకా ఎక్కువ మందిని లాక్కోవాలనే ప్రయత్నం. వీటిలో ఒక్కరోజులోనే మార్పు వస్తుందని నేను అనుకోవడం లేదు.

ఈ దేశంలో మార్పు రావాలంటే పేదప్రజల, కష్టజీవుల ప్రయోజనాలకు పాటుపడే అతివాదశక్తులకు ప్రాతినిధ్యంవహించే పార్టీలు——అవి మూడుగా నాలుగుగా చీలిపోయిన కమ్యూనిస్టు పార్టీలు కావచ్చు. సోషలిస్టు సిద్ధాంతం కలవారు కావచ్చు. సోషలిస్టు భావాలు కలిగి జనతాపార్టీ కాని కాంగ్రెసుపార్టీలో కాని కాంగ్రెసు-ఐ లో కాని ఉండవచ్చు. ఒక వాదం చెబితే మరొకవిధంగా నడిచే పద్ధతిని కాకుండా తమలో వున్న వ్యత్యాసాలను తొలగించుకుని శ్రామికవర్గ ప్రయోజనాలకు పాటుపడాలని త్రికరణశుద్ధిగా వాంఛించేవారు అందరూ ఒక పార్టీగా దారికి చేరి ఒక నిసిన కార్యక్రమముపైన ఒక పద్ధతిలో పోతే వారిని వ్యతిరేకించేవారు భూస్వామ్యవర్గంవారు పెట్టుబడిదారీవర్గంవారు మరొకపక్షంగా చేరితే చరిత్ర మారుతుంది అటువంటి ప్రాసెస్ ప్రారంభమైనది అది ఇంకా తీవ్రతరం అవుతుంది

శ్రీ జి. రామచంద్రరాజు (ఉండి) — పాయింట్ అఫ్ క్లారిఫికేషను-గౌరవ సభ్యులు పార్టీలు, రాజకీయాలు గురించి బాగానే మాట్లాడుతున్నారు కమ్యూనిస్టు పార్టీ మూడు ఐనప్పటికి, భారత కమ్యూనిస్టుపార్టీ వారు కాంగ్రెసువారితో కలిసి కాపురం చేసిన రోజులు ఉన్నాయి. కొన్ని రోజులైనా ఉన్నాయి అనేది నిజము కాదా అని అడుగుతున్నాను, 12-40 p.m.

శ్రీ సిహెచ్ రాజేశ్వరరావు —— వారికి కాపురాలంటే ఇష్టమేమో. రెండు మూడు ముక్కలయిన కమ్యూనిస్టుపార్టీలు శ్రామికవర్గానికి పేద ప్రజలకు ప్రాతినిధ్యం వహించే పార్టీలు కలవాలని చెబుతున్నాను. అవి ఏకోన్ముఖం కావాలని చెబుతున్నాను కాంగ్రెసువారితో కాపురం అంటున్నారు ఇదేమీ కొత్త విషయం కాదు. కమ్యూనిస్టుపార్టీ ప్రజాసమస్యల పరిష్కారానికి ఇతర అతివాద శక్తులతోను ఇతర పార్టీలతోను కలుస్తారు. ఈ దేశంలో కష్టజీవుల సమస్యా పరిష్కారం ప్రధానంగా పెట్టుకొని కమ్యూనిస్టుపార్టీ ఇందిరాగాంధి 20 సూత్రాల కార్యక్రమం అందుకు దోహదపడుతుందని చిత్తశుద్ధిగా నమ్మి, అమలు చేస్తారని ప్రేమపడి మా పార్టీ ఆ కార్యక్రమాన్ని బలపరచి ప్రయాణం చేసింది కాని ప్రజల మీద ప్రజాస్వామ్యము మీద అభిమానంతో మేము చూపించిన విశ్వాసాన్ని ప్రేమను స్నేహ హస్తాన్ని ధిక్కరించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ప్రజలకు ద్రోహం చేయడంతో ఇందిరాగాంధితో కలవడం తప్పు అయినది, పొరపాటైనది. స్వార్థపరశక్తులకు ప్రాతినిధ్యం వహించే ఇందిరాగాంధీతో కలవడం ప్రజాస్వామ్య ఐక్యతకు తోడ్పడలేదని మేము ఆత్మవిమర్శ చేసుకుని చేసిన పొరపాటుకు చింతించాము. ఆ ఘనత కూడా మాదే అని చెబుతున్నాను ఇది పార్టీ ఫిరాయింపు కాదు, అవకాశవాదం కాదు, డొంక తిరుగుడు కాదు. చిత్తశుద్ధితో ప్రజల సమస్యల పరిష్కారానికి కార్యక్రమం చేపట్టాం. కొంతవరకు సాధించినప్పుడు గర్వపడ్డాం. మా ఐక్యతను దుర్వినియోగం చేసుకుని అధికార దుర్వినియోగానికి స్వార్థానికి వ్యక్తి పూజకు వ్యక్తి నాయకత్వానికి ఇందిరాగాంధీ ముందుకు పోయినప్పుడు మేముచేసినది పొరపాటు. మేము ఏ ఆలోచనతో చేశామో అది అమలు జరుగలేదని ఆత్మవిమర్శన చేసుకుని ఆమెకు ఒక నమస్కారంపెట్టి——

శ్రీ [illegible] రంగారావు:— ఆమె అధికారం నుంచి దిగిపోయిన తరువాత ఈ విషయాలు తెలుసుకోగలిగారు కాని ఆమె అధికారంలో ఉన్నప్పుడు తెలుసుకోలేక పోయారు. అదే విచారకరం. ఆమె అధికారం నుంచి దిగిపోయిన తరువాత నియంత అనడం ప్రారంభించారు

శ్రీ [illegible] రాజేశ్వరరావు [illegible] రంగారావు [illegible] కృతజ్ఞత. ఇందిరాగాంధీ అధికారంలో వున్నప్పుడు కమ్యూనిస్టుపార్టీ ఆమెతో అధికారాన్ని పంచుకోలేదు. ఆమె అధికారంవల్ల ఎట్టి ప్రయోజనం పొందలేదు. ఆమె అధికారం వల్ల ఉండగా వందలమంది వేలమంది కమ్యూనిస్టులు జైళ్లలో పెట్టబడ్డారు. వారికి గుర్తు వుంటే మంచిది. పంజాబులో హర్యానాలో వందల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు సమావేశం కాకూడదని నిషేధిస్తే నిషేధాన్ని ధైర్యంగా, ఉల్లంఘించారు. ఇంతకూ ఈ చట్టం ప్రస్తుతానికి అనవసరంలోతుకు వెడితే చాలా సమస్యలు చర్చించవలసివస్తుంది రాజకీయ చరిత్రలో ఒక పరిణామ దశలో ఇందిరాగాంధీ ఒక పాత్ర వహించింది, మేము మరొక పాత్రవహించాం. పార్టీ ఫిరాయింపుల సమస్య వచ్చినపుడు ఇటువంటి ఫిరాయింపులు దేశంలోని రాజకీయ వాతావరణాన్ని కలుషితం చేసి అవాంఛనీయమైన పరిస్థితులకు దారి తీస్తాయి. ప్రజా ప్రతినిధిగా గెలిచినవాడు ప్రజలకు [illegible] ఉండాలి కాని నైతిక విలువలు కోల్పోయినవాడుగా పార్టీ ఫిరాయింపులకు దిగేవాడుగా తగజారినప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థకే నష్టం ఇటువంటి బిల్లు దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ పరిపుష్టంచేయడానికి రాజకీయ పార్టీలు ఒక నిర్దిష్టమైన కార్యక్రమంతో సంఘటితమై క్రమశిక్షణతో ప్రజలముందుకు పోవడానికి తమ కార్యక్రమం ప్రజలముందు పెట్టి బహిర్గతం చేసి ఎన్నుకుంటారా అధికారం లోనికి [illegible], లేదా [illegible] పోవచ్చు అవసరమైతే కొయలేషను ప్రభుత్వాలు రావచ్చు ఫిరాయింపులు కావలసిన అవసరమేమి? కలిసి [illegible] చేయవచ్చు. పార్టీ ఫిరాయింపు [illegible] సైద్ధాంతికంగా క్షమించరాని పొరపాటు కనుక భాట్టం శ్రీ [illegible] గారు తెచ్చిన బిల్లులోని [illegible] ఆశయాన్ని [illegible] స్తూ సెలవు తీసుకుంటున్నాను.

2-50 p.m. శ్రీ యం [illegible] :—అధ్యక్షా, గౌరవ సభ్యులు భాట్టం శ్రీరామమూర్తి గారు ప్రవేశపెట్టిన బిల్లును ఆమోదిస్తూ [illegible] విషయాలు [illegible] చెప్పదలచుకున్నాను. నిన్న ముఖ్యమంత్రిగారు కౌన్సిల్‌లో [illegible] అని నేను ఖండిస్తున్నాను అలాగే మంత్రులు [illegible] ఈరోజు ఇచ్చిన స్టేటుమెంటు కూడా తప్పని మనవి చేస్తున్నాను [illegible] న్యాయం కలుగ చేయాలని ఇది హరిజనుల సమస్య అని మనవిచేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—బిల్లు మీద మాట్లాడండి. లేదా కూర్చోండి.

శ్రీ పి. చిన్న :—అధ్యక్షా శ్రీరామమూర్తిగారు పార్టీ ఫిరాయింపుల గురించి ప్రవేశపెట్టిన బిల్లును నేను బలపరుస్తున్నాను. తమ ప్రజలకు కావలసిన పనులు కావడం లేదని పార్టీలు ఫిరాయిస్తున్నట్లుగా ప్రజలను మభ్యపెట్టటం

మంచిది కాదని నేను అభిప్రాయపడుతున్నాను ఆవేదనతో, ఆదుర్దాతో పార్టీ టికెట్ కోసం తిరిగి గెల్చిన తరువాత దానిని మరచి, నిరంతరం ఖద్దరు కడతానని, ఖద్దరు వడుకుతానని చెప్పి ప్రజలను నమ్మించి గెలిచిన తరువాత ఆ మాటలు మరచి పార్టీని విడిచిపెట్టి మరో పార్టీలో చేరడం ప్రజలను మభ్యపెట్టటమే అవుతుంది ప్రజలు ఓటు వేసి గెలిపించిన తరువాత వారి పనులు కావడం లేదని ఇంకో పార్టీలో చేరడం సరైనది కాదు తమ స్వార్థం కోసమే పార్టీ ఫిరాయిస్తున్నారని నా ఉద్దేశం ఇటువంటి బిల్లును మొదట కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టింది. కేంద్రంలో పార్టీ ఫిరాయింపులను నిషేధించాలని, మంత్రుల ఆస్థులను ప్రకటించాలని రెండు బిల్లులను ప్రవేశపెట్టటం జరిగింది కాని అవి ఎందుకు పూర్తి కాలేదో, ఎందుకు పాస్ కాలేదో కారణం తెలియదు ముందు అక్కడ ముద్ర పడితే అంతటా అమలు అవుతుంది. ఇక్కడ మనం పాస్ చేసి వారి దృష్టికి తీసుకు వచ్చినా మంచిదేనని నా అభిప్రాయం ఏ పార్టీ అయినా తప్పుచేస్తే మేము తప్పు చేశామని చెప్పే ధైర్యం వున్నదా అని అడుగుతున్నాను లేబర్ గురించి, షెడ్యూల్డ్ క్లాస్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ వెనుకబడిన తరగతుల కోసం మేము బాధ పడుతున్నామని చెప్పేవారంతా బయటకు రండి. ఇంతకుముందు ఒక మిత్రుడు చెప్పారు రెండు పార్టీలు లేబర్ పార్టీ, ధనవంతుల పార్టీ అని వుంటే బాగుంటుందని. ఎవరికి వారికి లీడర్‌షిప్ కావాలనే కోర్కె ఆ కోర్కెలో వత్తుళ్లు ఒత్తాలి. దేశంలో అపోజిషన్‌లో వున్నవారికే పనులు ఎక్కువగా జరుగుతున్నాయి. అధికార పార్టీలలో వున్నవారికి జరగడం లేదని చాలా మంది అనుకుంటున్నారు. మనం రెండే పార్టీలు ధనవంతుల పార్టీ. ధనహీనుల పార్టీ అని పెట్టుకుందాం. లీడర్‌షిప్ కోసం, మేడలు కట్టుకోవడం కోసం స్వార్థాన్ని పెంచుకోకుండా అలా చేద్దాం, ముందుకు రండి, నేను 8 సంవత్సరాల నుండి కాంగ్రెస్‌లో వున్నాను. మొరార్జీగారు లంచం ఇచ్చే తీసికొనేవాడితోపాటు లంచం ఇచ్చేవాడిది కూడా తప్పే అన్నారు అలాగే పార్టీలో చేరేవారున్నా అసలు ఎందుకు చేర్చుకోవాలి? తప్పు చేరేవాడిదో, చేర్చుకొనేవాడిదో ఆలోచించాలి. ఈ బిల్లును బలపరుస్తూ ప్రజల పనులు చేయటానికి పార్టీ మారుతున్నానని ప్రజలను మభ్యపెట్టటం మంచిది కాదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. వెంకటకృష్ణారెడ్డి (నర్సారావుపేట) —అధ్యక్షా, శ్రీ భాట్టం శ్రీరామమూర్తిగారు ప్రవేశపెట్టిన అనధికార బిల్లును ఈ సభలో వున్నటువంటి అన్ని వర్గాల ప్రజా ప్రతినిధులు దూరదృష్టితో ఈ దేశ ప్రతిష్ఠ సమాజ నడత కోసం. సమాజంలోని అన్ని వర్గాలలో వున్న అసంతృప్తిని తొలగించటానికి ఏకకంఠంతో ఆమోదించాలని మనవి చేస్తున్నాను. ఈనాడు దేశంలోని పరిస్థితిని మనం చూస్తున్నాము. ఎక్కడ చూసినా హరిజనులలో. గిరిజనులలో, బలహీన వర్గాలలో ఏ సెక్షన్‌లో చూసినా నిరాశ నిస్పృహ కన్పిస్తున్నది. దానికి కారణం రాజకీయవాదులేనని నిర్మొహమాటంగా ఒప్పుకోవాలి. దేశంలో రోజు రోజుకు లంచగొండితనం పెరిగిపోతున్నది. ఎన్ని మాటలు చెప్పినా, ఎన్ని కార్యక్రమాలు చేస్తున్నా ఈనాడు మనముందున్న గమ్యాన్ని చేరుకోలేక

పోతున్నాము, దానికి కారణం ఏమిటో మనమందరం ఆలోచించాలి. దేశంలో చదువుకున్న లాయర్లు, డాక్టర్లు, ఇంజనీర్లు, దేశ సమైక్యతకు, సమగ్రతకు తమ శక్తిని ఉపయోగించవలసిన యువకులు, విద్యార్థులు నేడు తప్పు త్రోవన వెడుతూ నక్సలైట్స్‌గా మారుతున్నారు. దానికి కారణం ఎవరని అడుగుతున్నాము ఈ పరిస్థితులలో తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం నాయకుల మీద వుంది. ఈనాడు రాజకీయ వాది అంటే తక్కువ స్థాయి అభిప్రాయం ప్రజలలో కలుగుతున్నది వ్యక్తిగత ఆరాధన స్వలాభంతో, స్వార్థంతో పార్టీని ప్రక్కకు పెట్టి పార్టీ మారటం మంచిది కాదు. ఏ దేశ చరిత్ర చూసినా రాజకీయవాదుల వ్యక్తిగత గౌరవం మీదనే ఆ దేశ అభివృద్ధి, ఆ దేశ ఆర్థికాభివృద్ధి ఆధారపడివుండటం మనం చూస్తున్నాము. దురదృష్టవశాత్తూ ఈ దేశంలో రాజకీయ వాదుల మీద, రాజకీయ పార్టీల మీద గౌరవం తగ్గి అమర్యాద భావం కలిగి తద్వారా సమాజంలోని అన్ని వర్గాలలోని ప్రజలలో నిరాశ ఏర్పడి రానున్న రోజులలో ఈ దేశం ఎలామరుతుందో అర్థంకాకుండా ఉంది. కాబట్టి ఇలాంటి పరిస్థితులలో సమాజంలో ఉన్నటువంటి కారణాలను దృష్టిలో ఉంచుకొని మనము ఎప్పటికైనా దూరంగా ఆలోచించి, పార్లమెంటు చేయాలన్న ఉద్దేశము కాకుండా ప్రప్రథమంగా భారతదేశంలో ఆంధ్రరాష్ట్రములో ఉన్నటువంటి ఈ ఆరవ విధానసభలో ఉన్న సభ్యులందరూ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించి ఈ కార్యక్రమాన్ని ప్రప్రథమంగా ఆంధ్రజాతి తిరిగి జాతీయవాదు లందరికి, ఈ దేశములోని రాజకీయవాదులకు ఒక గౌరవం కల్పించి సమాజములోని అన్ని వర్గాలకు సమగ్రమైన పథకాలను తీసుకొని కుల మత జాతి విచక్షత లేకుండా బీద వారికి సహాయ సహకారము లు చేయాలి అని ఏకకంఠముతో పలికి అలాంటి కార్యక్రమములు అమలు జరుపవలెనంటే సక్రమమైన రీతిలో మనం మనస్పూర్తిగా పార్టీ భేదాలు లేకుండా అందరూ ఆమోదముద్ర వేస్తారని ఆశిస్తున్నాను మనకు తెలుసు, దురదృష్టవశాత్తు ఈ రాష్ట్రంలో 1969 తరువాతనే అసలు రాజకీయ వాదికి గౌరవం తగ్గిపోయి ఈ రంగములో, ఈ సమాజంలో జేబులు కొట్టేవారు ప్రజలను ఉపయోగించుకొనేవారు ఈ రోజున రాజకీయరంగంలో చెలామణి అవుతున్నారు. దీనికి ఎవరు కారకులు అని అన్ని వర్గాలలో ఉన్న సభ్యులను నేను అడగుతున్నాను. కనీసం ఇప్పటికైనా మనస్సు మార్చుకొని, దేశ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రజాప్రతినిధులకు కొంత గౌరవంఇచ్చే ఈ కార్యక్రమాన్ని చేపట్టవలసిన బాధ్యత ఉన్నది. ఎందుకంటే మొన్న మన బడ్జెటు సమావేశాలు జరుగుతున్నప్పుడు జపాన్‌లో చదువుకొంటున్న నా స్నేహితుని కొడుకు 10 ఏళ్ల వాడు ఈ అసెంబ్లీ చూడడానికి రావడం జరిగింది. తిరిగి మేము కారులో వెడుతూ ఉన్నప్పుడు సమావేశం ఎలాగ ఉంది బాబూ అని ఆ అబ్బాయిని అడిగితే "Uncle it is nothing but boxing and zudo fighiting hall" అని చెప్పాడు అంటే ఒక చిన్న పిల్లవానికి మన ప్రజలకు సక్రమమైన ప్రజా

ప్రతినిధులుగా మనము నిర్వహించే కార్యక్రమంమీద ఈ విసమైన ఉద్దేశం కల్గింది కాబట్టి ఇప్పటికైనా మనం దూరంగా ఆలోచన చేసి ఇట్లాంటి కార్యక్రమాన్ని తీసుకొని ఆంధ్ర రాష్ట్రం మొత్తం భారతదేశంలో ఈ కార్యక్రమం తీసుకుందనే ఒక మంచి పేరు మనకు తీసుకురావలసినదిగా అందరిని వినయపూర్వకంగా కోరుకుంటూ, ఈ అవకాశాన్ని కల్పించిన అధ్యక్షులవారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ శెలవు తీసుకుంటున్నాను

శ్రీ జి. రామచంద్రరాజు — అధ్యక్షా, గౌరవసభ్యులు తీసుకువచ్చిన తీర్మానము అభ్యుదయాన్ని కోరేవారికి, ఆర్థిక విప్లవాన్ని కోరేవారికి సంకెళ్లు సంకెళ్లు మాదిరిగా కనబడుతోంది ఈ తీర్మానం, ప్రజాస్వామ్యంలో పార్టీలు పుడతాయి. పుట్టిన ప్రతి పార్టీకి ఒక ఎన్నికల ప్రణాళిక ఉంటుంది. ఆర్థికంగా, సాంఘికంగా సమాజానికి ఏమి చేయాలి అన్నదానికి ఎన్నికల ప్రణాళికను చూపించి ప్రజలను ఓట్లు అడుగుతారు. అది సమిష్టి బాధ్యత ఆ పార్టీ యమ్‌యల్‌ఏల సమిష్టి బాధ్యత ఆ ఎన్నికల ప్రణాళిక ను ఆ పార్టీ నాయకులు అమలు జరపకుండా ఉంటే — ఇందాక నా మిత్రులు అలా చేయరని చెప్పారు వారు మరొక వర్గానికి సహాయము చేసేటటువంటి పరిస్థితులు కలిగినప్పుడు ఆపార్టీలో ఉండాలనే సిద్ధాంతం అభ్యుదయానికి వ్యతిరేకం. నీవు ఓట్లు ఎందుకు తీసుకున్నావు? నా ఎన్నికల ప్రణాళిక ను నెరవేరుస్తానని, పేదప్రజలకు, రైతులకు, యువకులకు, విద్యార్థులకు సహాయము చేస్తానని నీవు నడిపించకుండా ఉండి స్తంభించిపోయి శాశ్వతంగా పదవులలో ఉండాలని పెట్టిన తీర్మానం ఇది. ఈ తీర్మానాన్ని ఘోరంగా ఓడించాలి, ఎదిరించాలని నేను కోరుతున్నాను. నా ఎన్నికల ప్రణాళిక ను అమలు జరపనప్పుడు ఆ పార్టీలో ఉండవలసిన పని నాకు లేదు ఎవరికి గౌరవం ఉంటుంది. అందుచేతనే కాంగ్రెసు పార్టీకాని, కమ్యూనిస్టు పార్టీకాని, సోషలిస్టు పార్టీకాని మొట్టమొదట ఒకటే అయినా విడిపోయాయి బ్యాంకుల నేషనలైజేషన్ చేయాలని కాంగ్రెసులో అన్నప్పుడు ఇందిరాగాంధి — మొరార్జి దేశాయ్ విడిపోయారు పేదలకు, రైతాంగానికి ఎన్ని రోజులు వాగ్దానాలు చేస్తారు? అదేవిధంగా సోషలిస్టు పార్టీ మూడు పార్టీలయింది కమ్యూనిస్టులు కూడా విడిపోయారు, ఒక ప్రత్యేకమైన ఎన్నికలప్రణాళికను ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని నిర్వర్తించకుండా ఆ పార్టీ బ్రతకడానికి వీలులేదని వాదించి వెళ్ళిపోయారు. ఈ తీర్మానం మూలంగా నాకు ఒక మహనీయుడు గుర్తుకు వస్తున్నాడు. ఆయనకు నా అభినందనలు చెపుతున్నాను. ఆయన ఆచార్య నరేంద్రదేవ్. నా మిత్రులు గౌరవసభ్యులు — ఈ తీర్మానం ప్రతిపాదించిన వారికి కూడా తెలుసు. ఆచార్య నరేంద్రదేవుగారు ఒకప్పుడు ప్రజాసోషలిస్టుపార్టీనుంచి విడిపోవాలి అనుకున్నప్పుడు ఈ మహానుభావులంతా యమ్.యల్.ఏ పదవికి రాజీనామా ఇవ్వక్కరలేదు అంటే ఆయన అది తప్పు నేను రాజీనామా ఇస్తాను అని అసెంబ్లీసభ్యత్వానికి రాజీనామా చేశారు. సిద్ధాంతము అంటే అది. అంతేకాని నేను వృద్ధాప్యములో పెళ్లీ చేసుకున్నాను, నీవు చెప్పినట్లు వినాలి చచ్చిపోతున్నాను అంటే ఏ పార్టీ ఆదరించదు. ఆ హక్కు లేదు. అది ఎప్పుడు ఉంటుంది అంటే నీవు ఎన్నికలలో చేసిన 10 00 a m.

వాగ్దానాలు నేను అమలుపరచను, నీవు నా పార్టీలో ఉండాలి అని చెప్పడానికి ఉంటుందా ? ఎన్నికల ప్రణాళికలో సూచించిన ప్రకారంగా ఆ పార్టీ నడుచుకోకపోతే ఆ పార్టీనుండి ఇంకొక పార్టీకి వెళ్ళడానికి ప్రతివారికి హక్కు ఉంది కాబట్టి ఈ తీర్మానం ఉపసంహరించుకోవాలని కోరుతూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు. — అధ్యక్షా, ఈ పార్టీ మార్పిడులు నిరోధించడం కోసం రాష్ట్ర శాసనసభలో కాంగ్రెసు పక్ష నాయకుడయిన భాట్టం శ్రీరామమూర్తిగారు పెట్టిన చారిత్రాత్మకమైన తీర్మానానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. ఇది పూర్తిగా సమగ్రముగా ఉందని చెప్పలేకపోయినప్పటికి ఆ దారిలో పోయేటందుకు ఇది మొదటి మెట్టు అన్ని వర్గాల సభ్యులు పార్టీ విభేదం లేకుండా దేశములో ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా సాగాలి అని భావించే ప్రతి ఒక్కరూ ఈ దేశ రాజకీయ రంగంలో నైతిక స్థాయి పెరగాలి అంటే ఈ రాజకీయ రంగములో మాట నిలకడ ఉండాలి అనే భావం కలిగిన ప్రతి ఒక్కరూ అరమరికలు లేకుండా ఈ తీర్మానాన్ని సమర్థించే అవసరం ఎంతయినా ఉందని మనవి చేస్తున్నాను. భాట్టం శ్రీ రామమూర్తిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును ఆమోదించినంత మాత్రాన ప్రజాస్వామ్యములో మార్పులు వస్తాయని నేను అనుకోవడం లేదు, ఇందాక సి.హెచ్. రాజేశ్వరరావుగారు చెప్పారు. ఢిల్లీలో ఉన్న ప్రభుత్వం కాని, రాష్ట్రాలలో ఉన్న ప్రభుత్వాలు కాని మార్పిడులను ప్రోత్సహించకూడదు. అది జనతా పార్టీ ప్రభుత్వం కాని, కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం కాని—జనతా పార్టీ నాయకుడు కాని, ప్రధాన మంత్రి కాని ఎవరయినా సరే ఒక పార్టీలో ఉన్న శాసనసభ్యుడిని కాని, పార్లమెంటు సభ్యుడు కాని తన పార్టీ సంఖ్యా బలం పెంచుకోవడం కోసం పార్టీ మార్పిడికి ఏ విధంగాను ప్రోత్సహించకూడదు. సామాన్య ప్రజానీకానికి ఇచ్చిన వాగ్దానాలకు వ్యతిరేకంగా, వారిచ్చిన ఎన్నికల ప్రణాళికకు వ్యతిరేకంగా పార్టీ మార్పిడులకు ప్రోత్సహించడం అన్నది ఏ మాత్రం క్షమించరాని నేరముగా నేను విశ్వసిస్తున్నాను నాకు తెలిసినంతవరకు, జనతా పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన వాగ్దానం మేరకు ఆ విధంగా బిల్లును తీసుకొని రావడానికి జనతా ఉన్న యువక శక్తులు జనతా నాయకత్వం క్రింద ఏ విధమైన ఒత్తిడి తీసుకురావడానికయినా సిద్ధంగా ఉన్నాయని మీ ద్వారా సభకు మనవి చేస్తున్నాను. ఈ బిల్లు ప్రవేశపెట్టినంత మాత్రాన, ఇంతకు ముందు చెప్పినట్లుగా, సమస్యలు పరిష్కారం కావు ప్రజానీకములోకి వెళ్ళి ఏ పార్టీ సిద్ధాంతము మీద నిలబడుతున్నామో ఆ పార్టీ సిద్ధాంతాలు ప్రజానీకమునకు వివరించి, ఆ పార్టీ యొక్క మంచిచెడ్డలు ప్రజలకు తెలియచెప్పి ఎదుట పార్టీ చేస్తున్న ఒడ్డలను ఎత్తిచూపి, పార్టీల యొక్క అవసరాన్ని ప్రజలకు గుర్తించేటట్లుగా చేసి ఆ విధంగా ఒక స్థిరమైన రాజకీయ నిలకడకు ప్రజల హృదయాలలో మనము చోటు చేసుకోగలిగినప్పుడే "నీవు ఎన్నికయిన శాసన సభ్యుడవు—నీవు ఇచ్చిన ఎన్నికల ప్రణాళిక మార్గంగా కాకుండా వేరే మార్గాన్ని పోతూ ఉన్నావా" అని ప్రజలు తిరుగుబాటు చేసే పరిస్థితి వచ్చినప్పుడు కూడా ఈ యొక్క మార్పిడి రాదని నేను సభకు విన్నవిస్తున్నాను.

ఎందుకంటే మనము చూస్తున్నాము. ఈ పార్టీ మార్పిడులకు ఎవరు ప్రోత్సాహం ఇస్తున్నారు అంటే మీకందరకు తెలుసు, 30 సంవత్సరాలుగా మీ దేశములో అధికారములో రూలింగు పార్టీ దీనిని ఎక్కువ బాధ్యత వహించాలి బాధ్యతవహించవలెనంటే ఎవరూ కాదనకూడదు. ఎందుకంటే It is not the Janata Party. It is the Congress, it is the Congress Party, it is the Congress(I) Party that was there in the country right from Mrs Indira Gandhi. The name might be different The Congress (I) Party was ruling the country మరి ఇంతకాలం ఎందుకు ప్రోత్సహించారు. ఈ పార్టీ మార్పడానికి అవకాశాలు వచ్చినప్పుడు ప్రజలలో ఒక భావం ఏర్పడుతోంది. ముఖ్యమంత్రి పక్కన చేరకపోతే, ఆ పార్టీలో ఉండి ముఖ్యమంత్రి గ్రూపుకి చేరకపోతే, ముఖ్యమంత్రి నిరంకుశత్వంగా ప్రవర్తిస్తున్నప్పటికీ మన స్వార్థ ప్రయోజనాల కోసం ముఖ్యమంత్రి ప్రక్కన చేరకపోతే మన పనులు నెరవేరవేమో మనకు ఇష్టం లేకపోయినా, మన మనస్సుకు కొంచెము కష్టముగా ఉన్నప్పటికి, మన నియోజకవర్గం ప్రజలు దీనికి కాదన్నప్పటికి ఏమి చేస్తాము, మాకు ఇష్టం లేదు అని ప్రత్యక్షంగా చెప్పడం అనే మనస్తత్వం ఉన్నంతవరకు ఈ దేశములో ప్రజాస్వామ్యమునకు అర్థం లేదని ఈ సభకు మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్ర రాజకీయ చరిత్ర తీసుకుంటే ఇందాక మిత్రులు కృష్ణారెడ్డిగారు చెప్పినట్లుగా 69 నుంచి ఇప్పటి వరకు చేసిన ముఖ్యమంత్రులను పరిశీలిస్తే గుండెలమీద చెయివేసుకొని ఆలోచించ వలసిందిగా నేను శాసన సభ్యులకు ఇక్కడ లేనటువంటి రాజకీయ వాదులకు కూడా మనవి చేస్తున్నాను ఎవరు ముఖ్యమంత్రి అయితే ఆ ముఖ్యమంత్రి డైనమిక్ చీఫ్ మినిష్టరు, అతను డెడికేటెడ్ చీఫ్ మినిష్టరు అని, హరిజనులకు, గిరిజనులకు సామాన్య ప్రజానీకం కోసం పాటు పడుతున్నారు అని చెప్పి పార్టీలు మార్చిన శాసన సభ్యులు ఎంతమంది ఉన్నారో వారు ఆత్మవిమర్శన చేసుకోవలసిన అవసరం ఎంతో ఉంది. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? అంటే ఒకే ఒక విషయం మనం గమనించాలి ప్రజలలో ఒక భావము ఏర్పడింది ప్రభుత్వానికి దూరముగా అధికారానికి వ్యతిరేకంగా మనం పోరాటం సాగించలేము అని. అన్యథా, దీనిపైన రెండు రకాలైన పోరాటం సాగించవలసిన అవసరం ఉంది ముందు నాయకుల మనస్సులు స్థిరము చేసుకోవాలి. నమ్మిన సిద్ధాంతాల కోసం నాయకులు నిలబడాలి. నేను చూస్తున్నాను ఈమధ్య చాలమంది నాయకులు అయ్యా మీరు పార్టీ మార్చారు, చిన్న తనం నుంచి మమ్ము ఈ విధంగా తయారు చేసి, ఈ విధంగా నేర్పించి, ఈ సిద్ధాంతాలు అన్ని ఉగ్గు పాలతో నేర్పించి ఈ నాడు మీరు మరల ఆ ప్రక్కన చేరారు అంటే వారు నేను ఎంత ఫైటు చేసినా, ఎంత త్యాగము చేసినా, ఎన్ని సార్లు జైలుకి వెళ్ళినా, ఈ ప్రభుత్వంతో వీరోచితంగా పోరాటం సాగించినా కుటుంబాన్ని సర్వనాశనం చేసుకున్నా కూడా ఈ ప్రజలు నన్ను గుర్తించడం లేదు. నా దగ్గరకు వచ్చి ఎందుకు సరి లేనిపోని గొడవ అందరూ చేరిపోతే మీరు ఎందుకు ఆ ప్రక్కన ఉండి మమ్ములను బాధ పెడతారు, మా పనులు కాకుండా మీరు ఆ ప్రక్కన ఉండడమేమిటి? మీరు కూడా అక్కడ చేరి, మన ఎనిమీని ఎవరు ఆ ఎనిమీ? చీఫ్ మినిష్టరు లేకపోతే 1.10 p.m

లీడరు ఆ ఎనిమీని ఫైటు చేద్దామనే మనస్తత్వాన్ని ప్రజలు నాయకుల దగ్గర తెస్తున్నారు ఇకపోతే నాయకులు కూడా ప్రజలకు ఇష్టము లేదని తెలిసినప్పటికి కూడా ప్రజలు ఈ సిద్ధాంతాలను ఒప్పుకోరు అని తెలిసినప్పటికి కూడా వారిని కన్విన్స్ చేయడం కోసం వారి అభీష్టానికి వ్యతిరేకంగా కులము పేరుతో మతము పేరుతో వర్గం పేరుతో ఏదో ఒక పేరుతో మన గ్రూపు బాగుండాలి అంటే మనం ఆ పక్కకు చేరాలి అబ్బాయి అని చాలమంది చెబుతున్నారు. ఈ నాడు రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్ యొక్క నాయకత్వాన్ని రాష్ట్రంలోని ఇందిరా కాంగ్రెస్‌లో నిజంగా విశ్వసించే వ్యక్తులు ఎంత మంది ఉన్నారో ఆలోచించుకోవాలి అని నేను వారందరికి మనవి చేస్తున్నాను. వారు అంటున్నారు. మాకు ఇందిరాగాంధీ ఇష్టము లేదని ఏమి చేస్తాము అని. రాజకీయాలు. వెంకయ్యనాయుడికి వ్యతిరేకంగా ఉండాలి అంటే మనం ఇందిరాగాంధీ ప్రక్కన చేరాలి, లేకపోతే నాకు లచ్చన్నగారికి, సుబ్బయ్యనాయుడికి వ్యతిరేకంగా ఉండాలి అంటే మనము ఆ ప్రక్కన ఉండాలి. నాకు చెప్పిన వ్యక్తులు చాలమంది ఉన్నారు మనకు ఈ పరిస్థితి తొలగిపోవాలి నాయకుడు ఎంత కష్టము వచ్చినా ఎంత నష్టము వచ్చినా సరే రాజకీయ రంగంలో నేను నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడతాను అని చెప్పితే వోటు చేసినప్పుడు ప్రజలు అలా కాకుండా నాయకులుగా తప్పదారిని పడినప్పుడు ప్రజలకు మనం చైతన్యం దీంట్లో మరి ఈ లాంటి వ్యక్తులను వ్యతిరేకించినప్పుడు మాత్రమే సమాజంలో మార్పు వస్తుంది. పార్టీలు మార్పిడి కొంతవరకు అయినా ఆగుతుంది.....

శ్రీ పి. వెంకటరావు :— అధ్యక్షా, ఇది తీర్మానం ఇది నేషనల్ కన్సెప్టు. దేశంలో ఉన్న దానిమీద మనం చర్చ పెట్టుకున్నాను దానిమీద అక్కడ సి ఎం గారు చేశారు, వీరు వెళ్లిపోయారు, జనతాలో అటువంటిది ఏమైనా జరిగితే మేము పోరాటము చేస్తాము అని వెంకయ్యనాయుడుగారు అంటున్నారు. చాల సంతోషం కాని ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో జనతా పార్టీ పార్లమెంట్ నే మాదగ్గర డిఫెక్టర్సుని తీసుకునే, మా పార్టీలో ఉన్న మంత్రులను తీసుకునే, పురుషోత్తమరెడ్డి గారిని వారిని మాదగ్గరనుంచి తీసుకొని మీ పార్టీని ఫారమ్ చేసి, మీరేమో అక్కడ నుంచి ఏక్టు తీసుకురాకుండా అన్నీ చేసి ఈ వేళ ఏదో—

Mr Deputy Speaker: —I am sorry. you are not here to reply.

*Sri M. Venkaiah Naidu: Sir, my submission to Sri P. VenkatRao is, that they all fought their election. They faced the people and got the results. Some elected and some were defeted. They had the coureage of conviction. ఇందాక రామచంద్రారెడ్డిగారు చెప్పారు. మధులిమాయేగారిని కోటు చేశారు. పార్టీ మార్చవద్దనేగాని పార్టీ నాయకత్వం సిద్ధాంతానికి వ్యతిరేకంగా నియంతృత్వ విధానంలో పోతూ నీ మనస్సులో ఉన్న కోరికను ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను భంగపరుస్తూ వచ్చినప్పుడు నువ్వు పార్టీనుంచి వెళ్లే అవకాశం మనకు ఉండాలని నేను కూడా చెబుతున్నాను కాని నువ్వు ఏ ప్రాతిపదిక మీద ఏ ఎలక్షన్ మానిఫెస్టో మీద ఏ సిద్ధాంతాన్ని ప్రజలకు చెప్ప నిలిచావో, ఏ సిద్ధాంతం తరఫున

నిన్ను గెలిపించారుగాని ప్రజలు వేరే విధంగా కాదు అన్న విషయం మనం గుర్తించుకోవాలి ఇందాక ఎవరో చెప్పారు పరశురామనాయుడుగారు చెప్పారు: వ్యక్తులు వారియొక్క ప్రోగ్రాముమీద గెలిచారు అని. ఏ వ్యక్తి కూడా తన ప్రోగ్రాము మీద ఎలక్షనులో గెలవలేదు, పార్టీ ప్రోగ్రాముమీద పార్టీ చెబుతున్న మానిఫేస్టోమీద, పార్టీ చెప్పిన మాటలు విశ్వసించినందువల్ల ఎన్నికల్లో ప్రజలను ఆ పార్టీ పెద్దలను గెలిపించారుగాని తప్పితే ఆయన ఇంద్రుడు చంద్రుడు గొప్ప వాడు అని ఎక్కడా గెలిపించిన ఉదంతాలు మనకు లేవు ఏ కొద్ది మందో ఉంటే ఉండవచ్చు. There may be honourable exceptions, కాని, ఈ భారతదేశ రాజకీయం రంగంలో వ్యక్తులను గెలిపించడం ఓడించడం అనేది రాజకీయ వాతావరణం పార్టీయొక్క సిద్ధాంత కార్యక్రమాలమీద. వాటిని ప్రజలకు బాగా చెప్పుకోవడంమీద. లేకపోతే ప్రజలకు అబద్ధాలు చెప్పి వాటిద్వారా విశ్వశింపజేసి శక్తి గలిగిన వ్యక్తులమీద రాజకీయాలు ఆధారపడుతున్నాయి, అనే విషయం మనం గమనిస్తున్నాము. అప్పుడు అర్థమవుతుంది. పార్టీనుంచి వెళ్లదలచుకున్నా ఎలక్షన్స్‌కి నిలబడి పార్టీమీదు ఫైట్ చేయవచ్చు. రామచంద్రరాజుగారు నరేంద్ర దేవ్ గారిని కోట్ చేశారు. నరేంద్ర దేవ్ గారు రాజీనామా ఇచ్చారు. గాని మీ పార్టీ నాయకురాలు ఈ భారతదేశంలో మొట్టమొదటిసారిగా-The biggest defector in this country of independence is Madam Indira Gandhi. If any body has to be accepted for defection, the first and foremost is Mrs. accused Indira Gandhi She has encouraged defection, not only for herself but she also forced many people to come out She was the leader of the defection Moreover

(Bell)

ఆమె డిఫెక్షన్‌కి లీడరు తరువాత ఈ రోజు పార్లమెంటులో ఇందిరా కాంగ్రెసు నాయకుడు శ్రీ సి. ఎం స్టీఫెను, ఎవరూ ఈ సి ఎం. స్టీఫెన్ ? ఇందిరాగాంధీ మీద అనేక రకాల అభియోగాలు మోపి, అనేక రకాలుగా ఇందిరాగాంధీని సిద్ధాంతపరంగా విమర్శించి ఇందిరాగాంధిపై చర్య తీసుకోవాలి అన్న వ్యక్తి శ్రీ సి ఎం స్టీఫెన్‌గారు ఇందిరా గాంధి పార్టీకి పార్లమెంటులో నాయకుడుగా ఉన్నారు.

శ్రీ బి.టి ఎల్.ఎన్. చౌదరి (అనంతపూర్) -పాయింటాఫ్ ఆర్డరు. ఈ సభలో లేనివారిమీద ఎవరైనా గాని అభిప్రాయాన్ని వ్యక్తపరిచే అవకాశంగాని మనకు ఉన్నదా ?

Sri S Jaipal Reddy :—Sir, before you give a ruling, my submission about this point is that Sri M Venkaiah Naidu has not levelled any allegation He has made a political comment. A political comment is not an allegation Secondly, Mr. Stephen defected from the Congress to Congree–I, after the Assembly Poll results in Karnataka and Andhra Pradesh, At the time of the split in the Congress,

he was a vociferous critic of Mrs Gandhi Mr. Venkaiah Naidu has referred to a hard fact, made a cold political comment and did not level any allegation

(Interruption Shouts of point of order)

Mr Deputy Speaker —I am sorry We have not only got a provision in the rule, but at the same time we have a convention and the other things to refer to the national leaders. There is nothing wrong, unless and otherwise there have been some indecent and unparliamentary language

I don't find any point of order in it. That is what I have already told you

(Interruption Some members were standing to speak)

You will also be given an opportunity and you can also speak ఈ ప్రజాస్వామ్యంలో మనం వినడానికి కూడా సిద్ధపడాలి. మనకు ఒక ఆచారము సభా సాంప్రదాయము ఉంది కదా. దేశంలో నాయకుల గురించి మొరార్జీ గురించి గాని ఇందిరాగాంధీ గురించి గాని వారు దేశ నాయకులు కాబట్టి వారి గురించి పేరు తీసుకున్నంత మాత్రాన మనం వారికి చెడు చేస్తున్నాము అన్న అభిప్రాయము అవసరము లేదు వారి గురించి వ్యతిరేకంగా మాట్లాడితే అసభ్యంగా మాట్లాడితే If there is any undignified or unparlimentary language difinitely, I am here to look into it

శ్రీ బి. రామారావు :—గౌరవనీయులు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి గారు ప్రవేశ పెట్టిన బిల్లుమీద మనం మాట్లాడవలసిన అవసరం ఉంది. అది బలపరచడమా లేకపోతే వ్యతిరేకించడమా అనే విషయం మీద మనం మాట్లాడాలి దానిలో స్టీఫెను గారో మొరార్జీ దేశాయి గారో ఇంకా ఎవరో దీనిలోనికి రావడానికి అవసరం లేదు కాబట్టి వెంకయ్యనాయుడు గారు దీనిని బలపరచడమా లేకపోతే వ్యతిరేకించడమా అనేది తమ గంభీరోపన్యాసంలో మాకు చెప్పాలి గాని దీంట్లో తీసుకువచ్చి ఈ మాటలు అపిపెట్టడం సబబు కాదని మనవిచేస్తున్నాను

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— రామారావు గారు దయచేసి మీరు గమనించాలి మనం అంతా ప్రజాస్వామ్యంలో ఉన్నాము. అందరికీ మాట్లాడే అవకాశం హక్కు ఈ సభలో ఉంది. అలా మాట్లాడేటప్పుడు. Unless and otherwise it is unparlimentary and against the Rules, against the Constitution, I think we will have to entertain sometime for such things also. One must learn that these are debates. All are having democracy for debates also.

శ్రీ శ్రీనివాసరావు :—ఇప్పుడు వారు అంటున్నారు. మొరార్జీ దేశాయి గారు డిఫెక్షన్స్ ఎన్‌కరేజి చేయడంలేదా అని అన్నారు

Mr. Deputy Speaker .—That is what he had told I think you were not in the House, Mr Venkaiah Naidu, you please resume your seat

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :—నేను మొరార్జీ దేశాయిగారి తరఫునగాని ఇంకొకరి తరఫున గాని మాట్లాడడం లేదు మొరార్జీ దేశాయిగారిని అడగమనండి వారు సమాధానం చెబుతారు నేను సమాధానం చెప్పవలసి వచ్చినప్పుడు నేను చెబుతాను. నేను ఇంతకుముందే చెప్పాను జనతాపార్టీ గురించి. వారు పెద్ద వారు వారికి అర్థము అయికూడా ఉండాలి ఇకపోతే ఇలాంటి వ్యక్తులను నాయకులుగా పెట్టుకొని, ఇటువంటి వ్యక్తులు నాయకత్వం వహిస్తున్నప్పుడు, గౌరవనీయులు మన ఎక్సయిజు శాఖామాత్యులు శ్రీ గంగా రెడ్డిగారు మేము ఎక్కడ డిఫెక్టర్సుకి పొజిషను ఇచ్చినాము అని అడిగారు. లోక్‌సభలో ప్రతిపక్షనాయకులు ఈనాడు మేము ఇక్కడ నిర్వహిస్తున్న పాత్రను ఎంతో మంచిగాను, ఔన్నత్యంగాను నిర్వహిస్తున్నామని చెప్పారు. మరి అటువంటప్పుడు దేశంలో ప్రధానమైన అలాంటి బాధ్యతాయుతమైన పార్టీకి దేశంలో ప్రధానమైన నాయకత్వం అయిన పదవిని ఒక పార్టీ మార్చిన వ్యక్తికి, ఒక సిద్ధాంతాన్ని బజారులో వదలిపెట్టిన వ్యక్తికి దారాదత్తం చేసింది ఈ పార్టీ నాయకులు ఈవిధంగా ఈ పార్టీల మార్పిడి బిల్లు పైన ప్రసంగిస్తూ ఆవిధమైన సందేశాలు మాకు ఇస్తూవుంటే మేము ఓర్చుకోవాలా? నేను మిమ్ములను అందరినీ ప్రార్థిస్తున్నాను ఈనాడు ఈ ప్రక్కన ఉండేవారిని చేర్చుకొండి ఎంతమంది వస్తారో అంతమందిని చేర్చుకోవచ్చు. మీకు అధికారం ఉంది కాని ఎలక్షన్స్‌లో గెలిచిన తరువాత జండాలు మార్చేసి కొత్త జండాలు పుచ్చుకొనేవారు ఈ దేశంలో ఎంతకాలం ఉంటే అంతకాలం అలాంటి వ్యక్తులను ఎడ్మిట్ చేసుకునే ముఖ్యమంత్రులు మంత్రులు ఉన్నంతకాలం మీరు చేర్చుకుంటూనే ఉండండి. అది నేను బాధపడను. ఈ పార్టీలో అవసరం అయితే కేవలం కొద్ది మంది అయినాసరే సిద్ధాంతం కోసం నిలబడే వ్యక్తులు అయినాసరే ప్రజలకు సమాధానం చెప్పే వ్యక్తులు అయినా సరే మేము ఇక్కడ పార్టీలో పార్టీ తరఫున పోరాటం సాగిస్తాము. పార్టీని ముందుకు తీసుకు వెడతాము. ఎవరు పెట్టే వాళ్ళందరు వచ్చి మీ భుజాలపైన కూర్చునేవారందరూ వచ్చి, మా పార్టీకోసము మా కోసము ఇందిరాగాంధీకి వ్యతిరేకంగా మేము ప్రచారము చేస్తే ఇందిరాగాంధి సిద్ధాంతాలను మేముబజారులో పెట్టి ప్లాటుఫారమ్ మీద పెట్టి ఇందిరాగాంధీని విమర్శించి, ఇందిరాగాంధీది తప్పు, ఇందిరాగాంధీని జైలులో పెట్టండి ఇందిరాగాంధీని ఉరితీయవలసిందే అని మాతో ఉపన్యాసాలు ఇచ్చిన వ్యక్తులు మీ ప్రక్కన చేరితే, ఏదో మెంబర్‌షిప్ కోసమో, కార్పొరేషన్ చైర్మెన్ కోసమో ఏదో అధికారం కోసం అక్కడ చేరితే అది మీ కోసము అని అది మీకు ఏవిధంగా సహాయకారిగా ఉంటుందో వారు మీకు సహాయం చేయడంకోసం వచ్చారని మీరు అనుకుంటే అది మీకే ప్రమాదము.

It is more dangerous for the Congress-I.

1 20 p m. శ్రీ బి. రాజారాం — వెంకయ్యనాయుడుగారితో బాటు చాలా తీవ్రంగా మాట్లాడినవారు ఇక్కడికి వచ్చారు. ఏమి నమ్మకం వెంకయ్యనాయుడుగారు కూడా ఇక్కడికి రారని

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు — చాలా మంచి పాయింట్ చెప్పారు. వారు చెప్పిన పరిస్థితే నాకు ప్రాప్తించినప్పుడు పరిస్థితి వస్తుంది దానికి నేను సిద్ధంగా ఉన్నాను

Sri P Venkat Rao.—Sir, Point of order, ఇక్కడ మన ఎవరినైనా సిద్ధాంతపరంగా విమర్శించుకోవచ్చు దానికి అభ్యంతరం లేదు. ఇందిరా గాంధీని విమర్శిస్తున్నాడు. మాకు అంతకన్నా అభ్యంతరం లేదు మొరార్జీ దేశాయ్‌ని విమర్శిస్తాము అవకాశం వచ్చినప్పుడు కానీ పార్టీ మార్చిన వ్యక్తిని కూడా విమర్శిస్తే మాకు అభ్యంతరం లేదు. ఫర్వాలేదు. కానీ ఎవరైతే

(Interruption) (Bell)

That is what I am explaining Why do you bother Mr. Jaipal and I am explaining my point of order Sir, he did cast aspersions to the members as "he changed the party for the sake of something". అనే మాట ఏదైతే ఉన్నదో, కార్పొరేషన్ మెంబర్ కొరకు మారినాడు ఈ పార్టీ అని మారిన మెంబర్‌పైన అస్పర్షన్స్ పాస్ చేసినారు. ఇది సభ దృష్టిలో ప్రివిలేజి క్రింద వస్తుంది. ఈ విషయంపై మీరు రూలింగ్ ఇవ్వమని కోరుతున్నాను.

Mr Deputy Speaker. I am sorry, it does not come under any aspersion, because he has generally said it and not against any individual

Sri M Venkaiah Naidu·—Sir, I have got every right. I have got every right to speak and my right is correct, which is permissible in Parliamentary Practice and which is permissible in the Assembly Rules I have got every right to speak Mr P. Venkat Rao or anybody-else cant stop me from speaking, Sir.

(interruption) (Sri B Rama Rao was on his legs)

Mr Deputy Speaker·- There is no point of order. You please resume your seat There is no point of order involved as it is. but the same time aspersions should not be made against the member. I have allowed him to speak. Will you please sit down?

(interruption)

(Sri B Rama Rao was still on his legs. interrupting)

Mr Deputy Speaker.—Mr Rama Rao, you must behave properly, I have not permitted you to speak.

(Bell)

శ్రీ పి వెంకటరావు — మేము ఎవరిని మాట్లాడవద్దు అనడం లేదు. మేము పార్టీ మార్చాము అనుకుంటే నీవు ఫలానా ఎందుకు పార్టీ మార్చావు అని అస్పర్షన్స్ ఎట్రిబ్యూట్ చేసే హక్కు ఇంకో మెంబరుకు ఉందా రూలింగ్ ఇవ్వండి.

Mr Deputy Speaker — I am sorry. Here, if there is any particular provision of the Rule, you please quote the rule But as far as I know, there is no such rule, and generally he said that members were going other side Others also said so many things. This is a general feeling You said just now and commented about certain individuals that they had gone to Janata Party Just now you have mentioned about some people, but nobody took objection to that Let us not go about that and it is not correct He has not levelled any allegations. He said in general, otherwise, he cannot speak anything on the Resolution in that case

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు —పార్టీ మార్చినవారు తాము ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వ్యతిరేకంగా, ప్రజల ముందు తీసుకన్న ప్రమాణాలను వ్యతిరేకంగా పార్టీ మార్చిన వారు ఎంతటి వ్యక్తులైనా వాళ్లు ప్రజానీకానికి ద్రోహం చేస్తున్నారు స్వార్థపర రాజకీయాలకు మాత్రమే వారు పార్టీ మారుస్తున్నారని ఆరోపిస్తున్నాను అది ఎవరి మనసు కన్నా తగిలితే, ఎవరికైనా బాధ కలిగితే, ఎవరికైనా కష్టం కలిగితే నేను దానికి బాధ పడడం లేదు రాజారాం గారు చెప్పారు వెంకయ్యనాయుడుకే అటువంటి పరిస్థితి వస్తే అని. వస్తే తల వంచుకుంటాను ఆ పరిస్థితి కాకుండా ఉండేందుకు ప్రయత్నం చేస్తాను. ఇంకా విఫలం అయితే ప్రజలు నాకు బుద్ధి చెబుతారు వారు ఏ రకంగా బుద్ధి చెబితే నేను దానికి సిద్ధంగా ఉన్నాను నాకు ఆ మాత్రం విజ్ఞానం ఉంది అటువంటి పరిస్థితి రాకూడదని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను రాజారాంగారు కూడా ఇక్కడికి వచ్చే పరిస్థితి తొందరలో రాకూడదని నేను కోరుకుంటున్నాను.

శ్రీ భాట్టం శ్రీరామమూర్తి —వారిని ఆక్షేపించడం కాదు రాజారాం గారి ఉద్దేశ్యం. వారు ఈ సైడ్‌కు రావడానికి కూడా అపన్ ఉంచుకున్నారు.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు —అధ్యక్షా, నా టైం ఎంత పోయిందో మీరు గమనించారు. మీరు నా రక్షణకు రావాలి. ఇంతమంది నన్ను పక్కాణ్ణి, కుర్రవాణ్ణి, చిన్నవాణ్ణి జనతాపార్టీలో, ఇంతమంది నాపైన విరుచుకుపడి తగులుకుంటుంటే, నేను బాధపడుతుంటే, నా టైము తీసుకుంటుంటే, మీరు నా రక్షణకు రావాలి లేకపోతే నేను ఎవరికి వెళ్లి చెప్పుకోవాలి. ఇంతకుముందు ఈ శాసనసభలో గాని ఇంతకు ముందు జరిగిన రాజకీయ నాయకుల చరిత్రలోగాని ఎంతో తీవ్రంగా పార్టీ నాయకులను, నాయకురాలిని, ఆనాటి ముఖ్యమంత్రిని పొగిడినవారు, కొన్ని స్వల్పమైన విభేదాలు వచ్చిన కారణంచేత ట్రెండ్ మారుతున్నది ఢిల్లీలోనే అనే నమ్మకం వచ్చిన కారణంచేత వెంటనే పార్టీలు మారిస్తే వారిని మనం ఏమి అనాలి? అందువల్ల ఇది బలుపు కాదు ఇది మీకే ప్రమాదం మీ ఉనికికే ప్రమాదం. ఇది మీ పార్టీ అస్థిరత్వానికి, లేక మా పార్టీ అస్థిరత్వానికి ఎవరూ కూడా ఈ పార్టీలను నమ్మి, ఈ పార్టీ నాయకుల కోసం ఎవరు కూడా గోడలమీద వ్రాయడానికి రారు ఎవరూ వాళ్ల జండాలు కట్టడానికి సిద్ధంకారు. ఎందుకంటే జండాలు కట్టినవాళ్లు గోడలమీద వ్రాసినవాళ్లు మనం యీ విధంగా లెట్‌డౌన్ చేసి నిన్నకాక మొన్న వచ్చిన డిఫెక్టర్సుకు సింహాసం ఎక్కిస్తే, వారికి

శాసనసభా సభ్యత్వమో, పార్లమెంట్ సభ్యత్వమో, మంత్రిపదవో చేతిలో ఉంది కాబట్టి వారికి ఎక్కువ గౌరవం సాగిస్తే రాజకీయాలు ఈ దేశంలో నైతికంగా పతనానికి దిగజారిపోతాయి. సిద్ధాంతం ప్రాతిపదికగా ముందు కాబోయేతరానికి రాబోయే యువతరానికి మనం అవకాశం కల్పించినవాళ్ళం కాకుండా పోతామనే విషయం మాత్రం మీరందరూ సహృద్భావంతో అర్థం చేసుకోవాలి. ముఖ్యమంత్రి మీ పక్క ఉండవచ్చు. రేపు ముఖ్యమంత్రి మారవచ్చు. ఇంకో ముఖ్యమంత్రి రావచ్చు. లేక ఈ ప్రక్కవారే ముఖ్యమంత్రిగా రావచ్చు. ఇప్పుడు ఆ ప్రక్క వారు ఈ ప్రక్కకు రావచ్చు. వెంగళరావుగారు అంత తొందరగా దిగిపోతారని అనుకున్నారా? వెంగళరావుగారికి ఆగౌరవం ఆపాదించవలచుకోలేదు. మళ్ళీ వెంగళరావుగారు వస్తారన్నమాట వినిపించగానే ఎంతమందినో గౌరవిస్తున్నారు ఏవిధంగా పలకరిస్తున్నారు అందరినీ. ఇంతకుముందు పలుకరించనివారిని, ఇంతకు ముందు చూడనివారిని కూడా ఆదరిస్తున్నారు. రాజకీయంగా ఈ పరిస్థితిని మనం కాదంటే .

శ్రీ సి.హెచ్. శ్యామలరావు (శ్రీపురుపల్లి) : వారు సబ్జక్టుకు సంబంధం లేకుండా మాట్లాడుతున్నారు. మీరు వారికి ఎంతో అవకాశం యిచ్చారు.

Mr Deputy Speaker .—You have been disturbing him (Bell) He will now conclude it.

శ్రీ ఎమ్. వెంకయ్యనాయుడు .—శ్యామలరావుగారు నాకు చెప్పక్కర లేదు. వారు గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపమంటే షష్టిపూర్తి లెక్కల గురించి మాట్లాడారు. వారా నాకు చెబుతున్నారు.

Mr. Deputy Speaker :—The entire agenda will be taken up next week on next Non-official day and as such, now, I adjourn the
1-30 p.m. House to meet in the evening at 5-00 p.m., to-day.

(The House then adjourned to meet again at 5–00 p.m., the same day)

The House reassemble at 5.00 p.m.

(Mr. Deputy Speaker in the Chair)

Annual Financial Statement (Budget) for 1979-80. (General Discussion) continued.

శ్రీ యస్. అళ్వార్ దాస్.- అధ్యక్షా, గత మూడు నాలుగు రోజులనుంచి ఇరుపక్షాలు చెప్పినది వింటున్నాము. భాషలో భేదము తప్పిస్తే దృక్పథములో గాని మరి ఏ విషయములో కాని భేదం నాకు ఏమీ కనిపించడం లేదు. ఇది ఆనవాయితీగా వస్తున్న బడ్జెటు అని అంటూ ఉంటే ఏదో మొక్కుబడికి నాలుగు మాటలు చెపుతున్నారని మా వారు అంటున్నారు. గ్లాసులో నీరు సగము ఉంది.

మేము అంటున్నాము - గ్లాసు సగము నిండుగా ఉంది అని. వారు అంటున్నారు- అది సగము ఖాళీగా ఉంది అని Perhaps, we are optimists అంతకు తప్పితే ప్రజల కనీస అవసరాలు తీర్చడానికి అయ్యో, ఇట్లా చేస్తే బాగుంటుందని, మన ప్రకృతి సంపదను ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి ఈ విధానం బాగుంటుందని చెప్పి కాంక్రీట్‌గా ఒక్క ప్రపోజల్ కూడా రాలేదు. గతసారి నేను విన్నవించు కున్నాను. అమెరికా దేశములో మన భూభాగం నాల్గవ వంతు అయినా మనకు ప్రకృతి సంపద అమెరికా కన్నా 100 రెట్లు ఎక్కువ అవుతుంది అంటే మనము బంగారు కొండ మీద కూర్చున్నాము కాని కడుపులో అన్నము లేదు, నెత్తి మీద నీడలేదు, వంటి మీద బట్టలు లేవు. మరి ఆంధ్ర దేశం చూసి నట్లయితే నాకు ఒక కథ జ్ఞాపకం వస్తోంది. ఒక అరబ్ దేశస్థుడు దేవుని దగ్గరకు పోయి ఇక్కడ ఉండలేకపోతున్నాను మరి పుష్కలంగా నీరు, మంచి భూమిమంచి వాతావరణం, సముద్రం ఉండే దేశానికి నన్ను పంపించు అంటే ఆంధ్ర దేశానికి పొమ్మన్నాడట ఆ దేవుడు. అంత మంచి భూభాగం మనకు ఉంది. అయినప్పటికి మన ప్రజలు ఈ దుస్థితిలో ఉన్నారు. దీనికి కారణం ఏమిటంటే సరయిన ఎఫర్టు లేదు మనము చేద్దాము అంటే దానికి అడ్డుపడేవాడు కూడా లేడు. ఎందుచేతనంటే మనకు గోడౌన్సులో ఆహారము ఉంది. ఉద్యోగాలు లేక లక్షలాది ప్రజలు అల్లలాడి పోతున్నారు మరి వీరం దరిని మనము కూడ గట్టు కొని ఒక పోలవరం బారేజో నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టు-ఈ మిలియన్స్. ఆఫ్ పీపుల్‌కి ఆహారం పెడతాము, పని చేయవలసింది అంటే ఎంత హాయిగా ఉంటుంది ఎంత చక్కగా పనవుతుంది. మరి చైనాలో నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టును ఒక్క ఏడాదిలో కట్టారట మన నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు రూ. 100 కోట్లు ఎస్టిమేట్ వేస్తే ఈనాడు రూ. 450 కోట్లు అయింది. ఇంకా అవలేదు. నెహ్రూ మహాశయుడు వేశాడు ఆ దీపం కాని ఇంతవరకు మనము పూర్తి చేయలేకపోయాము అట్లానే ఇళ్ల సమస్య. రు 200 తో మా కలక్టరుగారు చక్కటి ఇళ్లు నిర్మిస్తున్నారు. తాటి చెట్లు, తాటి ఆకులు ఉన్నాయి వాటితోనే పని చేయించి, చిన్న లేబొట్ వేసి, గాలి- వెలుతురు వచ్చే చక్కటి గృహాలు నిర్మించి ఈ లక్షలాది ప్రజలకు ఇవ్వడానికి అడ్డేమిటో నాకు అర్థం కావడం లేదు. The only trouble is that we do not have sincere workers. ఇకపోతే క్రిందటి సారి గవర్నరు గారి ప్రసంగము మీద మాట్లాడినప్పుడు మా ప్రభుత్వం చేసిన అన్ని ఎచీవ్‌మెంట్సు కూడా నేను విన్నవించుకున్నాను. మళ్ళీ అవి చర్విత చరణ చేయడం నాకు ఇష్టం లేదు. అందుచేత నిష్కల్మషంగా మనం ఈ బడ్జెటు చూద్దాము. ఏడవ ఆర్థిక సంఘం వారు చేసిన సిఫార్సులు అన్నీకూడా మన సూచనల మేరకు చేశారన్నారు, చాలా సంతోషం. అయితే దీనివల్ల మన రాష్ట్రానికి ప్రత్యేకంగా ఏమి లాభం చేకూరిందో చెప్పలేదు. దాని వల్ల అన్ని రాష్ట్రాలకు లాభాలు కూడి ఉండవచ్చు. ఏది ఏమయినా లచ్చన్నగారు మొన్న చెప్పినట్లు ఆదాయపు పన్నులో 80 నుండి 85 శాతం ఇంక్రీజు చేశారు. స్టేట్స్ వేరు. అయితే మనకు వచ్చింది 0.268. ఎక్సయిజు తీసుకుంటే 20 శాతం నుంచి 40 శాతం- అంటే డబుల్ చేశారు. కాని మనకు 8.16 నుంచి 7.698 శాతానికి

తగ్గిపోయింది. దీనికి కారణం ఏమిటో నాకు తెలియదు వారు ఏవో కాలక్యులేషన్స్ అన్నారు ఆ కాలక్యులేషన్స్ అయినా ఇంక్రీజు అయినప్పుడు మన షేర్ కూడా ఇంక్రీజు ఇవ్వాలి కదా! దీనికి కారణం ఏదో వారు చెపుతారని తలుస్తాను. దీనికి కారణం ఏమిటో వారు చెప్పలేదు. పంచవర్ష ప్రణాళికకు మనము 3993 కోట్లు ప్రపోజ్ చేస్తే సెంటర్ అందులో సగము కన్నా తక్కువకి-గా 1900 కోట్లకు తగ్గించేసింది. దీని వల్ల మౌలికంగా ఒక ఇస్యూ రెయిజవుతోంది కేంద్ర ప్రభుత్వం సత్త నడక నడుస్తూ ఉంటే డైనమిక్ స్టేట్సు అట్లానే ఉండాలా? ఎందుకు ముందుకు పోకూడదు, వాటి ప్రోగెస్ ఎందుకు ఆపేయాలి? ఇది ముఖ్యమైన సమస్య, ఇది మళ్ళా 45వ అమెండుమెంటుమీద మాట్లాడేటప్పుడు నేను ఇంకా ఎక్కువగా మాట్లాడతాను.

ఇక కేంద్ర ప్రభుత్వం నుంచి ఏదో అప్పులు తీసుకున్న వసూలు 135 రూపాయలు కోట్లు పెనులు బాటు అంటే మనకు ఇది కట్టక్కరలేదా, లేకపోతే పోస్ట్‌పోన్ చేశారా అన్నది నాకు అర్థం కావడం లేదు. వార్షిక ప్రణాళిక తీసుకొన్నట్లయితే నాలుగుకోట్ల రూపాయలు ఎక్కువ యిచ్చారు ప్రైసెస్ యింక్రీజ్ అవుతున్నాయిగదా? గ్రోత్ రేట్ యింక్రీజు అవుతున్నది. కనుక యిది అర్థం లేనిమాట. ఇంతకుపూర్వం ఒక ఏడాది మూడు రెట్లు ఎక్స్‌పెండిచర్ యింక్రీజు కనిపించింది. ఇది యిక్కడ చూసినట్లయితే 475 నుంచి 479 కి యింక్రీజు అయింది. నేషనల్ డెవలప్‌మెంటు కౌన్సిల్ మీట్ అవుతున్నది. వారు కొంత న్యాయం చేస్తారని అనుకుంటున్నాను. ఫైనాన్స్ మినిస్టరుగారు చెప్పారు Richer people should sacrifice అలాంటప్పుడు డైరక్టు టాక్సెస్ వేయాలి. ఇండైరెక్టు టాక్సెస్ ఎక్కువ చేసి అబర్డెన్ అంతా పేదప్రజల మీద పడేశారు ప్రజలమీద వసూలు చేసేదే. సేల్స్ టాక్సు అనండి, ఎక్సైజు డ్యూటీ అనండి, వెహికటాక్స్ టికెట్స్ మీద ఎక్కువ చేస్తారు. ఏది చేసినా అల్టిమేట్‌గా టాక్స్ పేయర్ మీద పడుతుంది అందుచేత వారు చెప్పినది ఒకటి చేసినది ఒకటి అని మనవిచేస్తున్నాను, అగ్రికల్చర్ గురించి లచ్చన్నగారు మనవిచేశారు. పూర్ అగ్రికల్చరిస్టులకు తప్పకుండా టాక్స్ తీసి వేయవలసిందే దీనిలో ఎవరికి బేధంలేదు. ఇందులో 50 వేలు, లక్షరూపాయలు ఆదాయం వస్తున్న ఫార్మర్స్ ఉన్నారు. లక్ష రూపాయలు వ్యాపారము చేసుకొన్నప్పుడు వస్తే యిన్‌కం టాక్సు కట్టాలి. అలాగె వ్యవసాయం మీద యిన్‌కం వస్తే యిన్‌కం టాక్సు ఎందుకు కట్టడం లేదు? ఒరిస్సాలో పెట్టారు. ఆ విషయం కూడ ప్రభుత్వం ఆలోచించాలి. అటువంటివారి మీద లాండ్ రెవెన్యూ వేస్తే ప్రభుత్వానికి వచ్చేది ఎక్కువ ఉండదు కాబట్టి పంచాయితికి టాక్సింగ్ అథారిటి యిస్తూ ట్రాన్స్‌ఫర్ చేసినట్లయితే బాగా ఉంటుంది, టాక్సింగ్ పవర్ ఉంటేనే స్టేట్‌గవర్నమెంటుగాని, సెంట్రల్ గవర్నమెంటుగాని డెమొక్రాటిక్ యిన్‌స్టిట్యూషన్ క్రింద ఉంటుంది అగ్రికల్చర్ విషయంలో మాత్రం అన్ని జిల్లాలకు ఈక్విటబుల్‌గా ఉండాలి: విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో సెస్ తీసివేసినా మాకు ఏమిలాభం ఉండదు. ఏదో ఎమౌంట్ పెడితే బాగా ఉంటుంది అన్నాము లచ్చన్నగారివంటి పెద్దలు చీఫ్ మినిస్టర్ గారితో కూర్చుని మాట్లాడి త్వరలో

నిర్ణయిస్తే బాగా ఉంటుంది బాయిన్సి ఆఫ్ ఎకానమీ అన్నారు బాయిన్సి ఆఫ్ ఎకానమి నేచురల్‌గా వచ్చే అగ్రికల్చర్ ప్రొడక్షన్. ప్రకృతి బాగా వున్నది. వర్షాలు బాగా పడినాయి ఇంక్రీజు యిన్ ఎకరేజ్ అండర్ యిరిగేషన్ ఈ రెండింటివల్ల వచ్చినదిగాని మరొక ఎఫర్ట్ వల్ల ఎంతవరకు వచ్చినదో నాకు అర్థం కాలేదు.

డెఫిసిట్ ఫైనాన్సింగ్ వున్నది డెఫిసిట్ బడ్జెట్ ఈజ్ ప్రొగ్రెసివ్ బడ్జెట్ అని అంటారు. ఈ ఏరియర్స్ ఎలా పూర్తి చేస్తారు? Tax and arrears collection– that is not dependable one పంచాయితి ఎలక్షన్సు పెడుతున్నాం ఏమి పెట్టుకొని కలెక్టు చేయగలవు. అది అయ్యేది కాదు మరొక సోర్స్ చూపించవలసివున్నది. నాన్ ఎక్స్‌పెండిచర్. వేస్టుఫుల్ ఎక్స్‌పెండిచర్, అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ తగ్గించాలి అది ఎవాయిడ్ చేయాలి దానిని జాగ్రత్తగా స్క్రూటినైజ్ చేయాలి అటువంటి ఎక్స్‌పెండిచర్ లేకుండా చూసుకోవాలి కాపిటల్ ఎక్స్‌పెండిచర్ వున్నది అంటే యాక్చువల్‌గా తగ్గిపోయింది. 1978–79లో 200 కోట్ల రూపాయలు ఉంటే 79–80లో 247 కోట్లు కనిపిస్తున్నది. ఇరిగేషన్. ఎలక్ట్రిసిటి, ట్రాన్స్‌పోర్టు. కమ్యూనికేషన్ లాటువంటి అన్నిటికి అలాగే ఉంచారు. తగ్గించలేదు గాని అది చాలదు, ఇంకా ఎక్కువ చేయవలసిందే. ఇంతకన్న Industrial development is essential Agricultural State standard of living ఎక్కువ చేయలేరు ఎంప్లాయిమెంటు ఎక్కువ చేయలేరు. దానికి 12 కోట్ల రూపాయలు యిచ్చారు. ఇది చాలేది కాదు. అలాగే కో ఆపరేషన్, అగ్రికల్చర్ కూడ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు గురించి చెపుతున్నారు. Unless we are industrilised intensively, we cannot increase our standard of living మనకు ఎంతో ప్రకృతి సంపద వున్నది. గవర్నమెంట్ దీనిని డెవలప్ చేయాలి దానిని ఎక్స్‌ప్లాయిట్ చేయాలి. అంతవరకు నీవు ఆకలిలో ఉండు, నేను తింటాను అంటే యిది బాగా ఉండదు, గవర్నమెంటు వీలయినంతవరకు చేయండి. గవర్నమెంటు వీలుకాకపోతే కోఆపరేటివ్స్ ద్వారా చేయండి. స్వీడన్‌లో కోఆపరేటివ్ డెమొక్రసి. వారి స్టాండర్డు ఆఫ్ లివింగు ఎంత ఎక్కువ అయిపోయింది అంటేవారు ఇప్పుడు ఒద్దకస్తులు అయిపోయారు అన్ని వాంట్స్ తీరిపోయాయి అమెరికా కన్న ఎక్కువ నెహ్రూ మహాశయుడు ఎన్నో కలలు కన్నాడు దురదృష్టంకొద్దీ మన దేశంలో కోఆపరేటివ్స్ చాల మిస్ యూజ్ చేస్తున్నారు. ఈ రెండూ కూడ కాకపోయినప్పుడు మన ప్రకృతిసంపద పై దేశాలకు పోవడం ఎవరికీ యిష్టం లేదు. మన దేశంలో ఉండే ప్రైవేటు యిండివిడ్యుయల్స్ అయినా యిది ఎక్స్‌ప్లాయిట్ చేయడానికి అవకాశం యివ్వాలి కీలక పరిశ్రమలు అన్ని ప్రభుత్వం చేసినప్పటికి భారీ పరిశ్రమలు ప్రభుత్వము, వీరు కూడ కాంపిటీటివ్‌గా ఉంటే బాగా ఉంటుంది చిన్న చిన్న పరిశ్రమలు వీకర్ సెక్షన్స్‌కు యిస్తే బాగా ఉంటుంది మూడు రకాలుగా ప్రకృతి సంపద ఎంత వేగిరం వీలు అయితే అంత వేగిరం ఎక్స్‌ప్లాయిట్ చేసి

ప్రజలకు రెండు పూటలా తిండి పెట్టి, కాస్త గుడ్డ కప్పి, నెత్తిమీద నీడ యివ్వవలసిన అవసరం ఎంతైనా వున్నదని మనవిచేస్తున్నాను స్టేట్‌కు డబ్బు ఉన్నట్లయితే నేషనలైజ్ చేయండి. అంతేగాని స్టేట్‌కు డబ్బు వచ్చినప్పుడు మేము చేస్తాము, అంతవరకు కడుపులు కాల్చుకుని అలా ఉండండి అనడం ఎంత పాపం. అన్యాయం అని మనవి చేస్తున్నాను. ఎకనమిక్ ట్రెండ్ రెవ్యూ, టోటల్ స్టేట్ యిన్‌కం 8.2 యింక్రీజ్ అయింది. కాని యిది ఈ ప్రైమరీ సెక్టార్‌లోనే. అగ్రికల్చర్, మైనింగ్, ఫారెస్ట్, ఫిషింగ్ వీటివల్ల వచ్చినదిగాని ప్రజల వెల్ ఫేర్ మాచింగ్ సెకండరీ సెక్టార్, మాన్యుఫ్యాక్చర్, కన్‌స్ట్రక్షన్, ట్రాన్స్‌పోర్ట్, కమ్యూనికేషన్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, పర్సనల్ సర్వీసెస్ మొదలైన వాటిలో కనిపించడం లేదు. That does not show we are on the welfare side. Primary sector లో growth rate 74–75 కన్న తగ్గిపోయింది. 74, 75లో 8200 23 కోట్లు ఉంటే యిప్పుడు 741.06 కోట్లు వున్నది. ప్రైమరి సెక్టార్‌లో జరిగింది గాని చాల తక్కువ వున్నదని మనవి చేస్తున్నాను. ప్లాన్ ఫండ్స్ వున్నాయి. వీటివల్ల ఎక్కువగా వచ్చే లాభం మనకు కనిపించడం లేదు. They are committed to Nagarjunasagar and Pochampad Projects ఇటువంటి నడుస్తున్న వాటికి పెట్టడం తప్పిస్తే కంప్లీట్ చేయడానికి చాలడం లేదు. అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్, నాన్‌ప్లాన్స్ ఎక్స్‌పెండిచర్ ఇదంతా తగ్గించుకుంటేనేగాని అదంతా కంప్లీట్ చేయలేము. మా జిల్లా, చిత్తూరు జిల్లా వంటి వాటికి మేజర్ యిరిగేషన్ ప్రాజెక్ట్ లేదు. నేను ఒకటే చెప్పుతున్నాను. ఇంత తంటాలుపడుతున్నాము. చీఫ్ మినిష్టర్ గారు ప్రామిస్ చేశారు. ప్లానింగ్ కమిషన్‌కు వెళ్ళింది. సి.డబ్లు సి.కి వెళ్ళింది గాని పోలవరం బారేజ్‌కి 10 కోట్ల రూపాయలు అయినా ఎలాట్ చేసి ఉంటే సంతోషించే వాళ్ళం దానిని మెన్షన్ కూడ చేయలేదు. ఇప్పటికైనా గాని లేట్ కాలేదు. నామినల్‌గా చేసి ఉన్నట్లయితే People will believe your good intention. I know you will do it విశాఖపట్టణం స్టీల్ ప్లాంట్ గురించి తూర్పు గోదావరి జిల్లాలో ప్రాజెక్టు టేకప్ చేశారు. 5కోట్లతో పెట్టారు. మంచిదే. It is only complimentary It is not against the Polavaram Barrage. It is a stabilising one. దానికి ఉన్న ఆయకట్టును స్టెబిలైజ్ చేయడం తప్పిస్తే పోలవరం బారేజ్‌కి ఏమి లేదు. తప్పకుండా మంత్రివర్యులు నోట్ చేసుకొని పోలవరం బారేజ్‌కి ఎలాట్‌మెంట్ చేయడానికి చూడాలి. ఎలక్ట్రిసిటి పొజిషన్ బాగా ఉన్నది అంటున్నారు. మంచిదే. ఇంతకు పూర్వం ఉన్న దానికంటె బాగా ఉన్నది. ఇందులో రెండు డిఫికల్టీస్ ఉన్నాయి కాంప్లిసెన్సీకి తావు లేదు తమిళనాడుగాని, హరియానా గాని చూస్తే ఆ రాష్ట్రాలలో ప్రతి గ్రామము ఎలక్ట్రిఫై చేస్తే, బన్సిలాల్ ఉన్నప్పుడే ఎలక్ట్రిఫై చేస్తే మనం వేలకొలది గ్రామాలలో కనీసం ఎలక్ట్రిసిటి కూడ లేకుండా యిబ్బంది పడుతున్నాము. ఇంకా ఎంతో ఎలక్ట్రిసిటి ప్రొడ్యూస్ చేయాలి. ఇండస్ట్రియలైజ్ చేయాలి. ప్రొడ్యూస్ చేసిన ఎలక్ట్రిసిటి యుటిలైజ్ చేయలేదు అంటే మనం ఎంత దౌర్భాగ్య స్థితిలో ఉన్నాము. నాకు ఒకటి జ్ఞాపకం వస్తున్నది. తుంగభద్ర డామ్ కట్టినప్పుడు–డామ్ కట్టించాము. కాలువలు త్రవ్వలేదు, ఆ నీరు అలాగే ఉండిపోయింది అన్నారు. అంటే ఎంత డబ్బు సరైన ప్లాన్ లేక వృథా

అవుతున్నది. వివిధ డిపార్ట్ మెంట్స్ మధ్య కోఆర్డినేషన్ లేదు ఈ విషయం
కూడ తమరు నోట్ చేసుకొని తప్పకుండా యాక్షన్ తీసుకుంటారని నేను నమ్ము
తున్నాను. 6 పాయింట్ ఫార్ముల్లా క్రింద అన్ని మంచివి కాదు అనుకోండి.
అది తీసివేయడం మంచిది. అగి ఉన్నంతకాలం రీజినల్ డిఫరెన్సెస్ వస్తాయి.
కొన్ని మంచివి ఉన్నాయి ప్లానింగ్ అండ్ డెవలప్ మెంటు బోర్డ్సు ఉన్నాయి.
బాక్ వర్డు ఏరియాస్‌ను డెవలప్ చేయడానికి సహాయ పడుతుంది నేను ఒక
విషయం చెపుతున్నాను. స్టేట్ గవర్నమెంటు అయినా దానిని కంటిన్యూ
చేయాలి. మా శ్రీకాకుళం, విశాఖపట్టణం, తూర్పు గోదావరి జిల్లాలకు కలిపి
ఒక నార్దరన్ ఆంధ్రి డెవలప్ మెంటు బోర్డు వేయండి. లేకపోతే రిచర్
డిస్ట్రిక్ట్సుతో కలిసి మాకు అన్యాయం అయిపోతున్నది అది అయినా చేయండి. 5-20 p. m.
లేకపోతే ఈ మూడుతీసివేసి స్టేట్‌కు అంతకు ప్లానింగ్ డెవలప్ మెంటు బోర్డు
వేయండి. అప్పుడు యూనిటి ఉంటుంది. బాక్ వర్డు ఏరియాస్ చూసినవారు
ఉంటారు. ఈ రెండింటిలో ఏదో ఒకటి తప్పకుండా చేస్తారని నమ్ముతున్నాను.
గవర్నరుగారి ప్రసంగంలో పాయింట్ అవుట్ చేయనివి కొన్ని మెన్షన్ చేస్తాను.
నిరుద్యోగ భృతి గురించి క్రిందటి సారి. గత సంవత్సరం గవర్నరు గారి
ప్రసంగంలో నిరుద్యోగ భృతి యిస్తాము అన్నారు. ఇప్పుడు అంటున్నారు.
ఛ.ఛ. అది మంచిది కాదు, ప్రభుత్వానికి తెలియకుండా ఎవరో వ్రాశారు అని
ఇప్పుడు అది మంచిదికాదు అంటున్నారు. ప్రభుత్వానికి తెలియకుండా యిందులో
ఎవరు వ్రాశారప్పుడు? వారు చెప్పింది కూడా బాగానేవుంది. భృతి యివ్వడ
మేమిటి, 15 వేల మందికి ట్రెయినింగ్ యిస్తున్నాము. ఉద్యోగం యిస్తాడని
అన్నారు. మంచిదే, కాని 15 వేల మంది లతుల జనాభాలో ఏమూల? 68
నుంచే ఎంప్లాయ్ మెంటు ఎక్చేంజెస్ చుట్టూ తిరుగుతున్నారు వారి సంగతి ఏమిటి
వారు కడుపు కాలి చస్తుంటే 15 వేల మంది బాగుంటే సరిపోతుందా? అందు
చేత, లార్జుస్కేల్ ప్రాజెక్టుస మాస్ లెవెల్‌లో తీసుకుంటే వారికి ఉద్యోగం
యిచ్చినట్లూవుంటుంది. మనం కుళ్ళిపోతున్న బియ్యాన్ని వాడుకుంటున్నట్లు
ఉంటుంది. అదయినా చేయండి. లేకపోతే, కనీసంవాళ్ళు బ్రతకడానికిభృతి అయినా
ఇవ్వండి. ఇంగ్లండులోను, అమెరికాలోను యిస్తున్నారు. మనకు ఇన్సల్టు
ఏమిటి? అది కనీస ధర్మం. స్టేట్ కనీసం వారిని బ్రతికించాలి, 68 నుంచి
79 వరకు వారట్లాగే చావలేక, బ్రతకలేక బ్రతుకునీడుస్తున్నారు. ఇంక,
మిత్రులెవరో చెప్పారు. వారికి ఏజ్ బార్ అయిపోతున్నదని, నిజమే, ఒకసారి
ఎంప్లాయ్ మెంట్ ఎక్చేంజిలో రిజిస్టర్ చేసుకున్న తరువాత ఏజ్ బార్ అయి
పోయిందనే కొశ్చనే వుండకూడదు. అది నీ తప్పు-ఉద్యోగం యివ్వకపోవడం
అతనికి పని చెయ్యడానికి హక్కువుంది, అతను పనిచెయ్యడానికి సిద్ధంగావున్నాడు
ఆ విషయాన్ని తమరు గుర్తించాలని మనవిజేస్తున్నాను.

ఇంక పారిశ్రామికాభివృద్ధి కొరకు పారిశ్రామిక కేంద్రాలు పెడతాం
అంటున్నారు. క్రిందటిసారి మనవిచేశాను. తమిళనాడులో ఫోన్‌చేసి ఇండస్ట్రీ
పెడతాను అంటేచాలు వారి వద్దకు కారుతీసికెళ్లి, వారిని తీసుకొచ్చి మీకు ఏమి
కావాలి అని అన్ని వసతులా-ఇంక్లూడింగ్ ఫైనాన్స్‌స్ యిస్తున్నారు, మీరు ఏ

మాత్రం యిన్వెస్ట్ చేస్తారు అని మాత్రం అడుగుతారు. అట్లాగే యీ వదకొండు జిల్లాల కేంద్రాలలో సత్వరం మన పారిశ్రామికాభివృద్ధికి వీలయిన పద్ధతిలో వః చేస్తారని ఆశిస్తున్నారు.

ఇంక, మన ముఖ్యమంత్రిగారికి అన్నీ వున్నాయి. వారికి రిచ్ ఎక్స్పీ యన్స్ వుంది. మంచి ఇన్టెన్షన్ వుంది. పని చేసే తహతహవున్నది. డెవిల్ లాగ రాత్రింబవళ్లు పని చేసే శక్తివుంది. మంచి ప్లాన్స్ వున్నాయి. ప్రతి విలేజ్ క బస్సు కావాలి అన్నారు. మంచినీళ్లు యిస్తామన్నారు. స్టీల్ ప్లాంట్ తెస్ న్నారు. అయితే ఎందుకు పనులు జరగడం లేదంటే— He has failed i choosing the right man for the right post ఒక మనిషి ఎంతవరకు వః చేస్తారు? ఇప్పటికయినా మించిపో లేదు. వారి అనుభవంలో పనులు జరిపిస్తా రని ఆశిస్తున్నాను. థాంక్స్. గురు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి. —అధ్యక్షా మహాశయా, దాస్ గారు బాగానే మాట్ డారు. అన్నీ వున్నాయి అని చెప్పారు. ముఖ్యమంత్రిగారికి, అంగట్లో అన్నీ ఉన్నాయి కాని అల్లుడి నోట్లో శని వుంది. ముఖ్యమంత్రిగారికి అన్ని క్వాలిటీస్ వున్నాయి, కాని రోజూ ఎన్నో బుక్ లెట్స్, పాంప్ లెట్స్ వస్తున్నాయి నాగార్జున యూనివర్శిటీ—అవినీతి ఆరోపణలపై విచారణ జరిపించాలి. ఇది 20 పేజీల బుక్ లెట్, అలాగే యింకొక పాంప్ లెట్స్—ఇవన్నీ ముఖ్యమంత్రి మంత్రివర్గంపై ఆరోపణలు—యిట్లా వస్తున్నాయి.

ఇంక, మన రాష్ట్రపు జనరల్ ఎకానమీ సంవత్సరానికి సంవత్సరం ది జారి పోతున్నది. పర్ కాపిటా ఇన్కం 76-77 లో 422 వుంటే అది 178 దిగిపోయింది. ఇండస్ట్రియల్ గ్రోత్ పెరుగుతున్నది అంటున్నారు. కాని There was significant improvement in industrial production i.e. increase of 11% in the year 1977 ఎంప్లాయ్మెంటు ఫాలెన్సియలం 78 లో దిగజారిపోయింది అధ్యక్ష మహాశయా. అగ్రికల్చరిస్టుల పర్ కాపిట ఇన్కం 15 పర్సెంట్ డిక్రీజ్ అయింది. అంటే 80 పర్సెంట్ వున్న వ పర్ కాపిటా ఇన్కం 15 పర్సెంట్ పడిపోయిందన్నమాట. అలాగే ఇండ యల్ ప్రొడక్షన్—జీతభత్యాలు తీసుకునే వారు—ఆఫీసర్సు మొదలయినవార 20 పర్సెంట్ వున్నవారికి 11 పర్సెంట్ ఇంక్రీజ్ అయింది, పెద్ద పెద్ద కం నీలు తాతాలు, బిర్లాలు కూడా యిందులో వున్నాయి. వారి ప్రొడక్ష ఇంక్రీజ్ అయింది. అగ్రికల్చరిస్టుల ప్రైసెస్ తగ్గిపోవడంవలన, వారిని లూ చేయడంవలన వీరికి 11 పర్సెంట్ పెరిగింది 78—79 లో టోటల్ ఎక్స్పెం చర్-15,300,95 లక్షలు, 79-80 కి అది 12,300.69 లక్షలకు వచ్చిం పర్సెంటేజ్లో చూస్తే 19 పర్సెంట్ తక్కువ అయిపోయిందని మనకు తెలు న్నది. ఈ తగ్గుదల అన్ని డిపార్టుమెంట్సులోను కనబడుతున్నది. ఎడ్యుకేషన్ 78-79 లో ఒక వెయ్యి, 35 లక్షలు వుంటే 79-80 లో 612 కు తగ్గిపోయిం మన బడ్జెట్ ప్రోగ్రెసివ్ బడ్జెటింగు అని ఒక ప్రక్కన చె తున్నారు. మరొక ప్రక్కన విధంగా తగ్గుతూ పోతున్న

విద్యకు కేటాయించిన మొత్తంలో గత సంవత్సరం కంటె 4 5 శాతం తగ్గించారు. 5-30 p m
వైద్య శాఖకు గత సంవత్సరం 772 లక్షలు కేటాయిస్తే ఈ సంవత్సరం 323 లక్షలు కేటాయించారు 21 శాతం తగ్గింది. హౌసింగ్ 15 శాతం తగ్గింది. కోఆపరేషనుకు 1978-79 లో 753 లక్షలుంటే ఈ సంవత్సరం 369 లక్షలకు తగ్గింది. కోఆపరేషనులో హౌసింగ్ లో విద్యలో మెడికల్ లో తగ్గుదల కనిపిస్తున్నది. కాని మంత్రుల ఆస్థులలో చాలా పెరుగుదల కనిపిస్తున్నది వాటికి రియల్ స్టాటిస్టిక్స్ ఇవ్వాలంటే నా వద్ద ఒక పాంప్లెట్ ఉంది 200 పేజీల పుస్తకం. చదువుకుని ఇంక్వైరీ పెట్టండి మేము పబ్లిష్ చేసినది కాదు. క్రితం సంవత్సరం మైనర్ ఇరిగేషనుకు 356 లక్షల కేటాయింపు ఉంటే ఈ సంవత్సరం 246 లక్షలైనది పేదవారు, బలహీన వర్గాలు అంటూంటారు కదా అటువంటి వారికి ఉపయోగపడే కేటాయింపులు చూచినప్పటికి, మంగలి, కుమ్మరి, పద్మశాలి వంటి వారికి ఉపయోగపడే కేటాయింపులు గత సంవత్సరం 185 లక్షలుంటే ఈ సంవత్సరం 175 లక్షలు చేసారు. ఖాదీ, గాంధీజీకి ప్రియతమమైన ఖాధీ అభివృద్ధికి గత సంవత్సరం 11.25 లక్షలు కేటాయిస్తే ఈ సంవత్సరం నిల్ గాంధీజీ పేరు మీదుగానే కదా బ్రతుకుతున్నది. చిన్న తరగతుల వారికి బ్రతుకు తెరువు కల్పించే హాండీక్రాఫ్ట్సు విషయంలో గత సంవత్సరం 15 లకలు కేటాయిస్తే ఈ సంవత్సరం మూడు లక్షలు కేటాయించారు స్లోగన్సు మీదనే బ్రతుకదలచు కుంటే 30 సంవత్సరాల బ్రతుకు మొన్న తేలిపోయింది. ఈసారి కూడా ఇట్లాగే చేస్తూ పోతే చాలా ప్రమాదంలో పడతారు. ఈ అం లను సీరియస్ గా తీసుకుని వారి పార్టీలో చర్చించుకోవాలని చెబుతున్నాను. జనరల్ ఎడ్మినిస్ట్రేషను మీద ఖర్చు మాత్రం పెరిగిపోతోంది మంత్రుల జీతాలు, వాటికి ఏర్-కండిషనింగు వగైరాలు 135 లక్షల నుంచి 185 లక్షలకు పోయి ది. ఈ సంగతి జనానికి తెలియదు. తెలిసిన నాడు మీ గతి ఏమి అవుతుందో ఆలోచించండి. అంకెలు మాత్రమే కాక ఫిజికల్ ఎచీవ్ మెంట్సు తీసుకున్నప్పటికి ఇదే పరిస్థితి. పేదలకు భూములుకుపంచుతున్నాం, ఇండ్ల స్థలాలు పంచుతున్నాం అని చెబుతునే ఉన్నారు. కాని బారెన్ భూమి 1975-76 లో 22 లక్షల 4 వేల హెక్టార్లు ఉంటే 1976-77కి 22లక్షల 9వేల హెక్టార్లకు పెరిగింది. బారెన్ లాండ్ పెరిగింది.

శ్రీ ఎన్. అమరనాథరెడ్డి :— మొత్తం భూమి పెరిగిందా ?

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— లెక్కలు అట్లా ఉన్నాయి.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :—కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల ద్వారా వారిచ్చిన లోన్సు వల్ల బారెన్ లాండు పెరిగింది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :— చెన్నారెడ్డి గారికి క్లోజ్ గా ఉండి కూడా పాపం, మీ శాఖకు కేటాయింపు తగ్గించుకున్నారు. ఫాలో లాండ్ 1975 లో 22 లక్షల 5 వేల హెక్టార్లు ఉంటే 1977 కి 26 లక్షలకు పెరిగింది. ఎక్కడ పంచుతున్నారు, ఎవరికి పంచుతున్నారు ? బూటకపు నాటకపు ప్రచారం ఎందుకు ? కరెంటు ఫాలో లాండు 1975లో 11 లక్షలుంటే 1977 కి 12 లక్షలకు పెరిగింది. బారెన్ లాండ్, ఫాలో లాండ్, కరెంటు ఫాలో లాండ్ పెరిగాయి. నెట్

ఏరియా సోన్ 1975 లో 114 లక్షలు హెక్టార్లుంటే 1977 కి 106 లక్షలైనది. తగ్గింది. గ్రాస్ క్రాప్డ్ ఏరియా 1975 లో 132 లక్షల హెక్టార్లుంటే 1977 కి 118 లక్షల హెక్టార్లు ఐనది. గ్రామాలను మరచిపోయి ఏమి చేస్తారు? ఏరియా సోన్ మోర్ దెన్ వన్స్-అంటే బావుల క్రింద చెరువుల క్రింద డబుల్ క్రాప్ ఏరియా ఎంత దిగజారి పోయిందంటే 1975లో 15లక్షల హెక్టార్లుంటే 1977కి 12 లక్షలకు దిగిపోయింది. రాజారాం గారు బావులకు కరెంటు సప్లయి చేసినాం, మోటార్లు పెట్టించినాం అంటూంటారు. అమరనాథ రెడ్డి గారు సహకారం గురించి చెబుతూంటారు. పరిస్థితి ఇది దీనితో ఉపాధి వనరులకు ఎంత దెబ్బ తగులుతుందో చూడండి. గ్రామాలలో బ్రతుకలేక పట్టణాలకు వచ్చి రిక్షాలు తొక్కుతున్నారు, హోటల్సులో సర్వర్లుగా చేరి బ్రతికే ప్రయత్నం చేస్తున్నారు. గ్రామాల నుంచి పట్టణాలకు వలస. దీనిని గురించి ఆలోచించవలసి ఉంటుంది. కోటాను కోట్లు ఇరిగేషనుపై ఖర్చు చేస్తున్నాం. 40 కోట్లతో అవుతుంది అనుకున్న నాగార్జున సాగరుకు ఇప్పటికి మూడు-నాలుగు వందల కోట్లు ఐనది. దీని క్రింద కెనాలు ఇరిగేషను 1974-75 కి 16 లక్షల 3 వేల హెక్టార్లుంటే 1977 కి 16 లక్షలకు దిగజారిపోయింది తగ్గిపోయింది. చెరువుల క్రింద 1975-1977 మధ్య 11 లక్షల నుంచి 10 లక్షలకు తగ్గింది. 3 శాతం తగ్గింది. కెనాల్సు క్రింద ఇరిగేషను తగ్గింది, టాంకుల క్రింద ఇరిగేషను తగ్గింది బడ్జెటు మాత్రం పెరిగింది. మేజరు ఇరిగేషను క్రింద పోచంపాడు, నాగార్జునసాగరు వంటి వాటికి 30-40 కోట్లు ప్రతి సంవత్సరం ఖర్చు చేస్తున్నారు. అందులో ఎక్కువ భాగం హైదరాబాదులో సిమెంటు నిర్మాణాలకు పోతున్నదంటే ఆశ్చర్యం లేదు. ఇరిగేషను పరిస్థితి అట్లా ఉంది మన రాష్ట్ర పరిస్థితి దినదినం దిగజారిపోతున్నదంటే ఆశ్చర్యం లేదు. పబ్లిక్ హెల్త్ ఫ్యామిలి ప్లానింగ క్రింద ఇదివరకు 34 కోట్లు ఉంటే దశ సంవ

5-40 p.m. సంవత్సరం 33 కోట్లు పెట్టాము, సోషల్ వెల్ ఫేర్ క్రింద గత సంవత్సరం 108 కోట్లు వుంటే ఈ సంవత్సరం 74 కోట్లు పెట్టాము. యానిమల్ హజ్బెండ్రి క్రింద 77-78 లో కోట్లు వుంటే ఈ సంవత్సరం 3 పర్సంటు తగ్గించాము. పబ్లిక్ డెట్ విపరీతంగా పెరుగుతున్నది 263 కోట్లు అప్పు పంచుతున్నాము. మన స్టేటు ఆర్థిక పరిస్థితి గందరగోళంగా వుంది ప్రీ ఎడ్యుకేషన్‌కు క్రిందటి సంవత్సరం 42 లక్షలు వుంటే ఈ సంవత్సరం 7 లక్షలు మాత్రమే వుంచాము. ప్రైమరీ ఎడ్యుకేషన్‌కు 2 కోట్లు వున్న దానిని 69 లక్షలకు తగ్గించాము. టీచర్స్ ట్రయినింగ్‌కు గత సంవత్సరం 70 లక్షలు వుంటే ఇప్పుడు ఒక్క లక్ష మాత్రమే పెట్టాము. ట్రైబల్స్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి గత సంవత్సరం 84 లక్షలు వుంటే ఈ సంవత్సరం 7 లక్షలు కేటాయించాము. ప్రజలకు ఉత్సవాల గురించి తప్ప మరేమీ చెప్పలేని పరిస్థితిలో ప్రభుత్వం వుందని, వీరి అడుగు జాడలలో నడిస్తే దేశం బాగుపడదని మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. నరసయ్య (ఎచ్చెర్ల):—అధ్యక్షా, ఈ బడ్జెటును ప్రవేశపెట్టిన రాజారాం గారిని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. రాజారాంగారు సోషల్ రిఫార్మర్ యే గాక బాగా పనిచేసే నాయకులు కూడా. ముఖ్యమంత్రిగారు

అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఆర్థికంగా కూడా ఎక్కువ డబ్బు కేటాయించి నందుకు ముఖ్యమంత్రిగారిని ఆర్థికమంత్రిగారిని అభినందిస్తున్నాను. ఈనాడు అటు రాయలసీమగాని, ఇటు తెలంగాణా గాని, అటు కోస్తా ఆంధ్రకాని ప్రతి చోట అభివృద్ధికర కార్యక్రమాలు జరుగుతున్నాయి రాష్ట్రంలో చాలా భాగం సశ్యశ్యామలంగా కన్పిస్తున్నది కాని. శ్రీకాకుళం విశాఖ జిల్లాలు మాత్రం ఎందుకు ఇంకా వెనుకబడివున్నాయో ఆలోచించవలసివుంది. కృష్ణ నీరు మద్రాసుకు డైవర్ట్ చేయటానికి నిర్ణయించుకున్నాము. కాని గోదావరి నీటిని 150 మైళ్ల దూరంలో వున్న విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు డైవర్ట్ ఎందుకు చేయలేకపోతున్నామో ఆలోచించాలి. గత సంవత్సరం రాష్ట్రపతి శాసన సభ్యులను ఉద్దేశించి మాట్లాడి నప్పుడు పోలవరం బ్యారేజి కడితే విశాఖ శ్రీకాకుళం జిల్లాలు సశ్యశ్యామలం అవుతాయని చెప్పారు. ఇరిగేషన్ డిపార్టుమెంటు వారిని అడిగితే తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలోని డ్రై ఏరియాలకు తప్ప మిగతావాటికి రాదని, విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో వస్తే నాలుగు తాలూకాలకు మాత్రం రావచ్చునని తెలియచేశారు. స్టీల్ ప్లాంటు వస్తున్నది కాబట్టి కొంతవరకూ అవకాశం వుండవచ్చునని చెప్పారు. పోలవరం బ్యారేజి నుండి శ్రీకాకుళం, విశాఖ జిల్లాలకు కూడా నీరు సప్లయి చేయాలని కోరుతున్నాను, శ్రీకాకుళం జిల్లా కరువుకాటకాలతో బాధపడుతున్నది. చీపురుపల్లి తాలూకాలో వర్షాలు లేక నానా బాధలూ పడవలసివస్తున్నది. అయినా ఇంతవరకూ గోదావరి నీటిని మళ్లించకపోవడం విచారకరం. కాటన్ దొర ఆనకట్ట కట్టకపూర్వం మా ప్రాంతంలోని ఫర్లాంగు వచ్చి ఇక్కడ నుండి గోదావరి జిల్లాల వారు ధాన్యం తీసుకుని వెళ్లేవారు. గోదావరికి ఆనకట్ట కట్టిన తరువాత అవి సశ్యశ్యామలాలైనాయి. మా ప్రాంతం వారు బాగా వెనుకబడి వున్నారు ఇరిగేషన్ విషయంలో కాని, విద్య విషయంలో కాని, ఇతర అభివృద్ధి కార్యక్రమాల విషయంలో కాని మా రెండు జిల్లాలను ప్రత్యేక దృష్టితో చూడాలని కోరుతున్నాను శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలకు సంబంధించి 37 మంది శాసన సభ్యులం వున్నాము. ముగ్గురు మంత్రులు వున్నారు. కాని అక్కడ అభివృద్ధి కార్యక్రమాలు జరగడం లేదు మా ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తే మా రెండు జిల్లాల శాసనసభ్యులం సభ నుండి వాకౌట్ చేయడం మంచిదేమోననిపిస్తున్నది.

శ్రీకాకుళంలో 1964 లో ఒక కాలేజి, 1974 లో ఒక కాలేజీ పెట్టారు. 5-50 p. m. ఆ తరువాత ఒక డిగ్రీ కాలేజీ కూడ పెట్టలేదు. వేలాది కోట్ల రూపాయలు విద్యపైన ఖర్చు చేస్తున్నారు. ప్రతి తాలూకాలోను ఒక డిగ్రీ కాలేజీ కావాలని 10 సంవత్సరాలుగా కోరుతున్నప్పటికి ఏమీ చర్య తీసుకొనలేదు. కృష్ణా జిల్లాలో ప్రతి 5 మైళ్లకు ఒక కాలేజీ, ప్రతి రెండు మైళ్లకు ఒక హైస్కూలు వుంది. అదే విధంగా పశ్చిమ గోదావరి జిల్లాలోను నాయకులు, మంత్రులు పని చేస్తున్నారు, శ్రీకాకుళం జిల్లా నాయకులు ఏమాత్రము శ్రద్ధతో పని చేయలేదేమో అన్పిస్తున్నది.

అస్పృశ్యత. శ్రీకాకుళం జిల్లాలో హరిజనులకు జరుగుతున్న అన్యాయాలను చెప్పలేము. చాకలి హరిజనుల బట్టలను ఉతకరు. గాంధీజీ చెప్పినట్లు అస్పృశ్యతా నిర్మూలనకు, హరిజన సంక్షేమానికి పట్టుదలతో ప్రభుత్వం కృషి చేయాలి. ప్రత్యేకమైన డిపార్టుమెంటును పెట్టి, మొబైల్ పార్టీలను ఏర్పాటు చేసి అస్పృశ్యతను పాటించినవారిపైన తగిన శిక్షలు వేయవలసిన అవసరం ఎంతైనా వుంది. హరిజనులకు అవకాశము లేకుండా చేసే పంచాయత్‌లను రద్దు చేయడానికి వీలుగా చట్టాన్ని సవరిస్తే గ్రామాలలో సరియైన వాతావరణం నెలకొంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ కొరటాల సత్యనారాయణ :—అధ్యక్షా, ఈరోజున రాష్ట్రప్రభుత్వం తరపున ఆర్థికశాఖామాత్యులు ప్రవేశపెట్టిన బడ్జెటును చర్చిస్తున్నాం. ఈ వైపు, ఆ వైపు అనే తేడా లేకుండా రివాజుగా బలపరుస్తున్నామని మాట వరసకు అంటున్నప్పటికి ప్రజల సమస్యలు ఇక్కడ ప్రతిబింబించబడుతున్నాయి. అధికారంలో వున్న వారి ఆలోచనలు ఈ బడ్జెటులో ప్రతిబింబించవచ్చు. కాని ప్రజల స్థితిగతులను, ఆశలను నెరవేర్చేవిధంగా ప్రతిబింబించడం లేదు. మనది వ్యవసాయిక రాష్ట్రము అందరం అంగీకరిస్తున్నాం, ఇప్పుడే మిత్రులు జనార్ధన రెడ్డిగారు చెప్పారు రాష్ట్రములో సాగు భూమి తగ్గుతున్నది బీడు భూమి ఎక్కువ అవుతున్నది. రానురాను తమ భూములలో పండించుకొనే స్థితిలేక భూములను పండించకుండా వదలిపెడుతున్న పరిస్థితి ఈ నాడు దేశములో వుంది. ప్రభుత్వ పక్షములోని శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావుగారు వివరంగా చెప్పారు. రైతు పండించిన పంట గిట్టుబాటు ధరకు అమ్ముకొనే స్థితిలో లేదు. ఒక ధరకు అమ్ముకొనే స్థితి ఈనాడు లేదు. ఏదో ధరకు అమ్ముకొనవలసిన పరిస్థితిలో పడుతున్నారు. రైతులు ఋణభారములో మునిగి వున్నాడు. ప్రైవేటు వ్యాపారస్తులు వడ్డీ వ్యాపారస్తుల దగ్గర తీసుకున్న అప్పులను మినహాయిస్తే షెడ్యూల్ బ్యాంక్సు గవర్నమెంటు ఏజన్సీలకు, లాండ్ రెవెన్యూ క్రింద యివ్వవలసిన మొత్తం 100 కోట్ల రూపాయలవరకు వున్నట్లు గుంటూరు జిల్లాలో సేకరించిన అధికార అంచనాలనుబట్టి తెలుస్తున్నది. ఒక్క గుంటూరు జిల్లాలోనే 100 కోట్లు వుందంటే రాష్ట్రముమొత్తము మీద ఇది చాలఎక్కువ ఋణభారము వున్నట్లు అర్థమవుతున్నది. రైతులు తాము పండించిన పంటను అమ్ముకోలేక పోతున్నారు. రైతును ఆదుకొనడానికి ఏమైనా ఆలోచన వున్నదా? 24 పేజీల దీర్ఘ ఉపన్యాసమును చేశారు, అంతా సజావుగా వున్నట్లు దానిలో కన్పిస్తున్నది కాని రైతులు దివాలా తీసే పరిస్థితులు వున్నాయని మనవిచేస్తున్నాను. రైతులను ఆదుకొనడానికి ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలు ఏమిటి? రైతులను ఋణభారమునుంచి బయట పడవేయటానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి? గత సంవత్సరం తుఫాను వచ్చిన ప్రాంతంలో లాండ్ డెవలప్‌మెంటు బ్యాంకు అప్పులను వాయిదా వేశారు. ఈ నాడు 14 శాతము పీనల్ ఇంటరెస్టుతో వసూలు చేయడానికి ఆదేశాలు యిచ్చారు. శిస్తుల వసూలును పొడిగించామని ప్రకటనలు చేస్తున్నారు. నా నియోజకవర్గములో జరిగిన రెండు సంఘటనలు చెబుతాను. భార్య చనిపోయి ఎంతో ఏడుస్తున్న టైములో చల్లా సీతారామాంజనేయశాస్త్రి

అనే ఆయనను పోలీసులు వెళ్ళి అరెస్టు చేసి తీసుకువెళ్లారు. రేపల్లె తాలూకా మునుపల్లిలో 27 వ తేదీ నాడు ఒక గేదెను జప్తు చేశారు. చిన్న రైతు. అతనికి ఒక్క గేదె వుంది. దానిని జప్తు చేశారు. రైతుల స్థితి గతులు గమనించి ఋణభారమునుంచి బయటపడవేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. తమిళనాడులో కొంత కొంత అయినా చిన్న రైతుల ఋణ భారాన్ని తగ్గించడానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకున్నారు వాటిని గమనించి మన రాష్ట్రములో కూడ అటువంటి చర్యలు ఎందుకు తీసుకొనకూడదు? వారి ఉపన్యాసమంతా ప్రధానముగా పేదలను, హరిజన, గిరిజన, వెనుకబడిన ప్రజల ఆశలను ప్రతిబింబించేదిగా వుందని రాజారాంగారు చాల గర్వంగా చెప్పారు. మొదలు, అంతము కూడ ఇదే వారి విధానమైనట్లు చెప్పారు. ఇది వాస్తవమా? ఈ ప్రభుత్వం సంవత్సర పాలనా కాలములో తీసుకున్న అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటి? చెప్పిన మాటలు ఏమిటి అనేది పరిశీలించాలి. భూములు యిస్తామన్నారు. భూగరిష్ట పరిమితి చట్టాన్ని అమలు చేసి మిగులు భూమిని పేదలకు పంచుతా మన్నారు. రాష్ట్రములో 20 లక్షల ఎకరాల మిగులు భూమి వుంటుందని వెంగళరావుగారు ప్రగల్భాలు పలికారు. ఆయన వెళ్ళిపోయారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గత సంవత్సరం ఆగస్టులో 16 లక్షల ఎకరాల మిగులు భూమి వుందన్నారు. 12 లక్షల ఎకరాల చిల్లర కోర్టులో వుంది. అంటే తక్కిన 8 లక్షల ఎకరాల చిల్లర ఏమి అయింది? కోర్టులు, ట్రిబ్యునల్స్ భూస్వాముల పక్షాన తీర్పు చెప్పినవి. 6 మాసాలు అయ్యేటప్పటికి భూస్వాముల పక్షాన తీర్పులు చెప్పబడుతున్నాయి అంటే భూగరిష్ట పరిమితి చట్టము నీరు కార్చి నట్లు కన్పిస్తున్నది.

మిగిలినటువంటి 12 లక్షల 86 వేల ఎకరాల భూమిలో ఇప్పటికే 8 ½ 6.00 P.M. లక్షల ఎకరాలు కోర్టులలో ఉన్నాయని చెబుతున్నారు. ఈ కోర్టులలో ఉన్నటు వంటి ఈ భూములన్నీ భూస్వాముల పక్షాన తప్ప పేదలకు దక్కేవి కాదు. ఈ భూములమీద పెద్ద ఆశ పెట్టుకోకండి ఇళ్ళస్థలాలు ముఖ్యం, 4 లక్షల ఎకరాలు మాత్రమే మిగులుభూమి ఉందని శ్రీ చెన్నారెడ్డిగారు చెబుతున్నారు. ఆ 4 లక్షల ఎకరాలలో 3 లక్షల ఎకరాలు స్వాధీనం చేసుకున్నారట, 2 లక్షల పైచిలుకు ఎకరాలు ఇచ్చారట. అందులో 13 వేల ఎకరాలు మాగాణీ భూమి అట. ఇచ్చిన భూమిలో లక్ష ఎకరాల భూమి ఎందుకు పనికి రానటువంటి— రాళ్ళ రప్పలతో కూడినటువంటి భూమి అని మనవి చేస్తున్నాను. నేను అధారా లతో చెప్పగలను మేము పేదలను సాగుచేసుకొనుటకు భూమి ఇచ్చాము అని చెప్పిన తరువాత ఆ భూమిని ఒక సంవత్సరం పేదలు సాగుచేసిన తరువాత తిరిగి భూస్వాములు కోర్టులకు వెళ్ళి స్టేలు తీసుకొని, ఇన్‌జంక్షన్సు తీసుకొని పేదలను గెంటి పేదలమీద కేసులు పెట్టిన సదంర్భాలు ఉన్నాయి. ఒక్క గుంటూరు జిల్లాలో పంచిన భూమి 2,300 ఎకరాలు అయితే 500 ఎకరాల గురించి కోర్టు లలో కేసులు పెట్టి పేదలను గెంటిన సందర్భాలు ఉన్నాయి. అందువల్ల ఈ భూసంస్కరణ చట్టం మన కళ్ళముందు నీరు కారిపోతున్నది. చిత్తు కాగితంలాగ తయారు అవుతున్నది. ఈ చట్టంద్వారా మీరు భూములను పేదలకు ఇవ్వడం

అనే అసాధ్యమైన విషయం అని స్పష్టం అవుతున్నది. ఇందుకు అవసరమైన సవరణలు తీసుకొని రమ్మంటే నోరు మెదపని పరిస్థితులు మనకు కనిపిస్తున్నాయి. ఇళ్ళ స్థలాల విషయాలు చాలామంది మిత్రులు చెప్పారు. దానిని గురించి మళ్ళీ వివరంగా చెప్పను. అప్పుల విషయం మనకు తెలుసు. ఏ బ్యాంకులు ఎన్ని రూపాల ప్రయత్నం చేసినప్పటికీ మనకు సాధ్యం కావడం లేదు. నిజంగా హరిజనులకు, గిరిజనులకు, పేదవారికి అప్పులు ఇవ్వాలంటే బ్యాంకులు ఫైనాన్సెస్ నన్నీ పూల్ చేసి సెంట్రల్ బ్యాంకుద్వారా అప్పులు ఇస్తే తప్ప అప్పులు దొరికే పరిస్థితులు లేవు. బ్యాంకులు ఇస్తున్నటువంటి అప్పులలో 2% మించి ఈనాడు పేదవారికి ఇస్తున్నటువంటి అప్పులు లేవని మనవి చేస్తున్నాను. అది వివరంగా పరిశీలించాలని మనవి చేస్తున్నాను. గ్రామీణ పరిశ్రమల విషయం గురించి మిత్రులు చెప్పారు. ఆంధ్ర దేశంలో కోటిమంది గ్రామీణ పరిశ్రమలమీద ఆధారపడి బ్రతుకుతున్నారు. వీరందరు గిరిజన, హరిజన, వెనుకబడిన తరగతులకు చెందిన పేద ప్రజలు. మన వార్షిక బడ్జెటు 1200 కోట్ల రూపాయలు. ఇందులో మనం పేద ప్రజలకు 3.58 కోట్లు మాత్రమే ఖర్చు పెడుతున్నాము. అంటే 3% మాత్రమే ఈనాడు వెనుకబడిన ప్రజలకు, ఈ వృత్తిదారులకు ఖర్చు పెడుతున్నాము. చేనేత ప్రజలు 30 లక్షలమంది ఉన్నారనీ చెబుతున్నాము. ఈనాడు ఆ 30 లక్షల మందికి కోటి 12 లక్షలు మాత్రమే ప్లాన్, నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచరుగా ఖర్చుపెడుతున్నాము. వారికి ఇవ్వవలసిన రిబేటునుకూడా ఇవ్వలేని దుస్థితి ఈ ప్రభుత్వానికి పట్టిందని మనవి చేస్తున్నాను. 4 మాసాలనాడు మేము రిబేటు ఇస్తున్నాము, గుడ్డ అమ్ముకోండని చెప్పి ఈనాటివరకు వారికి ఇవ్వవలసిన రిబేటులో ఒక్క రూపాయికూడా ఇవ్వలేదని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం వాగ్దానాలుచేయడంలో అన్నింటికన్నా ముందు ఉంది, వాగ్దానభంగం చేయడంలో, వట్టి మాటలు చెప్పడంలో, దగా చేయడంలో అందరికన్నా ముందు ఉందనే విషయం వాస్తవమైనది ప్రతిగ్రామానికి బస్ వేస్తామని అన్నారు. దానిని గురించి మిత్రులు వివరంగా మాట్లాడారు. చిన్న రైతులకు శిస్తులు రద్దు చేస్తామని అన్నారు, ఏమి జరిగిందో మనం చర్చించాము. ఉద్యోగవసతులు కల్పిస్తామని అన్నారు. ఇందాక దీనిని గురించి శ్రీ అల్వార్‌దాస్‌గారు చెప్పారు. 15 వేల మందికి 13 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని అన్నారు. ఆంధ్ర దేశంలో ఉన్నవారందరికీ మనం ఉద్యోగాలివ్వాలంటే ఎప్పటికి ఇవ్వగలుగుతాము ? ఈ పద్ధతులలో సాధ్యమా ? మురికి వాడల అభివృద్ధి గురించిచెప్పారు. ఏమి అభివృద్ధి జరిగిందో మనకందరికీ తెలుసు బస్ కన్‌సెషన్సు అన్నారు. 85 శాతం కన్‌సెషన్ విద్యార్థులకు ఇస్తామని చెప్పాము. ఆచరణలో విద్యార్థులకు ప్రయోజనం లేని స్థితికి వచ్చింది. మాటలు చూస్తే కోటలు దాటుతున్నాయి. ఆచరణలో మాత్రం గడపలు దాటని పరిస్థితులు ఉన్నాయి. ఈ ప్రభుత్వంయొక్క మాటలు దగా మాటలుగా మనకు కనిపిస్తున్నాయి. పంచాయితీరాజ్ సంస్థలను నేను పెంచి పోషించాను అని ముఖ్యమంత్రిగారు అన్నారు. ఈ రోజున మనం పంచాయతీరాజ్ సంస్థలకు ఇస్తున్నటువంటిది ఏమిటి ? 1975-76, 1976-77 1977-78, 1978-79 సంవత్సరాలలో ఒక్కొక్క సంవత్సరానికి 15 కోట్ల రూపాయలకు మించి మొత్తం పంచాయతీరాజ్ ఇనిస్టిట్యూషన్స్‌కు మనం ఇవ్వడం

లేదు. మనం కేంద్ర ప్రభుత్వాన్ని వనరులు అడుగుతున్నాము. సిక్స్తు ఫైనాన్సు కమీషను దగ్గర పోట్లాడి తెచ్చుకున్నాము. ఈ పంచాయతీ రాజ్ సంస్థలు ఎలక్ట్రిసిటీ బిల్లు కూడా కట్టలేని పరిస్థితులలో ఉన్నాయి. ఆఫీసులను మూసివేస్తున్నారు. గుమాస్తాలకు జీతాలు ఇవ్వలేకుండా ఉన్నాయి ఇలాంటి సంస్థలకు మనం అదనపు వనరులు యివ్వాలా అక్కరలేదా ? అటువంటప్పుడు ఈ సంస్థలు ఎందుకు? మనం వనరులు అయినా యివ్వాలి లేకపోతే ఈ సంస్థలను రద్దు అయినా చేయాలి ఎన్నికలకు మాత్రం 8 కోట్ల రూపాయలు దండుగగా ఖర్చు పెడుతున్నాము. ఒకేసారి ఎన్నికలు పెడితే 4 కోట్లు సరిపోతుందని చెబితే ప్రభుత్వం వినేట్లు లేదు ఈనాడు మనకు ఎన్నో కార్పొరేషన్సు ఉన్నాయి. వాటి గురించి ఇందులో ఒక్కమాట అయినా చెబుతారేమోనని ఆశించాను మొత్తం అంతా చదివాను మన ప్రభుత్వం అనేక కార్పొరేషన్సును, అనేక సంస్థలను ఏర్పాటు చేసింది ఈ కార్పొరేషన్స్ ఏ విధంగా పని చేస్తున్నాయో నేను చెప్పనక్కర లేదు. కోఆపరేటివ్ ఇన్‌స్టిట్యూషన్స్. స్పిన్నింగు మిల్సు, షుగర్ మిల్సు అన్నీ ప్రభుత్వం యొక్క సహాయంతో ముడిపడి వున్న సంస్థలు అన్నీ నష్టంతో నడుపబడుతున్నాయి ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ నష్టంలో వుంది ఆంధ్ర ప్రదేశ్ సీడ్సు కార్పొరేషన్ పరిస్థితి ఏమిటి ? ఎ. పి. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ స్థితిగతులు ఏమిటి? ఈ సంస్థలలో ఎందుకు నష్టం వస్తున్నది, దీనికి కారణాలు ఏమిటని విచారణ చేయడానికి ఏమైనా ఆలోచిస్తున్నామా అంటే లేదు. దానిలో ఎవరిని నియమించాలి, అనే ఆలోచన తప్ప ఏమీ లేదు. అందులో యెవరిని నియమిస్తున్నాము ? అనుభవం గలవారినా అంటే కాదు. విజయవాడ, గుంటూరు పట్టణాలకు వున్న అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీకి నాగభూషణం అనే పెద్దమనిషిని నియమించారు. వ్యక్తిగతంగా వారు యెవరో నాకు తెలియదు వారికి ఏమైనా అనుభవం వుందా ? విద్యావేత్తా, ఇంజనీరా, ఎందుకు నియమించారు ? ఆయన కాంట్రాక్టరుగా వుండి కోటి రూపాయలు సంపాదించుకొని ఆంధ్ర దేశంలో మంత్రివర్గంలో వున్నటువంటి మంత్రులందరికీ సహచరుడుగా, ముఖ్యమంత్రికి ఆత్మీయుడుగా కనిపించాడు. అందుకని ఆయనను తీసుకొనివచ్చి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి నియమించారు. గుంటూరు, విజయవాడ, తెనాలివంటి మహా నగరాలను ఏలమని పట్టం కట్టబెట్టారని మనవిచేస్తున్నాను. మైనింగు కార్పొరేషనుకు సిన్హా అనే రిటైర్డు ఐ. ఎ. ఎస్. ఆఫీసరును నియమించాము. ఈ ఐ.ఎ.ఎస్. ఆఫీసరు ఎవరు ? కరప్టెడ్ ఆఫీసర్ అని సీరియస్ ఛార్జెస్ ఉండి కంపల్సరీగా రిటైర్ చేసిన వుద్యోగిని తీసుకొనివచ్చి ఈనాడు మైనింగు కార్పొరేషనుకు పెట్టాము. ఇటువంటి విషయాలన్నీ చాలా వున్నాయి. యీ కుంభకోణాలన్నీ హౌసు యొక్క అభిప్రాయాన్ని తీసుకొని ఎంక్వయిరీ చేయిస్తే బాగుంటుంది కౌన్సిలులో ప్రతిపక్ష సభ్యులైన శ్రీ కె రోశయ్యగారు ఆరోపణలు చేస్తున్నారు. అసెంబ్లీలో శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డిగారు రెవిన్యూ శాఖామాత్యుల మీద ఆరోపణ చేసారు. ఈ విషయాలు న్యాయమూర్తి దగ్గర పెట్టి ఎందుకు విచారణ చేయరు ? కాంతిదేశాయ్ విషయంలో సుప్రీం కోర్టు న్యాయమూర్తికి

రిఫర్ చేస్తున్నారు, సంతోషం. కాబట్టి ఇటువంటి ఆరోపణలు ఉన్నప్పుడు వాటి మీద ఎందుకు ఎంక్వయిరీ చేయించరని అడుగుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జె. చంద్రమౌళి (మార్టూరు):- అధ్యక్షా, ఆర్థిక మంత్రి గారు ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్ యెంత లోపభూయిష్టంగా వుందో, ఎంత దిగజారిపోయిందో శ్రీ పి. జనార్ధన రెడ్డిగారు అంకెలతోసహా నిరూపించారు. నేను దానిని గురించి మాట్లాడదలచుకోలేదు. నేను 2, 3 విషయాలు చెబుతాను. గత సంవత్సరాలుగా ఆంధ్ర ప్రదేశ్‌లోని రైతాంగం ఏకధాటిగా వరదల మూలంగా, తుఫాను మూలంగా దెబ్బతిన్నది మనకందరికీ తెలుసు. వారికి వున్న యావత్తూ నష్టపడిపోయారు. రైతాంగానికి తిండి లేకుండా వున్న పరిస్థితులు వున్నాయి. అయితే ఆశ అనేది ఒకటి వుంటుంది కనుక గత మూడు సంవత్సరాల నుంచి పంటలు దెబ్బతిన్నా నాల్గవ సంవత్సరంలో అయినా మంచి పంటలు పండించుకోలేక పోతామా, కొంత కాకపోయినా కొంత అయినా మన నష్టాన్ని పూడ్చుకోలేక పోతామా అనే వుద్దేశంతో ఇంటిలో వున్న స్థిరాస్తిని, సత్తును, భార్య మెడలో వున్న వస్తువులను కూడా తాకట్టు పెట్టి ఏదో విధంగా పంటలు వేయగలిగారు. పంటలు పండాయి. ఇన్ని పంటలు గత సంవత్సరం కన్నా బాగా పండాయి డబ్బు వస్తుంది కదా అనుకున్నారు. పంటలు పండాయి కాని కొనే నాధుడు లేడు. ఫుడ్ కార్పొరేషన్ వారు డిపోలు తెరిచారు స్టేట్ సివిల్ సప్లయిస్ వారు డిపోలు తెరిచారు అని అంటున్నారు. వారు ఏ మాత్రం కొంటున్నారు. ఫుడ్ కార్పొరేషన్ వారు ఏవో వంకలు పెట్టి 1% కన్నా మట్టి ఎక్కువ వుందని తడి ఆరలేదని, రంగు బాగుండలేదని ఫస్టు గ్రేడు సెకండు గ్రేడు, థర్డు గ్రేడు, ఫోర్తు గ్రేడు అని నిర్ణయించి వాటికి ప్రభుత్వం నిర్ణయించిన ధరల కన్నా తక్కువ ధరలు ఇస్తున్నారు. రైతు మార్కెటుకు ఇవ్వడానికి ఇష్టపడక, మార్కెటుకు తీసుకొని వచ్చాము కనుక ఏదో ధరకు అమ్ముకొని పోదామనుకొని పరిక్షన
6-10 p. m. కాచుకొని కూర్చున్నటువంటి మిల్లర్సుకు ఏదో ధరకు అమ్ముకొని పోతున్నాడు. ప్రభుత్వం మాటలు చెప్పడమేగాని, రైతే దేశము, రైతు లేని దేశము లేదు, రైతు దేశానికి వెన్నెముక అని మాటలు చెబుతునే ఉన్నారు గాని రైతు సంగతి గురించి ఆలోచించిన నాధుడు ఒకడూ లేడు. మన ప్రభుత్వం రైతు గోడు పట్టించుకోవడంలేదు. దక్షిణాది రాష్ట్రాలు అన్నీ కలిసి రైతుకి గిట్టుబాటు ధర లభించడంలేదు కనీసం క్వింటాలుకి 120 రూపాయలు అయినా నిర్ణయించక పోతే రైతుకి లాభము లేదు అని కేంద్రానికి మొరపెట్టుకుంటే కేంద్రప్రభుత్వం సరిగా ఆలోచించకుండా అగ్రికల్చరల్ ప్రయిసు కమిషనువారు 79 రూపాయలు నిర్ణయించారు కాబట్టి దానిమీద ఇంకో 5 రూపాయలు ఇస్తే సరిపోతుంది అనుకున్నారు. గిట్టుబాటుగాని ధరలకు దక్షిణాది రాష్ట్రాల రైతులు అమ్ముకుంటూ ఉంటే తమిళనాడు, కర్నాటక కేరళ రాష్ట్రాలు సపోర్టు ప్రయిసు అని ఇస్తూ ఉంటే మన రాష్ట్రం మాత్రం అది ఏమీ ఇవ్వకుండా కేంద్రప్రభుత్వం ధరలు పెంచవద్దని చెప్పిందని కుంటిసాకుతో సపోర్టు ప్రయిసు ఇవ్వకుండా రైతులను నానా బాధ పెట్టడం అన్నది బాగాలేదు. అంతే కాకుండా ఈ క్లిష్టపరిస్థితిలో ఉన్న

రైతుల సమస్య ఏమాత్రం పట్టించుకోకుండా పన్నులు, లోన్ బాకీలు, పెనాలిటీలు, బెటర్‌మెంటు టాక్సు వసూలు చేయాలని నానా బాధలు పెడుతున్నారు. వెంటనే ఇది అంతా వసూలు చేయాలని గవర్నమెంటు వారి ఆఫీసర్సుకి ఆదేశాలు ఇచ్చారు. పంటలు అమ్మగలిగితే కదా రైతుల దగ్గర డబ్బు ఉండేది? రైతు దగ్గర దమ్మిడీ లేకుండా ఏ విధంగా కడతాడు అన్నది కూడా ఆలోచించకుండా నిర్బంధంగా వసూలు చేయమన్నారు. రైతులు ఆందోళన చేస్తే అది ఏప్రిల్ దాకా పొడిగించాము అన్నారు. అప్పుడు మాత్రము ఎక్కడనుంచి వస్తుంది? పండించిన పంటలు అమ్మితే తప్ప లేకపోతే ఎక్కడనుంచి వస్తుంది. మారిటోరియమ్ అనేది పెట్టారు. ఇదివరకు ఊరిలో పెద్ద రైతులు చిన్న రైతులకు డబ్బు ఇస్తూ ఉండేవారు. ఈ మారిటోరియమ్ పెట్టిన తరువాత వారి డబ్బు వారికి తిరిగి వస్తుందో రాదో అని వారు డబ్బు ఇవ్వటంలేదు గవర్నమెంటు ఈ పరిస్థితిలో, ఏమీ ఆలోచించకుండా చేస్తూ ఉన్నది జప్తులు చేయవద్దని మేము ఆదేశాలు ఇచ్చామని చెబుతూ ఉన్నారు. కాని మనం వార్తలు చూస్తూ ఉంటే చాల చోట్ల జప్తులు చేస్తూ ఉన్నారు. ఇంతకుముందే సత్యనారాయణగారు మాట్లాడుతూ వల్లూరు దగ్గర మునిపల్లె గ్రామంలో ఒక రైతుకి ఒకే ఒక పాడిగేదె ఉంటే ఆ గేదెను జప్తుచేసి అతనికి తిండి కూడా లేకుండా చేసిన పరిస్థితి ఏర్పడ్డది.

తరువాత సంగతి లంచగొండి తనం ఇదివరకటినుంచీ మనం లంచగొండి తనం గురించి వింటూనే ఉన్నాముగాని గత రెండు సంవత్సరాలలో విపరీతంగా ఇది ఎంతో పెనుభూతముగా తయారయింది అన్న సంగతి అందరికీ తెలుసు. లంచము ఇస్తేగాని మంచము ఎక్కను అన్నట్లు ఏ చిన్న పని కావాలి అన్ననూ కోదో గొప్పో ఇస్తే గాని పని జరగడంలేదు అంతే కాకుండా అనేకమంది మీరు డబ్బులు ఇస్తే ఆ పనులు చేయిస్తాము ఈ పనులు చేయిస్తాము అని చెప్పే బ్రోకర్సు కూడా తయారయ్యారు. వారు కొన్ని పనులు చేయించగలుగుతున్నారు. అందువల్ల డబ్బులు ఇస్తే పనులు అవుతాయి అనే ఆశ ప్రజలకు కూడా కలిగింది. 5 వేల నుంచి 20 వేల రూపాయల దాకా ఇచ్చినట్లయితే మీకు ఉద్యోగాలు ఇప్పిస్తాము అంటున్నారు. ఇది చాల ఘోరాతిఘోరముగా ఉన్నది. కంచే చేను మేసేటట్లు ఉంటే మనం ఏమి చేయగలము అని ప్రజలు అనుకుంటున్నారు. అందువల్ల ప్రభుత్వము ఈ లంచగొండితనాన్ని నిర్మూలించకపోతే ప్రజలు అధోగతిపాలు అవుతారు. చెడ్డ పేరు వస్తుంది.

పంచాయతీ వ్యవస్థకు డైరెక్టు ఎలక్షన్సు జరుపుతాము అని అన్నారు. మొదట సర్‌పంచులు, మెంబర్లు, సమితి చైర్మన్‌కి, కౌన్సిలర్లకి, నాలుగూ కలిసి ఒకేసారి జరుపుతాము అన్నారు. తరువాత కొన్ని రోజులు పోయినాక ఒక సమితి చైర్మన్ ఎలక్షను మాత్రమే జరుపుతాము అన్నారు తరువాత ప్రతిపక్ష సభ్యులు అందరూ గోల చేయడం మూలంగా కౌన్సిలర్, చైర్మన్ ఎలక్షన్సు జరుపుతాము అని అన్నారు. ఇది ప్రభుత్వానికి బలము చేకూర్చబడడానికి చేసే పని. అన్ని ఎలక్షన్సు కనుక జరిపేటట్లుగా ఉంటే ప్రభుత్వ పక్షము

దెబ్బతింటుందేమో అనే ఉద్దేశముతో ఈ రెండే జరపడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తూ ఉన్నది. ఇది సరి అయినది కాదు అంతేకాకుండా టూ టైరు సిస్టమ్‌లో ఎలక్షన్సు పెట్టడం మూలంగా ప్రభుత్వానికి అదనంగా రెండు కోట్లు ఖర్చు అవుతుందని ప్రభుత్వం పక్షమువారే చెబుతూ ఉన్నారు. ఈ డబ్బు లేని సమయములో ఈ రెండు కోట్ల రూపాయలు ఇంకో మంచి పనికి ఉపయోగించడానికి అవకాశం ఉంటుంది. అటువంటిది ఏమీ చేయకుండా వారి స్వలాభము కోసం ప్రభుత్వ పక్షానికి బలము చేకూర్చడం కోసం ఈ విధంగా చేయడం అనేది చాల అన్యాయం అంతేకాకుండా ఒక్కొక్క చైర్మన్ ఎలక్షన్‌కి నుంచోవాలి అంటే నా అంచనా ప్రకారం సుమారు లక్ష రూపాయలు ఖర్చు అవుతుంది ఎం.ఎల్.ఏ ఎలక్షను కన్నా ఎక్కువ ఖర్చు అయ్యే పద్ధతి ఏర్పడింది. అన్ని ఎలక్షన్సు కనుక ఒకేసారి జరిగేటట్లు ఉంటే ప్రతి గ్రామంలోనూ పంచాయతీ ప్రెసిడెంటు నుంచుంటాడు కాబట్టి అతను కూడా తోడ్పడడం మూలంగా ఖర్చు తగ్గుతుంది. అన్ని పక్షాలవారు కూడా ఎలక్షన్సుకి ఏ విధంగా ఖర్చులు తగ్గించాలి అని చూస్తూ ఉంటే కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రతివారూ చూస్తూ ఉంటే మన ప్రభుత్వం ఏమైనా ఖర్చులు ఏ విధంగా పెంచాలి అనే ప్రయత్నం చేస్తూ ఉన్నది. ప్రభుత్వ పక్షము వారు కాబట్టి వారి దగ్గర ధనము మూలుగుతూ ఉన్నది. వారు సభ్యులకు ఏమైనా లక్షలకు లక్షలు పెరజిమ్మగలరుగాని ప్రతిపక్ష సభ్యులకు ఈ డబ్బు ఎక్కడ నుంచి వస్తుంది, ఏ విధంగా వారు పోటీ చేయగలరు అనే సంగతి మాత్రం ఏమీ ఆలోచించడంలేదు. ఇటువంటి విషయాలు అన్ని కూడాను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా కూడాను సంఖ్యాబలము ఉన్నది కదా అనే ఉద్దేశంతో ప్రతిపక్ష సభ్యుల మాటలు లెక్క చేయకుండా ఈ విధంగా చేస్తున్నారు అని మనవి చేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ శలవు తీసుకుంటున్నాను,

శ్రీ జి. సిద్దయ్య (చెంయాల్) —అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టినటువంటి ఈబడ్జెటును ఆమోదిస్తూ ఇది చాల చిన్న బడ్జెటు కాబట్టి కొన్ని విమర్శలకు కొన్ని సూచనలకు తావు ఉండక తప్పదు. ఈ చిన్న బడ్జెటులో అన్నింటినీ సవరించుకోవడం చాల క్లిష్టతరమైనటువంటి సమస్య కాబట్టి అసలు బడ్జెట్టే ఎక్కువ తీసుకొనేటటువంటి విషయం చూడాలని నేను ప్రభుత్వానికి విన్నవిస్తున్నాను. ఇకపోతే మన దేశంలో ఉన్నటువంటి ముఖ్యమైన పబ్లిక్ ప్రోబ్లెమ్ చదువుకున్నటువంటి యువకులు దేశంలో అనేకమంది కోకొల్లలుగా ఉన్నారు. వారికి ఉద్యోగము కల్పన గురించి ఒక స్కీము మన ప్రభుత్వం తలపెట్టిన మాట వాస్తవమే ; చాల సంతోషించవలసిన విషయమే. కాని ఏ గ్రామంలో చూసినా ఒక నూరు మంది అయినా నిరుద్యోగులు ఉంటున్నారు ఏ సమస్య వచ్చినా పాపం ఆ యువకులు వారికి పనిలేకుండా, అది తప్పు అన్యాయం అయినా న్యాయమైనా దానిని వెనుకంజ వేసుకుంటూ ఈ విధంగా దేశంలో నిరుత్సాహం అశాంతిని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి ఉపాధికల్పన ఉన్న దానికి ఇంకా ఎక్కువ బడ్జెటు పెట్టినట్లయితే దేశంలో శాంతిభద్రతలు ఎక్కువగా ఉంటాయని మీ ద్వారా నేను ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను.

ఈనాడు పేద ప్రజలచే స్థాపించబడినటువంటి ఈ ప్రభుత్వము ప్రతివారికి ఒక ఇల్లు కట్టిస్తామని పోయిన బడ్జెటులో 6 కోట్లు, ఈ బడ్జెటులో 11 కోట్లు పెట్టినటువంటి మాట వాస్తవమే. కాని 6 కోట్లు పోయిన బడ్జెటులో పెట్టి ఖర్చుకాకుండా మిగిలినటువంటి విషయాలు కూడా ఉన్నాయి మనం ఒక సిస్టమెటిక్‌గా స్కీము తీసుకొని ఆ ఆరు కోట్లు కొన్ని గ్రామాలలో పెట్టి వాళ్ళకు ఇళ్ల స్థలాలు కేటాయించి వాళ్లకు ఇళ్లు కట్టించినట్లయితే బాగుంటుంది గాని అన్ని గ్రామాలలో ఇళ్ల స్థలాలు కేటాయించి ఇల్లు కట్టించకుండా ఉన్నట్లయితే అవి అలాగనే మిగిలిపోతున్నాయి. పోయిన సంవత్సరం ఆరు కోట్లు ఖర్చుపెట్టినది వృథాగానే ఉంటుంది ఇప్పుడు మీరు పెట్టినటువంటి 11 కోట్లు కూడా ఇళ్ల స్థలాలకే కేటాయించడానికి కంటే కట్టించడానికి వసతి కల్పించకపోయినట్లయితే మనము వారికి అన్యాయము చేసినటువంటివారము అవుతాము కాబట్టి ఇల్లు కట్టిస్తాము, రోడ్డు రవాణా సౌకర్యాలు పెంపొందిస్తామని మనం ప్రజలకు వాగ్దానాలు చేసి వచ్చినాము కాబట్టి మనం వారికి చేయవలసిన అవసరము ఎంతైనా ఉంటుందని ప్రభుత్వానికి మీ ద్వారా మనవిచేస్తున్నాను.

విద్యా విధానంలో ఈ నాడు మన ఆంధ్ర రాష్ట్రమే కాదు భారత దేశము కూడా అన్ని దిగుళ్లతో కూడుకున్నటువంటిది ఏ గ్రామంలోకి వెళ్లినా నియోజక వర్గంలో 84 గ్రామాలకు 64 గ్రామాలకు పాఠశాల భవనాలు లేనటువంటి గ్రామాలు ఉన్నాయి మరి పూరి గుడిశలలో అద్దె కొంపలలో ఉన్నాయి అంటే అది ఎవరికి పట్టే విషయం కాదు ఎక్కువ బడ్జెటు ఇచ్చి పాఠశాలలు నెలకొల్పాలని మనవిచేస్తున్నాను, ఏ గ్రామానికి వెళ్ళినా మాకు ఒక్క టీచర్లు సరిపోవడం లేదు, మాకు ఇద్దరు టీచర్లు సరిపోవడం లేదు. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నది టీచర్లు కావాలి విద్యాలయాలు కట్టించాలి అని ప్రజలు మొర పెట్టుకుంటున్నారు. వాళ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి ప్రాథమిక విద్యను చాల వృద్ధి చేయాలనే ఉద్దేశంతోనే వచ్చినట్లయితే మన దేశంలో విద్య పెరుగుతుంది. నాగరికత పెరుగుతుంది, దేశం బాగు పడుతుంది. ప్రజలు బాగు పడతారు కాబట్టి ఈ ప్రాథమిక విద్యకు కొంత ప్రోత్సాహం మన ప్రభుత్వం చూపిస్తున్న మాట వాస్తవమే ఇంకా ఎక్కువ చూపించాలి. ఇంకా అనేక వసతి గృహాలు, పిల్లలకు స్కాలర్‌షిప్పులు ఇవ్వాలి. విశ్వవిద్యాలయాలలో కోట్ల కొలది డబ్బు వెచ్చించడానికంటే గ్రామాలలో ప్రాథమిక విద్య ప్రతి పిల్లవాడికి కూడా చదువు చెప్పే అవకాశం కలిగించినట్లయితే మన పేద ప్రజలను బాగు పరచిన వారము అవుతాము. వైద్య సౌకర్యాల విషయం చాలామంది సభ్యులు చాలా విధాలుగా చెప్పారు, పట్టణాలలో ఆస్పత్రులకు లక్షల కొలది డబ్బు వెచ్చిస్తున్నారు. పల్లెలకు వెళితే అక్కడ పెట్టిన బిడ్డ బ్రతుకుతాడన్న నమ్మకం ఏ తల్లితండ్రులకు లేదు ఏ మైసమ్మకో, పోచమ్మకో మొక్కుకొని మా బిడ్డను దక్కించుకుంటాము అన్న గుడ్డి నమ్మకం ఈ యుగంలో కూడా ఉందంటే అది ఎంతో బాధపడవలసిన విషయం. కాబట్టి విద్యా విధానంలో గానీ పల్లె ప్రాంతాలకు ఎక్కువ సదుపాయాలు కల్పిస్తేనే దేశం బాగుపడుతుంది ఆ విధంగా ఈ బడ్జెటులో గానీ సప్లిమెంట్ బడ్జెటులో గానీ చేస్తే బాగుంటుంది.

పోచంపాడు ప్రాజెక్టు కాల్వ మా జనగాం ప్రాంతం మీదుగా వెలుతే దానిని అక్కడకు రానివ్వకుండా ఈ జనగాం ప్రాంతం బాగుపడుతుందనే ఆ కాల్వను మళ్లించారు. కనీసం మా వరంగల్ ప్రాంతంలో ఒక్క ప్రాజక్టు అయినా లేదు. పోచంపాడు కాల్వ మా జనగాం మీదుగా వెళితే మా ప్రజలు ఎంతో లాభపడేవారు. నా నియోజకవర్గంలో కన్నెవాగు ప్రాజక్టు 15 లక్షలతో పెట్టారు దానికి 15 లక్షలు సరిపోని 18 లక్షల వ్యయంతో, 3 లక్షలు పెంచి దానికి టెండర్లు పిలిచి 18 లక్షలతో ఆ కన్నెవాగు ప్రాజక్టు తయారు చేశారు. వర్షాకాలం నిండింది. 50 ఎకరాలు మునిగిపోయింది. మునిగిపోయినవారికి ఇంకా డబ్బు ఇవ్వలేదు ఆ ప్రాజక్టు నిండిన వారం రోజులలోనే ఒక్క చుక్క నీరు లేకుండా వెల్లిపోయింది 18 లక్షలు మట్టిలో పోసినట్లు అయిపోయింది. ఈ 18 లక్షలు పేద ప్రజలకు పంచి ఇచ్చినట్లయితే ఎన్నో ఇల్లు కట్టుకునే వారము, ఎన్నో బావులు కట్టించుకునే వారము ఈ విధంగా 18 లక్షలు మట్టిలో పోస్తే ఈ విధానం ఉంటే పేద ప్రజలు బాగుపడరు. సన్నకారు రైతుల విషయంలో కొన్ని లక్షలు కేటాయిస్తున్న మాట వాస్తవమే కానీ వారికి ఏమి కావాలి ఎడ్లు కొనుక్కుంటామంటే గొర్రెలు ఇస్తామంటారు. బావులు కావాలంటే ఇళ్లు కట్టుకోండి ఇస్తాము అంటారు. ప్రజలకు కావలసింది ఏమిటి ? ఇల్లు కట్టుకునేవాడికి డబ్బు ఇస్తామని చెప్పాలి. దున్న పోతులు కొనుక్కుంటామనే వారికి డబ్బు ఇస్తామని చెప్పాలి. గొర్రెలు కొనుకుంటామనే వారికి డబ్బు ఇస్తామని చెప్పాలి గొర్రెలు కొనుక్కుంటామనే వారికి బావులు త్రవ్వకోమనే పరిస్థితి గ్రామాలలో ఉన్నది. ఇటువంటి విధానం వల్ల పేదప్రజలు బాగుపడరు. కాబట్టి దేశ ఏ విధమైన బడ్జెటు కేటాయించాలో యిందు దృష్టిలో పెట్టుకొని చేసినట్లయితే బాగుంటుందని విన్నవిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

شری امان اللہ خان :— جناب اسپیکر صاحب - سنہ ۱۹۸۰ع کے لئے جو بجٹ پیش کیا گیا ہے اسکو دیکھ کر نہ تو حیرت ہوئی اور نہ تعجب - کیونکہ اسمیں سوائے الفاظ کے الٹ پھیر کے اور کچھ بھی نہیں ہے - ایسا معلوم ہوتا ہے کہ فینانس منسٹر صاحب کبھی پرانے شہر کی طرف نہیں گئے - شہر حیدرآباد کے تعلق سے پورے بجٹ میں صرف دو سطر لکھے گئے ہیں " شہری علاقوں کے یکساں اور باقاعدہ پھیلاو کے لئے نقشے تیار کرنا " گویا گزشتہ ۳۰ سال سے یعنی آزادی کے بعد سے اب تک صرف نقشے ہی تیار کئے جاتے رہے - صرف ایک جملہ پر معاملہ کو ٹال دیا گیا - حالانکہ سارے ہندوستان بلکہ ساری دنیا میں شہر حیدرآباد ہی ایک ایسا شہر ہے جہاں سب سے زیادہ سلمس ہیں - لیکن اس حقیقت کے باوجود پرانے شہر حیدرآباد کو نظرانداز کردیا گیا - اس علاقے میں جو لوگ رہتے ہیں وہ بہت مشکل سے زندگی گزارتے ہیں - وہاں کی حالت ایسی ہے کہ اگر کسی جانور کو بھی باندھ دیا جائے تو وہ مر جائیگا - نہ وہاں ڈرینیج ہے نہ سینیٹیشن ہے نہ ٹرانسپورٹ کا انتظام ہے نہ سڑکیں ہیں - پرانے شہر کو بجٹ میں یکسر نظرانداز کردیا گیا ہے - اس لئے جناب اسپیکر صاحب میں آپ

کے توسط سے یہ کہونگا کہ سپلیمنٹری بجٹ میں پرانے شہر حیدرآباد پر خصوصی توجہ دیجائے - جو اراضیات تقسیم کئے جاتے ہیں انکے پٹے دیئے جاتے ہیں - مکانات دیئے جاتے ہیں - یہ دیکھا گیا ہے کہ اسمیں صرف ایک ہی طبقہ کو فائدہ پہنچ رہا ہے - آپ نے اپنے بجٹ میں وضاحت کی ہے کہ -

''عمل آوری کے طریقہ میں ایسی تبدیلی سے توقع ہے کہ غریبوں کے حالات زندگی میں تبدیلی آسکے گی - اب تک شہروں و دیہاتوں میں غریبوں کو ۱۱ لاکھ قطعات آراضی برائے تعمیر مکان تقسیم کئے گئے - ''

لیکن میں چیلنج سے کہتا ہوں کہ ان ۱۱ لاکھ قطعات آراضی میں سے مائناریٹیز خصوصاً مسلمانوں کے لئے کچھ بھی نہیں ہے - اس کے ذریعہ سلم ایریا میں رہنے والوں گندی جھونپڑیوں میں رہنے والوں کو کوئی سہولت نہیں دی گئی - اربن ڈیولپمنٹ اتھاریٹی کے ذریعہ ہزاروں مکانات بنانے کی اسکیمیں تیار کی جارہی ہیں لیکن جو لوگ جھونپڑیوں میں جانوروں کی طرح زندگی گزار رہے ہیں ان کے لئے کچھ بھی نہیں ہے - آپ ان لوگوں کو اپ لفٹ دیجیئے - ان لوگوں کو ترجیح دیجئے - نئے مکانات جو بنائے جارہے ہیں ان سے نئے شہر کے لوگوں کو ہی فائدہ پہنچ رہا ہے -

پرانے شہر کی پسماندگی کا جب سوال آتا ہے تو آپ پسماندگی کو ذات پات کی بنیاد پر غور نہ کیجئے - آپ ذات پات کا تصور مت رکھئے - میں یہ نہیں کہتا کہ ہریجنوں - ٹرائبلس اور دوسرے قبائل کو مراعات نہ دیں - حکومت کو چاہئے کہ پسماندہ طبقات کو اوپر اٹھانے کے لئے معاشی پستی کو معیار قرار دیں - ایک کروڑ پتی لکھ پتی ہریجن کے بیٹے کو تمام سہولتیں مل سکتی ہیں - ملازمتوں میں ریزرویشن دیا جاتا ہے - اسکولس کالجس میں اڈمیشن ملتا ہے - میڈیکل کالجس میں ان کو ریزرویشن دیا جاتا ہے - میں اس پر کوئی اعتراض نہیں کر رہا ہوں - لیکن معاشی پسماندگی کی حیثیت کو پیش نظر رکھا جائے . . . . . .

శ్రీ బి. సమ్మయ్య :—గౌరవసభ్యులు తమ ఉపన్యాసంలో హరిజనులు ఎంత ధనవంతులైనా కూడా ప్రభుత్వం ఇచ్చే అన్ని సౌకర్యాలు, వసతులు పొందుతున్నారు అంటున్నారు. ఈ ఆరోపణ నిజం కాదు. హరిజనులకు కూడా ఆదాయం పరిమితి ఉంది. రూ. 1200 ఆదాయం పైన ఉన్నవారికి ఎలాంటి సౌకర్యాలు ఇవ్వడం లేదు.

سری امان اللہ خان :- آنریبل ممبر چونکہ اردو سے واقف نہیں ہیں اسلئے انہوں نے میرے کہنے کا مطلب نہیں سمجھا - میں کہہ رہا ہوں کہ غریبوں کی حالت سدھارنے کے لئے ہریجنوں کو ہی مخصوص نہیں کرنا چاہئے - ذات پات کو نہیں دیکھنا چاہئے - رکشا چلانے والا ہریجن بھی ہوسکتا ہے - مسلمان بھی

ہوسکتا ہے۔ لیکن امداد دیتے وقت مسلمان کو نظر انداز کردیا جاتا ہے۔ سنہ ۱۹۷۷ع کے واقعات آپ کو سامنے رکھنا چاہئے لوگ یہ سمجھتے تھے کہ کانگریس کبھی ہندوستان میں اقتدار سے بیدخل نہیں ہوسکتی لیکن اقلیتوں بالخصوص مسلمانوں کے ساتھ ناانصافی کرنے کی وجہ سے کانگریس بیدخل ہوگئی اور ہندوستان کی سیاست کا نقشہ بدل گیا۔ چونکہ آندھرا پردیش میں بھی کانگریس آئی کی حکومت ہے اسلئے اس کو بھی ان تجربات کو سامنے رکھکر کام کرنا چاہئے۔ الکشن اور دوران الکشن میں پبلک اسپیچس میں پسماندہ طبقات بالخصوص مسلمانوں کو مراعات دینے کی بات کہی جاتی ہے۔ لیکن الکشن کے بعد یہ بات بھلا دی جاتی ہے۔

تعلیم کے تعلق سے میں یہ کہنا چاہتا ہوں کہ اس بجٹ میں تعلیم کے مد میں کروڑہا روپیہ رکھے گئے ہیں۔ لیکن دوسری سہر حیدرآباد کے اسکولوں کی حالت دیکھیں تو معلوم ہوتا کہ نہ وہاں فرنیچر برابر ہے نہ مدرسین ہیں نہ تعلیم کا برابر انتظام ہے۔ جب تعلیم کی ایسی حالت ہو تو ہماری قوم کیسے آگے بڑھ سکیگی۔ میں نے اس تعلق سے سہر حیدرآباد کے ڈی ای او سے کئی مرتبہ نمائندگیاں کیں۔ ان سے کہا کہ آپ چل کر پرانے سہر کے اسکولوں کی حالت دیکھئے۔ ان اسکولوں میں بچے فرش پر بیٹھ کر پڑھتے ہیں۔ مدرسین کا انتظام نہیں ہے۔ جب تک آپ بچوں کو زیور تعلیم سے آراستہ نہیں کرینگے قوم ترقی نہیں کرسکے گی۔ آپ نے کہا کہ ۵ سے ۱۱ سال تک کی عمر کے بچوں کے لئے تعلیم مفت دی جائیگی۔ لیکن اسکولوں کا یہ حال ہے وہاں کسی قسم کی سہولت نہیں ہے۔

میڈیکل اور ہیلتھ کے تعلق سے میں یہ کہونگا کہ شہر حیدرآباد ایک گنجان شہر ہوگیا ہے۔ یہاں پر عثمانیہ دواخانہ اس وقت تعمیر کیا گیا تھا جب کہ یہاں کی آبادی ۳ لاکھ تھی اب اس شہر کی آبادی ۳۲ لاکھ سے زیادہ ہوگئی ہے۔ اس دواخانہ میں دوائیں برابر نہیں ملتی۔ پرانے شہر کے عوام غریب ہیں وہ خانگی طور پر دوائیں نہیں خرید سکتے۔ دواخانہ عثمانیہ کو جاتے ہیں تو صبح ۸ بجے سے ایک بجے تک ٹھیرنا پڑتا ہے یہاں تک بیمار بچہ مرجاتا ہے۔ اسلئے میں یہ کہونگا کہ دواخانہ عثمانیہ کے معیار کا ایک دواخانہ پرانے سہر میں بھی قائم کرنا چاہئے دواؤں میں بھی اڈلٹریشن ہورہا ہے۔ ڈاکٹرس اے پی سی ٹیبلٹس دیتے دیتے تھک جاتے ہیں لیکن بخار نہیں اترتا۔ وہاں معیاری دوائیں نہیں ملتیں۔ اگر ڈاکٹر رسٹکلن تجویز کرتا ہے تو اسکا سبسٹیٹیوٹ دیا جاتا ہے۔ دواخانوں کی حالت بدتر ہوچکی ہے۔

انڈین میڈیسنس کے تعلق سے میں یہ کہونگا کہ بجٹ میں یونانی طب دواخانوں کے لئے کچھ بھی نہیں ہے۔ آج ہی میں نے اخبارات میں پڑھا کہ نئے ایم ایل اے کوارٹرس میں ایک ہومیوپیتھی دواخانے کا افتتاح کیا گیا ہے۔ میں یہ کہونگا کہ یونانی دواخانوں کو بھی فروغ دینے کے لئے بجٹ میں اضافہ کرنا چاہئے۔ جب ہم

ہومیو اور آیورویدک طریقہ علاج کو آگے بڑھانے کے متعلق سونچ رہے ہیں تو یونانی طب کو بھی آگے بڑھانا چاہئیے۔

ابھی مرکزی بجٹ پیش نہیں ہوا لیکن سنٹرل بجٹ پیش ہونے کے پہلے ہی شہر حیدرآباد میں بلیک مارکٹنگ شروع ہوگئی ہے۔ ہر قسم کی چیزوں کے دام بڑھ گئے ہیں۔ ایسا معلوم ہوتا ہے کہ یہاں کسی قسم کا اڈمنسٹریشن نہیں ہے۔

لا اینڈ آرڈر کی صورت حال یہ ہے کہ ایسا معلوم ہوتا ہے کہ شہر حیدرآباد گڑبڑ اور جوئے خانوں کا شہر بن گیا ہے۔ آئے دن بڑے بڑے کلبس کھلتے جا رہے ہیں۔ کروڑوں روپیہ کا الٹ پھیر ہوتا ہے۔ بلیک مارکٹنگ کے ذریعہ پیسہ کماتے ہیں اور لٹاتے ہیں۔ یہ میں حیدرآباد شہر کی بات کہہ رہا ہوں جو آندھراپردیش کا کیپٹل ہے جب شہر میں یہ حالت ہے تو نہیں معلوم اضلاع اوردیہات میں کیا حالت ہے اڈمنسٹریشن معطل ہوچکا ہے۔ اس کے علاوہ میں ایک اور بات یہ کہونگا کہ جس طرح یو پی میں آر یس یس پر امتناع عائد کردیا گیا ہے اسی طرح آندھرا پردیش میں امتناع عائد کیا جائے۔ یہ ''جڈی کلچر،، کیا ہے میری سمجھ میں نہیں آتا اسکو بند کیا جائے اور فرقہ وارانہ فسادات کی روک تھام کی جائے۔

శ్రీ వి. బి. తిరుమలయ్య — అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెటును బలపరుస్తూ తాలూకాలలో ఉన్న సమస్యలు మీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకు వస్తున్నాను. బడ్జెటు పెడుతూనే ఉంటారు. మరి దానిలో ఎంత ఖర్చవుతోంది. ఎంత మిగులుతోంది అని ఎవరయినా చూస్తున్నారా అంటే, బడ్జెటును ప్రవేశ పెడుతున్నామే కాని తాలూకాలలో పనులు అవుతున్నాయా లేదా అని ఏ మంత్రివర్యుడు తిరిగి చూడడం లేదు ప్రాజెక్టులు కడుతున్నారు అంటే ఒక ప్రాజెక్టు కంప్లీటు అవడానికి 10 నుంచి 20 ఏళ్ళు పడుతోంది. వాటి యొక్క బడ్జెటు ఎస్టిమేట్లు పెరిగిపోతూ 20 లక్షలు 30 లక్షలు అవుతున్నాయి. అవి సక్రమమైన పద్దతిలో జరగడం లేదు. వాటిని అన్నిటినీ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని సక్రమమైన పద్ధతిలో నడిపించిన నాడే ఈ దేశం బాగుపడుతుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు హరిజనుల గురించి బడ్జెటులో ఎన్నో పెడుతున్నారు. హరిజనుల గురించి తాలూకాలలో ఇళ్ల కోసం అన్నప్పుడు సిటీస్‌లోపల సగం, తాలూకాల లోపల సగం ఖర్చు పెడుతున్నారు అంటే సిటీలలో అనేక వనరులు ఉంటాయి. అక్కడి వారు గుడిసెలు వేసుకోగలుగుతారు. పల్లెలలో ఏమీలేదు. వారికి అక్కడ సరియైన అవకాశములు లేవు. సరయిన పద్ధతిలో ఇళ్ళు కట్టించి— 6–30 p m

ఇళ్ల జాగాలు వికారాబాద తాలూకాలో ఉన్న 150 గ్రామాలలో 30, 40 గ్రామాలకే దొరికాయి. తక్కిన గ్రామాలు అట్లాగే ఉన్నాయి. ఈ ప్రభుత్వం ఇళ్ళు కట్టిస్తామని ఊసికొలిపి, ఇంకా ఈ ప్రభుత్వం వారు ఎన్నో చెప్పుతూ ఉంటారు ఇది వరకు ఈ స్కీము వచ్చినప్పుడు కొన్ని ఇళ్ళు కట్టించినా రూఫ్ లెవెల్ వరకు కంప్లీంటు అయినాయి. రామయ్యగూడెం గ్రామంలో 60 క్వార్టర్సు కూలిపోతూ

ఉన్నాయి. బేస్‌మెంటు లెవెల్ వచ్చేసరికి బడ్జెటు లేదు అంటారు. ఇప్పుడు బడ్జెటు చూస్తే రు. 12 కోట్లు అని చెప్పడం జరుగుతోంది. కాని పని ఔతున్నదా లేదా అనేది ఎక్కడ చూడడం జరగడం లేదు. ఇప్పుడు సీలింగు భూములు ఇస్తున్నామన్నారు. గుట్ట, చెట్టు, రాళ్ళు, రప్పలు ఉన్న భూములే అవి. మంచిగా ఉన్న భూములు అన్నీ కోర్టుల క్రింద ఉన్నాయి. గవర్నమెంటు ఇస్తున్నాము, చేస్తున్నాము అని చెప్పడమే కాని సరయిన పద్ధతిలో జరగడం లేదని నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. హరిజనులకు, సన్నకారు రైతులకు బ్యాంకు లోన్స్ ఇప్పిస్తున్నాము అంటున్నారు. నా తాలూకాలో మూడే మూడు బ్యాంకులు ఉన్నాయి. మూడు బ్యాంకలు అయిదు గ్రామాల చొప్పున తీసుకుంటే నా తాలూకాలో ఉన్న 150 గ్రామాలు ఏమి కావాలి? ఎక్కడ లోన్స్ ఇప్పిస్తారు? మేము తాలూకాలో తిరుగుతూ ఉన్నప్పుడు అక్కడి వారు మీరు ఏమి చేస్తున్నారు అని అడిగినప్పుడు మేము తలెత్తుకునే పరిస్థితి లేకుండా ఉంది. కాబట్టి ప్రతి గ్రామములోని పేద వారికి లోన్స్ ఇప్పిస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. బాండెడ్ లేబర్స్‌గా ఉన్నవారిని జీతాల క్రింద నుంచి తీసేసి కొంతమందికి మాత్రమే బర్లు, ఎడ్లు ఇచ్చారు. తక్కిన వారికి ఇవ్వడానికి బడ్జెటు లేకుండా ఉంది. తిరిగి వారు జీతాల మీద ఉండడానికి వెళితే గ్రామంలోని వారు మీరు మమ్ములను ముంచిపోయినారు మేము మరల తీసుకోమని ఎన్నో ఇబ్బందులు
6—40 p. m. పెడుతున్నారు.

మనం సక్రమమైన పద్ధతిలో ఏది అంటామో దానిని నెరవేర్చినప్పుడే మన ప్రభుత్వ వాగ్దానాలు దక్కించుకొన్నట్లు అవుతుందని మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ ఏది తీసుకొన్నా గాని ఒక లెక్క మీద పోతే బాగా ఉంటుంది. ఒక బడ్జెట్ వచ్చినది అంటే ఈ సంవత్సరం అంతా ప్రాజెక్టుల మీద పెడతాము. వచ్చే సంవత్సరం రోడ్స్ మీద పెడతాము. ఆ తరువాత సంవత్సరం చీలిక భూముల కోసం పెడతాము అనేది ఉండాలి. లాండ్ ఎక్విజిషన్ యిళ్ల స్థలాల కోసం చేసినప్పుడు పట్టాదారులకు రెండు కిస్తీలు, మూడు కిస్తీలు యిస్తాము అని వారిని అవస్థపెడుతూ ఉన్నారు. వారు అక్వైర్ చేసిన తరువాత పట్టాలు పంచినా కబ్జాలు మీద రానివ్వడం లేదు. గుడిసెలు వేసుకోనివ్వడం లేదు. దీనిని గురించి ప్రభుత్వం అన్ని తాలూకాలలో అన్ని గ్రామాలలో సక్రమమైన పద్ధతుల్లో నడిపించేటందుకు చూడవలసి వున్నది. సిటిలో అన్నీ బాగా ఉన్నాయి కాబట్టి తాలూకాలలో అన్నీ బాగా ఉన్నాయని చెప్పుకోవడం జరుగుతోంది, అది విస్తరించి ప్రతి పల్లె లోపల ఏమి అవుతు వున్నది. సిటీలకు ఎందుకు వస్తున్నారు? వారికి అక్కడ సౌకర్యం లేకనే వస్తున్నారు. ఎనపల్లి గ్రామం వున్నది. అక్కడ 30 యూనిట్స్ యిండస్ట్రీస్ పెడతామని 10, 20 ఏళ్ల నుంచి సంవత్సరానికి 30, 40 వేలు మెటలింగ్ కోసం అవుతున్నది. అవి పడకా వద్దాయి. గవర్నమెంట్ ఎందుకు ఫ్యాక్టరి పెట్టకూడదు? అక్కడ యిండస్ట్రీ ఏదైనా ఎందుకు నిలపకూడదు? చదువుకొన్న విద్యార్థులకు అవకాశాలు యిస్తాము, ఎన్నో కోట్లు యిస్తాము అని చెపుతున్న గవర్నమెంట్ ఎక్కడైనా మారుమూల గ్రామాలలో

ఫ్యాక్టరీలు పెట్టి వాటిలో అవకాశం కలిగించిన నాడే ఆ తాలూకాలు బాగుపడ తాయి. ఈ అవకాశం యిచ్చినందుకు స్పీకర్ గారికి ధన్యవాదాలు అర్పిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):—అధ్యక్షా, ఆర్థికమంత్రిగారు ప్రవేశ పెట్టిన ఈ సం॥ బడ్జెట్ ప్రసంగాన్ని తరచి చూస్తే మాకంటె ఎక్కువ స్వపక్షీయులు బడ్జెట్‌లో ఉన్న లోటుపాట్లు ఏమి ఉన్నాయో వాటిని, దానిని బలపరుస్తూనే, ప్రత్యక్షంగా పరోక్షంగా విమర్శ చూస్తున్నారు. ఆ విమర్శ చూస్తే బడ్జెట్‌లో ఉన్నటువంటి పరిస్థితి నిగూడంగా అర్థం అవుతుంది. బడ్జెట్‌లో అన్నీ ఉన్నవి అనే మాట కాదు గాని ఉన్నవి కొన్ని నామమాత్రంగా పేద ప్రజలకు శ్రమజీవులకు అనుకూలంగా లేవని, అసలె శ్రమజీవులకు, కష్టపడేవారికి కావలసినదానికి బడ్జెట్ ఏ మాత్రం కూడ సూచనలు లేవనే అభిప్రాయాన్ని తెలుపుతున్నాను. ఒకటి రెండు ఉన్నవి ఏ విధంగా ఉన్నవి, లేనివి కూడ ఏ విధంగా లేవనే అంశాలు మీ ముందర పెడతాను. 449 కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రభుత్వం మనముందు ప్రవేశపెట్టినది. 449 కోట్ల రూపాయలు ఒకవేళ మనుష్యుల రూపంలో పంచినా గ్రామాల రూపంలో పంచినా కొంతవరకు సమంజసంగా ఉంటుందేమోగాని అది మనుష్యులకు, గ్రామాలకు చేరకుండా పట్టణాలలో ఉన్నవారికే, పల్లెటూళ్ళు వదిలివేసి, ఉపయోగపడేవిధంగా ఈ బడ్జెట్ రూపొందించడం జరుగుతున్నది. ఆ విధంగా విమర్శకు గురి అవుతుందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. మిగులు భూమి సమస్య చాలమంది పెద్దలు మాట్లాడారు. అది మాట్లాడదలచుకోలేదుగాని ఎందుకు ఫేయిల్ అవుతున్నది అనేది చెప్పాల్సిన అవసరం వున్నది. మిగులు భూమి క్రింద దాదాపు మూడు లక్షల ఎకరాలు స్వాధీనం చేసుకొనే అవకాశం వున్నది. రెండు లక్షల 33 వేల ఎకరాల మాత్రమే స్వాధీనం చేసుకొన్నది. మిగిలిన లక్షా 28 వేల ఎకరాల భూమి ఎందుకు ప్రభుత్వం స్వాధీనం చేసుకోలేదని మీ ద్వారా అడుగుతున్నాను. స్వాధీనం చేసుకొన్న రెండు లక్షల 16 వేల ఎకరాలలో లక్షా 5 వేల ఎకరాల భూమి పంపకం చేయలేదు. దాదాపు రెండు లక్షల పైచిల్లర భూమి తమ చేతికి అందింది పంపకం చేసే పరిస్థితిని ప్రభుత్వం ఎందుకు విడనాడుతున్నది? ఎందుకు? పేదప్రజలు లేరా? భూమి లేదా? వున్నవారిమీద దయాదాక్షిణ్యాలు ఉండి స్వాధీనం చేసుకోవడం లేదా అని మనవిచేస్తున్నాను. భూస్వాములు మిగులు భూమి చూపకుండా తప్పించుకొన్నది తప్పించుకోనీయండి. కాని రెండు లక్షల 33 వేల ఎకరాల భూమిని తమచేతికి అందినది పేద ప్రజలకు పంచే ఉద్దేశ్యం లేనటువంటి ఈ ప్రభుత్వం, అసలు మిగులు భూమిని స్వాధీనం చేసుకొనే ఆసక్తి ఈ ప్రభుత్వానికి ఉన్నదని చెప్పుకోవడం పేద ప్రజలను మభ్యపెట్టడానికి తప్పితే యింకో రూపం కాదని చెప్పాల్సిన అవసరం వున్నది. ఇది మిగులు భూమి చూపించినవాటిలో జరుగుతున్న విషయం. రెండవది ఇళ్ల స్థలాలు. 11 లక్షల యిళ్ల స్థలాలు పంచాము అంటున్నారు. 30 వేల ఎకరాలు, 11 లక్షల యిళ్లు. 11 లక్షల యిండ్లు గ్రామానికి దాదాపు 40 యిళ్ళు చవి చూపించడానికి యిచ్చేటటువంటి యిళ్ళుగా వున్నాయి. ఒక్కొక్క గ్రామములో యిళ్ళు లేనటువంటివారు స్థలాలు లేనటువంటివారు, నిర్భాగ్యులైన కుటుంబాలు ఎన్ని

ఉన్నాయో లెక్కలు తీసి చూస్తే ప్రస్ఫుటంగా బయటపడుతుంది. ఈనాడు 7 వేల మంది అప్లికేషన్స్ పెట్టి ఆ అప్లికేషన్స్‌కు ఏ పరిస్థితిలోను విచారణ లేకుండా మిగిలిపోయినటువంటిది నా నియోజకవర్గంలో కనబడుతున్నది. మూడు వేల యిళ్ల స్థలాలు యిచ్చి 7 వేల యిళ్ళ స్థలాలు యివ్వకుండా పేచి పెట్టి, ప్రభుత్వం బాధ్యత వహించవలసిన దానికి హరిజనులే బాధ్యత వహించి గ్రామాల చుట్టూ తిరుగుతూ ఉన్నటువంటి పరిస్థితులలో ఉన్నాయి. గౌటల భూములు కూడ యివ్వడం లేదు భూస్వామి దగ్గర మిగులు భూమి తీసి యివ్వడంలేదు. గడచిన బడ్జెట్‌లో సమావేశంలో చెప్పారు ఈ బడ్జెట్ సమావేశంలో మా మొర అరణ్య రోదనగా మిగిలిపోతున్నది తప్ప ఈ శాసనసభలో మా మొరను ఈనాడు ఉన్నటువంటి మెజారిటీ ప్రభుత్వం పరిశీలించి న్యాయం చేకూరుస్తుందనేవిశ్వాసం కోల్పోవడానికి రోజులు దగ్గరకు వస్తున్నాయి. స్వపక్షం అయినా. ప్రతిపక్షం అయినా ఈ లెక్కలు వేస్తూ కూర్చుంటే ప్రజలు మనలను మన్నించేందుకు సిద్ధంగా లేరు. మేము పోరాటం నడపకపోయినా, వారికి న్యాయం చేయకపోతే ప్రజలు యింకొకవైపుకు వెళ్ళి మీ అధికారాన్ని కూల కూలగొట్టేటటువంటి పరిస్థితులు దగరకు వస్తున్నాయి అది కాకుండా చూడాలి. ఇళ్ళు అంటే 5 వేల ఇళ్లు ఇస్తాము అంటున్నారు. 30 వేల గ్రామాలలో 50 వేలయిళ్లు అంటే ఒక్కొక్క గ్రామానికి నాలుగున్నర యిస్తావా ! నాలుగున్నర యిళ్లు ఆశపెట్టి వారందరిని పైరవీలకు లోనుచేసి. వారందరు తాపత్రియపడుతూ మాకు యిల్లో మాకు యిల్లో అని బజారులలో తిరిగే ప్రజలుగా బికారులుగా తయారుచేసే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉంటే, 50 వేల యిళ్ళతో చేస్తాము అనే ఆశ ఉన్నదని అంటే నమ్మశక్యం అయిన విషయం కాదు. ఆశతో ప్రజలు 30 ఏళ్ళు గడిపారు. ఇంకో 30 ఏళ్ళు గడుపుతారు అంటే 30 ఏళ్ళు కాదు. మూడు ఏళ్ళు కూడ గడిపే అవకాశం లేదని సవినయంగా మనవిచేస్తున్నాను. ఇది వాటిలో ఉన్న పరిస్థితి.

నూటికి 40 మంది కనీస వేతనాలు లేనటువంటి అభాగ్యులైన వ్యవసాయ కార్మికులు గ్రామాలలో ఉన్నారు. ఈ బడ్జెట్‌లో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు పెంచుతాము. పెంచుతున్నాము అని అంటున్నారు. పెంచడమే కాదు. ఇదివరకు ఉన్నటువంటి కనీస వేతన చట్టాన్ని రాష్ట్ర వ్యాపితంగా పకడ్‌బందీగా అమలుచేసి వారికి తప్పకుండా ఆ వేతనాలు దొరుకుతున్నవి, స్వేచ్ఛ వున్నదని చెప్పుకొనే దమ్ము యీ ప్రభుత్వానికి ఉన్నదా అని అడుగుతున్నాను. అది లేదు. చేసినటువంటి దానిని అమలుచేయడం లేదు. కేంద్ర ప్రభుత్వం పెంచాలనే ఆలోచనలో వున్నది. కేరళ ప్రభుత్వం పెంచింది. కేరళ ప్రభుత్వం పెంచడంతో పాటు అక్కడ ఉన్న వసతులను, ఉన్నటువంటి పరిస్థితులలో అనుకూలింప చేయడానికి ప్రయత్నం చేస్తున్నది ఇవి పెంచకపోతే కనీస వేతనాలు లేనటువంటి అభాగ్యులు, ఇండ్ల స్థలాలు దొరకనటువంటి అభాగ్యులు, ఇండ్ల స్థలాలు లేనటువంటి కడుహీన జనులు, మిగులు భూములను కొట్టుకొని పోతూవుంటే చూసి ఊరుకొనేటటువంటిది, బడ్జెట్ పుస్తకంలో

ఎన్ని వ్రాసుకున్నా, పుస్తకాలలో అంకెలు చూసి మనం ఓపిక పడతామేమో గాని ప్రజలు ఓపికపట్టి సహించే పరిస్థితులు లేవని చెపుతున్నాను

బడ్జెట్‌లో లేనివి కూడ ఒకటి రెండు మాటలు మాట్లాడుతాను. 130 కోట్ల రూపాయలు ఆదాయం యిస్తున్నటువంటి కల్లు గీత పనివారి పరిస్థితి గురించి ఈ బడ్జెట్ పుస్తకం అంతా అటు యిటు మరలివేసి చూశాను. ఎక్కడ ఏ సెంటెన్స్‌లో చూసినప్పటికి ఒక్క మాట కూడ యిందులో ఎత్తుకున్న పాపాన పోలేదు. 130 కోట్ల రూపాయలు ఆదాయం యిస్తున్నటువంటి 50 లక్షల జనాభా. అందులో 30 లక్షల జనాభా ప్రత్యేకంగా గీసుకొని బ్రతికే జనానికి ఏమైనా న్యాయం చేస్తున్నదా? న్యాయం చేయకపోగా అన్యాయాన్ని తలపెట్టే పద్ధతులలో వారిని నష్టపెట్టే ప్రయత్నం చేస్తున్నది. వారు ఈ ప్రభుత్వంలో భాగస్వాములు అనుకుంటే 70 ఏళ్ళు, 80 ఏళ్ళు వచ్చి నరాలు, బొక్కలు రక్తము కరుడు గట్టుకొనిపోయి సర్వనాశనం అయిన ఈ పారిశ్రామికులను ఇందిరాగాంధి పేరు చెప్పి ఉద్ధరించే ప్రభుత్వం అని చెప్పుకొనే తాహతు దమ్ము ఉన్నదా? ఈ పారిశ్రామికుల యెడల చూపిస్తున్న వివక్షణ, సవతితల్లి ప్రేమ యెన్నాళ్లు కొనసాగుతుంది, దీనిని అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ నాడు వేలం పాటలు రద్దు చేయలేదు. మధ్యదళారులను ప్రోత్సహించి, కంట్రాక్టర్స్‌ను ప్రోత్సహించి వారి ద్వారా ప్రభుత్వానికి లాభాలు గడించాలని చూస్తున్నారేమో గాని ఆ వృత్తి వారిది. వృత్తి చేసుకొనే వారికి హక్కు, గీసుకొనే వాడికి చెట్టుపైన హక్కు వుండాలి వేలంపాట అని, ట్రీ ఫర్ టాపర్ అని, సహకార సంఘాలు అని నాలుగైదు విధాల దొర్లించి పరోక్షంగా కాంట్రాక్టర్స్‌కు, ముస్తాధర్‌లకు అప్పగించే పద్ధతి తప్ప పారిశ్రామికుల మీద దయాదాక్షిణ్యం లేదు. వనానికి రక్షణ లేదు. కార్మికులకు రక్షణ లేదు. వేలం పాట రద్దు లేదు. వాడు కన్నె గుత్తను తయారు చేయాలి మూడేండ్లవరకు ఆ గుత్త కల్లు పారదు. నూటికి 10 శాతం అయినా మూడు సంవత్సరాలు చెట్టు గీసి డెవలప్ చేయడానికి, చెట్లు పెంపు చేయడానికి అవకాశం యివ్వడం లేదు కొన్ని నిషేధ స్థలాలు పెట్టారు. దానికి మేము అంగీకరిస్తున్నాం, అయితే మిగిలిన చోట్ల కల్లు విక్రయించడానికే అవకాశం లేదు. ఈ పరిశ్రమలను నెలకొల్పడానికి అవకాశం లేదు. అనేక పరిశ్రమలకు తాడి, యీత చెట్లనుండి ముడిసరుకు వస్తుంది. ఆ ముడి సరుకును వినియోగించి ఆయా పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి యీ బడ్జెట్‌లో మీరు ఏమైనా అవకాశం కల్పించారేమోనని చూస్తే కనీసం కోటి రూపాయలు కూడా లేదు. కనీసం సాంఘిక న్యాయం చేకూర్చడానికయినా పది పర్సెంట్ వరకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. చెట్ల నుండి పడి చనిపోయిన వారికి నామక, రెండు వేల రూపాయలు యిస్తాము అంటున్నారు అది కూడా సక్రమంగా యివ్వడం లేదు. ఈ వృత్తిని పూర్తిగా వెలివేయడం, వారి రక్తాన్ని, చెమటను త్రాగడానికే యింకా పరోక్ష పద్ధతులు ఆలోచిస్తున్నారు. చట్టాలను కూడా సవరించడం లేదు. ఈ బడ్జెట్‌లో వీరి కొరకు ఏమీ లేదని నేను మనవిచేస్తున్నాను. 6-50 p. m.

ఇంక, రోడ్లు, నీటి వసతి గురించి చెప్పారు. పనికి ఆహారం అనే పథకం గురించి తప్ప ప్రత్యేకంగా రోడ్ల విషయమేమీ యిందులో ప్రస్తావించ లేదు. ప్రతి జిల్లాకు అయిదులక్షలు అంటున్నారు అయిదులక్షలతో ఏమి పని అవుతుందో, ఆ జిల్లాలు ఏవిధంగా అభివృద్ధి చెందుతాయో నాకు అర్థం కావడంలేదు నా నియోజక వర్గంలో వర్రెలు, మిర్రెలు – 14 వాగులు వున్నాయి. ఒక వూరి నుంచి యింకొక వూరికి పోవడానికి, యీ వాగలను దాటడానికి నా నియోజకవర్గంలో అనేక వంతెనలు నిర్మించాలి పోయిన బడ్జెట్‌లో యీ విషయమై చెప్పాను. ముఖ్య మంత్రిగారికి, రవాణాశాఖామంత్రి గారికి అప్లికేషన్స్‌పై అప్లికేషన్స్ పెట్టుకున్నాం. న్యాయం చేస్తామనిగాని, తప్పకుండా చేస్తామనిగాని ఒక్క మాట కూడా వారి నుండి జవాబుగా రాలేదు కార్యక్రమం లేదు, గత బడ్జెట్‌కు సంబంధించి ఒక్క లక్ష రూపాయలు కూడా నా నియోజకవర్గంలో ఖర్చు పెట్టలేదు. పనికి ఆహారం పథకం క్రింద కొన్ని రోడ్లు మొదలుపెడితే – జిల్లాపరిషత్తు మీటింగులో లేబర్ మినిస్టర్ గారు – యింత పని ఎవరు మొదలు పెట్టమన్నారు, ఆగిపోతే ఎట్లా? అన్నారు, ఇట్లావుంది పరిస్థితి. కిందటి బడ్జట్‌లోనే యీవిధంగా చేసినప్పుడు యీ యీ బడ్జెట్‌లో ఏమి ఖర్చుపెడతారో అర్థం కావడం లేదు. ఇళ్లస్థలాలు, బండ రాయి, పోరంబోకు భూములు విషయంవుంది. 30 ఏళ్లు గడిచినా ఇంతవరకూ పట్టాలు రాలేదు. తహసీలు, ఆర్.డి.ఓ ఆఫీసులచుట్టూ పైరవీలతో ప్రజలు తిరుగు తున్నారు. వారిని యీ పైరవీ బాధనుండి తప్పించి, ప్రజాసంఘాలనువేసి వాటి ద్వారా యీ కార్యక్రమం అమలుజరిపేట్లు చూడవలసిందని, ప్రజల బాగోగులు పట్టించుకుని చేయవలసిందని కోరుతున్నాను.

శ్రీ బి. మచ్చేందరరావు (సికింద్రాబాద్ కంటోన్మెంటు) – అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు ప్రవేశపెట్టిన యీ బడ్జెట్‌లో గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి ప్రాధా న్యత యివ్వలేదు. అంతేగాక, ప్రజల అవసరాలు తీర్చడానికి ఎటువంటి కార్య క్రమాలూ సూచించబడలేదు.

హరిజనులకు యిళ్ళస్థలాలు అన్నారు, కులాలనుబట్టి, మతాలనుబట్టి, వృత్తులనుబట్టి ఇళ్ళ స్థలాలు కట్టిస్తాం అన్నారు. ఇది చాలా మోసం, దగా అని నేను చెబుతున్నాను. 31 సంవత్సరాలబట్టి ప్రజలను మోసం చేయడం, దగా చేయడం జరుగుతూనేవున్నదని మనవిజేస్తున్నాను. స్వరాజ్యం సాధించడంలో భూస్వాములు, పెద్దవారే భాగస్వాములు అనుకుంటున్నారు; పేద ప్రజలు కూడా అందులో భాగస్వాములని మనవిజేస్తున్నాను. 11 వేల ఇళ్ళ స్థలాలు కేటాయించాము అన్నారు. ఎక్కడ కేటాయించారు? లాండ్ సీలింగువల్ల వచ్చిన భూమిగాని, అర్బన్ సీలింగువల్ల వచ్చిన భూమిగాని, జంటనగరాలలో హౌసింగ్‌బోర్డు క్రింద ఏభూమి అయితే వున్నదో ఆభూమి ఈవిధంగా భూస్వాము లకు, ధనికులకు కేటాయించారుతప్ప పేద ప్రజలకు కేటాయించలేదు. మొదటి నాటిలలో, పడవభూములలో యెక్కడైనా ఇళ్ళస్థలాలు కేటాయించినా, అవి కూడ సక్రమమైన పద్ధతిలో చేయకపోవడంవలన కోర్టు స్టే ఆర్డర్సువచ్చి అవి కూడా వారికి దక్కలేదు. ఇంక, ఈ 11 వేల ఇళ్ళ స్థలాలు ఎక్కడ కేటాయించారు? ఆ డిటెయిల్స్ సభముందు పెడితే బాగుంటుంది. నా నియోజకవర్గంలో,

యిప్పుడు నేను మనవి జేసిన ప్రకారం, పట్టాలు యిచ్చిన భూములలో తగాదాలు యెక్కువగా వున్నవి ఎక్కడ పట్టాలు యిచ్చారో అక్కడ భూములు లేవు. భూములున్నచోట పట్టాలు యివ్వలేదు. ఈ విధంగా యిది సక్రమంగా జరగడం లేదు. ఈ నాడు హరిజనులను, గిరిజనులను ఉద్ధరిస్తామని ప్రభుత్వం చెబుతున్నది. ఆనకట్టలు కట్టడంగాని, బ్రిడ్జిలు వెయ్యడంగాని, రోడ్ల నిర్మాణంగాని ఈ పను లన్నింటిలో రక్తం ధారపోసి హరిజనులు, గిరిజనులు పని చేస్తున్నారు. వారి అభివృద్ధికి చేస్తున్నాం, యిది చేస్తున్నామని మాటలు చెప్పడంతప్ప, కాగితాల మీద కార్యక్రమాలు తప్ప ఆచరణలో ఏమీ జరగడంలేదు. ఇక రిజర్వేషన్స్. ఇది ఒకరు దయాధర్మంగా యిచ్చింది కాదు, ఇది కాన్‌స్టిట్యూషన్‌లో ఇవ్వబడిన ప్రివిలేజ్, యిది కాన్‌స్టిట్యూషనల్ రైట్ అనేది మీరు గమనించాలని చెబుతున్నాను.

ఇంక, నిరుద్యోగ పరిష్కారానికి డబ్బు కేటాయించామని చెబుతున్నారు; 15 వేల మందికి యెంతో మొత్తం యిచ్చినట్లుగా చెబుతున్నారు. గత సంవత్సరం కూడా యిట్లాగే చెప్పి మోసం చేస్తున్నది యీ ప్రభుత్వం. నిరుద్యోగం నిర్మూలించడానికి వారికి సంబంధించి కార్యక్రమాలు లేకపోతే, ప్రజాశక్తిను యెవరయితే వినియోగించుకుంటున్నారో—views of the people should be taken while preparing the master plan.

ఇంక జంటనగరాలలో వున్న నీటి కొరత గురించి తమకు తెలుసు. గొట్టపు బావులు వేశామన్నారు అందులో యెన్ని పనిచేస్తున్నాయి, యెన్ని పని చెయ్యడం లేదు? ఇది కూడా మోసమే. వేసిన మూడు నెలల్లో అవి చెడిపోతున్నాయి. నీళ్ళు రావడంలేదు. డబ్బు మాత్రం వృధాగా ఖర్చు చేస్తున్నారు హరిజనవాడలలో మంచినీటి కొరత సమస్యను తీర్చడానికి మాత్రం ఏమీ డబ్బు కేటాయించలేదు. హరిజన వాడలలో రోడ్ల నిర్మాణం చేపట్టలేదు. పెద్ద వారు నిర్మించుకునే హౌసింగు కాలనీస్‌లో వెంటనే అన్ని సౌకర్యాలూ ఏర్పాటు చేస్తున్నారు. హరిజనవాడలలో మాత్రం ఏమీ వుండడం లేదు. అలాగే, నా నియోజకవర్గంలోని మల్కాజిగిరి, రామక్రిష్ణాపురంలలో రోడ్ల నిర్మాణానికి డబ్బు కేటాయించలేదు జిల్లా పరిషత్తుగాని, పి డబ్ల్యు డి. గాని అన్ని డిపార్టుమెంట్లు చిత్తశుద్ధితో హరిజనులకొరకు మంచి ప్రోగ్రామ్స్ వేసి, వాటిని అమలు జరపడానికి పూనుకుంటేతప్ప మంచి ఫలితాలు రావని చెబుతున్నాను. అప్పుడే కాంగ్రెసు ప్రభుత్వానికిగాని, ఏ ప్రభుత్వానికైనాగాని పేరుప్రతిష్ఠలు పెరుగుతాయి 32 సంవత్సరాల తర్వాత కూడా, యిప్పటికీ అంటరానితనం వున్నదని మనకు తెలుసు. నిన్న సభ దృష్టికి తీవ్రంగా తీసుకు రావడం జరిగింది. పరిస్థితులు యిలాగేవుంటే మాత్రం మహారాష్ట్రలో వచ్చిన విప్లవం మాదిరి—దళిత్ పాంథర్ విప్లవం వంటిది ప్రారంభించి ఈ పరిస్థితులను ఎదుర్కొనడానికి మేము తయారుగా వున్నామని చెబుతున్నాను.

కానను: ఖుల్లలు మాత్రమే కాకుండా ప్రజలు, విద్యార్థి కార్మిక ద్రులు అంధరూ ఎదిరిస్తున్నారు ఇక మీదట నైనా మంత్రులు, ప్రభుత్వ ఉద్యోగులు సక్రమ

మైన పద్ధతిలో హరిజనోద్ధరణ చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

7-00 p. m. శ్రీ పి. అప్పారావు (రామచంద్రాపురం) :- అధ్యక్షా, ఆర్థిక మంత్రి రాజారాంగారు ప్రవేశపెట్టిన బడ్జెటు ప్రతిపాదనలను నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. స్వతంత్రం వచ్చినప్పటినుంచి ఎన్ని బడ్జెటులను ప్రవేశ పెట్టినప్పటికి వాటివల్ల కలిగిన ప్రయోజనాలు గ్రామస్థాయిదాకకుండా మధ్యలోనే అంతరించిపోతూ వస్తున్నాయి. మరిగిన నీరు వాయువులో కలిసిపోయినట్లు ఐపోతున్నది క్రిందిస్థాయికి దిగడం లేదు దీనికి ముఖ్యమైన కారణం మనకందరికి తెలిసినదే-అవినీతి ఫారిన్ నుంచి వచ్చిన ఈ అవినీతి 30 సంవత్సరాల క్రితం 10 మైళ్ళ స్పీడ్‌లో ఉండేది ఈ రోజున 90 మైళ్ళ స్పీడ్‌లో ఉంది. ఇప్పుడు కావలసింది చట్టం. మన శాసన సభ చట్టం తయారు చేస్తుంది. దానిని అమలుచేయడం అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులపైన ఉంది. మనకు ఎన్నో రకాల వ్యాధులున్నాయి. మొదటిది కట్నాలు. 449 కోట్ల బడ్జెటు ఉంటే కట్నాల క్రింద 1600 కోట్లు చెలామణి అవుతున్నాయి. ఎటువంటి తారతమ్యం లేకుండా, అన్న తమ్ముడు బంధువులు అనే భేదం లేకుండా, ఇది నడుస్తున్నది. మన దేశం సస్యశ్యామలం ఎట్లా అవుతుంది ? పేదరికం ఎట్లా పోతుంది ? ఇది అందరిలో ఉంది. అధికారులు ఎక్కడ నుంచి వచ్చారు ? చంద్రలోకం నుంచి వచ్చారా ? ఫారిన్ నుంచి వచ్చారా ? చట్టాన్ని మనం అమలుచేయ లేకపోయిన తరువాత ఎన్ని మాటలు చెప్పినా ప్రయోజనం లేదు. ఎన్ని వాదనలు వాదించుకున్నా దండుగ. పల్లెటూళ్ళలో 80 శాతం మంది ఉంటున్నారని అందరూ చెబుతున్నారు. 20 శాతమే పట్టణాలలో ఉంటున్నారు. పల్లెటూళ్ళను నాశనం చేసి పట్టణాలకు గౌరవం ఇస్తున్నారు కబుర్లు చెప్పడమే తప్ప పల్లెటూళ్ళను ఎవరూ చూడడం లేదు. పల్లెటూళ్ళలో ఉండే అవకాశం లేదు. విద్యావంతులు విద్య లేని వారిని అల్పంగా చూస్తున్నారు. పేదవర్గాల వారు ఎన్నుకోవడంవల్ల ఎన్నికై వచ్చాం. మనమంటే వారికి ఇష్టం లేదు. పేదవారికి ఉపయోగపడే నూతన మార్గాలు, నూతన కార్యక్రమాలు కావాలి. ఎక్కడ చూచినా ఇంగ్లీషు, తాలూకా స్థాయిలో జిల్లా స్థాయిలో ఇంగ్లీషు. అంతా తెలుగు భాషలో జరిగితే తప్ప న్యాయం కలుగడానికి మార్గాలు లేవు. నేను కాంగ్రెసు - ఐ పార్టీ శాసన సభ్యుణ్ణి. కాంగ్రెసు-ఐ అధికారంలో ఉందని చెబుతున్నారు. నా నియోజక వర్గంలో ఒక్క అధికారి నేను చెప్పింది వినడం లేదు. పేదవారికి మేలు చేయాలని మనం చెబుతున్నప్పటికి అధికార వర్గంలో ఎవరు వినడం లేదు. ఈ విషయం అన్ని పార్టీల వారికి అనుభవమే. ఒకరి మీద ఒకరు చెప్పుకోడం కాకుండా క్రొత్త ఊహాల ప్రకారం క్రొత్త ప్లాను వేసుకుని గ్రామ స్థాయిలో మన బడ్జెటు ప్రయోజనాలు అందేట్లు చూడాలి. రాబందు పొడిచి రక్తం తినినట్లు అందరూ పేదవారిని పీడిస్తున్నారు. ఇక మాకు సంబంధించిన విషయం. 1969 లో మాకు సైక్లోన్ వచ్చింది. తరువాత అనేక రకాల ఇబ్బందులు వచ్చాయి. ఆవకట్ట దెబ్బ తిన్నది. గవర్నరు ప్రసంగంలో జూను నెల లోపల బకాయిలు కడితే వడ్డీ లేకుండా చేస్తాం అన్నారు. అప్పటివరకు వత్తిడి చేయకుండా ఉత్తరువులు ఇవ్వాలి.

సన్నకారు రైతులకు ఈ సహాయం అవసరం. రెండవ పంట వచ్చేవరకు వత్తిడి చేయకుండా ఆర్డర్లు ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఇ.సుబ్బారావు(కూచినపూడి):— అధ్యక్షా, ఇప్పుడు మాట్లాడుతూ వచ్చిన గౌరవసభ్యులు చాలామంది మనకు అభివృద్ధి ఏమీ లేదని చెబుతూ వచ్చారు. తమరు రిప్ వాన్ వింకిల్ చదివే ఉంటారు. అతడు కొన్ని సంవత్సరాలు నిద్రపోయి తిరిగి వచ్చి ఊరంతా మారిపోయింది, తాను ఎరిగి ఉన్న వాడు ఒక్కడూ లేడు అనుకుంటాడు. 1962 లో నేను శాసన సభ సభ్యునిగా ఉన్నాను తిరిగి 10 సంవత్సరాల తరువాత ఇక్కడకు వచ్చాను. ప్రతివారు ప్రొగ్రెసు లేదనే చెబుతున్నారు. ఐతే నాకు ప్రొగ్రెసు కనిపిస్తున్నది. అప్పట్లో 14-16 మంత్రులుంటే ఇప్పుడు 30 మంది ఐనారు అప్పట్లో ఎక్కడైనా ఫౌండేషను స్టోన్సు వేయడం ఉండేది. ఇప్పుడు ఊరూరా వేస్తున్నారు అప్పుడు కరప్షన్ ఉందా లేదా అని అనుమానంతో చెబుతూండేవారం ఇప్పుడు ఎక్కడ చూచినప్పటికి కరప్షన్ విలయ తాండవం చేస్తున్నది. నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది ఈ విధంగా ప్రోగ్రెసు నాకు కనిపిస్తుంటే ప్రొగ్రెసు లేదని వినడం విచారంగానే ఉంది ఒక విధంగా. రైలులో వెడుతున్నా బస్సులో వెడుతున్నా కాఫీ హోటలులో కాఫీ త్రాగుతున్నా మేము వినేదానిని బట్టి ఇంత కరప్ట్ ప్రభుత్వం ఇంత వరకు చూడలేదు, ఇకముందు చూస్తామా అనే అనుమానం వస్తుంది. కృష్ణునిపై నీలాపనిందలు ఎవరో వేస్తే ఆయన శమంతకమణి తెచ్చి ఇచ్చి నీలాపనిందలు పోగొట్టుకున్నాడట అదే విధంగా ప్రజలు చెప్పేవి నీలాపనిందలు ఐతే వారి నిజాయతీని నిరూపించుకోవచ్చును కదా. ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని వారి నిజాయితీని రుజువు చేసుకోవాలని మనవి చేస్తున్నాను ఈ విషయాలు చెబుతుంటే కోపం రావచ్చు. A wise enemy is better than a foolish friend అన్నారు ఎదో స్వార్థం కోసం తమ పనులు చేయించుకోడానికి మిమ్మల్ని వారు ములగచెట్టు ఎక్కించవచ్చును. మీ తప్పులను చూపించే వారిని నిజమైన స్నేహితులుగా భావించాలి.

ఇంతకుముందు మా జిల్లాకు చెందిన ఇద్దరు మిత్రులు మాట్లాడారు 1977 7-10 p m
నవంబరు 19 న వచ్చిన తుఫానువల్ల ఆస్తులన్నీ సర్వనాశనమైపోయిన సంగతి అందరకు తెలుసు. గవర్నమెంటు దయతో లాండ్ రెవెన్యూను మాఫీ చేశామన్నారు. కాని ఇప్పుడు ఆ శిస్తు కట్టాలి అని రైతునుంచి కలెక్ట్ చేస్తున్నారు. గాలివాన తరువాత పంట తెగులు పట్టి నాశనమైపోయింది. వరదలు వచ్చాయి. రెవెన్యూ డిపార్టుమెంటు లెక్కల ప్రకారం 80 వేల ఎకరాలలో పంట నాశనమై పోయినట్లు చెబుతున్నారు. గ్రామాలలో సరియైన లెక్కలు లేవు. గ్రామాధికారులు డిమాండ్ నోటీసులు యిచ్చి వసూలు చేస్తున్నారు. రైతులవద్ద ధాన్యాన్ని కొనాలంటే ఆడలేక మద్దెల ఓటుది అన్నట్లు యఫ్. సి. ఐ. కొనడము లేదని మన ప్రభుత్వం చెబుతున్నది. నెపమును వారిపైన త్రోసివేస్తున్నారు. ధాన్యము ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా సేల్స్ టాక్స్ నెపముతో ప్రతి 2, 3 మైళ్లకు చెక్ పోస్ట్ పెట్టారు. రవాణా చేయడానికి వీలులేని పరిస్థితి వుంది. ఫ్రీ ట్రాన్సపోర్టేషన్ లేకపోవుటవల్ల ధర మందమయిపోయింది. యఫ్. సి. ఐ.

వారు 1,2,3 రకాల వరకు కొంటూ వుంటే 4 వ రకము మన సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కొంటుంది అన్నారు మా స్నేహితులు దొరస్వామిగారిదగ్గర 200 బస్తాలు వున్నాయి. దానిని అటు పరీక్ష చేసి, యిటు పరీక్ష చేసి ఈ ధాన్యము పనికి రాదని చెప్పడం జరిగింది. విత్తనాల కొరకు ప్రొక్యూర్ చేసినపుడు చేసే పరీక్షలకన్న ఎక్కువ పరీక్ష చేస్తున్నారు. అలాంటి పరీక్షలు లేకుండా చూడవలసిన బాధ్యత ఈ ప్రభుత్వము మీద వుంది.

ప్రతి శాసన సభ్యుడు వారి నియోజకవర్గములో వున్న ఒక రోడ్ ని చెబితే బాగు చేయిస్తామని ఈ హౌస్ లో ఆర్ అండ్ బి. మినిష్టరు గారు అన్న రెండవ రోజున నేను గంగడిపాలెం—రేపల్లె రోడ్ ని గురించి చెప్పాను. అది చాల అధ్వాన్న స్థితిలో వుంది. వానాకాలములో గర్భిణీ స్త్రీ ఆ రోడ్ మీద ప్రయాణము చేస్తూ వుంటే ప్రసవమయ్యే పరిస్థితి వుంది ఆ రోడ్ గురించి వ్రాతపూర్వకంగా యిచ్చాను. ఇంతవరకు చర్య తీసుకొనలేదు. ఇప్పుడు తీసుకుంటామన్నారు. ఎంతవరకు తీసుకుంటారో తెలియదు

ఖాదీ బోర్డు. అక్కడ లంచము తీసుకొనకుండా లోను యిచ్చే ప్రశ్నేలేదు 3 కోట్ల రూపాయలు లోనుగా యివ్వడం జరిగిందని గతములో ఈ ఫ్లోర్ మీద చెప్పడం జరిగింది ఆ లోన్స్ కలెక్షన్ కి ఇనస్పెక్టర్సు పెడితే రు. 100 లు లంచము, నాన్ వెజిటేరియన్ అయితే ఒక కోడి కోసి పెట్టడం జరుగుతుంది. అంతే అంతా సక్రమముగా వుందని వ్రాసుకుని రావడం జరుగుతున్నది. ఇచ్చిన లోన్స్ ని ఎంతవరకు కలెక్ట్ చేశారు ? ఎంత ఎరియర్స్ వున్నాయి అనేది చూస్తే చాల ఆశ్చర్యం వేస్తుంది. ఈ విషయంలో మంత్రిగారు శ్రద్ధ తీసుకుని ఖాదీ బోర్డులో వున్న అన్యాయాలను అరికట్టాలి. తుఫాను, ఉప్పెన రావడం మూలముగా సముద్రతీరములో వున్న గ్రామాలు మునిగిపోవడం జరుగుతున్నది. లంకెవానిరేవు దగ్గర చెలియకట్ట వేస్తే ఇకముందు వచ్చే ఉప్పెన తుఫానువల్ల నష్టానికి అవకాశము వుండదు. అక్కడ చెలియకట్ట వేయడానికి ప్రయత్నం చేయాలని మనవిచేస్తున్నాను.

7-20 p. m. Mr. Deputy Speaker :—Now the House stands adjourned to meet again at 8-30 a. m. on 26-2-1979.

(The House then adjourned to meet again at 8-30 a. m. on Monday the 26th February, 1979.)